ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక
(పన్నెండవ సమావేశము : పన్నెండవ రోజు)

---

శుక్రవారము, 4 మార్చి, 1994.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది.)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

**సభా కార్యక్రమము**

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- మంత్రిగారు నిన్న ఒక ఇస్యూరెన్సు ఇచ్చారు. పవర్ మినిష్టరుగారు టేబుల్‌మీద పెడతామన్నారు. ఎక్కడా లేదు...

మిస్టర్ స్పీకర్:- సాయంత్రం వస్తుంది.

**ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**
**నిజాంసాగర్ ఆయకట్టుకు నీటితీరువా రద్దు**

97-

*9174- సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి, కె. గంగాధర్ (భాన్సువాడ), ఎం. నరసింహులు (ఆలేరు), ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), కె. రమాకాంత్ (బోధన్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1993వ సంవత్సరంలో నిజాంసాగర్ ఆయకట్టు ఎండిపోయినందున నీటి తీరువాను రద్దుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా;

(ఆ) అయిననో దాని వివరములేవి?

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు):- (అ) నిజాంసాగరు ఆయకట్టులో నీటిరేట్లను మాఫీచేసే ప్రతిపాదనలు ఏవీ ప్రభుత్వం వద్ద పెండింగులో లేవు.

(ఆ) ఈ భూములకు సంబంధించి, నీటిని సరఫరాచేసి, అజమాయిషీలో తనిఖీ జరిగిన చోట్ల మాత్రమే 1988లోని 11వ చట్టం ప్రకారం నీటిరేటును విధించడమవుతున్నది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

2 లక్షల 31 వేల 339 ఎకరాల రిజిష్టర్డు ఆయకట్టుకుగాను 40వేల, 345 ఎకరాలకు మాత్రమే పూర్తిగా నీటిని సరఫరాచేయడమయింది. సదరు 40వేల, 345 ఎకరాలకు మాత్రమే నీటిరేటును విధించడమవుతున్నది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, గత శాసనసభలో యీ సమస్య వచ్చినప్పుడు అప్పటి రెవిన్యూ మంత్రిగారు దీనికి సమాధానం చెప్పారు. కాని, యీరోజు ముఖ్యమంత్రి గారి తరఫున యీ మంత్రిగారు చెప్పుతున్నారు. 40, 345 ఎకరాలకు నీరు యిచ్చారని చెప్పుతున్నారు ఎన్ని రోజులు యిచ్చారు. పంటకాలం పూర్తిదినాలకు యిచ్చారా? 2,31,339 ఎకరాలు వుంటే, 40 వేల ఎకరాల యిచ్చారంటున్నారు. ఒక సీజన్‌కు వాటర్ యిస్తే యింత, రెండవ సీజన్‌కు యిస్తే యింత రెవిన్యూ ఏక్టు ప్రకారం వసూలు చేయడం జరుగుతుంది. దానికి చేసిన వివరాలు 40 వేలు అంటున్నారు. యిది వాస్తవమైన ఫిగరా? రెవిన్యూవారు, ఇరిగేషన్‌వారు యిచ్చినదానితో సమన్వయంచేసి చూశారా? గత శాసనసభలో రెవిన్యూమంత్రిగారు ఏమి చెప్పారంటే, దీన్ని మేము రద్దు చేస్తున్నాము అన్నారు. 6 రోజులు మాత్రమే నీరు యిచ్చాము కాబట్టి మాఫీ చేస్తున్నాము అని అన్నారు. ప్రస్తుతం మీ అభిప్రాయంఏమిటి? మీరు అసలు ఎన్నిరోజులకు వాటర్ యిచ్చారో చెప్పండి? మిగతా క్వశ్చన్స్ తరువాత అడుగుతాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- 2 లక్షల 31 వేల 339 ఎకరాలు ఆయకట్టు వున్నది. కానీ గింజ పంటవేసింది మాత్రం 76 వేల ఎకరాలు - దీంటో 40 వేల 340 ఎకరాలకు [illegible] సరఫరా చేయడం జరిగింది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- పూర్తిగా అంటే ఎన్నిరోజులు? 6 రోజులు యిచ్చిపూర్తిగా అంటె ఎట్లా? తప్పుడు సమాచారం సభకు చెప్పితే ఎట్లా? వివరాలు తెప్పించుకుని మాట్లాడమనండి? రెవిన్యూ మినిష్టరుగారు యిచ్చినదానికి యీ మంత్రిగారు యిచ్చిన దానికి కాంట్రాడిక్టు గా వున్నది. పూర్తి వివరాలతో సమగ్రమైన అన్సర్ యివ్వాలి?

శ్రీ కె. ప్రభాకరరావు:- 40,345 ఎకరాలు పూర్తిగా పంట పండింది. ఆ మేరకు మాత్రమే....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అక్కడ లిఫ్టు ద్వారా, బావుల ద్వారా పండించుకున్నారు. మాఫీ యిస్తామని రెవిన్యూ మంత్రిగారు యిచ్చిన మాట మీద వెనకకు పోతున్నారు. కాబట్టి, ఆ శిస్తును మాఫీచేయడానికి పరిశీలిస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- మాఫీ చేసే ప్రయత్నం ఏమీ లేదు. 40,345 ఎకరాలకు మాత్రమే యీ సెస్సును వసూలు చేయడం జరుగుతున్నది. మిగిలిన 35 వేల 605 ఎకరాలలో పంట సక్రమంగా రాలేదు కాబట్టి, ఏవిధమైన సెస్సు వసూలుచేయడం జరగలేదు.

శ్రీ కె. గంగాధర్.- అధ్యక్షా, నిజాంసాగర్ కింద వున్న ఆయకట్టుకు కేవలం 32 రోజులు నీరు యిచ్చారు. 3 టిఎంసిల నీరు మాత్రమే విడుదల చేయడం జరిగింది. మంత్రిగారి సమాధానంలో 40 వేల ఎకరాలకు పంట పండించారు అంటున్నారు. ఇరిగేషన్ అధికారులుగాని, ఎగ్రికల్చరు ఆఫీసర్సుగాని ఎవరైనా 3 టిఎంసీలతో 40 వేల ఎకరాలలో పంట పండుతుందా? ప్రభుత్వానికి అంచనా వుంటె, అటువంటిది ఏదైనా పరిశీలించాలని నేను స్పష్టంగా కోరుతున్నాను. యింతకు ముందు రెవిన్యూ మినిష్టరు గారు యీ సభలో మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద 150 రోజులు నీరు సరఫరా చేయకపోతే నీటితీరువాను వసూలు చేయమని చెప్పడం జరిగింది. మంత్రిగారిని అడుగుతున్నాను - అక్కడ ఒక లక్ష ఎకరాలకు పన్ను వసూలు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు, మిగతా అధికారులతో ఎన్నోసార్లు కోరినప్పటికి కూడా యింతవరకూ స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం ద్వారా విడుదల చేయలేదు. యీరోజు మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు 32 రోజులు నీరు యిచ్చి, 3 టిఎంసిలు నీరు విడుదల చేసి 40 వేల ఎకరాలు పండించారు అంటున్నారు. వాస్తవంగా అక్కడి అధికారులు ఏదైనా అంచనా వేసి పంపించారా? యిది వాస్తవంకాదు. ఇరిగేషన్ ఏక్టు ప్రకారం 150 రోజులు యిస్తేనే నీటితీరువా పన్ను వసూలు చేస్తారని రెవిన్యూమంత్రిగారు చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అట్లా వేయకూడదు...

శ్రీ కె. గంగాధర్:- నిజాంసాగర్ కింద వున్న ఆయి[illegible] పండలేదు కాబటి నీటితీరువా పన్ను మాఫీచేస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఎక్చ్యువల్‌గా పంట వేసింది 76 వేల ఎకరాలు. కాని, అందులో సఫలీకృతం అయింది 40 వేల 345 ఎకరాలలో మాత్రమే బాగా పండింది. 35 వేల ఎకరాలలో మాత్రం పండలేదు. యీ 35,600 ఎకరాలకు రెమిషన్ యివ్వడం జరిగింది. కేవలం 40,345 ఎకరాలకు మాత్రమే వాటర్‌సెస్సు వసూలు చేయడం జరుగుతున్నది. మనకు నదుల్లో వచ్చేనీరు అది ప్రకృతి సిద్ధం అయింది. ఒకప్పుడు పుష్కలంగా రావచ్చు, రాకపోవచ్చు. అప్పుడు యితర రిసోర్సెస్‌ను కొంచెం సబ్‌స్టాన్షియేట్ చేసు[illegible] కూడా ఒక రైతునే. నేను గోదవరి ప్రాంతంనుంచి వచ్చిన రైతును. మా ప్రా[illegible] డెల్టా ప్రాంతంలో మాకు కాలువల్లో వచ్చేనీరు సరిపోకపోతే మంచి ఫిల్టర్‌పాయింటుల నుంచి సబ్‌స్టాన్షియేట్ చేసుకుని మొత్తంమీద పంట జయప్రదంగా పండించుకోవడానికి ప్రయత్నం చేస్తాము కాని, ప్రభుత్వమే నీరు యివ్వాలి....

(ఇంటరప్షన్స్)

గ్రావిటేషన్ ద్వారా వచ్చిన దాన్ని ఉపయోగించుకుని పంట పండిస్తాము. అందుచేత 40,345 ఎకరాలకు మాత్రమే యీ వాటర్ సెస్సు అప్లయి అవుతుంది. మిగతా వాటికి అప్లయికాదు.

శ్రీ ఎం. నరసింహులు:- ఇక్కడ రైతులు ఏమో నీరు యివ్వలేదు, పంటలు పండలేదు అని చెప్పుతున్నారు. అధికారి ఏమో, నీరు యిచ్చాము, పంట పండిందని అధికారులు రిపోర్టు యిస్తున్నారు. వాస్తవంగా నీరు యిచ్చారా లేదాయని ప్రభుత్వపరంగా ఎంక్వయిరీ పెట్టించాలి? ఆ శిస్తు వసూలు చేస్తున్నారు. రైతులు కట్టలేని పరిస్థితులో వున్నారు. దానిని, వయువేసి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరంవున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు:- నాయొక్క మనవి ఏమిటంటె, రివర్ నుంచి దొరికె వాటర్ పూర్తిగా అది సరిపోకపోయినవో పరోక్షంగా అదర్ రిసోర్సెస్ నుంచి దొరికె వాటర్ పూర్తిగా పూర్తిగా అది సరిపోకపోయినచో పరోక్షంగా అదర్ రిసోర్సెస్ నుంచి సబ్‌స్టిట్యూట్ చేసుకోవడం యిది నిజాంసాగర్ ప్రాజెక్టులో గాని, మిగతా ప్రాంతాలలోగాని జరిగేది. నేను కూడా రైతుగా అనుభవించి ఆ మాట చెప్పుతున్నాను. కాలువలనుంచి వచ్చే నీరు సక్రమంగా అందకపోయినా ప్రక్కన వున్న ఫిల్టర్ పాయింటు నుంచి గాని, డ్రెన్స్ నుంచి గాని
-40 తీసుకుని పంటను సేవ్ చేసుకుంటారు. అదే విధంగా నిజాంసాగర్ నుంచి కొంత నీరు
6 అందింది. కొంత మంది రైతులు చెరువుల నుంచి కానీ, లేకపోతే సోర్సెస్ నుంచి కాని సబ్‌స్టిట్యూషన్ చేసుకుని క్రాప్ దక్కించుకోవడం జరిగింది. 40,345 ఎకరాలు మొత్తం డ్యామేజ్‌గా లేదు.

శ్రీ ఎం. నరసింహులు:- నీరు లేక పంటలు పండలేదు. శిస్తు మాత్రం వసూలు చేస్తున్నారు. దానిని రద్దు చేసే విషయంతో ఆలోచించండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- 35 వేల చిల్లర ఎకరాలు పండలేదు. దానికి ఏ విధమైన శిస్తు విధించలేదు.

శ్రీ కె. రమాకాంత్:- మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తే మంత్రిగారికి అందజేసిన వివరణలో చాలా తప్పులు వున్నాయని మేము గ్రహిస్తున్నాము. ఎందుకంటె వాస్తవానికి ఐ.డి.బి. సమావేశంలో కూడా నిర్ణయాలు చేయడం జరిగింది. నిజాంసాగర్ ఆయకట్టు క్రింద వేసిన దానికి ఆరు రోజులు మాత్రం నీరు అందించడం జరిగింది. 40 వేల ఎకరాలకు నీరు అందించడం జరిగిందనేది పూర్తిగా తప్పుడు సమాచారం. 40 వేల ఎకరాలలో పండించిన పంటకు మాత్రం నీటి తీరువ వసూలు చేస్తున్నామని అంటున్నారు. కానీ జిల్లావ్యాప్తంగా నీటి తీరువ వసూలు చేస్తున్నారు. మాకు కావలసిన సింగూరు నీటిని యివ్వలేని పరిస్థితులలో అక్కడ పంటలు ఎండిపోతున్నా కూడా నిర్బంధంగా శిస్తు వసూలు చేస్తున్నారు. 150 రోజులకు తక్కువగా నీరు ఇచ్చినట్లయితే నీటి తీరువా వసూలు చేయమని గతంలో ఫ్లోర్‌లో రెవిన్యూశాఖ మంత్రివర్యులు హామీ యివ్వడం జరిగింది. ఇప్పుడు ఇక్కడ తప్పుడు సమాచారం ఇస్తున్నారు. అక్కడ నీరు ఇవ్వడం లేదు. నిజాంసాగర్‌లోని నీరు ఇవ్వని మూలంగా ఎలాంటి పంట పండలేదు. అక్కడి ఇరిగేషన్ అధికారులు కానీ, ఐ.డి.బి. కానీ యివ్వని విషయం వాస్తవం. ఈ నీటి తీరునా వసూలు చేయకుండా ఆపాలి?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, మంత్రిగారు రైతుగా స్పందించారు సంతోషం. కానీ వాస్తవంలోకి వచ్చి కొంచెము అర్థం చేసుకుంటే బాగుంటుంది. నిజాంసాగర్ నీరు మాకు ఒక వెట్టింగ్‌కు నీరు వచ్చింది. రెండవ ఏరియాకు మెయిన్ కెనాల్‌లోని వాటర్ వచ్చింది. ఇరిగేషన్ రూల్స్ ప్రకారం వాటర్ సెస్ వసూలు చేస్తున్నాం కాబట్టి 150 రోజులకు తక్కువగా నీరు ఇస్తే శిస్తు వసూలు చేయమని రెవిన్యూ శాఖ మంత్రిగారు స్పష్టంగా ఇక్కడ ప్రకటన ఇచ్చారు. రికార్డులు చూడండి. కెనాల్ డిస్ట్రిబ్యూటరీలను ఏర్పాటు చేయండి. ఏ డిస్ట్రిబ్యూటరీ కూడా ఒక వెట్టింగ్ క్రాప్ దాటి నీరు యివ్వలేదు. ఇలాంటి సందర్భంలో నీటి తీరువా వసూలు చేయడంలో బావ్యం లేదు. మంత్రిగారికి వచ్చిన 40 వేల ఎకరాలు అనేది తప్పు. 40 వేల ఎకరాలకు ఏ, ఏ డిస్ట్రిబ్యూటరీ క్రింద నీరు అందిందనే సమాచారం వుంటే చెప్పండి. 40 వేల ఎకరాల పేరు మీద లక్షల ఎకరాలకు శిస్తు వసూలు చేస్తూ వుంటే మేము ఏమి చేయాలి?

Sri K. Prabhakara Rao:- Sir, all said and done, we must accept - whether any Government that governs the department pertaining to the particular department i.e., Revenue Department is the eyes and ears of the Department. Which have been does not matter, they are the eyes and ears of the Government. ప్రభుత్వాన్ని ఎవరు పరిపాలన చేసినప్పటికి కూడా డిపార్ట్‌మెంట్ ఇచ్చిన వివరణను అధారం చేసుకుని మనం పరిపాలన చేసుకోక తప్పదు. ఇక్కడ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారి అజమాయిషీతో ఇచ్చిన సమాచారం ప్రకారం సమాధానం చెప్పడం జరిగింది. జిల్లా అంతా వసూలుచేస్తున్నామని అంటున్నారు కానీ నాకు వచ్చిన సమాచారం ప్రకారం 12 మండలాల్లో ఈ పంట పండించడం జరిగింది. ఈ 12 మండలాలు నిజాంసాగర్, బాన్సువాడ, బిర్కూర్, కోటగిరి, వర్ని, బోధన్, మెట్‌పల్లి, రంజల్ నవీపేట, నిజామాబాద్, డిచ్‌పల్లి, మక్లూర్ మండలాల్లో 76 వేల ఎకరాలలో పంట వస్తే 40 వేల 345 ఎకరాల పంట మాత్రం దక్కింది. ఇది రెవిన్యూ మరియు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన ఫిగర్స్. ఇవి గాకుండా ఎవ్వరికి అయినా వ్యక్తిగతమైన ఇబ్బందులు వుంటే తప్పకుండా ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినట్లయితే అది కన్సిడర్ చేస్తాము.

శ్రీ కె. గంగాధర్:– మంత్రిగారు చెప్పినట్లుగా 40 వేల ఎకరాలకు నీరు యివ్వలేదు. ఇప్పుడు వ్యక్తిగతంగా అంటే ఎలా?

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి (రామాయంపేట):– అధ్యక్షా, నిజాంసాగర్ కంటే ముందు నా నియోజక వర్గంలో ఘనపూర్ ఆయకట్టు వున్నది. అక్కడ పరిస్థితి కూడా ఇంతే. అక్కడ కూడా ఎవ్వరికీ నీరు అందలేదు. పంటలు ఎండి పోయాయి. వాళ్ళు స్వంతంగా బోర్లు వేసుకొని ఏదో అరకొరగా పంట పండించుకున్నారు. అలాంటి వారి పైన కూడా నిర్బంధంగా శిస్తు వసూలు చేస్తున్నారు. అక్కడ కూడా నిజాంసాగర్‌తో పాటు పన్నులు మినహాయిస్తారా? ఈ మధ్యనే నిపుణుల కమిటీని వేశారు. అది జిల్లాలవారీగా తిరిగింది. ఈ ఇబ్బందులను తొలగించడానికి విరివిగా ప్రభుత్వం వైపు నుంచి బోర్‌వెల్స్ వేసి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, కేవలం 12 మండలాల్లో మాత్రమే ఈ సిటిలో పంట పండించనట్లుగా ఇక్కడ సమాచారం వున్నది. అలాగే టెక్నికల్ కమిటీ ఫిజిబులిటీ రిపోర్టు కోసం అని చెప్పారు. నారు స్టడీ చేస్తున్నారు ఇంకా రిపోర్టు సబ్‌మిట్ చేయలేదు. త్వరలోనే రిపోర్టు సబ్‌మిట్ చేస్తారని తెలిసింది. అలాగే ఈ 12 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సును ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు టేకప్ చేస్తారు. 50 శాతం గవర్నమెంట్, 50 శాతం బెనిఫిషరీస్ భరించే లాగా ఆ స్కీమ్సును త్వరలో టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, వాస్తవంగా రెవెన్యూ మినిష్టర్‌గారికి వెళ్ళవలసిన ప్రశ్న పొరపాటుగా వీరికి పోయింది. ఈ శిస్తుల మాఫీ వ్యవహారం అంతా రెవెన్యూ మంత్రిగారిది. అది పొరబాటున వీరికి పోయి వీరు తిప్పలు పడుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి గత సంవత్సరం ఎన్ని క్యూసెక్కుల నీరు వచ్చింది? అది ఎన్ని ఎకరాలకు సరిపోతుంది అనే అంచనా ఇరిగేషన్ అధికారులకు వున్నదా? ఎన్ని క్యూసెక్కుల నీటిని డిస్‌ఛార్జి చేశారు? 76 వేల ఎకరాలలో పంట పెడితే 36 వేల ఎకరాల పంట సుమారుగా ఎండిపోయిందన్నారు. ఎండిపోయిన దానికి ఏమయినా కన్‌సెషన్ ఇచ్చారా? ఈ ప్రాంతాలలో ఎన్ని బోర్‌వెల్స్ వేయించారు? ఇప్పుడేమో ట్రాన్స్‌ఫారంలు రద్దు చేసి బోర్‌లు వేస్తున్నారని పత్రికలలో ప్రకటన ఇచ్చారు. ఎన్ని ట్రాన్స్‌ఫారంలు పెట్టారు? ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు? ఈ పైర్లు కాపాడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

8-50 ఉ Sri K. Prabhakar Rao:- Total inflows received into the Nizam Sagar reservoir from June 1993 to the end of November, 1993 including the inflow of 1.05 TMC from Singur project as against 1.50 TMC released is 6.15 TMC. Water utilised from June, 1993 to November, 1993 is 3.780 TMC. Total losses....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మొన్ననే స్పీకర్‌గారి నుంచి ఆదేశాలు వెళ్ళాయి. మరల ఇంగ్లీషులోనే సమాధానాలు వస్తున్నాయి. అందుచేత మరల మన లెజిస్లేచర్ మినిష్టర్‌గారు సమాధానాలు తెలుగులో రావాలని సెక్రటేరియట్‌కు లెటర్ పంపమని కోరుతున్నాను. సంబంధిత మంత్రిగారు తెలుగులోనే సమాధానాలు వస్తే తప్ప తీసుకోమని చెబితేతప్ప ఆ సెక్రటేరియట్‌లో ఈ ఆలోచన మారదు. ఎంతసేపు చెప్పినా వాళ్ళకు బాంచన్‌బుద్ధి అలవాటు అయిపోయింది.

శ్రీ కె. ప్రభాకరరావు:- నిజాంసాగర్ రిజర్వాయర్‌లోకి జూన్ నుంచి నవంబర్ వరకు 6.19 టి.ఎం.సిల నీరు వచ్చింది. అందులో 3.780 టి.ఎం.సి. నీటిని ఉపయోగించడం జరిగింది. లాస్ 0.9 అండ్ ఆడ్ టి.ఎం.సి నీరు వున్నది. 1.48 టి.ఎం.సి. బ్యాలెన్స్ వాటర్ రిజర్వాయర్‌లో వున్నది. కొందరికి రెమిషన్ ఇచ్చారని రాఘవరెడ్డిగారు అన్నారు. 35 వేల ఎకరాల పంట పండలేదో వారికి యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– బోర్‌లు ఎన్ని వేశారు? మోటార్లు ఏమయినా పెట్టారా?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– అధ్యక్షా, నిజాంసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు 2 లక్షల 31 వేల 339 ఎకరాలు అని మంత్రివర్యులు చెప్పారు. దానిలో 40 వేల 345 ఎకరాలకే వాటర్ సప్లయ్ అయిందని చెప్పారు. టోటల్ ఆయకట్టులో కేవలం 20 శాతం మాత్రమే ఈ సంవత్సరం ఇరిగేట్ అయ్యే దానికి వీలు పడుతుందని మంత్రివర్యులు చెప్పారు. మరి మిగిలిపోయిన 80 శాతం ఆయకట్టును రక్షించడానికి లాంగ్‌టర్మ్ మెజర్స్ క్రింద ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? 40 వేల 345 ఎకరాలకు నీరు ఇచ్చారన్నా. ఈ 40 వేల 345 ఎకరాలకు సరిపోయినంత నీరు ఇవ్వలేదు కాబట్టి సెస్ మాఫీ చేసే ఆలోచన ఏమయినా వున్నదా?

శ్రీ కె. ప్రభాకరరావు:– లాంగ్‌టర్మ్ మెజర్స్ అనేది సపరేట్ క్వశ్చన్. నా దగ్గర ఆ సమాచారం లేదు. రాఘవరెడ్డిగారు బోర్‌వెల్స్ వేయించాలి అన్నారు. బోరువెల్స్ వ్యక్తిగతంగా ఇండివిడ్యువల్‌గా వేసుకున్నారు తప్ప అందులో ప్రభుత్వపరంగా జరిగింది లేదు.

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కరరెడ్డి):– అధ్యక్షా, ఈ సంవత్సరం నీరు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. దానికి గాను ఈ సంవత్సరం నేను ప్రత్యేకంగా కొంత శ్రద్ధ తీసుకోవడం జరిగింది. 1.5 టి.ఎం.సి.ల నీరు యివ్వడమే గాకుండా ట్రాన్స్‌ఫారంలు పెట్టించాము. బోర్‌వెల్స్ వేయించాము. ఈ ఆయకట్టును రక్షించడానికి ప్రయత్నం చేశాము. లాంగ్‌టర్మ్ విషయం ఆలోచన చేయాలి. నిజాంసాగర్ పూడికవలన చాలా ఇబ్బందులు కలుగుతున్నది. పైన వున్న ట్యాంక్స్ నుంచి కూడా హైదరాబాద్ సిటీకి నీరు వస్తున్నందు వలన ఇవ్వడానికి వీలు లేకుండా వున్నది. ఈ సంవత్సరం చాలా ప్రత్యేక శ్రద్ధ చూపించి శాసన సభ్యులతో మాట్లాడి లాంగ్ రేంజ్‌లో ఒక ప్లాన్ చేయడానికి తయారుగా వున్నాము.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు శ్రద్ధ చూపిస్తున్నారు. నిజాంసాగర్‌లో 3 టి.ఎం.సి.ల నీరు మాత్రమే వచ్చింది. కాని ప్రభుత్వం ఏమో 6 టి.ఎం.సి.ల నీరని చెబుతున్నది. మాకు ఇచ్చిన మూడు టి.ఎం.సి.ల నీరు టెక్నికల్‌గా లెక్కపెడితే 15 వేల ఎకరాలకు మించి రాదు. ఇచ్చిన [illegible] నది ఒక వెట్టింగ్‌కే సరిపోయింది. భాన్సువాడ వారికి కెనాల్ [illegible] నీరు తీసుకున్నారు. క్రింద వున్న మా మండలాలకు ఒక వెట్టింగుకు కూడా నీరు రాలేదు. 40 వేల ఎకరాలని టెక్నికల్‌గా చూపించినా అక్కడ వున్న భూములు [illegible] చేస్తున్నారు. మనకు ఇచ్చినది ఒక్కటే వెట్టింగ్‌కు కాబట్టి పూర్తిగా శిస్తు మాఫీ [illegible] ంచాలని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– కలెక్టర్ నుంచి రిపోర్టు తెప్పించి ఏ రైతుకు అయితే నీరు అందక పంట పోయిందో అలాంటి వారి నుంచి శిస్తు వసూలుచేయము.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– ఆ విషయం గురించి ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ శిస్తు వసూలు చేసేది ప్రభుత్వం రిపోర్టు తెప్పించుకునే వరకు ఒక నాలుగు రోజులు ఆపండి. ట్రాన్స్‌ఫారంల విషయం కూడా ముఖ్యమంత్రిగారి నోటీస్‌లో వున్నది. ప్రాక్టికల్‌గా అక్కడ మాత్రం డిస్‌ప్యాచ్ కావడం లేదు. 300 టాన్స్‌ఫారంలు ఇస్తామన్నారని అన్నారు. ఇప్పటి వరకు 100 టాన్స్‌ఫారంలకు మించి రాలేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– 300 ట్రాన్స్‌ఫారంలు ఇస్తామని చెప్పలేదు. ఎన్ని వీల్తైతే అన్ని ఇస్తామని చెప్పాను. 300లు ఇచ్చారనే మాట చెప్పలేదు. ప్రత్యేక శ్రద్ధ చూపించి పంపించాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– మినిమమ్ 300 ఇస్తామని ఆ రోజు ఒప్పుకోవడం జరిగింది

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మాగ్జిమమ్ అని అన్నాను.

## ఉపాధి హామీ పథకం

98—

*9096–సర్వశ్రీ కె.ఆర్. సురేష రెడ్డి, కె.వి. నేర్సిరెడ్డి (గురజాల):– పంచాయితీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిరుద్యోగులకు ఉపాధిహామీ పథకం ప్రారంభించనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆరు జిల్లాల్లో ప్రారంభించనున్న ప్రై పథకానికి 12 కోట్ల రూపాయలను ప్రత్యేకించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఆ పథకం వివరాలు ఏమిటి?

పంచాయతీ రాజ్ శాఖమంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ, ఈ పథకానికి తుదిరూపమివ్వడమతున్నది.

(ఆ), (ఇ) ఈ ప్రశ్నలకు తావు లేదు.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:– ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ఈ 9–౦ ఉపాధిహామీ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టినందుకు నా ధన్యవాదాలు. ఉ ముఖ్యంగా ఏ ఉద్దేశంలో ఈ స్కీమును ఇంప్లిమెంట్ చెయ్యాలనే ఆలోచన వచ్చినా, 'నాట్ ఫైనలైజ్' అనే మాట మంత్రిగారు చెప్పారు. ఏ స్టేజిలో ఉంది? ఎప్పటికి ఫైనలైజ్ అవుతుంది? అయితే, ఈ స్కీము క్రింద ఎంత మందికి లాభం కలిగే అవకాశం ఉంది?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యులకు బాగా తెలుసు. అక్టోబరు 2వ తేదీన రెండు క్రొత్త స్కీములను లాంచ్ చెయ్యడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో చేశారు. 1. ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీము, 2. ఇంటెన్సివ్ జె. ఆర్. వై. స్కీము. ఇవి రెండూ ప్రధానంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రమేయంతో, 80 శాతం కేంద్రప్రభుత్వం, 20 శాతం రాష్ట్రప్రభుత్వం ఖర్చుతో ఇంట్రడ్యూస్ చెయ్యడం జరిగింది. ఈ రెండు స్కీములు, డ్రాట్ ప్రోన్ ఏరియాలలో 120 బ్లాక్స్‌ను కవర్ చేస్తూ ఈ స్కీము క్రిందకు తేవడం జరిగింది. మిగతా ప్రాంతాల్లో కూడా ఇంప్లిమెంట్ చెయ్యాలని సి. ఎం. గారు గ్రామాలలో ఉన్న 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి నాన్ టెక్నికల్ ఉపాధి కల్పనా పథకం క్రింద ఇవ్వాలనే ఉద్దేశంతో దీనికి తుదిరూపం ఇవ్వడం జరుగుతోంది. త్వరలోనే దీనికి ఒక రూపం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. వి. నర్సిరెడ్డి:– గుంటూరు జిల్లాలో కూడా కొన్ని మండలాలు కరువు పిడిత ప్రాంతాలలోకి వచ్చాయి. ఆ ప్రాంతాలలో ఈ స్కీములు ఇంక్లూడ్ చెయ్యలేదు. ప్రభుత్వం ఆ మండలాలను కూడా ఈ ఉపాధి పథకం హామీ క్రింద చేరుస్తారా?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:– నేను నా జవాబులోనే మనవి చేశాను. డి. పి. ఎ. పి బ్లాక్స్‌గా నిర్ణయించబడిన 120 బ్లాక్స్‌లో వీటిని ఇంప్లిమెంట్ చెయ్యడం జరుగుతుంది. బ్లాక్స్ అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెక్క ప్రకారం పాత బ్లాక్స్ ప్రకారం జరుగుతుంది. మొత్తం 330 బ్లాక్స్‌లో 120 కవర్ అయితే, మిగత 210 బ్లాక్స్ ఉంటాయి. వాటిలో కూడా ఈ ప్రపోజ్ చేసే స్కీమును కవర్ చేయడానికి ఒక రూపం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. నర్సిరెడ్డి గారు చెప్పిన ప్రాంతమంతా కవర్ అవుతుంది. ప్రభుత్వం యొక్క ముఖ్యమైన ఉద్దేశం సెంట్రల్, స్టేట్ స్కీము క్రింద అందరికి సమానంగా చెయ్యాలని, గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులకు ఆశాకిరణంగా, గ్రామాలను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ ఆశయం.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:– స్పెషల్ జె. ఆర్. వై. పథకం క్రింద ఇరిగేషన్ ఇంకా ఇతర కార్యక్రమాలు చేపట్టాలని మెదక్ జిల్లాకు కూడా ఆదేశాలు వచ్చాయి. దానిని విరమించుకున్న పర్యవసానంగా చేపట్టిన పనులు ఆగిపోయాయి. మొదటి ఆదేశాల ప్రకారం ఉపాధిహామీ పథకం క్రింద స్పెషల్ జె. ఆర్. వై. క్రింద ఇరిగేషన్, రోడ్స్, ఇతర కార్యక్రమాలన్ని కూడా ఎస్టిమేట్స్ తయారుచేసి పంపమని చెప్పారు. కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశాలిచ్చారు. ఆ ప్రకారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ

మధ్యలో 9 జిల్లాలలో తీసుకున్నామని మిగతా జిల్లాలో తీసుకోలేదని అదేశాలిచ్చారు, కాబట్టి ప్రత్యేకంగా జె.ఆర్.వై. క్రింద వెంటనే డబ్బు రిలీజ్ చేసి, చెప్పిన కార్యక్రమాలు చేపట్టడానికి హామీ ఇస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:–గౌరవ సభ్యులు నా జవాబు అర్థం చేసుకున్నట్లు లేదు. నేను మనవిచేశాను. ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీం క్రింద 120 బ్లాక్స్ కవర్ అయినాయి. ఇంటెన్సిన్ జె.ఆర్.వై. క్రింద 9 జిల్లాలు కవర్ అయినాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం వాటిని సెలెక్ట్ చేశాము. వారే ఫైనలైజ్ చేశారు. మిగతా వాటి విషయంలో కూడా చెయ్యాలని ముఖ్యమంత్రిగారు ఉద్దేశించి మిగతా ఫండ్స్ పూలప్ చేసి దీనికొక రూపాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాము. దాని వల్ల అన్ని ప్రాంతాలూ కవర్ అవుతాయి. మెదక్ జిల్లాలో పెట్టడం, తీసేయడం అన్న సమస్య ఉత్పన్నం కాదు. అందరూ కవర్ అవుతారు. కొంత ఓపిక పట్టాలి.

శ్రీ సిహెచ్. రామచంద్ర రావు:– ఇంటెన్సివ్ జె.ఆర్.వై. క్రింద కేంద్ర ప్రభుత్వం షేర్ ఎంత? రాష్ట్రప్రభుత్వం షేర్ ఎంత? ఎంత మంది కవర్ అయినారు. ఎంత మొత్తం కేంద్రం ఇచ్చింది? ఇందులో రైస్ కూడా పెడుతున్న మాట వాస్తవమా? బజారు రేటుకీ, దీనికీ తేడా ఉంది. బజారు రేటు ఎక్కువగా ఉండడం వల్ల గిట్టుబాటు సమస్య వస్తోంది. సమాధానమేమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఈ ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత పెడుతున్నాయన్నారు. ఆ వివరాలు వ్రాసి వారికి ఇస్తాను. రైస్ విషయం చెప్పారు. ఆ రైస్ విషయంలో వారు చెప్పింది వాస్తవం. మొదట కొన్ని ఇబ్బందులకులోనయిన మాట వాస్తవమే. తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రమేయంతో కేంద్రంలో కొన్ని చర్యల ఫలితంగా 'రైస్ హాస్ బీన్ మేడ్ ఆప్షన్' ఇష్టం ఉంటే తీసుకోవచ్చు. లేకపోతే లేదు. లేదా క్యాష్ కాంపొనెంట్‌లో తీసుకోవచ్చు. ఎటువంటి ఇబ్బంది లేదు. వారు చెప్పిన వివరాలు కావాలంటే టైం పడుతుంది. వారికి వ్రాస్తాను.

శ్రీ కె. విద్యాధర రావు (చింతలపూడి):– మా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఎప్పుడూ వాస్తవాలు చెప్పరు. పరస్పర విరుద్ధంగా సమాధానం ఏ విధంగా చెప్పారో చూడండి. 'నిరుద్యోగుల కోసం ఉపాధి హామీ పథకం ప్రారంభిస్తున్న మాట నిజమేనా' అంటే, అవును, తుదిరూపమివ్వడం అవుతున్నది' అన్నారు. 'ఆరు జిల్లాలలో దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నారా అంటే, 'తావు లేదు'. అన్నారు. అక్టోబరులో లాంచ్ చేశామని అన్నారు. 120 బ్లాక్స్‌లో ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీము క్రింద, 9 జిల్లాలలో డి.పి.ఎ.పి. క్రింద తీసుకునేట్లు చెప్పారు. అవి ఓవర్ ల్యాపింగ్ అయినాయి. మంత్రిగారు కావాలని కొన్ని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూ, కోస్టల్ ఆంధ్రను ఓవర్‌లుక్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాలను ఓవర్‌లుక్ చేస్తున్నారు. ప్రశ్న క్లియర్‌గా ఉంది. 120 బ్లాకుల

వివరాలు, 9 జిల్లాల వివరాలు టేబుల్ మీద పెడతారా? పెట్టమనండి. ఈ సంవత్సరం ఇంత వరకు డ్రౌట్ ఎఫెక్టెడ్ మండలాలను డిక్లేర్ చెయ్యలేదు. నార్మ్స్ వచ్చాయి. నవంబరులో చేస్తామన్నారు. నవంబరు, 93 అయిపోయింది. నా ప్రశ్న క్లియర్‌గా ఉంది. You have not declared the drought affected districts though 9–10
you got report in February, 1991. We would like to know that what schemes are covered in the drought affected districts of which you have got norms in November, 1993 in all the mandals. In respect of certain districts the Government is showing partisan interest. ఆ తరువాత 120 మండలాలేవి? ఆ 6 జిల్లాల పేర్లు చెప్పమనండి. డ్రౌట్ క్రింద ఎన్ని మండలాలను డిక్లేర్ చెయ్యబోతున్నారు?

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:– విద్యాధరరావు గారు ప్రశ్న వేస్తుంటే ఆశ్చర్యం వస్తోంది ఒకవైపు. మరొకవైపు బాధ కలుగుతుంది. మిగతా సభ్యులు చాలా చక్కగా అర్థం చేసుకున్నారు. ఆయన కూడా అర్థం చేసుకుని ఉంటారని అనుకున్నాను. బేసిక్ థింగ్స్ అర్థం చేసుకోలేదంటే బాధగా ఉంది. ప్రతిపక్ష ఉపనాయకులు ఇంత సింపుల్ ఆన్సర్‌ని అర్థం చేసుకోలేదు. Perhaps, he is trying to plead ignorance for the purpose of putting the question. Certain people drive pleasure in putting questions. Some sort of cruel pleasure they will derive. Some other people will derive some sort of pleasure in the process of putting some supplementary. ముందే చెప్పాను. మొత్తం బ్లాక్స్ 330 ఉంటే ఎర్లియర్ పంచాయతి సమితి బ్లాక్స్ ఇవి – వీటిలో కేంద్రప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం 120 బ్లాక్స్‌లో ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీము క్రింద కవర్ అయినాయి. నేనన్నది జె.ఆర్.వై. క్రింద, డి.పి.ఎ.పి. క్రింద అన్నాను కాని డ్రౌట్ ఎఫెక్టెడ్ అని చెప్పలేదు. ఈరోజు చేసింది అది కాదు. ఎప్పుడో నిర్ణయం అయింది. 9 జిల్లాలలో ఇంటెన్సివ్ జె.ఆర్.వై. క్రింద అన్నాను. దానిని కూడా కేంద్ర ప్రభుత్వం పాట్రన్, నార్మ్స్ ప్రకారం, వారు నిర్ణయించి చెప్పారు. వారు ఇచ్చినవే కానీ మేము చేసింది లేదు. 80 శాతం కేంద్రము, 20 శాతం రాష్ట్రము భరిస్తుంది. డ్రౌట్ క్రింద ఎప్పుడు డిక్లేర్ చేస్తారు అంటే బోడిగుండుకు మోకాలిచిప్పకు ముడిపెట్టినట్లు ఉంది. దానికీ, దీనికీ సంబంధం లేదు. నిజం చెప్పాలంటే. He must appreciate the State Government that inspite of the difficulties what we have been facing, keeping in view the exigencies, we have decided. Here is a case where 120 blocks under DPAP and 9 districts under intensive JRY are covered. There are some more areas which are to be covered yet. They must also fall on part with other districts. తెలంగాణా, రాయలసీమ, కోస్తా అనే ఆలోచన రారాదనే ఉద్దేశంతో అన్నీ కవర్ చెయ్యాలని ప్రభుత్వం చూస్తున్నది. They must lend an appreciating hand to us. They must try to support us. They

must try to stand by us in implementing the scheme. దాని కోసం విద్యాధర రావుగారికి మనవి చేస్తున్నాను. There is no question of showing any partisan interest on any one. All will be treated to get equal benefit. The State Government is contemplating to launch the Scheme అని గౌరవ సభ్యులకు మరొకసారి మనవి చేస్తున్నాను. We are working out the modalities and giving shape to that.

Sri K. Vidyadhara Rao:- Sir, the Minister derives pleasure in diverting the issues. He has rightly said that certain people derive pleasure in putting some sort of questions. Definitely, I take pleasure in exposing the Government. I have clearly asked. 120 బ్లాక్స్ లిస్టు ఇవ్వండి. 9 డి.పి.ఎ.పి. జిల్లాల పేర్లు చెప్పండి. అన్ని ప్రాంతాలను కవర్ చేసే ప్రయత్నం చేస్తమన్నారు. ఈ ప్రొజెక్షన్స్ చెప్పండి. You put on paper and give us. On paper you said 'does not arise' and 'it is being though of'. అక్టోబరులో లాంచ్ అయిందని అన్నారు. 120 బ్లాక్స్ అన్నారు. You give us the list. Let it be placed on the table of the House. Let the people know what are the intentions of the Government, what are the Central Government sanctions and what are the State Government provisions. అది చెప్పండి. పిట్ట కథలు చెబితే ప్రయోజనమేమిటి?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- 120 పేర్లు చదవడం అంటే ఇబ్బంది. వ్రాసి పంపుతాను. 9 జిల్లాల పేర్లు చెబుతాను. 1. అదిలాబాదు 2. మహబూబ్‌నగర్ 3. వరంగల్ 4. ఖమ్మం 5. తూర్పు గోదావరి 6. నల్గొండ 7. ప్రకాశం 8. అనంతపూర్ 9. కర్నూల్ ఇది ఇంటెన్సివ్ జె.ఆర్.వై. క్రింద కవర్ అయినాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధర రావు:- టేబుల్ మీద 120 బ్లాక్స్ లిస్టు పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్:- ముందే చెప్పారు పెడతామని.

(Interruptions)

No. This is not the way. మరొక రూపంలో రండి.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, the Hon'ble Minister, during his detailed reply, has pointed out one important factor regarding the employment guarantee scheme. My question is whether the Government identified the unemployed non-technical people. If so, what is the number of people identified and what will be the quantum of funds proposed to be provided. What would be the type of scheme which the Government will take up as part of the employment guarantee scheme?

(Interruption)

Sir, what I would like to know is, as a part of the employment guarantee scheme what type of schemes will be taken to create employment generation for non-technical people living in the rural areas. What will be the quantum of funds and by what time the scheme will be finalised?

Sri D.K. Samarasimha Reddy:- My answer is very clear on this. The scheme is under the process of finalisation. We are giving shape to this. After the scheme is finalised and the shape is given we will give out the details. I Can assure all the Hon'ble Members that we will try to cover all the rural areas for the benefit of whom the scheme is intended to be covered. This is my submission to the House.

Mr. Speaker:- Next question

(శ్రీ డి. శివరామరాజు, శ్రీ టి. సత్యనారాయణ మూర్తి, శ్రీమతి కె. ప్రతిభా భారతి మరియు శ్రీమతి పి. అరుణమ్మలు మరిన్ని ఉప-ప్రశ్నలు వేయడానికి ప్రయత్నించారు)

---

మిస్టర్ స్పీకర్:- నేను హెల్ప్‌లెస్‌గా ఇంకొక క్వశ్చన్‌కు పోయినపుడు, మీరు కూడ 9-20
సహకరించాలి. కూర్చోండి సీట్లలో. ఇందులో మీ పేరు కూడ లేదు. అయినా మీ డిప్యూటీ ఉ లీడర్ మాట్లాడారు. ఒకసారైనా అర్థం చేసుకోవాలి. బేసిక్ ప్రిన్సిపుల్స్ నేర్చుకొని రండి. ఒక్క క్వశ్చన్‌కే 20 నిమిషాలు ఇచ్చారు. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ డి. శివరామరాజు:- డిప్యూటీ లీడర్‌కు ఇస్తే, మేము ఎందుకు ఇక్కడకు వచ్చామండి? సినిమా చూడాటానికి వచ్చామా? మేము మెంబర్స్ కాదా?

Mr. Speaker:- Please resume your seat. Otherwise I have to take serious action against you.

### తిరుపతిలో కల్లు, బ్రాందీ షాపుల మూసివేత

99—

*9286—శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అబ్కారీ,మద్యపాన నిషేధశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 18.1.1994న తేదీన చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో కల్లు, బ్రాందీ షాపులన్నిటిని మూసివేసి, సీలుచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికిగల కారణాలు ఏమి?

అబ్కారీ మద్య నిషేధ శాఖ మంత్రి (శ్రీ జి. వెంకటరెడ్డి):-(అ) (ఆ) 18-1-1994వ తేది "డ్రైడే" అయినందున బ్రాందీషాపులను మాత్రమే మూసి వేయడమయింది. కల్లుదుకాణాలు మూయలేదు. అబ్కారీ అధికారులకు కొన్ని ఫిర్యాదులు అందినకారణంగా, వారు మరుసటి రోజు దుకాణాలు తెరచినప్పుడు సరిఅయిన శాంపుల్స్ సేకరించడానికి వీలుగా, 18.1.1994న ఐ.ఎం.ఎల్.షాపులకు సీల్సు వేశారు.

శ్రీ చినమల్లయ్య:-అధ్యక్ష, డ్రైడే అయింనందువల్ల లోకల్ అధికారులు కల్లును కూడ బంద్ చేస్తున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. అయినప్పటికీ, దానిపైన ఏలాంటి చర్య తీసుకోలేదు. దాని వల్ల లోకల్‌గా ఉండే కార్మికులకు, సొసైటీలకు విపరీతమైన నష్టం వాటిల్లుతున్నది. అటువంటి నష్టాన్ని ప్రభుత్వం భరించడానికి ఏమైన చర్య తీసుకొంటుందా? అదే విధంగా అసందర్భానుసారంగా, అనేక బంద్‌లు జరుగుతున్నప్పుడు, కల్లు దుకాణాలను బంద్ వేయకుండా ప్రభుత్వం సరైన చర్య తీసుకోవడానికి ఆలోచిస్తున్నదా? బంద్‌ల వల్ల గీత కార్మికుల జీవనభృతికి కలిగే ఇబ్బందులను తొలగించడానికి మంత్రిగారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ జి. వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, మొదటి ప్రశ్న 18-1-1994వ తేదీన కల్లు దుకాణాలు మూసివేశారా లేదా అని అడిగారు. కల్లు దుకాణాలకు సంబంధించినంతవరకు, ఆ రోజు మూసి వేయలేదు. కాని 17-1-94వ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటలకు కల్తీ కల్లు త్రాగి ఇద్దరు చనిపోయారని ఒక వదంతి రావడంతో సాయంత్రం నాలుగు గంటలకు కల్లు దుకాణాలను మూసివేశారు. 18వ తేదీన మూసి వేయలేదని నేను స్పష్టంగా చెప్పాను..దానిని గురించి అనుమానం లేదు. That is the only point which I would like to stress, Sir.

శ్రీ డి. చిన్నమల్లయ్య:–వారే ఒప్పుకొంటున్నారు 18వ తేదీన బంద్ చేయలేదు, 17వ తేదీన బంద్ చేశామని. కాని లోకల్ అధికారులు 17, 18న కూడ బంద్ చేయించారు. ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి కూడ తీసుకొని రావడం జరిగింది. అయినప్పటికీ దానిపైన చర్య తీసుకోనే లేదు. అసందర్భ బంద్‌లను నిలుపుదల చేయడానికి ఏమైన ఉత్తర్వులు జారీ చేస్తారా? బంద్ జరిగిన రోజుల్లో కలిగే నష్టాన్ని నష్టపరిహార రూపంలో కార్మికులకు, సొసైటీలకు ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి. వెంకటరెడ్డి:– కల్తీ కల్లు త్రాగి లేకపోతే కల్తీ సారా త్రాగి ఏవరైనా చనిపోయారని వార్తలు వస్తే, కల్లు దుకాణాలు, సారా దుకాణాలు మూసి వేయకపోతే, మీరే అంటారు, "మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు, మీరు చూస్తూ కూర్చొన్నారు" అని. కాబట్టి అటువంటి పద్ధతి కాకుండా, ముందు జాగ్రత్తను దృష్టిలో పెట్టుకొని, చనిపోయారనే వార్తలు రాగానే, 17వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కల్లు దుకాణాలను మూసి వేయడం జరిగింది. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి కూడ వచ్చింది, దానికి సంబంధించి రికార్డులు మా దగ్గర ఉన్నాయి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– సార్! తిరుపతిలో కల్తీ కల్లు త్రాగి నల్గురు చనిపోయారన్న మాట వాస్తవమేనా? తిరుపతి పట్టణంలో గల బ్రాందీ దుకాణాలు నుండి శాంపిల్స్ తీసుకొని క్షుణ్ణంగా టెస్ట్ తరువాత కల్తీ అని తేలినా యాక్షన్ తీసుకోకపోవడం నిజమేనా? తరువాత మీ ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామంటున్నారు కాబట్టి, పుణ్యక్షేత్రమైన తిరుపతి–తిరుమలలోనైనా మొట్టమొదటగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తారా?

శ్రీ జి. వెంకటరెడ్డి:– ప్రభుత్వం విధానం ఏమిటో మీకు బాగా తెలుసు, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అంచెలవారీగా అమలుపరచాలని, అందులో భాగంగా ప్రప్రథమంగా సారాను నిషేధించాం. సభ్యులు కోరినట్లుగా తిరుపతి పట్టణంలో కల్లు, బ్రాందీ దుకాణాలను మూసి వేసే ప్రతిపాదన ఇప్పట్లో పరిశీలనలో లేదు. సంపూర్ణ మద్యపాన నిషేధించాలని నిర్ణయం తీసుకొన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతోబాటు ఆటోమేటిక్‌గా తిరుపతిలో కూడ అమలు చేయడం జరుగుతుంది. రెండవది ఏమిటంటే, నల్గురు కల్తీ కల్లు త్రాగి చనిపోయారన్నది అవాస్తవం. 17–1–94న తేదీన కల్తీ కల్లు త్రాగి ఇద్దరు చనిపోయారని 18వ తేదీన పత్రికల్లో వచ్చింది. దానిని ఆధారంగా చేసుకొని వెంటనే డెడ్ బాడీలను పోస్టుమార్టం చేయడం జరిగింది. నాలుగు కల్లు షాపుల నుండి శాంపిల్స్ తీసుకొని, కెమికల్ ఎగ్జామినేషన్ కొరకు పంపడం జరిగింది. చనిపోయిన ఇద్దరు వ్యక్తులు త్రాగిన కల్తీని మరియు వారి స్కెల్‌ను పరీక్ష చేసిన తరువాత their deaths are considered to be natural. We are waiting for the report of the forensic test.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- మేము మంత్రిగారిని క్లియర్‌గా అడిగాం. ఆయన దానికి ఒక గంట సేపు సమాధానం చెప్పారు. అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలో మీకు కూడ ఇంటరెస్టు ఉంది. మేము మంత్రిగారిని అడిగింది వెరీ సింపుల్ క్వశ్చన్ - టోటల్ ప్రొహిబిషన్ పెడతామంటున్నారు. తిరుపతి పిలిగ్రిమేజ్ సెంటర్ కాబట్టి, కొండపైన పవిత్రతను కాపాడవలసిన అవసరం ఉంది. నిన్న కూడ కొంత మంది ఫిర్యాదు చేశారు కొండపైన బ్రాందీలను అమ్మే పరిస్థితి ఏర్పడుతున్నదని. కాబట్టి మిమ్మల్ని అడిగేది దయచేసి మీరు తిరుమల - తిరుపతి మరియు దాని చుట్టుప్రక్కల "డ్రై జోన్" గా పెట్టి టోటల్ ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేస్తారా ?

Sri G. Venkata Reddy:- Sir, we will examine this aspect in detail and we will take proper decision at the appropriate time.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎప్పుడు చేస్తారండి? మీరు వెళ్లిపోయిన తరువాతనా? మీరు వెళ్లిపోయిన తరువాత మేమే చేస్తాం.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యుల విజ్ఞప్తి మేరకు 9142వ ప్రశ్నను వాయిదా వేయడమయినది.

కార్పొరేషన్లకు "ఎగుమతుల సంస్థ" (ఎక్స్‌పోర్టు హౌస్) హోదా

101—

*9160—శ్రీ కె.వి. నర్సిరెడ్డి:- భారీ పరిశ్రమలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అర్హత ఉన్న రాష్ట్ర కార్పొరేషన్లకు 'ఎగుమతుల సంస్థ' (ఎక్స్‌పోర్టు హౌస్) హోదా కల్పించవలసినదిగా కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులనిచ్చినదా;

చక్కెర, వాణిజ్యం మరియు ఎగుమతుల అభివృద్ధిశాఖ మంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):- అవునండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ, హైదరాబాద్. మార్కెటింగు అభివృద్ధి సహాయం, విదేశాలలో విక్రయాల పర్యటనలు, విదేశాలలో ఉత్సవాలు/ప్రదర్శనలలో

పాల్గొనడం, విదేశాలలో ఉపయోగించేందుకు ప్రచురణలను రూపొందించడం, విదేశీ ప్రసార పద్ధతులలో వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం వంటి వివిధ అభివృద్ధి కార్యకలాపాల ఖర్చులు భరించడానికి ఈ సంస్థకు సహాయక గ్రాంటు సౌకర్యం ఉంటుంది.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ సలహామేరకు "ఎక్స్‌పోర్ట్ హౌజ్ స్టేటస్" మన రాష్ట్రంలో ఏయే కార్పొరేషన్లకు ఇచ్చింది మంత్రిగారు వివరించలేదు. వాటి పేర్లను చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే, ఆ స్టేటస్ వల్ల ఆ కార్పొరేషన్లకు జరిగేటటువంటి ఉపయోగం ఏమిటి? ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడ కలిగే ఉపయోగం ఏమిటి?

శ్రీ పి. సాంబశివరాజు:– మన రాష్ట్రంలో ఎ.పి.ఎస్. ట్రేడింగ్ కార్పొరేషన్‌కు మాత్రమే ఎక్స్‌పోర్ట్ హౌస్ స్టేటస్ యివ్వడం జరిగింది. దాని వల్ల మార్కెట్ సర్వే వేయడానికి, ఎగ్జిబిషన్సులో పాల్గొనడానికి, డెలిగేషన్సును విదేశాలకు పంపించడానికి, సేల్సు టీమ్సును విదేశాలకు పంపించడానికి, ఎక్స్‌పోర్టు పబ్లిసిటీ యివ్వడానికి, విదేశాలలో ఆఫీసులు ప్రారంభించడానికి ఈ నిధులు సమకూర్చడం జరిగిందని మనవి చేస్తున్నాను. 9–30 ఉ

Mr. Speaker:- Question No. 9126 was postponed on the request of the Member.

Yes. Question No. 9165, Minister for Panchayat Raj...

### పంచాయితీలలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ఇంటిపన్ను

103—

*9165–(అర్)–సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), ఎస్.ఎస్.ఆర్.కె. ప్రసాద్ (మాచెర్ల), కె. మోహన రావు (పాతపట్నం):– పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పంచాయితీరాజ్ పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వభవనాలపై పంచాయితీలకు ఇంటిపన్ను చెల్లించవల్సిఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, పంచాయితీలకు చెల్లించవల్సి ఉన్న ఇంటి పన్నును వెంటనే చెల్లించ వల్సిందిగా అన్ని శాఖలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- గ్రామ పంచాయతీలు బాగా వుండాలని అందరూ కోరుకుంటారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అయితే చక్కగా గ్రామ పంచాయతీలు డబ్బు వసూలు చేస్తాయి. మరి ప్రభుత్వభవనాలకు అద్దె చెల్లించకపోతే ఎలా? గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఎంత సొమ్ము చెల్లించాలి? సొమ్ము చెల్లించాలని అదేశాలు జారీ చేశారా అంటే అవునండీ అన్నారు. ఎప్పటిలోగా చెల్లించాలని అదేశాలు జారీ చేశారు? ఆ జి.ఓ. నెంబరు ఎంత?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ పన్ను వసూలుకు సంబంధించి ఒక విధానం వుందని గౌరవ సభ్యులకు తెలుసు. గ్రామపంచాయతీ చట్టంలో సెక్షను 69 కింద ఏ దామాషా మీద, ఏ నిర్దేశిక సూత్రాల మీద, ఎంత వసూలు చేయాలో వివరంగా అందులో పొందుపరచడం జరిగింది. ఇక గవర్నమెంటు - బిల్డింగుల నిమిత్తం ఎంత పన్ను బకాయి వుందని, ఎంత వసూలు అయిందని వివరాలు అడిగారు. నావద్ద సమాచారం ప్రకారం, 1990-91 లో రూ. 1 కోటి 74 లక్షల 89 రూపాయలు గవర్నమెంటు బిల్డింగుల వసూలు కావలసి వుంది. రూ. 88.77 లక్షలు మాత్రం వసూలయింది. బ్యాలన్సు రూ 86.12 లక్షలు వుంది. అలాగే 1991-92 లో రూ. 181 24 లక్షలకు గాను యింకా బ్యాలన్సు వసూలుకావలసింది రూ. 96.35 లక్షలు 1992-93లో రూ. 223.70 వసూలు కావలసివుంటే రూ. 104.54 లక్షలు యింకా బ్యాలన్సు వుంది. 1992-93లో నేను యిచ్చిన వివరాల ప్రకారం స్టేటు, సెంట్రల్ గవర్నమెంటు బిల్డింగుల మొత్తం తీసుకుంటే ఈ మొత్తం రూ: 104.59 లక్షలు. ఇందులో రూ. 8.91 సెంట్రల్ గవర్నమెంటు నుంచి రావలసింది అని మనవి చేస్తున్నాను. వీటి వసూలు కొరకు ప్రభుత్వం నుంచి మెమో నెం. 7425/ పంచాయత్స్/III/ఎ.1/94/2. తేది. 25-2-94 క్రింద జిల్లా కలెక్టర్లకు దీనికి సంబంధించి అదేశాలు జారీ చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైంది.

వాటర్ మీటర్లను పరీక్షించే బాధ్యతను హైదరాబాద్ మెట్రో నీటిసరఫరా, మురుగు న నీటిపారుదల మండలికి అప్పగించుట

104—

*9060- శ్రీ డి. కిరణ్ కుమార్ (అంప్పంపేట):- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లో నివసిస్తున్న పెక్కుమంది తమ వాటర్ మీటర్లను పరీక్ష చేయించు కోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, చెల్లింపుచ్చే వాటర్ మీటర్లను పరీక్షించే బాధ్యతను హైదరాబాద్ మెట్రో నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదల మండలికి అప్పగించటానికి ప్రభుత్వం యోచిస్తుందా; లేనిచో, అందుకు కారణములు ఏమి?

పురపాలకశాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) కాదండి.

(ఆ) హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి వాటర్ మీటర్ల టెస్టింగును ఇప్పటికే చేపట్టి ఉన్నందున ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:– అధ్యక్షా, ఈ జంటనగరాలలో చాలా ప్రాంతాలలో వాటర్ మీటర్లు చెడిపోయి, పాత లెక్కల ప్రకారమే ఒక ఫిగరుకు వచ్చి ప్రతి నెలా కూడా ఈ విధంగా ఈ వాటర్ మీటరింగు, వాటర్ బిల్లులు తయారుచేయడం జరుగుతోంది. చెడిపోయిన మీటర్సు మీద ఏదైన ఎసెస్‌మెంటు ప్రభుత్వం చేశారా? చేస్తే చెడిపోయిన మీటర్లు రిప్లేస్ చేసుకుని జనరల్ రీడింగు కాకుండా చర్యలు తీసుకుంటున్నారా?

Sri M. Narasimha Reddy:– Sir as per the provision under Section-22 of Hyderabad Metro Water Board, all the private connections shall be metered. తప్పనిసరిగా మీటర్ తీసుకోవాలి. The metre shall be of the type approved by the General Manager of Hyderabad Metro Water Board. The consumer has to get the metre tested by the board before it is fixed on to the pipe connection. సభ్యులు శ్రీ సురేష్‌రెడ్డి గారు అడిగినదానికి సమాధానం ఏమిటంటే, ఈ యిబ్బంది వాళ్ళకు లేకుండా మెట్రోవాటర్ బోర్డు సప్లై చేస్తుందని చెప్పాం. కాని కొంతమంది కోర్టులకువెళ్ళి అయ్యా, మీటర్లుకూడా తప్పనిసరిగా వాళ్ళదగరనే కొనాలంటే ఎలా అని, ఎక్కడైనా కొనుక్కోడానికి కోర్టుల నుంచి అనుమతి తెచ్చుకున్నారు. మీరుఎక్కడైనా కొనుక్కోవచ్చు గానీ టెస్టింగు మాత్రం మెట్రోవాటర్‌బోర్డు వారే చేయాలని అన్నారు. బయట నాసిరకం మీటర్లు కొంటున్నారు. అవి 6 మాసాలు పనిచేస్తున్నాయి. చెడిపోతున్నాయి. అసిఫ్‌నగర్ ఫిల్టర్ ప్రిమిసెస్‌లో ఒక వర్కుషాపు వుంది. గోషామహల్, మారేడుపల్లి, యుసుఫ్‌గూడ, కంట్రోల్‌రూముల వద్ద మీటరు తెస్తే వాటిని రిపేరు చేసి వినియోగదారుల యింటికి పంపించి అక్కడ ఫిక్సు చేస్తున్నాం. మెట్రోవాటర్ బోర్డు వాళ్ళు సప్లై చేసిన మీటర్లు అయితే ఫ్రీ ఆఫ్ ఛార్జిగా రిపేరు చేస్తున్నాం. 50 రూపాయలు మీటరు టెస్టింగ్ ఛార్జెస్ కట్టినపుడు తీసుకుపోయి అక్కడే పెడుతున్నాం. బైట కొన్నవాళ్ళు బయటనే రిపేరు చేసుకుంటున్నారు. మళ్ళీ టెస్టింగుకు తీసుకువచ్చి రూ. 50 చెల్లిస్తే తీసుకుపోయి ఫిక్సు చేస్తున్నాం. వాస్తవానికి సురేష్‌రెడ్డి గారు చెప్పినట్లు ఎక్కడ రిపేర్లు కాలేకపోతున్నాయో అక్కడ మాత్రం వాటి పాత యావరేజి తీసుకుని ఆ ఛార్జీలు మేము వేస్తున్నాం.

## సభాకార్యక్రమము

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించింది. 9-40
నిన్ననే లాటరీ సమస్య మీద చర్చ జరిగింది. నేను ప్రస్తావించబోయే సమస్య అనేజా ఉ.
ఫైనాన్షియల్ కన్సల్టింగ్ సర్వీసెస్ అనే అనాధరైజ్డ్ సంస్థ పనిచేస్తున్నది. ఈ సంస్థ 1989

నుండి ఉంది. దీనిని నడిపేవారు ఇండ్రజిత్ అనేజా, అయన కుమారుడు వీరు పంజాబీ వాసులు. ఏ రకమయిన లైసెన్స్ లేదు. వీళ్ళు వడ్డీవ్యాపారం చేస్తున్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసుకుంటున్నారు. ఇది రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్‌కు, కంపెనీ రూల్స్‌కు భిన్నంగా చేస్తున్నారు. ఇదే కాకుండా ఇంకా ఎక్కువ పెట్టుబడి పొందడానికి లాటరీలను కూడా నడుపుతున్నారు. అది కూడా స్టాట్యుటరీ ప్రొవిజన్స్‌కు పూర్తిగా భిన్నమయింది. ఇంకా అనేకమంది ప్రజలను 30 శాతం వడ్డీ అని నెల నెలా నూటికి నూరుపాళ్ళు సాధించవచ్చు అని ఎడ్వర్టైజ్ చేస్తున్నారు. ఈనాడు, న్యూస్‌టైం, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ ఇంకా అనేక రకాలయిన పెద్ద పత్రికలలో పెద్దఎత్తున ఎడ్వర్టైజ్ చేస్తున్నారు. చాలామంది ఈ మోసానికి గురయినవాళ్ళు పోలీసువారికి కంప్లయింట్ ఇచ్చినా కేసు రిజిస్టర్ చేయడంలేదు. ఆఖరుకు ఒక అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి కె.పి. లీల ఈ మోసానికి గురయి ఎన్నో బాధలు పడితే, చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో 197/92 గా కేసు దాఖలుచేశారు. ఇంతవరకు చార్జిషీటు పెట్టలేదు. 92లో దాఖలయితే, 94 వరకు చార్జిషీటు పెట్టలేదు. కన్‌జ్యూమర్స్ ఫోరంలో దావా వేశారు. విచారణకు రాక ముందే ఆ ఫైల్ మాయం అయింది. వాస్తవానికి అరెస్టు చేయాలి. అఫీసు సీల్ వేయాలి. షేర్స్ సీల్ చేయాలి. తరువాత విచారణ జరపడానికి తగిన చర్యలు తీసుకోవాలి. లక్షలాది మంది ప్రజలను మోసం చేస్తున్నారు. నా దగ్గర పత్రిక ఎడ్వర్టైజ్‌మెంట్, దానికి సంబంధించిన కాగితాలు పంపుతున్నాను. కాబట్టి హోంమినిస్టరు గారు తక్షణమే పరిశీలనచేసి చర్యతీసుకొని వారంరోజులలో ఈ సభకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- నోట్ చేసుకొన్నాను.

(సంబంధిత పత్రాలను హోంశాఖమాత్యులకు అందజేయడం జరగింది)

శ్రీ డి. రాజగోపాల్:- నేను ప్రస్తావించబోయే విషయం సాంఘిక సంక్షేమ మంత్రి గారికి సంబంధించింది. వారు ప్రస్తుతం సభలో లేరుకాబట్టి వారిని పిలిపించవలసిందిగా కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు ఎయిడెడ్ కాలేజీలు ఉన్న మేనేజిమెంట్ ఎటాచ్‌డ్ హాస్టల్స్ కట్టించకపోవడం వలన విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సిల శ్రేయస్సు కోరుతున్నామని ప్రభుత్వం చెబుతోంది కాబట్టి ఈ ఎటాచెడ్ హాస్టల్స్ లేకపోవడం వలన ప్రభుత్వం ఇచ్చే రెండు వందల రూపాయలతో వారికి మెయిన్‌టెనెన్స్ చాలా కష్టం. అందువలన ఎయిడెడ్ కాలేజీలలో ఎటాచ్డ్ హాస్టల్స్ ఏర్పాటుచేయని వారికి ఎయిడ్ ఆపివేసి, తప్పనిసరిగా ఎటాచ్. హాస్టల్స్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. ఏలూరు లా కాలేజీలో ఎటాచ్‌డ్ హాస్టల్ లేనందువలన విద్యార్థులు నిరాహారదీక్ష చేస్తున్నారు. కాబట్టి తప్పనిసరిగా ఎటాచ్‌డ్ హాస్టల్ ఉండాలని జి.వో. ఇస్యూ చేయాలి. వెంటనే సదరు జి.వో ఇస్యూ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker Sir, I request the Hon'ble Home Minister to pay attention to this. Sir, the Point which I am going to rise is a very

important one. Sir, Drug Gangs have arrived in the twin cities from Bihar, Delhi, Uttar Pradesh, Madras and other places. Drugs like cocaine, Brown Sugar, LSD were freely available in the twin cities. Sir, even young boys and women are being used as drug pedlars to distribute these drugs. Sir another method adopted by these gangs is, first they distribute these drugs free of cost to the Truck-Drivers, Auto-drivers, Rickshaw Pullers. But once these people got addicted to drugs, then they are being charged by the drug dealers. Sir, it is a very serious matter. It is a question of our coming generation. I have already raised this matter in the Assembly, but till now no action has been taken on that. In Twin Cities these drugs are being supplied at every level. Even the workers in the factories are taking drugs. Auto-Drivers, Taxi-Drivers, Employees, Students etc., are addicting themselves to drugs. Sir,... it is a very ... serious matter... Sir, it is a question of our coming generation. I, therefore, request the Hon'ble Home Minister to take immediate steps to arrest these durg gangs. I also want to hear from the Hon'ble Home Minister that what action they are going to take in this matter. 4 years ago, I raised the same matter. But till now, I do not find any case booked, or any drug suppliers arrested or given punishment. I request the Hon'ble Home Minister to take immediate action in this matter.

Sri A. Dharma Rao:- Sir, I have noted down. I will definitely take action.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, నేను చెప్పేది రెవిన్యూ శాఖా మాత్యులు 9-50
పరిష్కరించవలసిన సమస్య. ఆంధ్ర రాష్ట్రంలోని అనేక మంది వ్యవసాయ కార్మికులు, దిన ఉ
కూలీలు, పేదలకు సంబంధించిన సమస్య. ప్రభుత్వం దీనిప్పైన తగు చర్య తీసుకోనందు వల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఈనాడు అననుకూలవాతావరణం ఏర్పడినటువంటి సమస్య. అనేక మంది తలడిల్లుల్లుతున్న సమస్య. ఇది ప్రధానంగా ఈ రాష్ట్రంలో భూముల సమస్య పరిష్కారం కాకుండా పెండింగులో ఉన్నందువల్ల నిరుద్యోగ సమస్య నిర్మూలన కాకుండా ఉండడం జరుగుతోంది. అందుకుగాను మిగులు భూముల పరిష్కారంకోసం సుప్రీంకోర్టు ఒక సలహా ఇచ్చింది. ఆ సలహా మేరకు ఈనాటివరకూ ఆంధ్ర రాష్ట్రంలో చట్టంలో మార్పులు తీసుకువచ్చి, భూములు పంపిణీ చేయడంలో వైఫల్యం చెందుతున్నారు. అడవులు లేని చోట్ల అడవులు పెంచే భూములలో చెట్లు పెంచేటందుకు కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వందానిని అమలు చేయడంలో వైఫల్యం చెందుతోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం దాని మీద చర్య తీసుకోలేదు. ప్రభుత్వ భూములు పేదలకు పంచకుండా పెండింగులో ఉంచబడ్డాయి. సముద్ర ప్రాంతంలో 60 శాతం, 40 శాతం అని మీమాంసతో పేద ప్రజలను వెళ్ళగొడుతున్నారు. దేవాదాయ భూములు కూడా పేదలకు ఇవ్వడం లేదు. ఇండ్ల స్థలాలు కూడా ఇవ్వడంలేదు. అలసత్వం చూపుతున్నారు. ఈ సమస్యలన్నిటిని పరిష్కారం చేయనందువల్ల ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కార్మికులు, దిన కూలీలు, 15వ తేది నుంచి 19వ తేది వరకు అవసరమైతే జైళ్ళకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. ఏ మాత్రం కూడా విడిచి పెట్టమని కోరకుండా జైళ్ళలో మ్రగ్గడానికి పేద ప్రజలు సిద్ధపడి, ఈ సమస్య పరిష్కారం చేయమని కోరుతున్నారు, ఆందోళన చెందుతున్నారు. ఆంధ్ర రాష్ట్రం అంతా గగ్గోలు చెందుతూ ఉంది. 45 సంవత్సరాల చరిత్రలో కాంగ్రెసు పరిష్కారం చేయలేదు కాబట్టి వారు జైళ్ళకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి ఈ సమస్యను పరిష్కారం చేయడానికి వెంటనే పూనుకోవలసిందిగా రెవిన్యూ శాఖా మంత్రి గారిని నేను కోరుతున్నాను. లేదా, 15 నుంచి 19 వరకు జరిగే సత్యాగ్రహాన్ని ఉధృతం చేసిన వారు అవుతారు. ప్రభుత్వమే తీనికి బాధ్యతవహించవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. 15 నుంచి 19 వరకు అక్షలాది ప్రజలు జైళ్ళకు పోదలచుకున్నారు. ఇది చాలా కఠినమైన సమస్య.

మిస్టర్ స్పీకర్:- సమస్య పెద్దదే అయినా, మీరు కొంచం నెమ్మదిగా మాట్లాడండి. మినిష్టర్ ఫర్ రెవిన్యూ.

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ కె. రామిరెడ్డి):- అధ్యక్షా, వారు చెప్పిన పాయింట్స్ అన్నీ నోట్ చేసుకున్నాను. ఏదైనా కాని, ఈ ప్రభుత్వం అ మిగులు భూములు పంపిణీ చేయడంలో తగు చర్యలు తీసుకొంటుంది. లేకపోతే, పర్సనల్‌గా మీరు వ్రాసి ఇస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వన్):- అధ్యక్షా, ఈ విషయం రెవిన్యూశాఖా మాత్యులకు సంబంధించింది. రంగారెడ్డి జిల్లాలో కోహెడ గ్రామంలో సంఘి ట్కెక్స్‌టైల్స్ ఇండస్ట్రి ఉంది. ఆ ఇండస్ట్రి యాజమాన్యం చాలా దౌర్జన్యంతోనూ, అక్రమాలతోనూ అక్కడ ఉన్న ప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారు. ఉమర్‌ఖాన్ గూడలో ఉన్న 160 ఎకరాల భూమిని కాజేయడానికి ఆ గ్రామస్థులను....

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఇది 304 క్రింద కూడా అడ్మిట్ చేశారు. అది వచ్చినపుడు నేను చెబుతాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- నేను చెప్పేది 160 ఎకరాల భూమిని ఆ గ్రామస్థుల నుంచి గుంజుకోవడానికి బలవంతం చేసి, ఇబ్బందులకు గురి చేసిన....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇప్పుడు అడిగేది 304 క్రిందకు పోతుంది. ఇప్పుడు లేదు. ఇప్పుడు మీరు అడిగితే, 304 క్రిందకు రాదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, ఇంకొకటి అడుగుతాను ఇవ్వండి. మా హక్కులను మేము ఎందుకు కోల్పోవాలి?

మిస్టర్ స్పీకర్.- మీరు అడిగిన దానిని 304 క్రింద ఇచ్చాను. మీకేమైన మీనిమమ్ సూత్రాలు ఉన్నాయా? ఉంటే పాటించండి. మీరు అడిగిన దానిని తెలుసుకోకుండా ఉండడమే మాకు ఇబ్బంది. ఎప్పటికైనా మేము అడిగిందే ఇవ్వాలంటే ఎట్లా? మీరు అందరూ దయచేసి కూర్చోండి.

(బి.జె.పి. సభ్యులు లేచి నిల్చున్నారు)

బాల్ రెడ్డి గారు అడిగినది 304 క్రింద అడ్మిట్ చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి.- మాకు వేరే అవకాశం ఇవ్వండి. మాకు వచ్చిన అవకాశం ఎట్లా వదులుకోవాలి? ఇది చాలా అన్యాయం. దయచేసి మాకు అన్యాయం చేయకండి మా పార్టీకి వచ్చిన అవకాశం ఎందుకు ఒదులు కోవాలి?

Mr. Speaker:- I request you to resume the seats.

శ్రీ వి. జయపాల్ (పర్కాల్):- అధ్యక్షా, నేను చెప్పేది విద్యామంత్రిగారికి సంబంధించింది. ఆయన లేరు. ఇది అప్‌గ్రేడేషన్ ఆఫ్ ఉర్దూ క్లాసెస్‌కు సంబంధించింది. ఉర్దూ మీడియం క్లాసు,లను అప్‌గ్రేడేషన్ చేయమని కనీసం మేము ఆరు మాసాల నుంచి ట్రై చేస్తున్నాము. డైరక్టర్ నుంచి, అసిస్టెంట్ డైరక్టర్ నుంచి, ఈ విధంగా బాల్ సార్ట్ అవుట్ చేసుకుంటూ ప్రాబ్లమ్ సాల్వచేయడం లేదు. మంత్రిగారు కూడా ఆర్డర్ ఇచ్చారు, పర్మిషన్ ఇవ్వమని. కాని మంత్రిగారి ఆర్డర్స్ కూడా ఫాలో కావడం లేదు. పిల్లలు పరీక్షలకు కూర్చునే అర్హత లేదని లోకల్ అథారిటీస్ వారు చెబుతున్నారు. వారికి పర్మిషన్ ఇప్పించి, అర్జంట్‌గా విద్యా మంత్రిగారు ఆ పిల్లలను పరీక్షలకు కూర్చోబెట్టేటట్లు చేయాలని కోరుతున్నాను, విద్యా మంత్రిగారు లేనందువల్ల సంబంధిత మంత్రిగారు నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- నేను నోట్ చేసుకున్నాను. పాస్ఆన్ చేస్తాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, నేను అడగబోయేది రెవిన్యూ మంత్రిగారికి, కోఆపరేషన్ మంత్రిగారికి సంబంధించింది. కరీంనగర్ జిల్లాలో భీమదేవరపల్లి,వెలగదుర్తి, స్యైదాపూర్ హుస్నాబాద్, కోహెడ, వంటి 7, 8 మండాలాలలో గత మూడు సంవత్సరాల నుంచి తీవ్రమైన దుర్భిక్షం ఉంది. ఇప్పుడు ఎండా కాలం ఇంకా తీవ్రం కాకముందు నుంచి, మంచి నీటి సమస్య తీవ్రతరం అవుతోంది. పశుగ్రాసం దొరకడం లేదు. పశువులను అమ్ముకుంటున్నారు. కోపరేటివ్ బ్యాంకు వారు, ఎలక్ట్రిసిటి

బోర్డు వారు బలవంతంగా వసూలు చేస్తున్నారు. రెవిన్యూ మంత్రిగారు ఈ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, అక్కడ నిర్బంధంగా చేసే వసూళ్లను ఆపమని, పశుగ్రాసానికి, మంచి నీటికి నిధులు మంజూరు చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- సాయంత్రం నాలుగు గంటలకు డ్రౌట్ మీద డిస్కషన్ పెట్టారు, అపుడు జవాబు చెబుతాను.

శ్రీ కె. సాయి రెడ్డి:- ఒక ఉన్నతాధికారి గారు రెండు సార్లు వచ్చారు. మునివెంకటప్ప, ప్రిన్సిపాల్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్ రిపోర్టు వచ్చింది. కరువు మండలాలుగా ప్రకటించమనండి.

**Sri K. Rami Reddy:- We have already received reports from the Collector.**

**Mr. Speaker:- I have not asked you to give the answer.**

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నడిబొడ్డులో వున్న సుమారు 240 ఎకరాలకు సంబంధించిన విషయం నేను ప్రస్తావించబోయేది. ఇది షేక్‌పేట, చిరాన్ పేలస్ ప్రక్కనే సర్వే నెం. 403/2 క్రింద 240 ఎకరాలు ఉంది. ఈ 240 ఎకరాలు, ఒక్కొక్క ఎకరం ధర కోటి రూపాయలు ఖరీదు చేస్తుంది. అది కూడా ఎలాగంటే, ఒక స్క్వేర్ యార్డు రూ. 2,000/- పోతూ వుంది. ఎకరానికి 5000 స్క్వేర్ యార్డులు వస్తుంది. ఆ రకంగా చూస్తే, ఎకరానికి కోటి రూపాయలు అమ్ముతుంది. అలాంటి ఈ ప్రభుత్వ భూమిని హైదరాబాదులో కొంతమంది ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్ తయారుచేసుకుని, కొట్టియ్యాలని ట్రై చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరికి కూడా ఈ ల్యాండ్ ఇవ్వలేదని తెలియచేస్తున్నాను. ఇందులో కొంత ల్యాండ్ ఎన్‌రిచ్ వారికి ఇచ్చారు, కొంత ల్యాండ్ హుడాకు ఇచ్చారు. ఆ విధంగా ఈ ల్యాండ్ వారికి అప్పగించి, అవసరమైతే, వారి రెవిన్యూ పెంచడం కోసం ఆ రోజు ఇవ్వడం జరిగింది. కాని కొంత మంది మాది అంటూ ట్రైటిల్ పెట్టుకుని కోర్టులో రిట్ పిటిషన్ ఫైల్ చేశారు. కొన్ని టెక్నికల్
10-00 రీజన్స్ మీద ఆ రిట్ డిసిమిస్ చేయడం జరిగింది. అదే విధంగా హైదరాబాద్ కలెక్టర్ రిట్
ఉ అప్పీలుకు వెళ్లారు. రిట్ అప్పీల్‌కి వెళ్లింది. వెంటనే కోర్టులో అడ్మిట్ కావడం జరిగింది. కోర్టులో పెండింగ్‌లో వుంది. అది ఈ దశలో ఉంటే 1991లో ఒక రిట్‌ని వీరు విత్‌డ్రా చేశారు. 23 మంది మొత్తం అందులో ఉంటే ఒక్కరిది మాత్రమే విత్‌డ్రా చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందో ఆలోచించాలని కోరుతున్నాను. ఇది జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విత్‌డ్రా చేశారు. 403/2 మాత్రం విత్‌డ్రా చేశారు. 30 ఎకరాలకు 'ఎన్‌రిచ్'కి ఇచ్చింది విత్‌డ్రా చేశారు. వెనకాల ఎవరు ఉన్నారనిచూస్తే, ***

---

***Expunged as ordered by the Chair.

గవర్నమెంటిని ఇన్‌ఫ్లుఎన్స్‌చేసి విత్‌డ్రాచేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత మళ్ళీ రిటఫైల్ చేశారా అంటే చేయలేదు. ఈ భూమిని ఈ రోజు గోదావరి కోపరేటివ్ సొసైటీకి ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఫైల్ ప్రాసెస్‌లో ఉంది. ఛీఫ్ శెక్రటరీ అప్రూవ్ చేసి, మంత్రిగారు రికమెండ్ చేశారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఫైల్ వెళ్ళింది. ఈ రోజు అక్కడ చూస్తే, ఈ చిరాన్ ప్యాలెస్ ప్రక్కన ట్రాఫిక్ లేదు, తారు రోడ్డు వేశారు. ఈ గోదావరి కోఆపరేటివ్ సొసైటీ, రంగనాథ్ ప్రభుత్వంలోని పెద్దవారికి ఈ ల్యాండ్‌ని అప్పజెప్పడం జరిగింది. దానివల్ల ఫైల్‌కి కాళ్ళు వచ్చి ఇలా జరిగింది. ఇదంతా ఆలోచిస్తే ఇది మామూలు వారు ఇన్‌వాల్వ్ అయ్యేది కాదు. ***

Sri K. Rami Reddy:- I object this. This is very bad Speaker, Sir. This is not the case.

(అంతరాయం)

ఈయన ఎంత నీతిమంతుడో అందరికీ తెలుసు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సమాచారం ఉంటే వేరేతీరుగా వెళ్ళాలి. కోర్ట్‌కి వెళ్ళాలి. *** పేరు రాదు. ఇది ఫ్యాక్ట్ మీరంటే ఎలా అవుతుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు వెరిఫై చేయండి. మంత్రిగార్ని సమాధానం చెప్పమనండి. సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పినది కారణం ఎలా అవుతుంది? *** పేరు ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆ భూమి అమెరికాలో లేదు. ఇండియాలోనే ఉంది. ఇక్కడే ఉంది. మన కళ్ళ ముందే ఉంది. తమరు రండి. ఎందుకు ఇచ్చారు. 240 ఎకరాలలో 30 ఎకరాలు ఏ విధంగా ఇచ్చారుఅనేది ఆలోచించాలి. దీనివెనక *** ఉన్నారు. కాబట్టి ఇచ్చారు. ఇది కాదని ప్రూవ్ చేయండి. క్యాన్సిల్ చేయండి.

Mr. Speaker:- No. It is not good on saying. ఎంక్వయిర్ చేయనిదే *** పేరు వచ్చేది లేదు.

(అంతరాయం)

Sri K. Ramireddy:- You have to remove this. It is all bogus what he is telling. కావలసివస్తే చూపిస్తాము, మీరు రండి కూర్చొని

*** Expunged as ordered by the Chair.

మాట్లాడండి. దీనిమీద ఎవరకీ ఇంట్రెస్ట్ లేదు. విత్‌డ్రా అయ్యింది... We are going to file again all three cases in the court and we are going to appoint an Advocate.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు ఈ ప్రభుత్వం విత్‌డ్రా చేసింది.

(అంతరాయం)

(శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, టి. వెంకటేశ్వరరావు మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇంకొకరిది మాట్లాడడానికి లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఫైల్ తెప్పించండి.

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ یہ بہت ہی بڑا ریاکٹ ہے ۔
مسٹر اسپیکر :۔ میری بات سنیئے ۔ زیرو آور میں جواب نہیں آتا ۔
شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ہم لوگ ۳۰۴ بھی دیئے ہیں ۔
مسٹر اسپیکر ۔ اگر آپ لوگ ۳۰۴ دیئے ہیں میں اسکو منظور کردونگا ۔
شری ابراہیم بن عبداللہ مسقطی :۔ یہ سب چیزیں سامنے آجائیں گی ۔

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఒక మాట వినండి. జీరోఅవర్ ఎవరికి ఛాన్స్ ఉంటే వారే మాట్లాడతారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రు. 240 కోట్లు పోతోంది...

మిస్టర్ స్పీకర్:- *** పేరు రానివ్వను. ఎక్స్‌పంజ్ చేయమంటాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వీరికి ఎవరిచ్చారు అధికారం? ఎందుకు విత్‌డ్రా చేశారు? ముఖ్యమంత్రి ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా విత్‌డ్రా చేశారు....

(అంతరాయం)

శ్రీ కె. రామిరెడ్డి:- మాట్లాడనివ్వండి. ఎవరేవరు నీతిమంతులో అందరికీ అంతా తెలుసు. అయన గతి అంతరికి అంతా తెలుసు. అనవసరంగా చెప్పేబదులు I am clearly

today challenging. Already they have taken a decision. And What you are talking? What non-sense...

(అంతరాయం)

అందరికీ అంతా తెలుసు. ఏం మాట్లాడతారు?

(అంతరాయం)

నేను ఏదో వ్రాశాను అన్నారు. మేము ఇంతకుముందే అడ్వకేట్‌ని అపాయింట్ చేశాము. ఇప్పుడున్న అడ్వకేట్ జనరల్ కాకుండా ఇద్దరిని వేరుగా అపాయింట్ చేశాము.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వేరి అడ్వకేట్ జనరల్ కొడుకుఉన్నారు. *** ఉన్నారు. చెప్పండి?

Mr. Speaker:- I am not allowing if anybody takes name who are in the House and who are not in the House. చంద్రబాబు నాయుడు అన్నదానికి సమాధానం వస్తుంది. మిగతా అందరూ కూర్చోండి. What the Business Advisory Committee has said us?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము అది కాదు మాట్లాడేది...

మిస్టర్ స్పీకర్:- ఏ విధంగా మాట్లాడుతారు అనేది కాదు, ఏది మాట్లాడుతారు లేనేది కాదు, జీరో అవర్‌లో మాట్లాడనివ్వకపోవడం నా ధర్మం.

శ్రీ కె. రామిరెడ్డి:- ఏమయినా ఉంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. Definitely we will take action. We are not going to hide anything and already we have taken decision to go on appeal and appoint an Advocate other than Advocate General.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు విత్‌డ్రా చేశారు?

Sri K. Rami Reddy:- You wanted the present position. I have given the present position. వారికి కావలసిన ప్రెజెంట్ పొజిషన్ ఇంతకు ముందే చెప్పాను.

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, చంద్రబాబునాయుడు చెప్పిన దానిలో ఈనాడు విజయభాస్కరరెడ్డి ప్రభుత్వం అప్పీల్‌ని విత్‌డ్రా చేశారని చెప్పలేదు. 1991లో టెక్నికల్ పాయింట్ మీద ఆనాడు రిట్ పిటీషన్ జస్టిస్ రామానుజులు నాయుడు డిస్మిస్ చేస్తే, కలెక్టర్ అప్పీల్ చేసింది. 1991లో 23 రిట్ అప్పీల్స్‌లో కేవలం 'ఎన్‌రిచ్'కి ఇచ్చిన భూమి ఫార్మర్ ఇన్స్‌పెక్టర్ జనరల్ నంబియార్ కొడుకు ఎవరయితే క్లెయిమ్ చేస్తున్నారో ఆ ఒక్క అప్పీల్ విత్‌డ్రా చేశారు. అది అన్‌కండీషనల్‌గా విత్‌డ్రా చేశారు. ఏ దురుద్దేశ్యం లేకుంటే ఒక్క కేసే ఎందుకు విత్‌డ్రా చేయాలి? 'మ్యుటేషన్' ఎఫెక్ట్ చేయడానికి ఫైల్ సర్క్యులేషన్ అయింది. 'ఎన్‌రిచ్'కి ఇచ్చిన భూమి ఒక ప్రక్కన అభివృద్ధి చేసేందుకు వారికిస్తే, భూమి క్యాన్సిల్ చేస్తే మ్యుటేషన్ టెక్నికల్ పాయింట్ మీద రిట్ అప్పీల్ డిస్మిస్ చేస్తూ మ్యుటేషన్ ఎఫెక్ట్ చేయమని దానిని సర్క్యులేషన్‌లో పెట్టి....It has gone to the Chief Minister.

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు.

Sri K. Vidyadhar Rao:- I have not named anybody. ఏ దురుద్దేశ్యం లేకపోతే రామిరెడ్డిగారు అప్పీల్ చేయబోతున్నామని అన్నారు. మొదట వీరు అప్పీల్ ఎందుకు విత్‌డ్రా చేశారు. Without the file being tampered.... Let them place the file in front of you. ఫైల్ తమ వద్ద పెట్టుకోండి. ప్రభుత్వం మీద చేసిన ఆరోపణ ఒక్కటి సత్యదూరమయితే మేము ఏ పనిష్‌మెంట్‌కయినా నిలబడతాము.

శ్రీ కె. రామిరెడ్డి:- విద్యాధరరావు, చంద్రబాబునాయుడు చెప్పినందువల్ల మేము అప్పీల్‌కి పోవడం లేదు. ఫైల్ చేసిన తర్వాత డిఫెక్ట్ అనిపించిన తరువాతనే We have satisfied ourselves ... దురుద్దేశ్యంతో ఉంటే అప్పీల్‌కి పోము. We are prepared to stand for any punishment.

(అంతరాయం)

10-10 అధ్యక్షా, మిత్రులకు ఒకటి చెపుతున్నాను దురుద్దేశ్యం లేదు కాబట్టి దానిని కనిపెట్టి అప్పీల్‌కి పోతున్నాము. Definitely we are not going to do any injustice. We are not going to withdraw...

శ్రీ కె. విద్యాధరరావు:- అప్పీలు విత్‌డ్రాచేశారు, మేము ఒకటే మీద్వారా రాంరెడ్డిగారిని అడుగుతున్నాము, 1991లో ఏద్దైతే అప్పీలు మొత్తం 23 కేసులలో చేశారు, ఒక్క 31 ఎకరాలలో ఒక కేసునే మీరు విత్‌డ్రా చేశారు ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- దీంట్లో ఆర్గ్యుమెంటు ఎందుకు వస్తుంది. దీనిప్పై మీకు జవాబు చెప్పవలసిన అవసరం ఉందని మీరు ఎందుకు భావిస్తున్నారు.....

శ్రీ కె. విద్యాధరరావు:- మేము ఒకటే అడుగుతున్నాము మొత్తం 23 కేసులలో ఒక్క కేసు ఎందుకు అప్పీల్ విత్‌డ్రా చేశారు, అది కూడా ఎన్‌రిచ్‌కి ఇచ్చిన భూమి..... if you do not have any ulterior motive. How did the Advocate General support. ఈ రోజు మీ అడ్వకేట్ జనరల్‌కి కూడా ఈ షేక్‌పేటలో 403/2లో 239 ఎకరాలలో వారికి ఉంది, బినామి పేరుతో, మీరు ఫైల్ పెట్టుకోండి.

Sri K. Rami Reddy:- We are ready to go on appeal. What they want actually Sir, I want to know....

మిస్టర్ స్పీకర్:- 281 క్రింద మీకు పర్మిషన్ దొరకదు, సమాధానం చెప్పే అవసరం ఉండదు.

శ్రీ కె. విద్యాధరరావు:- మిత్రులు శ్రీ రాంరెడ్డిగారు అన్నారు మాకు దురుద్దేశ్యం లేదు కాబట్టి మేము అప్పీల్‌కి వెళ్లామని చెప్పారు, సంతోషం. మీరు చిత్తశుద్ధితో ఉంటే ఆ ఫైలు తెప్పించి ఫ్లోర్ లీడర్స్ ముందు పెట్టండి, స్పీకర్ ఛేంబర్స్‌లో పెట్టండి. మీ చీఫ్ సెక్రటరీ అపోజ్ చేసినా మీరు కావాలని ప్రపోజ్‌చేశారు, ఆర్డర్స్‌ని తిరిగి సర్క్యులేషన్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్... షేమ్ అని నినాదాలు చేశారు)

శ్రీ ఎ. ధర్మారావు:- చంద్రబాబునాయుడు, విద్యాధరరావుగారు చెప్పిన ప్రకారంగా మ్యాటర్ ఫైనల్‌కాలేదు, సి.ఎం. అప్రూవుచేయలేదు. ల్యాండ్ అలీయనేషన్ అంటే క్యాబినెట్ అప్రూవ్ చేయాలి. జీరో అవర్‌లో రైజ్ చేయవచ్చు కానీ జవాబు ఇవ్వవలసిన నెసిసిటి లేదు. సబ్జెక్టునిబట్టి జవాబు ఇవ్వవలసిన అవసరం లేకపోయినా, జవాబు ఇవ్వవలసిన నెసిసిటీ కల్పిస్తూ ప్రొవోకేటివ్ మెథడ్ ఒకటి ఇన్‌వెంట్ చేశారు ముఖ్యంగా తెలుగుదేశం సభ్యులు. పర్సన్‌కి అన్‌ఫౌన్డెడ్ స్కాండల్స్ అయితే ఇక తప్పనిసరిగా జవాబు చెపుతారని చెప్పి వారు మెన్షన్ చేసిన సబ్జెక్ట్‌కి అన్‌ఫౌండెడ్ స్కాండల్ ఒకటి అటాచ్ చేయడం మొదలుపెట్టారు. There are all unfounded. Thereby they have pressed for a reply. This is not a good practice. ప్రభుత్వ ఆస్తికి నష్టము కలుగుతోందని, ఇర్రెగ్యులర్‌గా ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి అని రైజ్‌చేశారు సంతోషం అర్థంకాక. దీని వెనకాల ఏదో ఉంది సస్పిషన్ అన్నారు *** అనడం..... it is malacious, it is unfounded....ఇట్లా అంటూ జీరో అవర్‌లో అన్ ఫౌండెడ్ స్కాండల్స్ వస్తే సభ సమయం వ్యర్థం అవుతుంది.

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I will expunge. Under Rule-281, nobody can speak like that, without giving advance intimation to the Speaker.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.....

మిస్టర్ స్పీకర్:- నామాట వినండి, మనం బేసిక్‌గా ఫ్లోర్ లీడర్స్ రూల్స్ తప్పితే మిగతా సభ్యులూ తప్పుతారు, మనమంతా కలిసి అనుకొన్నాం జీరో అవర్‌లో ఏమి చర్చించాలి ఏమి వద్దని, ఎందుకు వద్దు నాకు ఇవ్వరా ఆయనకు ఎందుకు ఇచ్చారంటే సమాధానాములు రావు. బేసిక్ ప్రిన్సిపుల్ మనందరకు తెలుసు సభ అయ్యే ముందు జవాబు రావాలి అన్నది ఒకటి. మీరు వేరే షేపులో వస్తే అడ్మిట్ చేసి దానిపైన 36 మాట్లాడవచ్చు. దీనిని మించి జీరో అవర్‌లో మనందరం మాట్లాడడానికి అవకాశం ఉంటుందా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, తమపైన ఆరోపణ చేయడం లేదు మీరు చెప్పిన దానిని పాటిస్తూ దయచేసి వద్దంటూనే పరస్పర చర్చలకు అవకాశం మీరు ఇచ్చారు, నేనూ విఠల్‌రెడ్డిగారు సూచన చేద్దాం అనుకొంటుంటే ఫ్లోర్ లీడర్స్ సహకరించడం లేదు అన్నారు. అధ్యక్షా, మేము సహకరించుతాము మేము ఒక్క పేరు పెట్టడం కానీ మెన్షన్ చేయడం కానీ చేయడం లేదు. మా సూచన ఏమంటే ఈ చిరాగ్ ప్యాలెస్, మెహబూబ్ మ్యానషన్ ప్రతీదాకా వస్తున్నాయి వాటిపైన మేము 304 ఇచ్చాము, 74 ఇచ్చాము, దయచేసి దానిని చర్చకు తీసుకోండి, ఎవరిపైనా ఆందోళన చేయడం లేదు, ఈ రోజు చర్చ సారాంశంగా బయటపెట్టండి ఆ ఫైలు తమరిదగ్గరకు తెప్పించుకోండి అనుమానాలు రాకుండా క్లియర్‌గా ఉంటుంది, దయచేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, మేము 304 క్రింద ఇచ్చాము. మీ దృష్టికి వచ్చిన తరువాత ప్రతిపక్ష పార్టీల ఉద్దేశ్యమేమంటే ఎక్కడైనా భూమి వచ్చినట్లయితే అది ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంతో 304లో ఇచ్చాము మాకు అందులో సందేహాలు కలుగుతున్నాయి, 30 ఎకరాల భూమి వివాదంలో ఉంది. ఆ ఫైలు మీ దగ్గర పెట్టినట్లయితే బాగుంటుంది, ఏమైనా మార్పులు చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీతో ప్రార్థించేది ఏమంటే రెవన్యూ మంత్రిగారికి చిత్తశుద్ధి ఉంటే, ఆందోళన, గందరగోళ పరిస్థితి ఉంటే మీరు ఆ ఫైలు అక్కడ పెట్టండండి, చర్చకు సమాధానం ఇవ్వండి. 304 అడ్మిట్ చేయండి. దీనిపైన మీ నిజాయితీ నిరూపించుకోవాలి అని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ కె. రాంరెడ్డి:- చిత్తశుద్ధి ఉందని వారికి చెపుతున్నాను అధ్యక్షా. దేర్ ఆర్ త్రీ కెసెస్ అండ్ ఒక కేసు జడ్జిమెంటు వాళ్ళ ఫేవర్‌లో వచ్చినందువల్ల ఏమి జరిగిందో దానిని ఎగ్జామిన్ చేసిన తరువాత మూడు కేసులు స్యామల్‌టెనియస్‌గా ఒకే విధంగా ఉన్నాయి కనుక మళ్ళీ ఈ కేస్‌ని కూడా అప్పీల్‌కి వేయడానికి ఆల్‌రెడీ డిసిషన్ తీసుకొన్నాము. అడ్వకేట్

జనరల్ ఇప్పుడు ఉన్న అతను కూడా ఇన్‌వాల్వ్ అయినట్లు డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశారు, కాబట్టి అతనికి ఇవ్వకుండా వేరే ఎక్స్ అడ్వకేట్ జనరల్‌కి మేము అప్పాయింట్ చేశాము. యాక్షన్ తీసుకోబోతున్నాము.

Sri K. Vidyadhara Rao:- The Minister has unknowingly conceived many.... lot of facts.... తెలిసో, తెలియకో మేము చేసిన ఎలిగేషన్స్ చాలా ఒప్పుకున్నారు. ఒకటి అడ్వకేట్ జనరల్ ఇన్‌వాల్వ్ అయినట్లు ఒప్పుకొన్నారు.

శ్రీ కె. రాంరెడ్డి:- నేను ఒప్పుకోవడంలేదు అధ్యక్షా, వారే ఎక్స్‌ప్రెస్ చేశారు.

శ్రీ కె. విద్యాధరరావు:- 23 కేసులలో ఎన్‌రిచ్‌కి ఇచ్చిన భూమికి సంబంధించి నంబియార్ కొడుక్కి ఏద్కైతే క్లెయిమ్ ఈ భూమి మీద ఆ ఒక్క రిట్ అప్పీల్ విత్‌డ్రా చేసిన మాట వాస్తవమా? కాదా? చెప్పండి. మీకు తెలుసు అన్నట్లు మాట్లాడుతున్నారు. I am asking a specific question.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు ఆ విషయాలు తెలుసు అనలేదు....

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ ఒక్క కేసు విత్‌డ్రా చేసుకోవడానికి కారణం ఏమిటి. ఇది మీ హయాంలో జరిగింది కాదు శ్రీ జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు విత్‌డ్రా చేసుకొన్నారు, ఇది వాస్తవమా కాదా చెప్పండి. మీరు రిట్ అప్పీల్ విత్‌డ్రా చేసి ఇప్పుడు మళ్ళీ అప్పీల్ చేస్తాము అంటున్నారు ఏమిటి.

శ్రీ కె. రాంరెడ్డి:- మొత్తం టోటల్ నోట్ మీకు తరువాత ఇస్తాను అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- మొత్తం ఫైలు మీ దగ్గర పెట్టమనండి.

Mr. Speaker:- Let us not go beyond that.....

Sri K. Ram Reddy:- Sir, I will give a separate note on this issue.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద ఎవరికైనా ఈ సభలో చెప్పవలసిన అవసరం లేని వాళ్ళ పేర్లు తీస్తే చాలా ఇబ్బందిగా ఉంటుంది. We should not take their names. 304 క్రింద మీరు నోటీస్ ఇస్తే గానీ.... లీవ్ అవుట్ ది స్కోప్ ఇంకొకళ్ళ పేరు తీయకండి.Leave out the scope. I am not responsible for the files.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, యిప్పుడు 304 వినండి. రూల్ ప్రకారం 281 రైజ్ చేశారు. దయచేసి వినండి. 10-20 ఎ

మిస్టర్ స్పీకర్:- ఎక్స్‌పంజ్ చేసాను. దానిని గుర్చి నేను వినను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, యిది ప్రజాస్వామ్యం. నేను నంబియార్ పేరు చెప్పాను. కోట్ల సూర్యప్రకాశ్ పేరు చెప్పాను. అడ్వకేట్ జనరల్ పేరు చెప్పాను. ఆపేర్లు మీరు ఎక్స్‌పంజ్ చేయలేదు. ఓన్లీ *** పేరే ఎందుకు ఎక్స్‌పంజ్ చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్:- ప్రొసీజరు దాటి వెళ్ళకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది డెమొక్రసీ, పార్లమెంటులో పి.వి.నరసింహా రావుగారి కొడుకు పేరు వస్తే ఎక్స్‌పంజ్ చేయలేదు. మీరు ఏదంటే అది ఎక్స్‌పంజ్ చేస్తున్నారు. సభలో అన్ని పేర్లు చెపితే ఒక్క *** పేరు మాత్రమే ఎందుకు ఎక్స్‌పంజ్ చేస్తున్నారు. ఇది పబ్లిక్ ప్రాపర్టీ అండీ. 240 ఎకరాల భూమి...

(అంతరాయం)

శ్రీ కె. రామిరెడ్డి:- నో ఫర్దర్ డిస్కషన్స్.

మిస్టర్ స్పీకర్:- ఫైల్ పెడతాము. దాని మీద డిస్కషన్స్ వద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఫైల్ సి.ఎం. పేషిలో వుంది. వాళ్ళు దానిని మారుస్తారండీ. ఫైలను ఫోర్జరీ చేస్తారు. ఫైలును మీరు తెప్పించండి.

మిస్టర్ స్పీకర్:- ఆయన ఫైలు తెప్పిస్తానన్నారు మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన అన్నారు. ఫైలు పేపర్లో వేస్తారు. ఫైలు తెప్పించి మీ దగ్గర పెట్టండి.

శ్రీ కె. రామిరెడ్డి:- పేపర్లో వేసే గతి, పరిస్థితి మాకు పట్టలేదు. నీతి గురించి మాట్లాడే హక్కు, అధికారం ఎవరికీ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా, ఎవరికి అధికారం వుందో లేదో....

(అంతరాయం)

మీకు ఇంట్రెస్టు లేకపోతే ఎందుకిలా చేస్తారు? ఇది పబ్లిక్ ప్రాపర్టీ. ఫైల్ తెప్పించి చూడండి. ఇది అన్యాయం. డెమోక్రసీ అండీ.

---

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- What does that word .... democracy mean? I do not want to be ordered by anybody like this. You cannot ask me like this. You cannot compel me. నేను ఏమి తీసుకోవాలన్నది నాకు తెలియదా? మీరెవరూ ఆర్డరు వేయలేరు. అడగకూడదు. సత్యనారాయణ, జనార్ధన్ ఏదైనా వుంటే.... రామి రెడ్డిగారు సమాధానం చెప్పారు. మీరు బేసికల్ తెలుసుకోండి. Your do not know the basic principles. The Legislative Minister... మీరు కూర్చోండి. The Legislative Minister is on his legs. Let him say something.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, టి.డి.పి. సభ్యులపై ఆరోపణలు వస్తే మీరు రికార్డులలోనుంచి తీసి వేయరు. మేము ఏదైనా ఆరోపణ చేస్తే, పేర్లు చెపితే అవి మాత్రం తొలగిస్తారని అడుగుతున్నాం. Why should there been allergic. Why should certain people get special treatment.

(అంతరాయం)

Sri A. Dharma Rao:- Sir, the Dy. Leader of the Opposition is making highly objectionable remarks. These are baseless and wild allegations. He is attributing motives to the Chair Sir. He has to withdraw the condemnation.

శ్రీ కె. విద్యాధరరావు:- మా సభ్యులు తమకున్న అనుమానాన్ని మీ దృష్టికి తీసుకు వచ్చారు. నిన్న ఆదిలాబాద్ జిల్లాలో మాపై ఆరోపణలు వస్తే మీరు తొలగించారా? అందుకని మా సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దయచేసి మీరు చిత్తశుద్ధి వుంటే మేము సభకు చెప్పాం. రామిరెడ్డిగారు ఇప్పుకున్నారు. 23 కేసుల్లో ప్రత్యేకంగా ఒక కేసునే మీరు ఎందుకు ఎక్స్‌పంజ్ చేస్తున్నారని అడుగుతున్నాను.

Mr. Speaker:- Again you are going to the subject.

శ్రీ కె. విద్యాధరరావు:- అయ్యా, ఇప్పుడు దానికి కాళ్లు వచ్చాయి. మీకు *** అంటే ఇంట్రెస్టు వుంది. కనుక దానిని ఎక్స్‌పంజ్ చేశారు. 240 ఎకరాలు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంట్రెస్టు వుంది. పారిశ్రామిక అభివృద్ధి చేస్తామన్న భూమిని కాన్వర్ట్ చేశారు.

శ్రీ ఎ. ధర్మారావు:- జీరో అవర్‌లో అన్ని డిబేట్స్ మా దగ్గర వుండవు. బ్రాడ్ ఔట్ లైన్ తప్పనిసరిగా కావలసి వస్తే అప్పుడు తెప్పించి సమాధానం చెపుతాం. గవర్నమెంటు ఇంట్రెస్టుకాదు. ఈ విషయంలో రామిరెడ్డిగారు చెప్పారు కేన్గా చూసి ప్రొటెస్టు చేస్తున్నారని. ఇంకా ఫర్దర్ డిబేట్స్ కావాలంటే 304లో రెవిన్యూ డిమాండ్, బడ్జెటు

డిమాండు డిస్కషనుకు వస్తుంది. అప్పుడు క్లారిఫికేషన్ చేసుకోవచ్చు. అలోపు స్కాండల్స్ వేసి, దానిని మీరు విత్‌డ్రా చేశారని నోటీసు యాట్రిబ్యూట్ చేస్తూ, డిస్క్రిమినేషన్స్ చేయడం, ఫేర్ ప్లే అగౌరవంగా మాట్లాడడం డెప్యూటీ లీడర్, అదీ పెద్ద వారికి తగదు. తప్పు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మీరు ఆరుగురు మాట్లాడడానికి లేదు. బాగా తెలిసిన సభ్యులు ఎవరైనా బిఏసికి రండి. అక్కడ డిస్కస్ చేద్దాం. మీ అంతా తెలిసిన వారే.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నా సబ్మిషన్. జీరో అవర్‌లో ఏది మనం యిష్యూ చేయకూడదని, రైజ్ చేయాలన్న సంప్రదాయం వుంది. అత్యవసరం అయితే మరో రూపంలో మెన్షన్ చేయాలి. ఇక్కడ రైజ్ చేయాలి. మీకు సందేహం వుండవచ్చు. ఇన్ఫర్మేషన్ వుండవచ్చు. కానీ దనిని రైజ్ చేయడానికి గానూ జీరో అవర్‌ను ఈ విధంగా ఎన్నిక చేసుకుని, అందులో కూడా ఫైలు తెప్పించుకుని తమ దగ్గర పెట్టుకోమంటున్నారు. వారు ఏడు సంవత్సరాలు పరిపాలించారు. ఎన్ని ఫైల్స్ దగ్గర పెట్టారండీ?

(అంతరాయం)

మాకివన్నీ తనవసరమండీ. మీకు లెక్క వుంటే ఎన్ని ఫైల్స్ పెట్టారో చెప్పండి. అధ్యక్షా, యిదే చెపుతున్నాను. మాట్లాడితే, అదే వారు మాట్లాడితే మేము మెదలకుండా కూర్చోవాలి. మేము మాట్లాడితే కూర్చోరా? ఎందుకు? నరాల బలహీనతా? ఆరుగురు లేచి డాన్స్ చేస్తారు. ఎందుకు కూర్చోలేరు. మీరు మాట్లాడితే మేం వినడంలా? మేం మాట్లాడితే శక్తి లేదా? ఇదేంటధ్యక్షా? నా మనవి ఏంటంటే, ఇది జీరో అవర్‌లో రైజ్ చేయవలసిన అంశం కాదు. మేము ఫైలు తెచ్చి పెట్టవలసిన అవసరం లేదు. మా నోటీసుకు వచ్చినప్పుడు తగు చర్య తీసుకుంటాము. డైరెక్టుగా స్పీకర్‌గారి మీద విద్యాధరరావుగారు ఆ రకంగా ఆరోపణలు చేయడం మంచిది కాదు. సభకు గౌరవప్రదం కాదు. ఎవరికీ గౌరవప్రదం కాదు. డైరెక్టుగా డిస్క్రిమినేషన్స్ చూపిస్తున్నారని, కొందరిని ఆదేశిస్తున్నారనీ. కొందరిని ఆమోదించడం లేదనీ, ఈ రకమైన అభియోగం వేయడం సబబు కాదు. ఇది
50 సభకూ, మనకూ, ఎవరికీ గౌరవప్రదం కాదు. డైరెక్టుగా డిస్క్రిమినేషన్స్ చూపిస్తున్నారని, కొందరిని ఆదేశిస్తున్నారనీ, కొందరిని ఆమోదించడం లేదనీ, ఈ రకమైన అభియోగం వేయడం సబబు కాదు. ఇది సభకూ, మనకూ, ఎవరికీ గౌరవప్రదం కాదు. హుందాగా ఉండదు. సాంప్రదాయ బద్ధంగా ఉండదు, గౌరవప్రదంగా ఉండదు దయచేసి మీరు ఉపసంహరించుకోండి. మీ హుందాతనం పెరుగుతుంది, సభాగౌరవం పెరుగుతుంది.

Mr. Speaker:- The discussion is closed.

శ్రీ కె. విద్యాధరావు:- అధ్యక్షా! మా మెంబర్సు యొక్క ఆందోళన తమ దృష్టికి తేసుకొస్తున్నాను. నిన్న శాసన సభలో చర్చ జరిగిన సందర్భంలో అదిలాబాదు జిల్లాలో శ్రీ రమేష్‌రెడ్డి, సుమంతరెడ్డి పేర్లు చెబితే మీరు రికార్డులోనికి పోనిచ్చారు. అవి నిన్న ఎలౌచేసి ఇవాళ మీరు *** పేరు రికార్డు నుంచి తొలగించారని మా సభ్యులు ఆంధోళన చెందుతున్నారు. అది న్యాయబద్ధంగా లేదని తమ దృష్టికి తీసుకొనివచ్చాను. నేను ఏమీ ఆరోపణలు చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగినప్పుడు నా సమాధానం చెప్పాలి. Let me tell you, as per Kaul & Shakder, Page 779, para 3. మీరు వింటారా వినరా దేని మీద అయిన You take page 779 of Kaul & Shakder ఒకసారి చూచి చెప్పండి. There is a convention; there is a custom. You may come under rule 304.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా! దయచేసి వినండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ కన్నా శ్రీ వెంకటేశ్వరరావుగారు ఒక మంచి మాట చెప్పారు. రూలు 304 క్రింద ఇస్తున్నాము ఆయన అభ్యంతరం లేదన్నప్పుడు 304 ఇస్తే అడ్మిట్ చేసి మాట్లాడవచ్చు అన్నారు. మీకు స్కోప్ ఇచ్చాక మాట్లాడతాము అంటే ఎట్లా.

شری ابراہیم بن عبداللہ مسقطی :- ۳۰۴ کو منظور کرلیجئے ۔

مسٹر اسپیکر :- آپ لوگ ۳۰۴ دیئے میں منظور کردونگا ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :- یہ اتنا بڑا مسئلہ ہے اسمیں کروڑوں روپیئے کا معاملہ ہے ۔ یہ مسئلہ بڑا ہی اہمیت رکھتا ہے ۔

مسٹر اسپیکر :- آپ ۳۰۴ دیجئے ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :- اسکو منظور کرلیں تو اچھا ہے ۔

مسٹر اسپیکر :- اسکو قبول کرلیا جائیگا ۔ منسٹر صاحب بھی بولے ہیں ۔

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, I have one submission.

You are considering admission of Issue under rule 304. But it is a different issue. In this House when a matter of substantial public interest is involved, and the names were allowed to go on record...

Mr. Speaker:- I am not going to allow.

Sri P. Ashoka Gajapathi Raju:-We may also be allowed to go on record.

Mr. Speaker:- When did it happen?

Sri P. Ashoka Gajapathi Raju:- Yesterday.

Mr. Speaker:- I was not there Yesterday.

Sri P. Ashoka Gajapathi Raju:- They have taken the two names, while replying to debate on budget, and it has gone on record. The Minister has taken two names saying that they were abetting in the crime of illegal and spurious liquor in Districts. Here is the name of an 'outsider', who is not a member of the House *** - why Constitutional or extra constitutional protection for his actions.

The name of *** should also go into the record, because it is a substantial public issue, involving rupees 230 crores of public and Government money.

Mr. Speaker:- I am not allowing - you may come u/r 304.

Sri P. Ashoka Gajapathi Raju:- ***

Mr. Speaker:- This does not go to record. The matter is over.

శ్రీ కె రామిరెడ్డి:- అధ్యక్షా! వారు స్పెసిఫిక్ గా రూలు 304లో రావచ్చు.

مسٹر اسپیکر:- نوٹس قبول کرلی گئی ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:- ۳۰۴ کو قبول کیجئے۔

శ్రీ కె. రామిరెడ్డి :-అధ్యక్షా! ఇప్పుడు చెప్పిన దాని మీద We have already taken action.

మిస్టర్ స్పీకర్:- మీరు సబ్మిషన్ చెప్పారు. మీరు 304 ఇచ్చి మీరు ఏమన్నా ఇన్వాల్వమెంటు ఆటోమ్యాటిక్‌గా పేరు తెస్తారు.

Sri P. Ashoka Gajapathi Raju:- We may also be allowed to go on record.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- 304 రేపు ఉంది. నేను విడిచి పెట్టాను. మీరు విడచిపెట్టండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా! ఈ శాసనసభలో ఎవరైన సరే మెంబరు ఆరోపణలు చేయవలసి వచ్చినప్పుడు రూలు 281 క్రింద మీకు నోటీసు ఇవ్వాలి, మంత్రిగారికి నోటీసు ఇవ్వాలి. శ్రీ చంద్రబాబునాయుడుగారు ప్రస్తావించారు రూలు 281 క్రింద స్పష్టంగా మీ దృష్టికి తెచ్చినారు.

మిస్టర్ స్పీకర్:- దీనికి సంబంధంలేదు మీరే ఆలోచించండి. ఇది రికార్డులోకి పోదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా! ఈ శాసన సభలో ఇవాళ నుంచి ఎవరి పేర్లు రికార్డులోకి పోవు అని మీరు రూలింగు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ఎవరైనా ఔటుసైడర్ పేరు తీసి అనవసరంగా ఇస్తే పేరు 281 క్రింద కౌల్ అండ్ షెక్దర్ ప్రకారం పేర్లు ఇక్కడ నుంచి సభ్యులుగా లేని వాళ్లను తీసి అనుచితంగా తీసి మాట్లాడుతారో అది రికార్డులోకి పోదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా! శ్రీ చంద్రబాబునాయుడు తమకు వేసిన ప్రశ్న చాలా వింతగా విడ్డూరంగా ఉంది ఇవాళ నుంచి రికార్డులోకి పోదు అంటే, ఈరోజు మొదలుకొని ఎవరు పేరు తీసినా రికార్డులోకిపోదు ఒక రూలింగు ఇవ్వండి అంటే ఇది చాలా అయోమయ పరిస్థితి ఉంది. శ్రీ చంద్రబాబునాయుడుగారు చాలా మంచి పనిచేశారు నేను అనుకొంటే ఇది రికార్డులోకి పోదు అంటే అది చాలా పెర్రితనం అవుతుంది. సభ్యుల మీద ఆరోపణ చేసినప్పుడు సమయం, అనుచిత్యాన్ని బట్టి-

మిస్టర్ స్పీకర్:- శ్రీ ధర్మారావుగారు నేను చెప్పేది వినండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా! ఒక వ్యక్తి కోసం ఎవరి పేర్లు రికార్డులోకి పోవు అనడం ఈ హౌస్ విలువ ఏమిటి, గౌరవంఏమిటి? ఇక్కడ ఏమి చేయమంటారు మమ్ములన్ని మీరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- మీరు రూలింగు వినడంలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా! మోకాలికి బట్టతలకు ముడివేసినట్లు విధంగా ఉంచి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి రూల్సుకు ఎగనెస్టుగా పోకండి పోటీసు ఇవ్వాలి. రూల్సుకు ఎగనెస్టుగా పోతే ఎలా కావు. రూలు ఏది ఉన్నదో చదువుకొని వచ్చి. అందరూ నన్ను అడగాలి. ఎటువంటి సంబంధంలేనివి ఎక్స్పంజ్ అవుతాయి.

Sri A. Dharma Rao:- Rules have to be intrepreted in a reasonable and meaningful manner.

మిస్టర్ స్పీకర్:- మీరు నన్ను అర్థంచేసుకోవడంలేదు. Either to context, usage or customs or rules one has to observe.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా! ఇది ఒక టెక్నిక్‌గా కనిపెట్టి జీరో అవర్‌లో రైజ్ చేసి ప్రతి సభ్యునికి ఫాల్స్ శ్కాండిల్ ఒకటి ఎటాచ్ చేయడం దేర్ బై గవర్నమెంటు there is mud-slinging on Government.

(Interruption)

10-40 ఉ మిస్టర్ స్పీకర్:- అవసరమే లేదు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా మీరు బాగా ఉంటే మడ్ స్లింగింగ్ ఉండదు. మీరు చేసే పనులు ఎక్స్‌పోజ్ చేయడానికి చెపుతున్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అసలు నేను చెప్పేది వింటున్నారా? రూల్‌లో ఏదైనా ఉంటే అడ్మిట్ అవుతాయి. రూల్ ప్రకారం లేదు, ప్రాక్టీస్ ప్రకారం లేదు ఎక్స్‌పంజ్ ఎందుకు చేశారని అడిగే హక్కు మొదలే లేదు. ఈ రైట్ లేదనే దానిని ఇటువంటివి ఏమయినా ఉంటే అవి ఆటోమేటిక్‌గా ఎక్స్‌పంజ్ అవుతాయి. దానికి ఏమి రూలింగ్ కావాలి అంటాను.

(ఇంటరప్షన్స్)

I have not followed the discussion. ఇప్పుడు మీ డిస్కషన్ ఫాలో కాలేదు. ఇప్పుడు నా ప్రిరాగేటివ్ రైట్ మీరు క్వశ్చన్ చేయలేరు. అది మొదలు తెలుసుకోండి. నేను ఈవేళ చేసినా రేపు 304 ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సార్ ఒక పాయింట్ ఆఫ్ సబ్మిషన్.

మిస్టర్ స్పీకర్:- నిన్న రోశయ్యగారు ఏ పేరులు తీసారని చెప్పారు, రెండు పేర్లు చెప్పారు, ఏమిటి?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్ మీకు అది ఏమో తెలేదు. పేరులు అడిగితే నేను ఏదీ మాట్లాడనివ్వను. ఆ పేర్లు ఏమి అన్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆర్థికమంత్రిగారు అయ్యాక ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- పేర్లు ....

శ్రీ కె. రోశయ్య:- నాకు ప్రత్యేకంగా నిబంధనలు లేవు. వేరే ఒక సభ్యుడికి ప్రత్యేకంగా నిబంధనలు లేవు. అందరికి ఉన్నటువంటివి కామన్ నిబంధనలే. కామన్ నిబంధనల ప్రకారంగా మనము 281 రూల్ క్రింద

281 No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned; అంటే నేను ప్రత్యేకంగా ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం లేదు. ఈ రూల్ ప్రకారంగా ఎవరైనా ఒక మెంబర్....

శ్రీ కె. విద్యాధరరావు:- అయ్యా, క్రింది పేరా చదవండి.

Sri K. Rosaiah:- "Provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

So, this is the proviso. కనుక స్పీకర్‌గారికి సంపూర్ణమైన హక్కు ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఇంకోటి ఉంది దానిలోనే.

Sri N. Chandra Babu Naidu:- We are all governed by Rules.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు ఇప్పుడూ వినడం లేదు.

శ్రీ కె. రోశయ్య:- బహుశా ఎంతసేపటి క్రితం క్షీరో అవర కమెన్స్ అయిందో తెలియదు, ఎన్ని సార్లు మాట్లాడారో తెలియదు. నన్ను కూడా లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్‌గా కాకపోయినా తోటి సభ్యుడిగా నాకు కూడా సంపూర్ణమైన హక్కు ఉంది. 281 లో ఫస్ట్ పేరాగ్రాఫ్‌ని బైపాస్ చేసి సెకండ్ రాదు.

Mr. Speaker:- Even that also...

శ్రీ కె. రోశయ్య:- లెట్ మీ ఎక్స్‌ప్లెయిన్ సార్. ఫస్ట్ పేరాగ్రాఫ్ – నోటీసు ఇచ్చి వేస్తే, చేసినా కూడా దాని వల్ల పబ్లిక్ ఇంటరెస్ట్ సర్వ్ కాదనుకుంటే స్పీకర్ దానిని కాదని చెప్పేటటువంటి సంపూర్ణమైన హక్కు, అవకాశం ఉంది. రూల్స్ ప్రకారం కాకుండా మన I refer to Kaul & Shakder.

Sri P. Ashoka Gajapathi Raju:- We want a copy first - before you read.

(ఇంటరప్షన్స్)

మీకు కావాలన్నప్పుడు వస్తాయి రాజుగారు పుస్తకాలు, మీకు ఇష్టం లేనప్పుడు వ్యతిరేకంగా ఉన్నప్పుడు పుస్తకాలు దొరకవు.

శ్రీ కె. విద్యాధరరావు:- అందరికి తలొక కాపీ ఇప్పించండి.

Sri K. Rosaiah:- I refer to Kaul & Shakder (P. 779, Para 3). "As rule, no allegation of a defamatory or incriminatory nature can be made by a member against a person unless the member has given previous intimation to the Speaker and also to the Minister concerned so that the Minister could make investigation into the matter for the purpose of a reply. Nevertheless, the Speaker may at any time prohibit a member from making any allegation if he is of the opinion that such an allegation is derogatory to the dignity of the House and that it does not serve any public interest." వారు చెప్పేది ఏమిటంటే రూల్స్. ప్రాక్టీసు కూడా చాలా క్లియర్‌గా ఉన్నాయి. అయితే వారు ఒక మాట ఏమన్నారు అంటే నిన్న రోశయ్యగారు జవాబు చెపుతూ రెండు పేర్లు మెన్షన్ చేశారు. మీరు వాటిని ఎక్స్‌పంజ్ చేయలేదు, ఇది చాలా అన్యాయం, పాక్షికం, మీరు అసలు ఏది ఉంటుందో ఏది పోదో చెప్పండని అనేంతవరకు కూడా వెళ్ళి, చాలా వ్యంగ్యంగా మాట్లాడారు. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను not as a Member have I mentioned those two names, while replying to the debate on budget, after verifying myself with necessary facts. Thus I have a right to mention. There is a suitable distinction. నేను మళ్ళా కూడా చెపుతున్నాను. After verifying myself with necessary proof. Again I say, I have a right to mention. నేను మెంబర్‌గా – మీరు చదవండి విద్యాధరరావుగారు ఈ రూల్స్ ప్రాక్టీస్ కూడా చదవండి.

మెంబర్‌కి మినిస్టర్‌కి There is a clear distinction. మెంబర్ ఏదయినా ఎలిగేషన్ పెట్టినప్పుడు ఇవి అన్నీ వర్తిస్తాయి. But Minister - It is not an allegation, but it is an information based on facts.

Sri K. Vidyadhar Rao:- It is false information. We will prove.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారు కొంచెము ఆవేశం తగ్గించి కూర్చోండి. మీరు మంత్రి అయిన తరువాత Please see the distinction between a Member and Minister. It is a statement on behalf of Government.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అది ఎవరి గురించి?

Sri K. Rosaiah:- 'Against any person'. That is in the rule - that you have to remember.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఎగైనెస్ట్ ఎనీ పెరసన్ అని ఉంది దానిలో.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాకు ఇస్తాము అన్నారు మీరు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను అడ్జరన్ చేసి పోయి మళ్ళీ డిమాండ్స్‌కి పోవలసి వస్తుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆయన అయిన తరువాత నాకు ఇస్తాము అన్నారు.

శ్రీ కె. యెర్రనాయుడు:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- మీరు ఎందుకు మాట్లాడుతున్నారు, నేను ఎలా చేయలేదు కదా? రూల్ ప్రకారం లేనిది, రూల్‌లో వాడుకోనిది, ప్రొసీజర్ లేనిది... అందుకోసమే దాని మీద రూలింగ్ ఉండదు. ఇదే రూలింగ్. అక్కు ఉంది, యూసేజ్ ఉంది, కస్టమ్ ఉంది.

(ఇంటరప్షన్స్)

ఎందుకంటె మీకు బి.ఎ.సి. రూల్స్ పనికిరావు.

(ఇంటరప్షన్స్)

రూల్ తప్పిన వారి మీద అనుగ్రహమా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తమరు ఇచ్చిన రూలింగ్ నాకు అర్థం కాలేదు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు నేను రూలింగ్ కాదు..

శ్రీ బి. వెంకటేశ్వరరావు.- ఇద్దరుగాని రోశయ్యగారు చెప్పారు, సమరసింహారెడ్డిగారు చెప్పబోతున్నారు. నా అనుభవములో ఉన్నంతవరకు ఈ శాసనసభలో నాకు అర్థం అయింది. ఉన్నటువంటిది చెపుతాను. శాసనసభ్యుల గురించి కాని, మంత్రిగారిని గురించి కాని ప్రస్తావన తెచ్చినప్పుడు మనము నోటీసు ఇచ్చి తేవాలి. అది పద్ధతి సాంప్రదాయం. ఇవ్వకుండా వేయడం సరయినది కాదు. మొన్న ఇటువంటివి తెచ్చినప్పుడు, చంద్రబాబునాయుడుగారు ఒక విషయం చెపితే నేను స్పష్టముగా చెప్పాను కాని బయట ఉన్నటువంటి వ్యక్తులెవ్వైన మీరు తేకూడదు అంటే ఈ శాసనసభలో మనము చర్చించేది ఏమిటి, వినేది ఏమిటి, ఈ రకమైన పద్ధతులలో శాసనసభ కార్యక్రమం ఏమిటి? అందుకని అందులో, ఆరోపణలలో ఏమైనా అశ్లీలమైన పదాలు వాడితే వాటిని తొలగించండి. కాని ఏదీ చర్చించకూడదు అంటే ఇంక ఎవరి మీద మాట్లాడాలి ...ఆకాశంలోనా...

మిస్టర్ స్పీకర్:- అందుకే మీరు అర్థం చేసుకోమని చెప్పాను. మీ ఇష్టం ఉన్నది మాట్లాడితే ఎలా చేయాలి ..

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- దానికి క్లారిఫై చేయండి నేను కోరేది అది.

మిస్టర్ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారు, ప్రొసీజర్‌లో ఫిట్ కానిది రూల్ ప్రకారంగా ఇవ్వనిది నోగ్గా, ఎనీ పెరసన్ అన్నప్పుడు ప్రెరాగేటివ్ రైట్‌ను మీరు క్వశ్చన్ చేస్తున్నారు. నేను చెప్పేది వినండి. ఏదయినా ఉంటే యూసేజ్ ఈజ్ దేర్ కస్టమరీ థింగ్ వుంది ప్రాక్టీసు ప్రకారం ఏది ఉంటే అది తప్పు అన్నారు కాని దీని మీద రూలింగ్ ఏమి ఉంది? ఈ అక్కు మీకు ఇక్కడ ఉంటే ఒక రూల్ ఉంది, ఒక ప్రొసీజర్ వుంది. దానిని మించిపోకూడదు అన్నది రూలింగ్. 'ఎనీ పెర్సన్' అన్న దానిమీద మీరు నోటీసు ఎట్లా ఇవ్వాలని ఇవ్వాలి. ఎవరి పేరనే కాదు, ప్రొసీజర్‌లో ఫిట్ కావాలి.

(ఇంటరప్షన్స్)

10-50 I have given to Mr. Samarasimha Reddy.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమతో ఒక మనవి, తాము చాలా అలిపోతున్నారు, మమ్మల్ని కూడా అలవనీయండి అని తమతో మనవిచేస్తున్నాను. అధ్యక్షా గౌరవ సభ్యులు 'జీరో అవర్'లో ప్రస్తావిస్తున్న అంశాలను చూస్తుంటే – మనం ఈ చట్టసభను నడుపుకొనడానికి కొన్ని రూల్స్ అంటూ ఏర్పాటుచేసుకొన్నాం. చాలా పర్యాయాలు ఇదే సభలో కౌల్ అండ్ షక్దర్‌ను కోట్‌చేసి సభ్యులు ఎప్పుడెప్పుడు ఏ రకంగా మాట్లాడాలి

ఏది మాట్లాడవచ్చు, ఏది మాట్లాడరాదు, ఏది రికార్డులోకి పోవాలి, ఏది రికార్డ్సులోకి పోవద్దు అనే వాటిపై పలు పర్యాయాలు చర్చించుకొన్నాం కౌల్అండ్ షక్ధర్‌వరకు పోకుండా మనకు సంబంధించిన రూల్ 280 ని నేను పలుమార్లు చదివి వినిపించాను. రూల్ 280 కూడా ఇంపార్టెంట్. I invite your kind attendtion to Rule 280 Sir. "A Member, while speaking shall not" - it is a mandatory provision what we have incorporated in it Sir., "Shall not refer to any matter of fact on which a judicial decision is pending;" - that is one thing, ఎందు కంటే the intention of the Legislator in formulating these rules here and the deliberations what take place are in accordance with rule - and rule of law governs this and this should not be meant that it is governed by some jungle law or by some whims and fancies or whimsical fancies of certain few elements here Sir; and No: (2):- make a personal charge against a Member; (3) use offensive expression about the conduct of proceedings of the Parliament or any State Legislature; (4) reflect on any determination of the House except on a motion - (Sir, "on a motion") for rescinding it; (5) reflect upon the conduct of persons in high authority unless the discussion is based on a substantive motion drawn in proper terms .... it is not concerned to us Sir.

Sri K. Vidyadhar Rao:- Mr. Speaker, Sir...

Sri D.K. Samarasimha Reddy:- Unfortunately Sir, my friend is losing patience - I do not know Why Sir? I once again repeat it Sir. In the beginning itself I made it very clear to him. Hitherto, it was a four wheeler. Now it has become a three wheeler - probably because of the entire burden, resting on this wheel - it has started wobbling and it is not moving now!

(Interruptions by TDP Members)

Sir, Mr. Vidyadhara Rao is a good friend of mine. Sir, I had appealed to him to have some patience .... I had appealed to him to have some patience... Mr. Vidyadhara Rao, please kindly have some patience, I say.

Sri K. Vidyadhara Rao:- Sir, my submission to you is - you have allowed Mr. Samarasimha Reddy to go on without any interruption. So, you please give us also two minutes without any interruptions. First of all, I would like to tell my friend Mr. Samarasimha Reddy...

Mr. Speaker:- You both are friends.

Sri K. Vidyadhara Rao:- Sir, let me say please. He has been repeatedly saying "Three wheels" and you have allowed it to go into the records. Let him know, that we are not three wheels. We have got only one leader. We have not got multi-wheels like them! *** Inspite of the fact that they have been given such a big majority, they are not able to get on...

Mr. Speaker:- This is not good please. This is the thing, where you are violating.

Sri K. Vidyadhara Rao:- Sir, this is a thing, వారు చెపితే రికార్డులోకి పోనిస్తారా? మేము పేర్లు చెపితే అవి పోనివ్వరా? we are not having multi-wheels like them. We have got only one leader and we stand united under that one leader. మీరు ప్రభుత్వాన్ని నడపలేరు, మీరు మల్టీవీలర్అయి మాకు చెపుతారా?

మిస్టర్ స్పీకర్:- మీరు అదొక్కటే నేర్చుకొన్నారు, స్పీకర్‌ను ఇరుకున పెట్టడమే తప్ప మీకు రూల్స్ తెలియవు అంటే ఎట్లా?

11-00 Sri K. Vidyadhara Rao:- ***

Mr. Speaker:- I am not going to allow that...

Sri K. Vidyadhara Rao:- Sir; I again feel there is discrimination in this House. Yesterday, when Mr. Rosaiah was his speech, he was making careless allegations against the family members of our leader and you have very much patience

*** Expunged as ordered by the Chair.

to allot it to go into the records. Today when the Family members of the chief Minister who is not in any high position, నిన్న మీరు ఎలో చెసారు.

మిస్టర్ స్పీకర్:- మీరు అనేదానికి నేను చెప్పకుంటె ఎట్లా? నొ క్లారిఫికేషన్స్... There is no discrimination.

Sri K. Vidyadhara Rao:- Sir, careless allegations made by Mr. Rosaiah against the family members of Mr. N.T. Rama Rao has been allowed to go into the records. Is it not discriminatory Sir?

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమీ లేదు... హౌసును స్టాల్ చేస్తున్నారు... There is no discrimination - I must say that.

శ్రీ కె. విద్యాధరరావు:- రూలు 280 - as may Hon'ble friend explained - Sir, "The word persons in high authority" is *** - is he a persons in high authority? We are making an allegation. He is not an extra - constitutional authority. Sir, here, all these allegations are given - they are based on facts Sir. Firstly, the Hon'ble Minister for Revenue said "We are appealing" - My allegation is - Out of 23 writ appeals only one appeal pertaining to a matter of public interest - amount awarded to ANRICH has been cancelled. You have withdrawn the Writ Appeal and allowing the land to be transferred in the name of *** who has ultimately passed it on with an understanding to Godavari Co-operative Society in which your *** has got interest. Can you deny it?

(Interruptions by Smt. N. Raja Kumari)

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

ఏమీ అవసరం వున్నదని తారురోడ్డు వేశారు? యిక్కడ మరొకటి వున్నది. రోశయ్యగారు అన్నారు. బేస్లెస్ అలిగేషన్స్ శ్రీ రామారావుగారి మీద, దగ్గుపాటి వెంకటేశ్వరరావుగారి మీద అన్నారు. అతనుపార్లమెంటు మెంబరు. ఆయనమీద ఎలిగేషన్స్ మీరు ఏవిధంగా ఎలా చేస్తారు? శ్రీ రామారావుగారి మీద అలిగేషన్స్ మీరు ఎలా చేస్తారు. Mr. Daggupati Venkateswara Rao is not a Member here. He is a Deputy leader of the TDP Parliamentary party who is a Member of Parliament, elected by the People. All these are false allegations. Here is a case with a specific ulterior motive and public interest involved. Public interest of Rs. 240 crores worth property being misappropriated. Can you deny it. I have been making a specific allegation. Can Mr. Dharma Rao deny it?

(Interruptions)

I am prepared to prove it that a particular case is withdrawn. They are not concerned here and all the allegations are baseless. You see rules 319, 318 and 320 and the residuary powers when the public interest is involved and when the state execquer is involved, let the allegations go in. If they are not true, let them prove - we are prepared to apologise.

Mr. Speaker:- Now let me tell - about the Zero Hour. మీరు ఎవరు బేసిక్గా జీరో అవర్లో ఏ పాయింటు రెయిజ్ చేయాలో ఆ పాయింటు చేయకుండా, బేసిక్గా అర్థంచేసుకోకుండా జీరో అవర్ను కావాలని అడుగుతున్నారు. జీరో అవర్లో ఏమి చేయాలని? మొదలు రూలు చదువుకోండి? నేను ఎలాచేసింది, ఎలా చేయనిది మనకు అనవసరం. జీరో అవర్ ఎంత సేపు మెన్షన్చేయాలని వున్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా... చెప్పండి...

మిస్టర్ స్పీకర్:- మీరు వినండి వయలేషన్ ఆఫ్ ది రూలు. ఒక వేలు మీరు చూపితే మిగతా మూడు వేళ్ళు మనవేపు చూస్తాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. రాజగోపాల రెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- నేను ఎలో చేయడంలేదు. I have closed the matter. What do you mean by Zero Hour?

మీరు అర్థంచేసుకోండి ... రూలింగు ఏమియిస్తున్నారంటె, ప్రొసిజరు ప్రకారం పోవాలని యిచ్చారు. నేను మీకు యింకా రూలింగు యివ్వలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- సజెషన్ సార్...

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మెన్షన్ ఏమి చేయాలి? నేర్చుకునేవారు రూలు అడగండి...

(ఇంటరప్షన్స్)

యిది సమావేశమేనాయని అడుగుతున్నాను. ఇప్పటికే 11.08 ని అయింది.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- యీ చర్చను ఆపాలి అధ్యక్షా...

శ్రీ ఎ. ధర్మారావు:- *** గారిప్పొ అన్నారు. ఏమన్నారో చూడవలసిన అవసరం వున్నది... అయనను డెప్రైవ్ చేయకూడదు. అయన ఆర్డినరి సిటిజన్... టికాజ్ హి యీజ్ ది సన్ అఫ్ ఛీఫ్ మినిష్టరు. ఆర్డినరి సిటిజన్‌కు యిచ్చేప్రొటెక్షన్ యివ్వవద్దని ప్రతిపక్షాలు అనడంలో అర్థంలేదు. చాలా దారుణంగా వున్నదని మనవి చేస్తున్నాను. 280 నిబంధన కింద నోటీసు యిచ్చి అనుమతి పొందాలి. ఎందుకు చేస్తున్నారో ఆధారాలుండాలి. ఆరోపణలకు ఏదో కొంత ఆధారం వున్నది అని భావించినప్పుడు, పబ్లిక్ ఇంటరెస్టు వున్నదని భావించినప్పుడే పర్మిషన్ యిస్తారు. అందుకని తమకు ముందు నోటీసు యిచ్చి పర్మిషన్ పొందాలని వున్నది. That is the essence of rule 181 read with 182 and read with 183. You expunge what all stated by Mr. Vidyadhara Rao.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అనవసరంగా చర్చలు జరుపుతున్నారు...

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని ఎలో చేయడంలేదు. మీరు ఎందుకు లేచారు? నేను మీది వినను. రూల్సు ఎవరు పాటించకపోతే వారిది వినను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- చర్చలకు పోవడంలేదు.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- నా ఓపికను పరీక్షించ వద్దు··· ఈ విధంగా··· మీరు లేని మాట్లాడతామంటే ఎట్లా?···

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- అధ్యక్షా!···

మిస్టర్ స్పీకర్:- మీకు యివ్వలేదని క్లియర్‌గా చెప్పాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- తరువాత యివ్వండి?···

మిస్టర్ స్పీకర్:- ఇవ్వను ··· వయలేషన్ ఆఫ్ రూల్సు ఎలౌచేయను ···

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- ఇది అన్యాయం ···

మిస్టర్ స్పీకర్:- యింతకన్నా న్యాయం ఎవరు చెప్పాలి?

శ్రీ కె· యర్రన్నాయుడు:- స్పీకర్‌సార్, మీరు ఒక రూలింగు యిచ్చారు· మీ రూలింగును క్వశ్చన్‌చేయడం కాదు···

మిస్టర్ స్పీకర్:- ఏమిరూలింగు యిచ్చాను···

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- ఏదైనా ఆరోపణ చేసేటప్పుడు మీరు నోటీసు 280 ప్రకారం యివ్వాలని అన్నారు· గత శాసనసభలో చంద్రబాబునాయుడు గారు···

**Mr. Speaker:- Again, you are going into controversies. All are violating the rules. Nobody is following the Rules.**

శ్రీ కె· యర్రన్నాయుడు:- వినండి – కావాలంటే తీసేయండి నాకు అభ్యంతరం లేదు· మీరు సభ్యులు, మనందరం కూడా సభ్యులం, ధర్మారావుగారు కూడా వున్నారు· రూలింగు యివ్వండి చంద్రబాబునాయుడు విషయాలు వచ్చినప్పుడు బయట శాసనసభ్యులు కానివారు, ఇతరులుగాని ఎవరైనా, ఫామిలీమెంబర్సుగాని, సభ్యులు అయినప్పుడే నోటీసు యివ్వాలని అన్నారు· మీ రూలింగును ఒకసారి పున: పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను·

**Mr. Speaker:- When the Minister said "I have no objection if somebody comes under 304.,"** అందరు వయలేషన్ చేస్తున్నారు
10 కనుక దానికి రూలింగు అవసరం లేదు· నేను చెప్పేది వినండి? మీరు కూర్చోండి ····ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్· నేను ఎలౌచేయలేదు· రూల్స్ ప్రకారం రమ్మన్నాను· ఇంకో రూపంలో రండి·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- అధ్యక్షా, ఇదేమి అన్యాయం సర్? రోశయ్య గారు చెబితే రికార్డులోకి పోతాయి. *** అని పేరు చెబితే రికార్డులోకి పోనిచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు *** పేరు మీరే ఎత్తారు. ఇప్పుడు ఎలా చేయకుండా 304 క్రింద ఎడ్మిట్ చేశాను. అడ్మిట్ చేసిన తరవాత కూడా యింకా యిదే యిష్యూ జీరో అవర్‌లో మాట్లాడతామంటే 304 కూడా ఎలా చేయను. బేసిక్‌గా, జీరో అవర్‌లో మాట్లాడ వలసింది మాట్లాడడం లేదు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఒకరు మాట్లాడుతున్నప్పుడు ఇతరులు మాట్లాడకూడదు. మాట్లాడే వారిని డిస్టర్బ్ చేయకూడదు. అరచీ, అరచీ గొంతు పోతున్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మీకు మైక్ వుంది, మాకు మైక్ లేదు. మా గొంతు యింకా ఎక్కువ పోతోంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్:- సబ్‌మిషన్ లేదు, మీరు బేసిక్‌గానే వయొలేట్ చేస్తున్నారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇదే హౌసులో మీరు స్పీకర్‌గా వున్నప్పుడు మిసెస్ యన్‌టిఆర్ పేరును రికార్డులోకి పోనిచ్చారు. డాక్టర్ వెంకటేశ్వర రావుగారి పేరును రికార్డులోకి పోనిచ్చారు. మనం సర్టెన్ రూల్స్‌కి లోబడి వుండవలసి వుంటుంది. ఆ రూల్స్ ప్రకారం బైండ్ అవుతాము.

మిస్టర్ స్పీకర్:- రూల్స్ ప్రకారమే రమ్మన్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- రూల్స్ ప్రకారం మాకు కూడా కొన్ని బాధ్యతలు వున్నాయి. కొన్ని ప్రివిలేజెస్ వున్నాయి. మీకు కొన్ని బాధ్యతలు రూల్స్, ప్రివిలేజెస్ వున్నాయి. మాకు ఒక రూలు. వారికి ఒక రూలు అంటే బయట చూసే వారికి డిస్క్రిమినేషన్ కనబడుతుంది. నేను కోరేది ఏమంటే *** పేరును రికార్డులోకి పోనియండి. నేను పబ్లిక్ యింటరెస్టుతో చెప్పాను, ఇది రూ. 240 కోర్ట్స్ ప్రాపర్టీకి సంబంధించిన యిష్యూ.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ యిచ్చాను.

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, రూలింగ్‌ను విత్‌డ్రా చేసుకున్న సందర్భాలు చాలా వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- మీకు 304 ఎలో చేసిన తరువాత కూడా మాట్లాడితే ఎలా? జీరో అవర్‌లో యిది ఎలా చేయను. జీరో అవర్‌లో ఈజ్ యిట్ ఎ సబ్‌మిషన్? బేసిక్ రూల్స్‌ను వయొలేట్ చేస్తున్నారు

శ్రీ కె. విద్యాధరరావు.- రోశయ్యగారిని చూసి జడుస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారు జీరో అవర్‌లో ఎందుకు మాట్లాడతారు?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు.- మీరు భయపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్ కంట్రోవర్సీ అవుతోంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీరు రికార్డు చూడండి.

Mr. Speaker:- I must say that I am not allowing it under 304 also. There cannot be any question on the ruling of the Chair.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, అధ్యక్షా, ....

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది డిస్క్రిమినేటరీ.

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, రోశయ్యగారు కూడా ఆ ప్రస్తావన తెచ్చారు. నేము మాట్లాడితే రికార్డులోకి పోనీయరు. *** వారు మాట్లాడితే ఎలా చేస్తారు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో వారి పేర్లు ఎవరు తెచ్చారు?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు వెరిఫై చేసుకోండి. జీరో అవర్‌లో, రోశయ్యగారు చెప్పింది ఎలా చేశారు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ మెన్షన్ తప్ప, ఎవరి పేరు తెచ్చారో అది తప్ప మిగతావి తొలగించాలి కదా. జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. నేను 304 ఎలో చేస్తున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది డిస్క్రిమినేషన్ 304 యాక్సెప్ట్ చేస్తే అభ్యంతరం లేదు.

---

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఎలా నడవాలో ఆ రూల్స్ ప్రకారం నడుస్తాను

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- మాకు చైర్ పైన గౌరవం వుంది. దయచేసి వినండి సర్. మీరు మమ్ములను అపార్థం చేసుకుంటున్నారు. మొత్తం ప్రజలు వాచ్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఎవరు ఏమి మాట్లాడుతున్నారో. ఎవరు ఏ విధంగా మాట్లాడుతున్నారో, ఏ వుద్దేశంతో మాట్లాడుతున్నారో, ఆరోపణలు ఎందుకు చేస్తున్నారో ప్రజలు చక్కగా అర్థం చేసుకుంటారు. కర్నూల్ బై ఎలక్షన్స్ సందర్భంలో సూర్యప్రకాష్‌రెడ్డి పైన దాడి జరిగింది అధ్యక్షా, ఏ ఆధారంగా ఈరోజు ఆ సబ్జెక్టు తీసుకున్నారు? ··· What is the proof? What is the basic proof. These are all baseless allegations, reckless allegations, malacious allegations, simply because ..... It is politically motiviated. It is against the ruling, against the procedure of the House. రోజూ శాసనసభలో గొడవలే. ఏవో ఒక గొడవలు తెస్తారు. The question of reconsideration does not arise. The ruling give by the Hon'ble Speaker is exactly correct. Sir, on the other hand they are making reckless allegations on the Chair. They can make allegations only in the case of No-confidence Motion, but not in this case. These are baseless and wild allegations.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము అడిగేది ఒకటే అధ్యక్షా, *** పేరు రికార్డులోకి పోవాలి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి. 304 ఎలో చేశాను కనుక డిస్కషన్ అంతటితో క్లోజ్ అయింది.

---

***Expunged and ordered by the Chair.

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము : వ్యవసాయ, గృహరంగాలలో విద్యుత్‌కోతకు సంబంధించి.

(డాక్టర్ టి. వెంకయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ యం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రం వ్యావసాయిక రాష్ట్రం. నూటికి 70 శాతం మంది ప్రజలు ఈ రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. 1989లో కాంగ్రెస్ పార్టీ ఏ దుష్ట క్షణంలో అధికారంలోకి వచ్చిందో కానీ, ఆనాటి నుండి నేటి వరకు ఈ రాష్ట్రం కరువుకాటకాలతో బాధపడుతోంది. వర్షపాతం దినదినం తగ్గుతోంది. వర్షాలు సరిగా లేక ఒకవైపు, భూగర్భ జలాలు అడుగంటిపోయి మరొకవైపు రైతాంగం బాధపడుతోంది. దానికితోడుగా కేంద్రంలోని రైతు వ్యతిరేక ప్రభుత్వం ఫెర్టిలైజర్స్ రేట్స్ పెంచింది. నాలుగుసార్లు ఈ ప్రభుత్వం కరెంటు రేట్లు పెంచి రైతును కుంగదీసింది. రైతాంగాన్ని నానా యిబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా అప్‌ల్యాండ్ ఏరియాలలో ఎక్కడయితే భూగర్భ జలాల మీదరైతులు ఆధారపడి వున్నారో, అటువంటి చోట్ల రైతాంగాన్ని నానా యిబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని నిలదీయవలసిన అవసరం వుంది. రైతు ఎకరం, అర ఎకరం సేద్యం చేసుకుంటూ వుంటే, వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటూ, అన్నీ అయిపోయాక, ఈనాడు ఈ ప్రభుత్వం, చిత్తశుద్ధిలేని ఈ ప్రభుత్వం, మోసపూరిత ప్రభుత్వం, రైతు వ్యతిరేక ప్రభుత్వం రైతాంగాన్ని పెటేలున దెబ్బ కొడుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు క్షమించరు, క్షమించరు అని నిక్కచ్చిగా చెబుతున్నాను. వారికి ఓటమి తప్పదు.

అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ వారు వారికి వుండే పరిమితులలో పని చేస్తున్న మాట వాస్తవం. ఒక డైరెక్షన్ లేని ప్రభుత్వం, నీతి లేని ప్రభుత్వం, రైతుల మీద జాలి లేని ప్రభుత్వం, పారిశ్రామిక వేత్తలకు అమ్ముడుపోయిన ప్రభుత్వం రైతుల మీద
11-20 ఉ దెబ్బకొడుతున్నది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇటువంటి ప్రభుత్వం నీతి నియమం లేని ప్రభుత్వం ఆచరణయోగ్యం కాని పనులు ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఆలోచించండి. సర్క్యులేట్ చేసిన నోట్‌లో 4,041 మిలియన్ యూనిట్స్ మాత్రమే షార్టేజి ఉంది, 15,117 మిలియన్ యూనిట్స్ మనకు కావలసి ఉంటే షార్టేజి 4,041 మిలియన్ యూనిట్స్ అంటే 30 శాతం మాత్రమే షార్టేజి అన్నారు. ఆ విధంగా అయితే ఆరు గంటల కట్‌తోనే సరిపోయేది. ప్రొడక్షన్‌లో ఈ విధమైన అంకెల గారడీ కరెక్టు అయితే 4 గంటల కోత పరిపోయేది. చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మొదటి నుంచీ ప్రజలను మోసం చేస్తోంది. రబీ అప్పటి నుంచీ మోసం చేస్తూనే ఉంది. ఘరానా మంత్రి వర్యులు ప్రస్తుతం గల చంద్రశేఖర్‌గారు యువకుడు, మొదటిసారి మంత్రి అయినారు, వాస్తవాలు చెబుతారని ఎవరయినా ఆశిస్తారు కదా? కాని ఫిబ్రవరి 16న, రాష్ట్రంలో విద్యుత్ కోత విధించబోము, అని అన్నారు. కానీ ఆ ప్రకటన వచ్చిన నాలుగో రోజు నుంచీ కోత వచ్చింది. ఏది నమ్మాలో, ఏది నమ్మరాదో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రోజు గల పరిస్థితులలో ఉత్పాదక పరిస్థితి కరెక్టుగానే ఉంటే, ఇతర

రాష్ట్రాల నుంచి సక్రమంగా తెచ్చుకుంటుంటే, ప్లానింగ్ ఉంటే, అసలు దృష్టి ఉంటే, ఎందుకు ప్రజలను మోసం చేస్తున్నారు? ఇది వరకు ఒక సాంప్రదాయం ఉండేది. ఎప్పుడయినా రబీ సీజన్ వస్తే, కరెంటు కొరత వస్తుందనుకుంటే, ఏమయినా ఇబ్బందులున్నాయనే మాట ప్రభుత్వ దృష్టికి వస్తే ప్రతిపక్ష నాయకులను పిలిచి వాస్తవ పరిస్థితులు చెప్పేవారు. రోశయ్యగారు పవర్ మినిస్టర్‌గా ఉండగా మమ్మల్ని పిలిచారు. నేనూ వెళ్ళాను. ఈ పరిసితి ఉంది, రైతులకు ఇంతకంటే రెండవ క్రాప్‌కు పోకండని, లైట్ ఇరిగేషన్ వేసుకోండి అని చెప్పడం జరిగేది. విజయ భాస్కరరెడ్డిగారు రైతు కుటుంబం నుంచి వచ్చారు. చంద్రశేఖర్‌గారూ రైతు కుటుంబం నుంచే వచ్చారు. రోశయ్యగారిని వ్యాపారస్థులని అన్నాం కానీ ఆయన ఒకసారి మమ్మల్ని పిలిచారు. వీరికేమయిందో? రబీలో కోత ఉండదు. అంధకారాన్ని పండువెన్నెలగా తీర్చిదిద్దాము, కోట్ల రూపాయలు ఇచ్చాము, కరెంటు కోత ఉండదు అని ప్రభుత్వం ఈ విధంగా ఎందుకు ప్రజలను మోసం చేస్తున్నది? ఏ జిల్లాలోనూ 40 శాతం కంటే మించి ఉండడం లేదు. నల్గొండలో నేను నాలుగు రోజులుండి చూశాను. 40 శాతం కూడా రాలేదు. క్రాప్స్ ఎండిపోతున్నాయి. ఎప్పుడు కోత వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పుడు ఫ్యూజులు పోతాయో, మోటార్లు కాలిపోతాయో తెలియదు. ఎప్పుడు కరెంటు ఉంటుందో తెలియదు. అంధకార బంధురం. నాకు అనిపిస్తుంది. ఇక్కడ ఆ మాట వాడవచ్చో లేదా? పిచ్చివాని చేతిలో రాయి ఎప్పుడు ఎక్కడ పడుతుందో తెలేని పరిస్థితి' అని మనవి చేస్తున్నాను. ఇటువంటి దుస్థితిలో ఉన్నాము. ఈ ప్రభుత్వానికి కనీసం ఆచరణ యోగ్యమైన ప్లాన్ ఉండాలి. ఒక పథకం ఉండాలి. ఒక సిద్ధాంతం ఉండాలి. దాని ప్రకారం పోవాలి. అటువంటిదేమీ లేదు. 30 శాతం కోత అంటున్నారు. దీనిప్పై విభిన్నమయిన ప్రకటనలు. ఏలూరులో సి.ఎం.గారు పబ్లిక్‌ని చూడగనే వీరావేశం వచ్చేసి, 18 గంటలు ఇస్తామన్నారు. ఇక్కడ రోశయ్యగారు ఏమనుకున్నారో, సి.యం.గారు చెప్పింది ఎట్లా సర్దాలి అని 13 గంటలు తప్పకుండా ఇస్తామన్నారు. ఇదే హౌస్‌లో రామగుండంలో ట్రబుల్ వచ్చింది, బాగయింది ఇప్పుడు బ్రహ్మాండంగా ఇస్తాము అన్నారు. ఎక్కడుంది బ్రహ్మాండం? ఆ బ్రహ్మాండమంతా ఎ.సి. రూమ్స్‌లోనూ, హైదరాబాదులోను, సి.ఎం.గారి, మంత్రుల నిలయాలలోను ఉందా? కళ్ళు తెరిచి చూడండి. ప్రజలను చూడండి. గ్రామాలలో చూడండి. ఇక్కడ కూర్చుని ప్రజలను మోసం చేస్తే, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తే ప్రజలు వారిని క్షమించరు. ఏ విధంగా కొరత తీరుస్తారు? దురదృష్టవశాత్తు కుప్పం, నైవేలి ఉంది. మెడ్రాస్‌లో వారు ఫస్టు ఫేజ్ ద్వారా సెంట్రల్ నుంచి 27 శాతం వాడుకునే హక్కు తమిళనాడుకి ఉంది. కానీ ఇక్కడున్న పరిస్థితితో వాళ్ళు 100 శాతం వాడుకుంటున్నారు. రామగుండం నుంచి 27 శాతం ఎందుకు వాడు కోవాలి? ఇతర రాష్ట్రాల నుంచి ఎందుకు అరువు తెచ్చుకోవాలి? మన ప్రాజెక్ట్సుని ఎందుకు పూర్తి చెయ్యలేకపోతున్నారు? ప్రధాన మంత్రి ఆంధ్రుడు. మనది ఆంధ్రప్రదేశ్. కానీ ఈ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రం అంధకార బంధురమయింది. అధ్యక్షా, రైతుగా మీకు తెలుసు. ఎంత మేరకు ఫర్టిలైజర్స్‌కు నష్టం? లేబర్ నష్టమెంత? మోటార్లు ఎంత ఇబ్బంది పడి పెట్టుకున్నారు. ఇప్పుడు పొట్టలతో ఉంది హార్వెస్టు. పొట్ట నిలిపి, పాపం ఎందుకు

తెమ్చుకుంటారు? రైతు ఘోష వినిపించదా? నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. సమాధానం చెప్పమనండి. 30 శాతం ఉత్పాదక శక్తి తగ్గింది. ఎట్లా పూర్తిస్తారు? నాకు చెప్పాలి. ప్రతిసారి సి.ఎం.గారు ఢిల్లీ వెళ్ళినప్పుడు చెబుతారు. మా వాళ్ళు అడిగితే అంటారు రు 10 వేలు ఖర్చు అన్నారు బాంబే హై నుంచి గ్యాస్ కనెక్షన్ తెచ్చి, ఉత్పాదకత పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. కోటా తెమ్చుకునే ప్రయత్నం జరుగుతోందా? నైవేలీని వాళ్ళు వాడుకుంటున్నారు అట్లాగే మనం రామగుండం నుంచి న్యాయమైన వాటా తెమ్చుకోడానికి తీసుకునే చర్యలేమిటి? రాష్ట్ర ప్రభుత్వం ఎన్.టి.పి.సి యూనిట్ నుంచి, ఇతర యూనిట్స్ నుంచి కావలసిన విద్యుత్‌ని రాకపోవడానికి కారణాలు తెలుసు కున్నారా? ఏమిటవి? ఉత్పాదక శక్తి ఎందుకు తగ్గింది? ఇతర రాష్ట్రాల నుంచి ఎంత తెస్తారు? కేటగారికల్‌గా చెప్పమనండి. ప్రజలను ఇప్పుడైనా మోసం చెయ్యకండి. ఎన్ని గంటలు కరెంటు కంటిన్యుయెస్‌గా ఇస్తారు? ఒక గంట ఇచ్చి, మళ్ళీ గంట అవుతూ ఉంటే నష్టం మోటారు ఆన్ చేసిన తువాత మొదటి మడికి పారుతుంది. మళ్ళీ బంద్ అయితే, వచ్చిన తరువాత మళ్ళీ మొదటి మడికే పారుతుంది కనీసం ఆరు, ఏడు గంటలయినా కంటిన్యుయెస్‌గా కరెంటు ఇస్తే తప్ప ప్రయోజనం ఉండదు. ప్రజలను ఎంత కాలం మోసం చేస్తారు? ప్రజల ఉసురు తగులుతుంది ఈ ప్రభుత్వాన్ని రైతులు క్షమించరు. ధర్మారావుగారు – హోం మంత్రిగారు – వారికి కెనాల్ వాటర్ వస్తుంది. తెలంగాణా, రాయలసీమ, అప్‌ల్యాండ్స్‌కు సంబంధించి మంచి కళ్ళతో చూడండి, పచ్చ కళ్ళతో కాదు. రైతులకు న్యాయం చెయ్యడానికి తప్పకుండా 13 గంటల సేపు ఇస్తారా, 18 గంటలు ఇస్తారా నిక్కచ్చిగా తేల్చి చెప్పవలసిన అవసరం ఉంది. వోల్టేజి పోవాలి. అవసరమైనన్ని ట్రాన్స్‌పార్మర్స్ ఇప్పించాలి. కొన్ని సబ్ స్టేషన్స్ 3.5 కె వి. వి ఉన్నాయి వాటిని 5 కె.వి. చెయ్యాలి. లేదా కొత్త జనరేటర్స్ వెయ్యడానికి కానీ ఏదయినా సరే యుద్ధ ప్రాతిపదిక మీద చెయ్యాలి అవసరమైతే ఏ రాష్ట్రం నుంచయినా కొనుక్కోండి. అవసరమైతే ఇండస్ట్రీస్‌కు బంద్ చెయ్యండి. ఇంకొక నెల అయితే పంటలు చేతికి వస్తాయి. అప్పుడు ప్రకటన చెయ్యండి. అట్లా కాకుండా తప్పుడు ప్రకటనల ద్వారా, సన్మానాల వేడితో ప్రజలను మోసం చేయ్యరాదని చెబుతూ ఖచ్చితంగా నిర్ణయం చెయ్యాలి. ఏ విదంగా లోటు తీరుస్తారో ఆ విధంగా తేర్చాలి తెలుగుదేశం ప్రభుత్వంలో 18 గంటలు ఇస్తామని చెప్పి, హెచ్ పి.కి కోత వేసి, రైతులకు సక్రమంగా ఇచ్చి ఆదుకున్నారు. ఆ విధంగా ఆదుకోవాలని కోరుతూ తెలుగుదేశం మార్గదర్శక సూత్రాలలో నడిచే ప్రయత్నం చెయ్యండి. లేకపోతే ప్రజలు వారిని క్షమించరు.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి:– అధ్యక్షా, ఈ కరెంటు సమస్య ప్రధానమైనది. సంవత్సరానికి మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కానీ, పారిశ్రామిక రంగానికి కానీ 15,117 మిలియన్ యూనిట్స్ కావాలి. కానీ 4041 మిలియన్ యూనిట్స్ తక్కువగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తోంది 13 గంటలు వ్యవసాయ రంగానికి ఇస్తామని వాగ్దానం చేస్తున్నారు.

ఈ వాగ్దానాన్ని కంప్లీట్‌గా నెరవేరుస్తారా లేదా అని స్పష్టంగా మంత్రిగారు 11-30 ఉ
చెప్పవలసి ఉంటుంది. ప్రకటనలు కాదు. ఆచరణలోకి రావాలి. 13 గంటలు ఏ పద్ధతిలో మీరు రైతులకు ఇస్తారో స్పష్టంగా చెప్పాలి. ఆచరణలో అమలు జరపాలి. ప్రకటనలు చేసినంత మాత్రాన ప్రజలు నమ్మరు. గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమయిన ఆందోళనకర పరిస్థితులున్నాయి రైతులకు 13 గంటల పాటు ఇస్తే సంతృప్తి కరంగా ఉండేవారు. కాని మీరు ఇవ్వడంలేదు. సుమారు వేల ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. సబ్‌స్టేషన్స్ ఓవర్‌లోడ్ అయిపోతున్నాయి అది గమనించడం లేదు. మీరిచ్చిన నివేదికలో సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేస్తామన్నారు. దీనివల్ల కొరత పోతుందన్నారు వేల ట్రాన్స్‌పార్మర్స్ సప్లయి చేస్తాము కొరత పోతుంది అన్నారు. దీనివల్ల కొరత పోతుందా? ఉత్పత్తిన్ని పెంచారా? పెంచలేదు. ఉత్పత్తి లేకుండా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చి ఎస్టాబ్లిష్ చేస్తే కొరత పోతుందా? వేల సబ్‌స్టేషన్స్ పెట్టి మీరు కొరత తీరుస్తా మంటే పోతుందా? పోయే సమస్య కాదు. ఉత్పత్తికి మీరు 1993-94లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి థర్మల్ స్టేషన్స్ నిర్మాణం చేస్తామన్నారు. మీరు స్వయంగా చూడండి. ఉత్పత్తి చేసింది ఇప్పటి వరకూ 20 మెగా వాట్లు యూనిట్లు మాత్రమే 402 వేలు డిసెంబర్‌లో రాబోతుంది సప్లయి చేస్తామంటున్నారు. బడ్జెటు స్పీచ్‌లో రోశయ్య గారు చెప్పింది స్పష్టంగా అర్థమవుతోంది. ఇవన్నీ మాట్లాడుతూ సరిపుచ్చుకోవడమేనా? కాని ప్రజలు స్పష్టంగా నమ్మరని నిర్మొహ మాటంగా చెప్పవలసి ఉంటుంది. మీరు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకుంటాము అంటున్నారు. ఎప్పుడు తీసుకుంటారు? 13 గంటలు ఇస్తామంటున్నారు కాని ఇవ్వడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకోవడం లేదు వారితో మాట్లాడతామని చెప్పే పద్ధతి కాలయాపనే కాని భవిష్యత్తు కార్యక్రమం లేదు. పరిస్థితులను ఏ విధంగా ఎదుర్కోవాలన్న దృక్పథం లేదు. అందుకే ఇతర రాష్ట్రాలకు ఇప్పుడు పోతామంటున్నారు. ఇప్పుడు తీవ్ర కొరత ఏర్పడి రైతులు ఇబ్బందుల పాలయిన తరువాత మధ్యప్రదేశ్‌కి పోయి విద్యుచ్ఛక్తి అడుగుతామంటున్నారు. ఎంత దౌర్భాగ్య పరిస్థితో అర్థం చేసుకోండి పరిపాలన ఎట్లా ఉన్నదో అర్థం చేసుకోండి. ఎప్పుడయినా రాష్ట్రంలో విద్యుత్తు కొరత వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకులను పిలిచి ఏ విధంగా చేస్తే సమంజసంగా ఉంటుందని ఆలోచించేవారు అధికారం ఉన్నదని ప్రతిపక్ష నాయకులతో విచారించకుండా, ప్రజలతో తెలుసుకోకుండా చేస్తున్నారు. మా ఇష్టమయిన పరిపాలన చేస్తామనే ధీమాతో చేస్తున్నారు. సంపూర్ణంగా విఫలం అవుతారు. ఎవరినీ గమనంలోకి తీసుకోలేదు. ఎవరి సహకారం తీసుకోలేదు. రాష్ట్రంలో ఉన్న విపత్కర పరిస్థితులను అందరితో కూర్చుని ఏ కార్యక్రమం ఎలా చేయాలో తెలుసుకోవడం లేదు సమన్వయంతో, సమిష్టిగా ఆచరణలోకి పోతే మన రాష్ట్రంలో విద్యుశ్ఛక్తి ఉత్పతిలో కాని పునర్నిర్మాణంలో కాని బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతుంది. మీరు అది పాటించడం లేదు. మీరు అది గమనించడం లేదు. ఈ ధోరణి విడనాడాలి మీరు 14 లక్షల వ్యవసాయ భూములకు 13 గంటలు విద్యుచ్ఛక్తి ఇస్తామని వాగ్దానం ముఖ్యమంత్రి గారు చేశారు. సంబంధిత మంత్రి గారు కూడా చేశారు. నేను అడగదలచుకున్నాను. గ్రామాలకు వెళదాము ప్రకటన కాదు. ఆచరణ చూద్దాము. పరిశీలిద్దాము. గ్రామ గ్రామాలకు వెళ్లి

విచారణ మంత్రిగారు చేస్తున్నారా? మంత్రిగారు దూరదృష్టితో స్పందనాత్మక దృష్టితో పరిశీలన చేస్తే మీ హృదయానికి మీకే తెలుస్తుంది. అనివార్య పరిస్థితుల్లో ప్రకటనలు చేస్తున్నారు ప్రకటనలు చేయడంలోనే ఉంటున్నారు. మీరిచ్చిన నివేదికలో మంత్రిగారి స్టేట్‌మెంట్‌లోనే ఉంది. వాటర్ వర్క్స్ కాని ఆసుపత్రులకు కాని, పాల ఉత్పత్తులకు కాని, రైల్వేస్‌కు కాని, పోస్టల్ అండ్ టెలిఫోన్స్‌కు కాని కోత విధించము అంటున్నారు. కాని ఆచరణలో లేదు. మన దగ్గర విద్యాసంస్థలున్నాయి. 90 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. రెసిడెన్షియల్ జూనియర్ కాలేజెస్ ఉన్నాయి. ఎన్నో సంస్థలు విద్యుచ్ఛక్తి పైన ఆధారపడి ఉన్నాయి. మరి ఎక్కడ ఇస్తున్నారు? అగ్రికల్చర్‌కు, వాటర్‌కు ఎంత ఇస్తున్నారో చెప్పగలరా? వాగ్దానం చేస్తే తీర్చకపోతే వాగ్దాన ధిక్కరణ క్రిందకు రారా? ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడానికి అవకాశం ఉంది. ఆచరణలో జరగకపోతే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేసే అధికారం మా సభ్యులకుంది. దయచేసి వాస్తవ విషయాలపైన స్టేట్‌మెంట్ ఇవ్వాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈనాడు ధర్మల్‌స్టేషన్స్ దీనికి కారణం ఎవరో అర్థం చేసుకోవాలి. ముద్దనూరు ధర్మల్‌స్టేషన్‌కు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఏమయినా ప్రారంభించారా? ప్రారంభ దశలోనే లేదు. దీనికి కోట్ల రూపాయలు పోయిన సారి బడ్జెటులో పెట్టుకున్నాము. పరిపాలనలో మీ పద్ధతి ఏమిటి? ఎందుకు ఆచరణలో జరగడంలేదని అడుగుతున్నాను. ఎందుకంటే కంట్రాక్టర్లకు ఇస్తున్నారు. కంట్రాక్టరు సరిగా పని చేయడం లేదు. కంట్రాక్టర్లకు మీకు గూడుపుఠాణి ఉంది. వారిపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మన జాతి సంపద, రాష్ట్ర సంపద గూర్చి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఏ సూచనలు చేశారో అవి ఎందుకు నెరవేర్చడం లేదు? మీరు ఉత్పత్తిని పెంచేందుకు, ఇతర రాష్ట్రాల నుంచి మిగులు విద్యుత్తును వెంటనే కొనడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు. విజయవాడ ధర్మల్‌స్టేషన్, రామగుండం ధర్మల్ స్టేషన్ సెంటర్‌పూల్ ఇస్తామన్నారు. సెంటర్ కూడా కొంత భాగం తీసుకోబోతున్నారు. సెంట్రల్ గవర్నమెంటు వాళ్ళు ఇచ్చే భాగాన్ని అత్యవసర పరిస్థితిలో తీసుకోవవలసిన అవసరం ఉంది. సెంట్రల్ గవర్నమెంటుతో కూడా మాట్లాడవలసిన అవసరం ఉంది. మీరు 13 గంటలు ఇస్తాము అంటున్నారు. ఏ విధంగా ఇస్తారు? ఖచ్చితంగా ఇస్తామని వాగ్దానం చేస్తున్నారు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి ఆచరణలో పెట్టవలసి ఉంటుంది. విద్యుత్‌శాఖ అధికారులతో కేంద్రంతో ప్రత్యేకంగా చర్చించండి. ప్రతిపక్ష నాయకులను అందరినీ పిలిచి ఏ విధంగా సమస్యను పరిష్కరిస్తారో ఆలోచించండి. 13 గంటలు వ్యవసాయానికి ఇస్తామన్న వాగ్దానం ఆచరణలో నిలబెట్టుకోవాలని అందరూ కూర్చుని ఆ విషయాన్ని డిస్కస్ చేసి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలని తమరి ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1-40 శ్రీ యస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారికి ఒక్క విషయం చెప్పదలుచు - కున్నాను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుండి మే నెలవరకు కరెంట్ సమస్య వస్తూవుంది. వ్యవసాయానికి ఫిబ్రవరి, మార్చి నెలలు చాలా ముఖ్యమైనవి ప్రభుత్వం కానివ్వండి.

ఎలక్ట్రిసిటీ బోర్డు కానివ్వండి సరఫరా విషయంలో అదనపు ఏర్పాటులు చేసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. గతంలో మహారాష్ట్ర నుండి కొన్నిసార్లు, మధ్యప్రదేశ్ నుండి కొన్నిసార్లు అదనంగా విద్యుత్తును తెచ్చుకున్నాము. ఈ సంవత్సరం అదనంగా తెచ్చుకోవడానికి అభ్యంతరం ఏమిటో మాకు అర్థం కావడంలేదు. మనం తక్కువ ఉత్పత్తిలో వున్నామనేది అందరికీ తెలుసు 13 గంటలా 18 గంటలా అనే తర్కం కాదు, వారు ఆ రకంగా అనుకున్నప్పటికి అన్ని గంటలు కూడా అమలు జరిగే అవకాశం లేదు. ట్రాన్స్‌మిషన్ సిస్టం చాలా లోపభూయిష్టంగా వుంది ట్రాన్స్‌మిషన్ లోని లోపాలే కాకుండా ఏ సబ్ స్టేషన్ కూడా లోడ్‌కు తగిన విధంగా లేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా లోడ్‌కు తగిన విధంగా లేవు. కండక్టర్ వైరు కూడా లోడుకు తగిన విధంగా లేదు. ఉదాహరణకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ 100 హార్స్ పవర్ కెపాసిటీ కలిగివుంటే దానికి 150 హార్స్‌పవర్ లోడ్ యిస్తున్నారు అందరూ మోటర్లు ఒకేసారి నడపరు అనే వుద్దేశంతో అలా యిస్తున్నారు. కానీ జరుగుతున్నది ఏమిటంటే కరెంట్ కోత వుండడం వలన మరలా ఎప్పుడు పోతుందో అనే భయానికి అందరూ ఒకేసారి వేయడంవల్ల ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవుతూ వుంది. సబ్ స్టేషన్ కూడా ట్రిప్ అవుతూ వుంది. లోడ్ కారణం వల్ల వైర్స్ కూడా కాలి క్రింద పడుతున్నాయి. సూర్యాపేటనుండి నెక్రెకల్‌కు కరెంట్ యిస్తున్నారు. సూర్యాపేట 132 కెవి నుండి నక్రెకల్‌కు యిస్తే సరిగా రావడం లేదు. కారణం కండక్టర్ వైర్ సరిగా లేదట. ఈ సమస్య విషయంలో విద్యుత్ బోర్డు చైర్మన్‌కు రెండు, మూడు సార్లు చెప్పాను. వారు కొంత కృషి చేశారు. అయినప్పటికీ పూర్తిగా సంభవం కాలేదు. ఎందుకు సంభవం కావడంలేదన్నప్పుడు, చీఫ్ ఇంజనీర్‌ను పంపారు. వారు స్వయంగా చూశారు. చూసిన తరువాత ఒకస్టెప్ తీసుకున్నారు. నల్గొండకు నాగార్జునసాగర్ నుండి 220 కెవి ద్వారా వస్తుంది అలాగే మిర్యాలగూడా 220 కెవి నుండి కొంత భాగానికి వస్తుంది. నాగార్జునసాగర్ 220 కెవి నుండి 120 కెవి సబ్ స్టేషన్‌కు వచ్చేది లోడ్‌ను భరించలేకుండా వుంది. మిర్యాలగూడా, నాగార్జునసాగర్ రెండు స్టేషన్స్‌ను కలిపి యిస్తే యింప్రూవ్ అవుతుందేమో అని చూశారు కొద్దిగా యింప్రూవ్‌మెంట్ వచ్చి లోవోల్టేజ్ కొంత తగ్గింది వారు యిక్కడకు రాగానే ఎరిస్థితి మరలా యథాతదంగా మారిపోయింది. అసలే కరువు 14 జిల్లాలలో వుంది. వాటర్ టేబుల్ పడిపోయింది. ఒక ఉదాహరణ చెబుతున్నాను నాగార్జున స్సాగర్ నుండి నల్గొండ జిల్లాకు వెళ్ళేకరెంట్ 6 గంటలు కోత పెట్టారు. మొన్న శనివారం ఉదయం 6 గంటలనుండి 12 గంటల దాకా కోత పెట్టారు నల్గొండ 132 సబ్ స్టేషన్ వారు మరో 6 గంటలు కోత పెట్టారు సబ్ స్టేషన్‌లో మిషన్స్ పాడయినాయట. ఆ మిషన్స్ బాగుచేసి యిచ్చేసరికి ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అయింది. ట్రాన్స్‌ఫార్మర్ మీద 24 గంటలు కరెంట్ వుంచినట్లయితే రోటేషన్ సిస్టం అమలవుతుంది కొంతసేపు ఒక ఫీడర్, కొంతసేపు మరొక ఫీడర్ పెట్టడానికి వీలవుతుంది ట్రాన్స్‌ఫార్మర్‌లో 111 కెవి మీద కరెంట్ కోత వస్తే, తరువాత కరెంట్ వస్తుందో రాదో అనే మనస్తత్వంలో రైతు వుంటాడు. ఏవరిని ఎంతవరకు ఆపగలం? రోజంతా కరెంట్ వుంటుందన్నప్పుడే రోటేషన్ సిస్టం అమలు

అవుతుంది, లేకపోతే కాదు. ఆ పద్ధతిని మీరు అమలు జరుపుతే సంపూర్ణంగా అమలు జరుగుతుంది చీఫ్ ఇంజనీర్ గారు వచ్చిన రోజు 24 గంటలు కరెంట్ వుంచుతే లోడ్ తక్కువ వచ్చింది కట్ చేస్తే లోడ్ ఎక్కువై మెషినరీ ఏదీ ఆగడం లేదు, దెబ్బతింటోంది. ఇదంతా చూసిన తరువాత నల్గొండ 132 కెవి సబ్ స్టేషన్‌కు ఒక క్రొత్త మెషినరీ యిచ్చారు దాన్ని ఎరెక్ట్ చేయడానికి మరొక 15 రోజులు పడుతుంది. అప్పటిదాకా యిప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్ ఆగేట్లు లేదు – 132 కెవి సబ్‌స్టేషన్‌లో 5 ఎంవి వున్న చోట 12 లోడ్, 3 యంవి వుంటే 5 లోడ్ వస్తోంది ఒక్కొక్క జిల్లాలో వీటన్నింటినీ మార్చడం అంటే యిప్పట్లో అయ్యేపని కాదు. మార్చలేము. రెండవ వైపు కొంత రైతాంగం పొరాబాటు కూడా వుండవచ్చు ఆ పొరబాటు ఏమిటంటే అనుమతి లేకుండా కనెక్షన్స్ తీసుకోవడం నల్గొండ జిల్లాలో 6,400 యిర్రెగ్యులర్ కనెక్షన్స్‌కు డబ్బు కట్టారు. దానికి సరిపోను ట్రాన్స్‌ఫార్మర్లు యివ్వలేదు. దానికి తగిన విధంగా సబ్‌స్టేషన్స్‌లో మిషనరీ పెంచలేదు, అవి అలాగే నడుస్తున్నాయి లీగల్‌గా 150 కనెక్షన్స్ యిస్తే, యిల్లీగల్‌గా మరో 50 కనెక్షన్స్ తీసుకుంటున్నారు ఈ కారణాలన్నింటివల్ల మరింత దెబ్బతింటున్నాయి. కరువు వల్ల గ్రామాల్లో మంచినీరు కూడా దొరకడం లేదు. దిగుడు బావుల్లో, పెద్ద బావుల్లో నీరు కనబడడం లేదు బోర్‌వెల్స్‌లో 140 ఫీట్ కంటే క్రిందకు త్రవ్వుతేనే నీరు కనబడుతోంది. ఇదివరలో 3 హార్స్ పవర్ మోటర్‌తో నీరు వెలికివచ్చేది, యిప్పుడు 5 హార్స్ పవర్ మోటర్ వాడవలసి వస్తోంది. త్రాగడానికి నీరు చాలా అవసరం. అందువల్ల 5 హార్స్ పవర్ మోటర్ పెట్టక తప్పడం లేదు కరెంట్ కనెక్షన్స్ కూడా అడగగానే యివ్వరు. అందువల్ల యిల్లీగల్‌గా పెట్టుకుంటున్నారు ఆ విధంగా తప్పు పనులు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహం యిస్తోంది అడగ్గానే కనెక్షన్స్ యిచ్చే విధానం వుంటే ఈ పద్ధతి పోతుంది. మీరు అడగ్గానే యివ్వకుండా అవతలి వారిని దొంగను చేస్తున్నారు. సరిఅయిన కండక్టర్స్, మెషినరీ, ట్రాన్స్‌ఫార్మర్లు, ట్రాన్స్‌మిషన్ సిస్టం వచ్చేవరకు దయచేసి24 గంటలు యల్‌టి మీద కరెంట్ వుంచుతే రొటేషన్ సిస్టంను రైతులు అమలుజరుపుకోగలుగుతారు. ఇప్పుడే
11-50 పిల్లలకు కూడా పరీక్షల రోజులు ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు కరెంట్
ఉ తీస్తామని చెప్పారు కాని 9 గంటల వరకు కరెంట్ కోత విధిస్తున్నారు. సాయంత్రం ఆరు గంటల నుండి 9 గంటల వరకు తీసేస్తున్నారు. పిల్లలు చదువు కోసం గోల పెడుతున్నారు. రెండవది మంచి నీళ్ల సమస్య. వ్యవసాయ బావులకు కరెంట్ కనెక్షన్ లేకపోవడం వల్ల నల్గొండ జిల్లాలో వేలాది ఎకరాలు ఎండిపోయాయి. ఇదే పరిస్థితి ఇతర జిల్లాల్లో కూడ ఉన్నట్లు వింటున్నాం. మీరు ఇక్కడ కూర్చొని పలానా గంటల్లో కరెంట్ కోత నిర్ణయిస్తే, ఆ గంటలను సక్రమంగా అమలుపరిచే నాథుడు లేడు. ట్రాన్స్‌ఫార్మర్స్ సిస్టమ్ సరిగా లేకపోవడం వల్ల, లో–ఓల్టేజి సిస్టమ్ వల్ల మీరు చెప్పిన 13 గంటల్లో కూడ సరైన విద్యుత్ లభించడం లేదు. ఈ విషయాన్ని విద్యుత్ బోర్డు ఛైర్మన్‌గారు, సి ఇ గారు మా జిల్లాలో చూశారు. 440 ఓల్టుల వోల్టేజి రావలసింది 140 ఓల్టులు మాత్రమే వచ్చింది ఈ 140 ఓల్టులతో మోటార్లు ఎట్లా నడుస్తాయండి? కాబట్టి గ్రామాల్లోని ప్రజలకు మంచి నీళ్ల సమస్య వ్యవసాయానికి చెందిన సమస్యలను పరిష్కరించడానికి వీలుగా, వీరు ఇప్పటికిప్పుడు లో-ఓల్టేజీ సమస్యను అధిగమించలేరు

కాబట్టి ఈ విషయాన్ని అర్థం చేసుకొని, చర్యలు తీసుకొని, వాటిని విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు అమలచేయాలని కోరుతున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 48 సంవత్సరాలయింది. ప్రస్తుతం మనం 8వ పంచవర్ష ప్రణాళికను అమలుజరుపుకొంటున్నాం కాని తగినంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సాధించలేకపోయాం 8వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అవుతున్నప్పటికీ, మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని తగినంత పెంచుకోకపోవడానికి అశ్రద్ధే కారణమని తోస్తున్నది ఏడేళ్ల తెలుగుదేశం ప్రభుత్వం యొక్క పరిపాలన గురించి కాంగ్రెస్ పార్టీ వాళ్లు పదే పదే చెపుతున్నారు. కాని, ఈ 48 సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఏడేళ్లను తీసివేస్తే, మిగతా 41 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందన్న విషయం మరవకూడదు అని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను తమ 5 ఏళ్ల పరిపాలనలో 4300 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది. కాని ఈ హామీని వారు నిలబెట్టుకొంటారనే నమ్మకం మాకు లేదు. ఇది నేను అనడం లేదు. విద్యుచ్ఛక్తి బోర్డులో పనిచేసే ఉన్నతాధికారులు, ఇంజనీర్లు చెప్పిన మాట. ఈ విషయాన్ని విని వారు కూడ ఆశ్చర్యపోతున్నారు విద్యుచ్ఛక్తి అధిక ఉత్పత్తికి ఇప్పుడు 4500 కోట్ల రూపాయలు అవసరమవుతుంది. మరి అంత డబ్బు ఎక్కడ నుంచి తెస్తారో ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నది. కరెంట్ కోత విషయంలో ప్రభుత్వం పదే పదే ప్రకటిస్తున్నది. కాని కరెంట్ కోత వల్ల గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయరంగం పూర్తిగా దెబ్బతింటున్నది. రైతులు ఈ రోజు "గుండె కోతనైనా భరించగలరేమో కాని కరెంట్ కోతను భరించే శక్తి లేక అతను గిలగిలలాడుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మొదటినుండి హైడల్ పవర్ మీదనే శ్రద్ధ చూపడం వల్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పడిపోయింది. పోనీ హైడల్ పవర్ ఉత్పత్తి వల్ల వారు సాధించింది ఏమిటి నేను మీ ద్వారా వారిని అడగదలచుకొన్నాను. వారి లెక్కలే చెప్పుతున్నాయి సుమారు నాలుగు వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉన్నట్లు. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా? లో–వోల్టేజ్ సమస్య వలన రైతులు ఉపయోగించే పంపు సెట్లు కాలిపోయి, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్లు చెప్పులు వేసుకొని సంవత్సరం పొడుగునా తిరిగినా, ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరు చేసే నాదుడు లేకపోయాడు. ఈ విషయంలో మంత్రులకు మొర పెట్టుకొన్నా, విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులకు ఫిర్యాదులు ఇచ్చుకున్నా ట్రాన్స్‌ఫార్మర్లను బాగుచేసి పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. కాని ఈ ప్రభుత్వం ఒక లక్ష పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ ఇస్తామని చెప్పారు. ఉన్న పంపు సెట్లకు విద్యుత్ కోత నివారించకుండా, దానిని తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోకుండా, క్రొత్తగా మరో లక్ష పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇస్తామంటున్నారు. కాని పవర్ జనరేషన్ లేకుండా ఏ రకంగా కనెక్షన్స్ ఇస్తారని అడుగుతున్నాను.

పొరుగున ఉన్న మహారాష్ట్ర రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేసి, పరిశ్రమలకు రెండింతలు రేటు నిర్ణయించి, రైతులకు కరెంటును సబ్సిడీ క్రింద సరఫరా

చెస్తున్నారు. అక్కడ ఉన్న రైతులకు ఎటువంటి కోత లేకుండా మరియు ఇండ్లకు విద్యుత్ సరఫరాలో ఏలాంటి ఇబ్బంది లేకుండా 24 గంటలూ కరెంట్‌ను సరఫరా చేసే పరిస్థితి అక్కడ ఉన్నది. కాని మనం మాత్రం చాల విచారకర పరిస్థితుల్లో ఉన్నాం. రైతులకు రోజుకు 18 గంటలు కరెంట్ ఇస్తామని గతంలో విద్యుచ్ఛక్తి శాఖమంత్రిగా రోశయ్యగారు చెప్పినప్పటికీ, కనీసం 10 గంటలు కూడ సరఫరా చేయలేకపోతున్నారు. ముఖ్య మంత్రిగారు కూడ విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశంలో అధికారులతోనూ, విద్యుచ్ఛక్తి మంత్రిగారితోను చర్చలు జరిపి రైతులకు కరెంట్ కోత లేకుండా, సక్రమంగా అందిస్తామని చెప్పారు. ఆ హామీ ఏమ్యింది? ఈ రోజు లిఖితపూర్వకంగా 13 గంటలు మాత్రమే మేము విద్యుత్ సరఫరా చేయగలమని చెప్పుతున్నారు.

కరెంట్ కోత వల్ల పట్ణాలలో గాని, పల్లెల్లో గాని చదువుకొనే విద్యార్థులు సరిగా చదువుకొనలేకపోతున్నారు. సరిగ్గా పరీక్ష సమయంలోనే కరెంట్ కోత విధిస్తున్నారు. నిజానికి శీతాకాలంలో కరెంట్ కోత ఉండవలసిన అవసరం లేదు. కాని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కరెంట్ కోత విధించినా, ఏ విధంగా మార్చి నెల నుంచి జూన్ నెల వరకు విద్యుత్ సరఫరా చేయగల్గుతారు? రోజుకు 13 గంటలు చొప్పున కోత విధించినా అధి సాధ్యమయ్యే పని కాదు. రాను రాను పది గంటలు కూడ విద్యుత్ సరఫరా చేయలేని పరిస్థితికి ఈ రోజు బోర్డు దిగజారిపోయింది. కేవలం బోర్డు నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితులేర్పడ్డాయి.

హైదరాబాద్‌లోనూ, సిటీలో వున్న మురికివాడల్లోనూ దోమల బెడద ఎక్కువ. ఫ్యాన్ లేవిదే సుఖంగా నిద్రపోయే పరిస్థితి లేదు. 24 గంటల్లో 18 గంటలు శ్రమపడిన తరువాత కనీసం ఆరు గంటలు అయినా సుఖంగా నిద్రపోయే పరిస్థితి లేని దౌర్భాగ్య స్థితికి ఈ రోజు ఏర్పడింది. హైదరాబాద్ సిటీకి 400 ఏళ్ల చరిత్ర ఉన్నదని కాంగ్రెస్ వాళ్ళు చెప్పకొంటున్నారు. 70 సంవత్సరాల క్రింద హుస్సేన్‌సాగర్ వద్ద 8 మె.వా. ఉత్పత్తి సామర్థ్యం గల ఒక థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించగా, ఇప్పుడు సిటీ అవసరాలకు 800 మె.వా. విద్యుత్ సామర్థ్యం గల ఒక థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించగా, ఇప్పుడు సిటీ అవసరాలకు 800 మె.వా. విద్యుత్ కావలని వస్తున్నది. దానికనుగుణంగా మాత్రం ఉత్పత్తి సాధించలేకపోయిది ఈ ప్రభుత్వం. మన రాష్ట్రంలో బొగ్గు సమృద్ధిగా లభిస్తున్నది. అయినప్పటికీ, ఓరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మీద అధారపడవలసి వచ్చింది. దానిని నివారించేందుకు ఈ వేళ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొనడం లేదు. విజయవాడ, కొత్తగూడెం, రామగుండంలో ఉన్న పవర్ స్టేషన్ల మాదిరిగానే హైదరాబాద్‌లో కూడ ఒక పవర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టకపోయినట్లయితే ముందు ముందు కరెంట్ కోతతోబాటు నీటి సమస్య కూడ ఏర్పడుతుంది. నగరంలో నీటి ఎద్దడి గురించి 20 సంవత్సరాల క్రిందటే హెచ్చరించినప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఈ రోజు నగరంలో రెండు, మూడు

రోజులకొకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇంకా కొన్ని రోజులు పోతే, వారానికి ఒకసారి సరఫరా చేసే ప్రమాదం ఉంది. ఈ వేళ భాగ్యనగరానికి వెయ్యి మెగావాట్ల 12-00 కరెంటును థర్మల్‌స్టేషన్ల ద్వారా ఉత్పత్తి చేసుకోకపోతే హైదరాబాదు అంధకారంతో మ నిండిపోయే పరిస్థితికి దిగజారుతుందని మనవి చేస్తున్నాను. ఆ రోజులలో హుసేన్‌సాగరులో థర్మల్‌పవర్‌ను ఉత్పత్తి చేయడానికి నిజాం ప్రభుత్వం ఏవిధంగా చేసిందో అదే విధంగా కాంగ్రెసు ప్రభుత్వం కూడా వెయ్యిమెగావాట్ల థర్మల్‌పవరును ఉత్పత్తి చేయాలని, హామీ యివ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. బడ్జెటులో పెట్టకపోయినా ప్రపంచ బ్యాంకు ద్వారా గాని, విదేశాలతో జరుపుతున్న సంప్రదింపుల ద్వారా గాని చేపట్టాలని, కేంద్రప్రభుత్వ క్లియరెన్సు వున్నప్పటికీ ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి ఎందుకు చేపట్టడం లేదని అడుగుతున్నాను. మహారాష్ట్రలో ప్రైవేటీకరణ ద్వారా రైతులను ఎలా ఆదుకున్నారో ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించి ఉత్పత్తి చేయాలని కోరుతున్నాను. మేము ప్రైవేటీకరణను వ్యతిరేకించడం లేదు. కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, రామగుండం, రంగారెడ్డి జిల్లాలలో ఉత్పత్తి చేయడానికి పవర్ స్టేషన్లు ఎన్ని అవసరం వున్నాయో చూసి ప్రభుత్వం ముందుకు వచ్చి చొరవ చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) – అధ్యక్షా, విద్యుత్ సరఫరా సరిగా లేక రైతాంగం పడుతున్న బాధలు యిన్ని అని వివరించవలసిన పని లేదు. మిత్రులు రాఘవరెడ్డి గారు నల్గొండ జిల్లా పరిస్థితి వివరించారు. వరంగల్లు జిల్లాలో అంతకన్నా దారుణంగా వుంది గాని మరేమి కాదు. మాకు మినిస్టరు గారు చేసే ప్రకటన ముందుగానే సప్లై చేశారు. ఈ ప్రకటనలో వున్నది వున్నట్లు అమలు జరిగితే సంతోషమే. కాని అది జరుగుతుందా అని. రోజుకి 13 గంటలు సరఫరా చేస్తామని అన్నారు. 14 లక్షల పంపు సెట్లు వున్నాయని అంటున్నారు కాని నా అంచనా ప్రకారం ఒక లక్ష దానికి కలుపుకుని, 15 లక్షల పంపుసెట్లు ఆచరణలో వున్నాయని నాఉద్దేశం. అట్లాగే మంచినీటి సరఫరా, పాల ఉత్పత్తి కేంద్రాలు వంటివి వున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం గురించి చర్చించుతున్నాం కాబట్టి, ఈ 15 లక్షల పంపుసెట్లకు మీరు అన్న వాయిదా ప్రకారం 13 గంటలు సప్లై చేస్తే మంచిది వాస్తవానికి, కాగితం మీద 13 గంటల సప్లై చేసినట్లు చెబుతున్నారు గాని, కొన్ని ప్రాంతాలలో నిర్దేశిత సమయాలలో కట్ చేస్తామని, మిగిలిన సమయాలలో యిస్తామని అంటున్నారు. 13 గంటలు ఎక్కడా వుండటం లేదు. ఈ ప్రకటనలో చేసిన వాగ్దానం అమలు చేయాలని కోరుతున్నాం. అప్రకటిత కోత విధించనీయకుండా చూడండి. కారణం అడిగితే ట్రాన్స్‌ఫారములు కాలిపోతున్నాయని సాకు చెబుతున్నారు. ఈ రబీ కాలంలో యుద్ధప్రాతిపదిక మీద 33/11 కె.వి. సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? మా నియోజకవర్గంలో మా ఎడ్వయిజరీ కమిటీలో మమ్మల్ని ఛెయిర్మన్‌లుగా చేశారు. మేము అక్కడకు పోగనే పోల్సు, కండక్టర్సు మొదలైన సామగ్రి

వుండరు. వాటికోసం యింజనీర్లు ప్యెరవేకార్లులాగా హెడ్‌క్వార్టర్సు చుట్టూ తిరగాల్సి వస్తోంది హైదరాబాదు నుంచి వరంగల్లు ఆ సామగ్రి దిగుమతి కావడమే ఆలస్యం, కాగానే ఎక్కడకు పోతాయో తెలియదు. ఒక్క గంటలో నోరున్న యింజనీర్ల వెంట పోతాయి. నోరు లేని యింజనీర్లు వెనుకబడిపోతున్నారు. మీకు విజ్ఞప్తి చేసేదేమంటే, ఈ 13 గంటలూ సప్లై చేయండి. వ్యవసాయ ఫీడర్లను దశలవారీగా ఎలా ఏవిధంగా అమలు జరుపుతారో టెక్నికల్‌గా మాకు తెలియదు కానీ, వ్యవసయ పంటలు కాపాడేలా 13 గంటలూ సరఫరా చేయండి.

ఇక రెండవది, 33/11 కె.వి. సబ్ స్టేషన్సు ఏర్పాటు చేయడం గురించి. స్పష్టంగా చెప్పండి. ఏ ఏ జిల్లాలలో ఎన్ని యివి ఏర్పాటు చేస్తున్నారు? ఎప్పటికి చేస్తారు? నిర్దిష్టంగా చెప్పండి. జపాను సహాయంతో కొన్ని సబ్‌స్టేషన్సు ఏర్పాటు చేయాలని అనుకున్నారు. రెండు సంవత్సరాలు అయిపోయాయి. అతీగతీ లేదు. నా నియోజకవర్గంలో రేకంపెల్లిలో మంజూరు చేసి భూమి కూడా తీసుకున్నారు. కొలతలు అయిపోయాయి కాని అమలులోకి రాలేదు. రెండు సంవత్సరాలయింది. 33/11 కె.వి. సబ్‌స్టేషన్లు చాలా పెట్టాల్సి వుంది. అదే వి.ంగా ట్రాన్స్‌ఫార్మర్లు చాలా పెట్టాల్సినవి వున్నాయి. వీటివిషయం మా ఎడ్వయిజరీ కమిటీలో 3 సంవత్సరాల క్రితం రికమెండు చేసినప్పటికీ ట్రాన్స్‌ఫారమ్సు 10 శాతం వరకూ ఈరోజు ఇన్‌స్టాల్ చేయలేదు. మాకు ట్రాన్స్‌ఫార్మర్లు సప్లై కావడం లేదని అంటున్నారు. దానికితోడు, క్రిందిస్థాయిలో లంచగొండితనం ఎంతగా పెరిగిందో చెప్పడం కష్టం. అనాధర్జైజుడు ఆధర్జైజుడుగా చేసే పథకం కింద, మునుపటి సంవత్సరం ఎన్ని అనాధర్జైజుడు కనెక్షన్సు వున్నాయో దానికి అనేకరెట్లు అనాధర్జైజుడు కనెక్షన్సు ఆటోమేటిక్‌గా పెరిగిపోయాయి. కారణం, అనాధర్జైజుడు కానివి కూడా అనాధర్జైజుడుగా నమోదు అయితే నీకు వస్తుందని చెప్పేసరికి అందరూ ఆ పని చేసేసరికి, క్రింద వేలు, లక్షలు లంచాలు తిని, ముఖ్యంగా నా నియోజకవర్గంలో నర్సంపేటలో గత 2 సంవత్సరాలలో దాదాపు 5 లక్షల రూపాయలకు పైగా క్రిందిస్థాయి ఉద్యోగస్తులు లంచాలు తీసుకున్నారు. కొన్ని చోట్ల మా కార్యకర్తలు వాపసు యిప్పించారు. మేము శాంక్షను చేసిన వాటికి కూడా, వాళ్ళ తీర్మానాలు చేస్తారులే వాటితో నిమిత్తం లేదు, నాకు డబ్బు యిస్తే గాని కుదరదని అంటే వచ్చినట్లు యిస్తున్నారు. మా కమిటీలో ఖండించినప్పటికీ దానిని పట్టించుకునే దిక్కు లేదు. కొన్ని ఫీడర్ల లైన్లు వాళ్ళు మంచిగా పెట్టుకుంటున్నారు, కాని కొద్ది సేపటికి కరెంటు వచ్చేసరికి ఉన్న మీటర్లు కాలిపోతున్నాయి. కొన్ని చోట్ల ఈ ఫీడర్సు రావడం లేదు. అవకతవకలు అవి, విద్యుత్తు సక్రమంగా సరఫరా కావడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటావు (నూజివీడు) :– పవర్ సప్లై విషయంలో యిప్పుడున్న పరిస్థితిని అధిగమించి యిటు రైతులకు అంటు పరిశ్రమలలో వుండే కార్మికులకు యిబ్బంది లేకుండా ముందు ఈ సీజన్ ఎట్లా తట్టుకుంటామన్నది ఒక పెద్ద సమస్య. రెండవది, పెరమనెంట్

బేసిస్ మీద ఈ రాష్ట్రంలో పవర్ సప్లై ఎట్లా బెటర్ చేసుకుంటామన్నది. ఈ రెండు విషయలూ ఆలోచిస్తే ఈ పవర్ నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకూ గాలి కన్నా ఎక్కవ అవసరం మ ఏరియాలో. కాని అగ్రికల్చర్ సప్లై వరకూ పెద్దలకు మనవి చేసేదేమంటే మీరు 14 గంటలు యిస్తామంటున్నారు కొంతమంది 12 గంటలు యిస్తే చాలంటున్నారు. ఎన్ని గంటలు యిచ్చినా ఈ సీజనును బట్టి అక్కడ వున్న క్రాప్సును బట్టి పవర్ సప్లై యివ్వాల్సిన అవసరం వుంది. మధ్యాహ్నం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పవర్ యిచ్చి, యిచ్చామంటే దాని వలన రైతులకు ఉపయోగం వుండే పరిస్థితి కాదు. ముఖ్యంగా వేసవిలో ఎరెంటు ఉదయం 10 గంటలకు ఆపివేసి, సాయంత్రం మళ్లీ 4-5 గంటలకు యిస్తే ఆ సమయానికి చల్లబడి నీరు ఎక్కువ పొలాలకు కావడానికి వీలుంటుంది. కనుక మీరిచ్చే టైమింగ్సు 10 నుంచి 4 గంటల వరకు అని కౌంట్ చేసుకోకుండా మిగిలిన టైములో స్థానిక రైతులతో మాట్లాడి యిస్తే సర్దుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. మీకున్న పవర్ సప్లై విషయంలో గతంలో అనేకసార్లు మనవిచేసినా యింప్లిమెంటు చేయడం మాత్రం జరగలేదు. ఈ రాష్ట్రానికి పవర్ సప్లై హక్కు వుంది జనరేషన్ తక్కువ వుంటే ఆ విషయం ప్రజలకు చెప్పి నమ్మించడం కష్టం. దానికి కారణాలు అనేకం వున్నాయి. ఆ విషయంలో బోర్డు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. 12-10
అనవసరమయిన ప్రాంతాలలో పవర్ కట్ చేయకపోతే, ఈ రాష్ట్రంలో పవర్ తక్కువ మ ఉందనే నిర్ణయానికి ప్రజలు రావడానికి అవకాశం ఉంది. హైదరాబాద్ సిటీకి రైతులు వస్తే నల్గొండ జిల్లా నుండి మెదక్ జిల్లా నుండి కానీ వచ్చి ఇక్కడ వున్న పరిస్థితి చూస్తే రాష్ట్రంలో కావాలని పవర్‌లేదని అంటున్నారనే పరిస్థితి ఎదురవగలదు. కాబట్టి కొన్ని ఏరియాలను ఐడెంటిఫై చేసి పవరు, వాటర్ సప్లయి, హాస్పిటల్స్, పి అండ్ టి తప్ప మిగిలిన విషయాలలో 24 గంటలు పవర్ ఇస్తున్న వాటికి నిలిపివేయాలని తెలుపుతున్నాను. మరి షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్స్ మొదలయిన వాటికి పవర్ ఇవ్వాల్సిన అవసరం ఏమిటో నాకు అర్ధం కావడంలేదు. పవర్ ఇవ్వకపోతే వాళ్ళు జనరేటర్స్ పెట్టి నడుపుకోలేని పరిస్థితి కాదు. ఒక ఉదాహరణ ఇస్తున్నాను. కలకత్తాలో ఉన్న న్యూ మార్కెట్లో పవర్ సప్లయి లేదు. బ్రహ్మాండమయిన షాపులు, పెద్ద మార్కెట్ ఉన్న ఆ న్యూ మార్కెట్ 24 గంటలూ జనరేటర్స్ మీదనే నడుస్తుంది. మనం అబిడ్స్ వెళితే, విజయవాడ వెళితే, విశాఖపట్టణం వెళితే, చుట్టుప్రక్కల గ్రామాలలో వున్న కార్మికులు, పవర్ లేదనేవాళ్ళు చూస్తే ఈ రాష్ట్రంలో పవర్ లేదని అనడానికి ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను. షాపులు అటువంటి వాటికి రెండు నెలలు పవర్ ఇవ్వము అంటే ఏమీ ప్రమాదం లేదు. జనరేటర్స్ పెట్టి నడుపుతారు. దానివలన వచ్చే ప్రమాదం రాష్ట్రానికి లేదు. సినిమాహాల్స్ వంటి వాటికి కూడా కొన్ని ఏరియాలలో పవర్ ఇవ్వడం అనవసరం అవిధంగా చేసి రైతులను దెబ్బకొట్టడమే అవుతుంది. ఇటువంటి చర్యలు ఆ ప్రాంతాలలో చెపట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇండస్ట్రియల్ సెక్టారులోగానీ, మరెక్కడయిగా గానీ ఇటువంటి అవకాశం ఉంది. కొన్ని కొన్ని చిన్న చిన్న ఇండస్ట్రీలు రామెటీరియల్ ద్వారా కూడా నడిచే అవకాశం ఉంది. ప్రజలకు ఆ ప్రొడక్ట్సు లేకపోతే బ్రతకలేమనే బాధ లేదు. అది మీకు తెలుసు. Several Meghawattas they are consuming. ఇటువంటివి ఈ రాష్ట్రంలో చాలా వున్నాయి ఒక నియోజకవర్గానికి సరిపడే పవర్ దీనివలన పొదుపు కావడానికి అవకాశం ఉంది. రాష్ట్రానికి దానివలన ప్రమాదం లేదు వాటిని షటౌట్ చేయవలసిన అవసరం లేదు. జనరేటర్స్ పెట్టి నడుపుకోమంటే నడుపుకుంటారు. అటువంటి ఏరియాలను ఐడెంటిఫై చేయడంలేదు. ప్రభుత్వం ముందు అగ్రికల్చర్ సెక్టార్‌ను మెరుగుపరచవలసి ఉంది. ఈరోజున 14 గంటలు పవర్ ఇస్తామంటే బ్రహ్మాండంగా ఉంటుంది. అని నమ్మడానికి రైతులు సిద్ధంగా లేరు. ఈ రోజు పవర్‌ను మహారాష్ట్ర నుండి తెస్తున్నాము. వారు ఇచ్చారు అని చెప్పారు వారికి చాలా థ్యాంక్స్. తమిళనాడులోని న్యైవేలి నుండి పవర్ సప్లయి యధాతధంగా వస్తుంది. అంటున్నారు. సంతోషం, ఎన్నడూలేనివిధంగా ఈ సంవత్సరం తమిళనాడులో వర్షాలు పడ్డాయి. రిజర్వాయర్లు నిండిపోయాయి. కాబట్టి తమిళనాడును డ్రాచెయమని అడగడానికి అవకాశం ఉంది. ఈ రెండు మూడు నెలలు ప్రయత్నం చేయమని, కావాలంటే కేంద్రాన్ని ఉపయోగించుకొని, మనకు వచ్చినప్పుడు వారు కట్ చేసుకోడానికి అవకాశం ఉండేవిధంగా చేసుకోని, రేటు కూడా ఎడజస్ట్ చేసుకోడానికి, అక్కడనుండి పవర్ నేరుగా డ్రాచేసుకోడానికి అవకాశం ఉంది కాబట్టి అవిధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఓంకార్‌గారు చెప్పారు. కానీ పొరబాటున మా జిల్లాలో ఆర్డరులేకుండా ట్రిపేస్తే సంకెళ్లు వేసిన సందర్భం నా నియోజకవర్గంలో ఉంది. ఐడిసి వాళ్లు వచ్చి డబ్బు కట్టి కనెక్షన్ ఇవ్వడం మిగిలి ఉంది. రైతులు ట్రి చెసుకొన్నారు. వెంటనే ఎ.డి. వచ్చి సంకెళ్లు వేశారు. మేము చాలా చోట్ల వింటున్నాము. అనేకచోట్ల పంపుసెట్లు అనాధరైజడ్‌గా నడుస్తున్నాయని. ఒక జిల్లాకు ఒక రూలు, మరొక జిల్లాకు ఇంకో రూలు ఏమిటి అని అడుగుతున్నాను. అక్కడ ఒక 100 మంది రైతులను ఇబ్బంది పెట్టి, అక్కడ బలమయిన నాయకులు ఉన్నారని అక్కడ ఇచ్చి, ఇక్కడ రేషనలైజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారా అని అడుగుతున్నాను. ఇది మనకు చాలా ప్రమాధకరం అని హెచ్చరిస్తున్నాను. గత 4 సంవత్సరాల నుండి ఈ విషయం ఈ సభదృష్టికి వస్తున్నప్పటికీ, దీనిమీద ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. ఇటువంటివి జరుగకుండా ఎందుకు చూడలేక పోతున్నారు. కృష్ణాజిల్లాలో ఒక్క మోటారు కూడా లేదు. ఈ వేళ కొన్ని లక్షల దొంగకనెక్షన్లు వున్నాయని తెలుసుకొంటుంటే దీనివలన నష్టపోయేది మోటారు వినియోగదారులే. ఈ నష్టం ఎంత అనేది వెరిఫై చేయించవలసి ఉంది. తీవ్రమయిన దొంగతనం జరుగుతోంది. పార్టీరహితంగా ఇటువంటి అన్యాయాలకు పాల్పడేవారి వద్ద గోళ్లూడగొట్టి వసూలు చేయవలసి ఉంది. దీనిని సమర్థించవలసిన అవసరం లేదు.

మన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మనం వీటికి ప్రత్యామ్నాయంగా వేరే ప్రయత్నాలు చెయవచ్చు. ఏండ్ల తరబడి నీళ్లకు కనెక్షన్ దొరకని పరిస్థితి ఉంది. అందువలన సోలార్ సిస్టం 10 వెలుగానే అంతకు ఎక్కువయినా, వ్యవసాయదారులు ఉండే ప్రాంతాలలో ఎంత

ఖర్చయినా ఈ విధానం తీసుకుంటే బాగుంటుంది. మిమ్ముల్ని కోరేది మీరు స్కీమ్‌ప్రకారం గ్రామాలలో వ్యవసాయానికి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేయండి. ఇతర జిల్లాలో అనాధరైజ్డ్ కనక్షన్‌ను సత్వరమే అపడానికి ప్రయత్నించండి. ఈ చర్యలను వెంటనే క్రమబద్ధం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, మన రాష్ట్రంలో 14 నుండి 15 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయని ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు మీ దృష్టికి తెచ్చారు. మీరు ఈ రాష్ట్రంలోని రైతాంగం అందరికీ సక్రమంగా విద్యుత్ సరఫరాచేసి వారి పంటలను రక్షించుకోడానికి, విద్యుత్ సరఫరాలో కొన్ని మార్పులు చేసి కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. సక్రమమయిన పంపిణీ లేని కారణంగా, సరఫరాలో వున్న సాంకేతికలోపాల కారణంగా రైతులు మోటార్లు ఆన్ చేసినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్న విషయం అందరికి తెలిసిందే. ఇప్పుడు ఉత్పత్తి పరిస్థితి బట్టి రోజుకు 13 గంటలు వ్యవసాయదారులకు కరంటు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి కూడా తెలుసు. దీనిని సక్రమంగా ఇస్తే వారు పంటలు పండించుకోడానికి అవకాశం ఉంటుంది. కానీ గ్రామాలలో వున్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వోవర్‌లోడ్ అయి కరంటు వచ్చినప్పుడు రైతులందరూ ఒకేసారి మోటార్లు ఆన్‌చేయడంవల్ల కూడా ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. అందుకోసం ఇంతకు ముందే 12–20 బోర్డు వారు కొన్ని ఉత్తర్వులు చేశారు. వన్ టి.ఎఫ్. పద్ధతి ప్రకారంగా అక్కడ స్థాపిత మ శక్తి పెంచినట్లయితే, 63 హెచ్.పి.మీద 21 3 హెచ్.పి. మోటర్లకు కనెక్షన్స్ ఇచ్చినట్లయితే, వారికి మనం ఇచ్చే కరెంటు చక్కగా వచ్చి, వారి మోటార్లు చక్కగా నడిచి, పంట పండే అవకాశం ఉంది. కాని, ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి. 11 కె.వి. లెంగ్తీ ఫీడర్స్ ఉంటే, కరెంటు సరఫరా చక్కగా జరిగినా కూడా చక్కగా కరెంటు రాక, లో వోల్టేజ్ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయి. ఇది రైతుల సమస్యమాత్రమే కాదు. బోర్డుకు కూడా రిపేర్ కూడా ఖర్చులు పెరుగుతున్నాయి. రైతుల మోటర్ రిపేర్ ఖర్చులు పెరిగిపోయి, ఆ రిపేర్ చేసుకునే సమయంలో పంటలు ఎండిపోయే అవకాశం ఉంది. లెంగ్తీ ఫీడర్సే కాదు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్సే కాదు, 33 కెవి. సబ్ స్టేషన్స్ కూడా బాగా ఓవర్ లోడ్ అయి, అక్కడ కూడా 11 కె.వి. ఫీడర్స్ దాదాపు 15 కిలో మీటర్ల దూరం ఉండడంవల్ల ఆఖరుకు వచ్చే సరికి, ఫీడర్స్ నుంచి వచ్చే కరెంటు సరఫరాలో ఓల్టేజ్ వచ్చి, రైతులకు ఇబ్బంది జరుగుతోంది. అందుకోసం 11 కె.వి. ఫీడర్సు ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా సబ్–స్టేషన్స్ ఎక్కడ ఓవర్‌లోడ్ అయ్యాయో, అక్కడ కెపాసిటీ పెంచాలి. మూడు మెగావాట్ల కెపాసిటీ ఉంటే, 5 మెగావాట్ల కెపాసిటీకి ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెంచడం, 5 మె.వా. ఉంటే, 10 మె.వా వరకు వాటి కెపాసిటీ పెంచవలసిన అవసరం ఉంది. 33 కె.వి. సబ్ స్టేషన్స్ దూరముగా ఉండడంవల్ల కూడా లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నమవుతుంది, రెగ్యులేషన్ లేకపోవడంవల్ల కరెంటు సరఫరా చక్కగా రాక రైతులకు ఇబ్బంది జరుగుతోంది. సబ్‌స్టేషన్స్ ఇతోదికంగా ఓవర్ లోడ్ అయిన ప్రాంతాలను

గుర్తించి, ఆస్థానాలలో వెంటనే మంజూరు చేసి, రో ఓల్టేజి సమస్య తీర్చవలసిన అవసరం ఉంది. ప్రభుత్వంవారు ఈ సంవత్సరం 12 132 కె.వి. సబ్ స్టేషన్స్ కడతామని ప్రకటించారు. అదేవిధంగా మూడు 222 కె.వి. లైన్స్ కడతామని, 74 33 కె.వి. సబ్‌స్టేషన్స్ కడతామని వారు ప్రతిపాదించారు. బోర్డు వారిని నేను అభినందిస్తున్నాను. మంజూరైనవి వెంటనే పూర్తి అయి తేనే తప్ప రైతుకు అక్కరకు రాదు. జపాన్ వారి ఆర్థిక సహాయంతో వరంగల్‌లో 47 33 కె.వి. సబ్‌స్టేషన్స్ మంజూరు చేశారు. కాని రెండేళ్ల నుంచి మంజూరైందని చెబుతున్నారు కానీ, ఇంతవరకూ కార్యరూపం ధరించలేదు. నేను బోర్డు వారికి మనవి చేస్తున్నాను, అవి వెంటనే టేకప్ చేస్తే, వరంగల్ జిల్లాలో లో-ఓల్టేజ్ సమస్య తీరే అవకాశం ఉంది. 132 కె.వి. సబ్ స్టేషన్స్‌కు మా ప్రాంతం దూరంగా ఉంది. ఖమ్మం జిల్లా నుంచి వరంగల్లు జిల్లాలో ఉన్న మా నియోజక వర్గం చాలా దూరంగా ఉండడంవల్ల మా నియోజక వర్గంలోని రైతులకు ఇబ్బందిగా ఉంటోంది. ఎప్పుడైతే 122 కె.వి. సబ్ స్టేషన్స్ ఓవర్ లోడ్ అవుతున్నాయో, సబ్‌స్టేషన్స్‌ను కట్ చేయడంవల్ల కరెంటు సరఫరాలో లోపం జరుగుతోంది. బోర్డు వారికి నేను మనవి చేసేదేమిటంటే, మీరు వెంటనే గ్రామాలలో ఉండే ఓవర్ లోడ్ అయిన ట్రాన్స్‌ఫార్మర్స్ స్థానంలో అదనంగా ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇతోధికంగా ఇస్తేనే తప్ప, లో ఓల్టేజ్ తీరే అవకాశం లేదు. లెంగ్త్ ఫీడర్స్ ఏవైతే ఉన్నాయో, రెగ్యులేషన్ డ్రాప్ కాకుండా ఉండడానికి ఎక్కువగా ఫీడర్స్ వేయవలసిన అవసరం ఉందనే చెబుతూ, బోర్డు వారికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగానూ, కావలసిన మెటీరియల్ ఇవ్వవలసింది గానూ విజ్ఞప్తి చేస్తున్నాను. రు. 4,000/- 3 హెచ్.పి.కి అంటే, హెచ్ పి.కి.రు. 1300/- చొప్పున మా నియోజక వర్గంలో 1800 బావులకు రైతులు కట్టారు. మరి వాటి స్థానంలో మెటీరియల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ వెంటనే ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. యర్రన్నాయుడు:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పవర్ కట్ మీద గౌరవ సభ్యులు చాలా విలువైన అభిప్రాయాలు ఇచ్చారు. నేను గౌరవ సభ్యులు చాలా విలువైన అభిప్రాయాలు ఇచ్చారు. నేను వాటితో ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తున్న స్టేట్‌మెంట్లకూ, ఆచరణలో జరుగుతున్నదానికి, చాలా తేడాగా ఉంది. అనేవిషయం మీ దృష్టికి తెస్తున్నాను. మన పవర్ మినిష్టర్‌గారు గద్వాల్‌లో ఫిబ్రవరి 17వ తేదీన రాష్ట్రంలో విద్యుత్ కోత విధించము, గృహావసరాలకు అసలు కట్ ఉండదు, రైతులకు 13 గంటలు నిరాటంకంగా సరఫరా ఉంటుందని చెప్పారు. ఇక్కడ కోదండ రెడ్డి గారు, (లెజిస్లేచర్ పార్టీ సెక్రటరీ) 17 గంటలని, కొంతమంది 18 గంటలని చెబుతున్నారు.

(అంతరాయం)

నేను చెప్పేది ప్రభుత్వం ఇస్తున్న స్టేట్‌మెంట్స్ అన్నీ తీయగా కనిపిస్తున్నాయి కాని, గ్రామాలలో విద్యార్థులు రైతులు, డొమెస్టిక్ కన్‌జూమర్స్ ఇబ్బంది పడుతున్నారు. మీరు స్టేట్‌మెంట్స్ ఇచ్చినట్లుగా అమలు జరగడం లేదు. మీరు 5 గంటలు ఇవ్వదలచుకుంటే, 5 గంటలే అని చెప్పండి. మీరు ఇచ్చే స్టేట్‌మెంట్స్ ప్రాక్టికల్‌గా అమలు జరగాలని కోరుకుంటున్నాను శ్రీకాకుళం, విజయనగరం, ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న పరిస్థితిని వివరిస్తాను. మేము బయలుదేరే ముందు మా నియోజకవర్గాలలో ఉన్న పరిస్థితిని చెబుతాను. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో తెలియదు కాని, మేము శాసనసభ సమావేశాలకు బయలుదేరక ముందు ఉన్న పరిస్థితిని చెబుతాను. గృహావసరాలకు సంబంధించి ప్రభుత్వం ఒక విధంగా, ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక విధంగా స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాయి మీరు ఎందుకు ఈ విధంగా డొమెస్టిక్ సర్వీసెస్ కట్ చేస్తున్నారని అడిగితే, వారు రికార్డెడ్‌గా 5 నుంచి 10 గంటల వరకు డొమెస్టిక్ సర్వీసులు కట్ చేయమని ఆర్డర్స్ ఉన్నాయని చూపించారు. తరువాత అప్రకటిత కట్. మా గడివీడిలో లోడ్ షెడ్డింగ్ అవుతుందని, ఇదేమిటని మేము ఫోన్ చేస్తే, గడివీడిలో జనరేటింగ్ స్టేషన్‌లో పోయిందని అంటారు. ఈ విధంగా కలుపు కుంటే గృహావసరాలకు 10 గంటల వరకూ పోతోంది. రైతుల గురించి చెప్పనక్కరలేదు. మీరు 13 గంటలు ఇవ్వండి. మీరు ఏదైతే 13 గంటలని చెబుతున్నారో, ఆ 13 గంటలూ ఇంటరప్షన్ లేకుండా ఇవ్వండి. 13 గంటలు కూడా రావడం లేదని గుంటూరులోని సబ్ స్టేషన్స్ మీద దాడి జరిపారు. ఈ రోజు రైల్వే దేశానికి వెన్నెముక కాబట్టి, అతనికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి. ఇది పరీక్షల సమయం. విద్యార్థులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. కావాలంటే ప్రక్క రాష్ట్రాలతో నెగోషియేషన్స్ జరిపి పర్చేజ్ చేయండి. మేము కడుతున్నాము కదా? 1983-88 మధ్య 5 సార్లు అయితే, 1989-93 మధ్య 4 సార్లు ఛార్జీలు పెంచారు. పెంచినప్పటికీ, కన్‌జూమర్లు భరిస్తున్నారు. వారు పవర్ కావాలని కోరుతున్నారు. ఎన్నిసార్లు పెంచినప్పటికీ కూడా కన్‌జూమర్లు కడుతున్నప్పుడు ప్రభుత్వానికి కరెంటు ఇవ్వవలసిన అవసరం ఉంది. జనరేషన్‌లో మీరు అనుకున్నంత సాధించలేకపోయినా సరే, మీరు చెప్పారు - 1989-90 లో రు. 1016 కోట్లు ఉన్నటు వంటి బడ్జెట్ ఈనాడు 2,500 కోట్ల రూ.లకు పెంచినప్పటికీ కూడా ఈ రోజు మనకు పవర్ కట్. ఈ రోజు, ఇందాక మన రెడ్యనాయక్‌గారు చెప్పినట్లు ఒక ట్రాన్స్‌ఫారర్‌కు 6, 7 వేల మోటార్లకు కనెక్షన్ ఇవ్వవలసి ఉంటే, ప్రెషర్స్ వల్ల, మంత్రిగారు చెప్పారనో, వారు చెప్పారనో, వీరు చెప్పారనో, ఇంకొక రెండు కనెక్షన్స్ ఇస్తున్నాము. ఈ రకంగా ఇచ్చినందువల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ పోతున్నాయి. మొత్తం మోటార్లు అన్నీ కాలిపోతున్నాయి. ఎన్ని ఒత్తిడులు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని మించి కనెక్షన్లు ఇవ్వకూడదు. మీరు ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని ఎన్‌హాన్స్ చేయండి. ట్రాన్స్‌ఫార్మర్స్‌కు కెపాసిటీ లేకుండా మీరు కనెక్షన్లు ఇచ్చినందువల్ల అన్నీ కాలిపోతున్నాయి ఇందువల్ల విద్యుచ్ఛక్తి బోర్డు మీద అదనపు భారం పడే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ప్రకారం మనకు కన్‌జూమర్ డబ్బులు కడుతున్నప్పుడు కరెక్టు పద్ధతిలో కరెంటు ఇవ్వవలసిన నైతిక బాధ్యత

ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు లో–ఓల్టేజీల వల్ల మోటార్లు బాగా పోతున్నాయి. మోటర్లధరలు ఈ రోజుల్లో చాలా విపరీతంగా పెరిగిపోయాయి. లో ఓల్టేజ్ సమస్య వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. మీరు టెక్నోక్రాట్స్. ఎక్కడ లో ఓల్టేజ్ ఉన్నదో నిర్ణయించ వలసింది ఎలక్ట్రిసిటీ బోర్డు. మీరు అవి అన్నీ సరి చూసి, ఎక్కడ 33/11 కె.వి. సబ్ స్టేషన్లు అవసరమో, ఎక్కడ ట్రాన్స్ ఫార్మర్లు అవసరమో ఆలోచించి, యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

ఇంక ఇల్లీగల్ కనెక్షన్లు. దాని మీద ఎన్నో సార్లు శాసన సభలో చెప్పాను. హౌస్ కమిటీ ఛైర్మన్‌గా ఇంతకు ముందు రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. మీరు ఇంత పెద్ద యంత్రాంగం, ఇంత పెద్ద బడ్జెటు పెట్టుకుని, జిల్లాలెవెల్‌లో ఏ విధంగా సివిల్‌సప్లయిస్‌లో విజిలెన్స్ విభాగం ఉందో, మీరు కూడా ఒక బ్రాంచిని ప్రత్యేకంగా పెట్టండి. ఈ రోజు ఇల్లీగల్ కనెక్షన్లు ఎక్కువ అయిపోతున్నాయి. వాటిని అరికట్టడంలో మేము అందరమూ మీకు సహకరిస్తాము. దానిని నిర్దాక్షిణ్యంగా రూపు మాపడానికి చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌ఫార్మర్ మీద మీరు రెండు మూడు ఇల్లీగల్ కనెక్షన్స్ తీసుకున్నారనుకోండి, అది తెలియదు. అందువల్ల ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతుంది. మనకు అందిన ఫిర్యాదుల మేరకు మన విభాగపు అధికారులే తనిఖీకి వెళ్ళి చూడాలంటే చాలా కష్టం. కాబట్టి అన్ని విభాగాలలో ఉన్నట్టుగానే మనం కూడా ప్రత్యేకంగా ఒక విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, వారి డ్యూటీ అదే కాబట్టి, ఈ ఇల్లీగల్ కనెక్షన్లను మనం చాలా వరకూ నివారించడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం శాసన సభలో కాని, మంత్రుల పర్యటనలలో గాని, లేక ముఖ్యమంత్రిగారు కాని, మీరు గ్రామీణ ప్రాంతాలలో ఏది ప్రకటిస్తున్నారో, అది అమలు జరిగేలా చూడండి. లేకపోతే అది వ్యర్థం. నేను పత్రికా ప్రకటనలు కూడా తెచ్చాను, మీరు కూడాచూడండి. మీరు అది అమలు జరుపకపోతే, మరి ఈ ప్రకటనల తాలూకు ఉద్దేశ్యం ఏమిటని అడుగుతున్నాను.
12-30 ముఖ్యమంత్రి గారు మీటింగ్‌పెట్టి ఆదేశాలిచ్చారు. గృహాలకుపవర్‌కట్ లేదన్నారు. ఇవన్నీ
ప మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. రైతాంగాన్ని కాపాడండి. విద్యార్థులుకూడా పరీక్షలకు సిద్ధమవుతున్నారు కాబట్టి గృహఅవసరాలకు సంబంధించి అన్నికూడా దృష్టిలో పెట్టుకొని చేయాలని మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట్) :– అధ్యక్షా, నాకు సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మిత్రులు 'గౌరవనీయులు రోశయ్యగారిని పిలిపిస్తే బాగుంటుంది. 7 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో ఏమీ చేయలేదని, నిండు అమావాస్య అయితే నిండు పున్నమి చేస్తున్నామని ఎన్నోసార్లు బడ్జెట్ సమావేశంలో చెప్పడం జరిగింది. వారు పెద్దలు, అనుభవజ్ఞులు, మాటలు, జిమ్మిక్కులు చెప్పేవారు వారు ఉంటే బాగుంటుంది.' ప్రధానమంత్రిగారు, ముఖ్యమంత్రిగారూ రైతుబిడ్డలే. రైతు

పేరు చెప్పుకుని మనము ఎంత రైతు గురించి చెప్పుకుంటున్నాము. కరెంటు కోత అనాటి మాట, ఈనాటి మాట. అసెంబ్లీని నిండు పున్నమి చేశారు. రైతులకు అక్కడ గాఢాంధకారం చేశారు. ఇప్పుడు ఇక్కడ సీనియర్స్ ఎంతో మంది మాట్లాడారు. నేనూ రైతును. చాలా మంది రైతకుంటుంబం నుండి వచ్చినవారున్నారు. ఒక్కొక్కరికి సమయం ఇవ్వకపోతే ఎందుకీ శాసన సభ? బిజినెస్ కావాలంటే రాత్రి 12 గంటలవరకూ పెట్టండి, మేము మాట్లాడతాము. ఇల్లీగల్ కనెక్షన్స్ గురించి చెప్తాను. కరువు గురించి చెప్తాను. ఈ రోజు కరువు ఉంది. ఈ రైతులు వారి భార్యాబిడ్డలను ఎలా ఆదుకోవాలి? వారి పరిస్థితి ఏమిటి? ఒక బోర్‌వెల్‌ని వేసుకుంటే 3 హెచ్.పి. నుండి 5 హెచ్.పి వరకూ వసూలు చేయాలన్నారు. రు. 1300 నుండి రు. 7,000 వరకూ కనెక్షన్స్ చేశారు ముగ్గురు ముఖ్యమంత్రులు వచ్చారు. ఒకరు 50,000 కనెక్షన్స్ ఇచ్చిన తర్వాత హెచ్.పికి 1800 పెడితే, మేము 1500 అంటున్నామని చెప్పి ఈ రోజు కరెంట్ లేకుండా చేశారు. ఇలా అయితే రైతు జీవనోపాది ఏమిటి? స్వాతంత్య్రం వచ్చి 45 సంవత్సరాలు అయ్యింది. 105 సంవత్సరాల చరిత్ర మాకుంది అంటే ఏమిటి? రైతులకు ఏమి చేశారు? వారికి పెట్టుబడి ఏమిటి? ఊళ్లలో మంచినీరు లేదు. 11 కె.వి. అంటే అది 8, 6 వరకే వస్తుంది. 33 కె.వి. అంటే 22, 26 వస్తుంది. ఇంక ఎక్కడ మోటారు? 13 గంటలెక్కడా? 3 గంటలన్నా ఇస్తున్నారా? రైతులకు ఎన్ని గంటలు ఇస్తున్నారు? ఈ విధంగా అయితే వారి జీవనోపాది ఏమిటి? కల్లబొల్లి మాటలు చెప్పి పేపర్ స్టేట్‌మెంట్‌లో 18 గంటలు ఇస్తామనిచెప్పి, 13 గంటలు ఇస్తామని బోర్డువారు చెబితే అసలు ఎన్ని గంటలు ఇస్తారు. ఒక కమిటీని వేయండి. ఊర్లు అన్నీ తిరిగి చేద్దాము. మా ఆవేదనను అర్థం చేసుకోండి. ఈ సమావేశాలు, సభలు ఎందుకు? అన్నం పెట్టే రైతుకు ఇలా చేస్తే ఎలా? మనకు లంచ్ కావాలంటే ఎక్కడ నుండి వస్తుందని అధికారులను, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రైతుల గురించి చెబుతూఉంటే వారంతా నవ్వుతున్నారు.

శ్రీ ఎ. ధర్మారావు:- నవ్వులు ఎక్కడ కనబడుతున్నాయి అధ్యక్షా? ఎవ్వరూ నవ్వడం లేదు. సీరియస్‌గానే వింటున్నాము. ఆయన ఏ ప్రపంచంలో ఉన్నారో, ఏమి ఊహిస్తున్నారో, ఎవ్వరూ నవ్వడం లేదు, ఆయన ఏదో డ్రామా ఆడుతున్నట్లు ఉంది కానీ, సబ్జెక్టు చెప్తున్నట్లు కనబడడం లేదు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- కరెంటు లేదని చెబుతున్నాను. రెండు గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు. 10 గంటలు ఇస్తామని చెప్పండి? లేదా ఈ మాటలన్నీ ఎందుకు? స్టేట్‌మెంట్స్ ఎందుకు? కోట్ల వరాలు ఎందుకు? మా ప్రైషుల్లో నీళ్లు లేక పైర్లన్నీ ఎండిపోతున్నాయి. పశువులకు మేత లేదు. అసలు ఈ బడ్జెట్ ఎందుకు? కరెంట్ గురించి అందరికీ చెప్పాము, ఛైర్మన్ దగ్గరకు వెళ్లాము. ఒక ట్రాన్స్‌ఫార్మ్ అడిగితే రు. 20,000 వసూలు చేస్తున్నారు. ఫీడర్ లేదు. సబ్‌స్టేషన్‌లో వోల్టేజ్, లోడ్ లేదు. ట్రాన్స్‌ఫారమ్‌కి రు. 30,000 అడుగుతున్నారు. మెదక్‌లో కాంపాండ్‌వాల్ కడుతున్నారు. ట్రాన్స్‌ఫారమ్‌కి

డబ్బులు లేవు అంటున్నారు. మావద్ద అన్ ఆథరైజ్డ్ కనెక్షన్స్‌కి 3 హెచ్.పికి 5 హెచ్.పికి మార్చడానికి డబ్బులు వసూలు చేశారు. అసలే రైతుకు పుణ్యానికి ఇచ్చింది ఏమిటి? ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని చెప్తున్నాను. మేము ఇది చేశాము, అది చేశామని వారు అంటారు, భారతదేశంలో ఏకైక పార్టీ అనీ, రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్నో చేశామని అన్నారు. రైతులమీద వీరు చేసిన సేవ ఎక్కడుందని అడుగుతున్నాను. రైతులను చంపుతారా? కొ[illegible] కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. హెల్త్ మినిస్టర్, రోశయ్యగారిని మనిషికి ఇంత విషం పెట్టమనండి. ఈ ప్రభుత్వం రైతులకు సహాయం చేసేది లేదు. కరెంట్ ఇచ్చే పరిస్థితిలో లేదు. అందుకు కనీసం విషం అయినా పెట్టమనండి. ఇంజక్షన్ ఇచ్చయినా చంపమనండి. ఇదా ప్రభుత్వ పరిపాలనా దక్షత? అన్ని రంగాలలో వీరు విఫలమయ్యారు కాబట్టి మాకు విషం పెట్టండి.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతులకు ముఖ్యమయిన సమస్యపైన ఈ రోజు నాకు మాట్లాడడానికి సమయం ఇచ్చినందుకు మొట్టమొదటగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 60 శాతం ఈనాడు మెట్ట సేద్యం జరుగుతోంది. మిగతా 40 శాతానికి ఈ రోజు మనము పెద్ద ప్రాజెక్టుల ద్వారా నీటిని అందిస్తున్నాము. మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం ఎవరయితే చేస్తున్నారో వారంతా ముఖ్యంగా వర్షాలమీద, బావులమీద, బోర్‌వెల్స్ మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈనాడు విద్యుచ్ఛక్తి అవసరం దినదినము పెరుగుతోంది. ఆంధ్ర రాష్ట్రం మొట్టమొదటగా
12-40 మ ఏర్పడినప్పుడు మన విద్యుత్ ఉత్పాదక శక్తి 600 మెగావాట్లు. ఈ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదక శక్తి 600 మేగావాట్లు ఆ రోజు దానిని ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక పంచవర్ష ప్రణాళికలలో ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే సామర్థ్యం ఇంచుమించు 3000 మేగావాట్లకు పెంచింది అని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా దాని తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలు ఈ విద్యుచ్ఛక్తి ఉత్పాదక విషయంలో శ్రద్ధ చూపక పోవడం వల్ల, చాలా తక్కువ కేటాయింపులు కేటాయించడం వల్ల ఉత్పాదక శక్తి ఆ ప్రభుత్వ ఏడు సంవత్సరాల పరిపాలనలో ఈ రాష్ట్రంలో చేసినప్పుడు ఏదైతే 3000 మేగావాట్ల శక్తి తీసుకొని వచ్చి ప్రభుత్వం దిగిపోయింది దాని తరువాత వచ్చిన ప్రభుత్వం ఏడు సంవత్సరాలలో కేవలం ఒక్క మూడు వేలే...

శ్రీ కె. విద్యాధర రావు:– అధ్యక్షా, మిత్రుడు చిన్నారెడ్డి ఎక్కువ పుస్తకాలు చదువుతాడు, అట్లాగే ఎ.పి.ఎస్.ఇ.బి. పవర్ జనరేషన్ విషయమ్మై ఒక బుక్‌లెట్ అందించారు, దయచేసి ఆ పుస్తకం చదవండి, ఇన్స్టలేషన్ కెపాసిటీ చూడండి, పవర్ జనరేషన్ గత నాలుగు సంవత్సరాలది చూసి మాట్లాడితే సంతోషం లేకపోతే ఇన్‌స్టలేషన్ కెపాసిటీ గురించి వారు ఇచ్చిన స్టాటిస్టిక్స్ చూసి మాట్లాడినా సరే గానీ ఏదో కల్పించుకొని మాట్లాడడం న్యాయం కాదు.

శ్రీ జి. చిన్నారెడ్డి.- మాకు స్టాటిస్టిక్స్‌లో ఏద్కైనా అనుమానాలు ఉంటే ఆ స్టాటిస్టిక్స్ చూసి మీరు సరిచేసుకోండంటే సరిచేసుకొంటాను. నేను మాట్లాడింది ఉత్పాదక శక్తి, ఉత్పాదక సామర్థ్యం అని మనవి చేస్తున్నాను నేను ఇన్‌స్టలేషన్ కెపాసిటీ గురించి మాట్లాడుతున్నాను. ఇది గత ప్రభుత్వం వదిలి పెట్టి పోయింది. చాలా తక్కువ కేటాయింపులు కేటాయించింది విద్యుచ్ఛక్తి ఒక్క వ్యవసాయానికే కాదు, పరిశ్రమలకు అవసరం చాలా ఉంది, ఆ ఉద్దేశ్యాన్ని గుర్తించి ఈ ప్రభుత్వం ప్రతి సంవత్సరం చాలా ఎక్కువ కేటాయింపులు కేటాయించడం వల్ల ఈనాడు భారత దేశంలో ఉండే అటువంటి అతి తక్కువ రాష్ట్రాలలో ఈ 5000 మెగా వాట్ల ఉత్పత్తికి చేరుకొన్నాయి అందులో ఆంధ్ర ప్రదేశ్ ఒకటని మనవి చేస్తున్నాను ఈ నాడు మన ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 5,900 మేగావాట్లని మనవి చేస్తున్నాను. గత మూడు నాలుగు సంవత్సరాలుగా వేసవి కాలంలో రబీ పంటకి విద్యుచ్ఛక్తి వ్యవసాయదారులకు సక్రమంగా సప్లయి చేశారు, ఈనాడు అధికార పార్టీ సభ్యునిగా చాలా బరువైనా గుండెతో నేను చెప్తున్నాను ఏమంటే మేము ఎలక్షన్స్‌కి పోవాల్సి ఉంది ఈ సంవత్సరం, ఈ సంవత్సరంలోనే విద్యుచ్ఛక్తి చాలా ఇబ్బంది ఉందని మనవి చేస్తున్నాను అది ఎందుకోగానీ ఈ సంవత్సరంలోనే ఈ మాదిరిగా పరిస్థితి ఏర్పడిందని చెప్పడంలేదు కానీ, ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈనాడు రైతుల ఎడ చాలా ప్రేమ ఉన్న వారు, వారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మన ఆంధ్ర రాష్ట్రములో రైతులకు ఎభై వేల నుండి లక్ష వరకు పంపు సెట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం లక్షకు పై బడి కనెక్షన్స్ ఇస్తాం అన్నారు, మన దురదృష్టం పోయిన సంవత్సరం కరువు ఉండడంవల్ల మన ప్రాజెక్టులకు నీరు సరిగా రాకపోవడం వల్ల విద్యుత్ ఉత్పాదన తగ్గింది, మా మెహబూబ్ నగర్ జిల్లాలో చాలా ఇబ్బంది ఉంది. ఈనాడు పంటలకు 13 గంటలు విద్యుచ్ఛక్తి ఇవ్వవలసి ఉంది కానీ అది రావడం లేదని మనవి చేస్తున్నాను ఇప్పుడు ఈ రబీ పంటకి మనకు ఉంటే ప్రతి సబ్ స్టేషన్‌లో కూడా రెండు ఫీడర్స్ ఏర్పాటు చేశారు, అవి రెండు ఫీడర్స్ కూడా ఉదయం 6 గంటలు తీసుకొని రాత్రి పూట ఏడు గంటల విద్యుచ్ఛక్తి ఈ మాదిరిగా ఒక దినంలో 13 గంటలు తీసుకొని ఇస్తాము, ఇవ్వాలని కూడా గౌరవ మంత్రి గారు, విద్యుత్ బోర్డు అధికారులు చెప్తున్నారు అది వాస్తవంగా జరగడం లేదని మనవి చేస్తున్నాను.

ఈనాడు ఒక సబ్ స్టేషన్‌లో ఉదయం 11 గంటల నుండి ఒక ఆరు గంటలు ఇవ్వాల్సి ఉంటే కనీసం రెండు మూడు గంటలు కోత పెడుతున్నారు. అదే విధంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంకో ఫీడర్స్ పై ఆరు గంటలు విద్యుచ్ఛక్తి ఇవ్వాల్సి ఉంటే ఇందులో కూడా కనీసం రెండు మూడు గంటలు కోత పెడుతున్నారని మనవి చేస్తున్నాను రాత్రి పూట ఏదైతే 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు రెండు ఫీడర్స్ ఏవైతే పనిచేస్తున్నాయో అవి రెండు ఒకే సారి పనిచేయడం వల్ల ఈ మోటర్స్ పంపు సెట్లు ఆన్ చేయడం వల్ల ఎక్కువ లోడ్ పడి చాలా చోట్ల ఇవి ట్రిప్ అవుతున్నాయి. మోటార్స్ నిల్వకుండా పోతున్నాయి అందుకు కారణం విద్యుచ్ఛక్తి బోర్డు కాకుండా చాలా

మంది రైతులు అనుమతి లేకుండా కనెక్షన్స్ తీసుకొంటున్నారని చెపితే చెప్పవచ్చు. కానీ ఎవరైతే దొంగ తనంగా విద్యుత్‌ని వాడుకొంటున్నారో వాటిని అరికట్టవలసిన బాధ్యత ఈనాడు విద్యుత్ బోర్డుపై ఉందని మనవి చేస్తున్నాను. ఎవరైతే ప్రతి నెల స్లాబ్ సిస్టమ్ ప్రకారం డబ్బు కడుతున్నారో వారికి మాత్రమే అథరైజ్‌డ్ కనెక్షన్స్ అందేటట్లు మీరు చేసినట్లయితే బాగుంటుంది 13 గంటలు ఎలక్ట్రిసిటీ సప్లయి జరగాలి. అని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ప్రతి గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫారంల పైన దానికి శక్తికి మించిన అన్ఆథరైజ్‌డ్ కనక్షన్స్ ఉంటున్నాయి వాటిని తొలగించడానికి ఈ ట్రాన్స్‌ఫారం పైన ఎవరికైతే బోర్డు వారు కనెక్షన్స్ ఇచ్చారో ఆ రైతులతో ఒక సంఘం ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఆ రైతులు తమ సంక్షేమం దృష్టితో పెట్టుకొని ఎవరైతే ఇల్లీగల్‌గా పవర్ ట్రాప్ చేయడానికి ప్రయత్నించే వారిని డిస్‌అలో చేయడానికి ఆస్కారం ఉండదని మనవి చేస్తున్నాను. ఈ మాదిరిగా ప్రతి గ్రామంలో ఒకొక్క సంఘం ఏర్పాటు చేస్తే కొంత వరకు విద్యుత్ చౌర్యాన్ని అరికట్ట వచ్చు. కొంత వరకు సక్రమంగా ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందని మనవి చేస్తున్నాను. గౌరవ మంత్రి గార్కి, అధికారులకు ఈ విషయం చాలాసార్లు దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు చొరవ తీసుకోని మెహబుబ్ నగర్ జిల్లా శాసన సభ్యులతో, ఎలక్ట్రిసిటీ అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, అందులో మేము కోరింది ఒకటే ఇంకా నెలా పదిహేను రోజులు కరెంటు అవసరం ఉంటుంది కాబట్టి ఇవ్వ వలసిన అవసరం ఉంది. గత సంవత్సరం కరువు ఉంది. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట ఏమంత లేకుండా పోయినాది, అక్టోబరులో పడిన వర్షాల వల్ల ఈ బావులు, బోర్స్ రీ చార్జ్ కావడం వల్ల ఇప్పుడు వ్యవసాయం చేస్తూ ఉంటే ఈనాడు కరెంటు కోత విపరీతంగా ఉందని మనవి చేస్తున్నాను.

అదీకాక మెహబూబ్ నగర్ జిల్లాలో జనాభా చాలా పెరిగిపోతోంది. ఒకప్పుడు లిటరసీ రెటు లో అదిలాబాద్ తక్కువగా ఉండగా రెండవ స్థానం మెహబూబునగర్ ఉండేది, అది 1991 సెన్సస్ ప్రకారంగా, అదిలాబాద్‌తో మెహబూబునగర్‌ని పోలిస్తే గత పది సంవత్సరాలలో జనాభా చాలా పెరిగింది. ఈ రోజు పరిస్థితి ఎట్లా ఉందంటే ఎలక్ట్రిసిటీ సప్లయి సరిగా లేకపోవడం వల్ల రాత్రి ఇండ్లలో పడుకొనే పరిస్థితి లేదు, ఒక వేళ కావాలని ఈ జిల్లాలో పాపులేషన్ తగ్గించాలనే ఉద్దేశ్యంతో మగవాళ్లు ఇండ్లలో పడుకోకుండా ఉండేటట్లు చూస్తే ఈ పాపులేషన్ తగ్గుతుందన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందేమోనన్న అనుమానం నాకు వస్తున్నాది. నేను కోరేది ఏమంటే పాపులేషన్ మెథడ్స్ వేరే అడాప్ట్ చేయండి కానీ రైతులకు అన్యాయం చెయకండి, రైతులకు ఇవ్వవలసిన 13 గంటల పవర్ సప్లయి ఇవ్వాలి, అలాగే ఇప్పుడు పరీక్షల సమయం విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా విద్యుత్ సప్లయి చేయాలని కూడా కోరుతున్నాను. చాలా ప్రాంతాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు లేకుండా మంచినీరు సప్లయి చేస్తున్నారు దీని వల్ల చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి, ఈ రాష్ట్రంలో మెహబూబ్‌నగర్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది, మీతో మనవి చేస్తున్నాను వచ్చే నెలన్నర రోజులైనా 13 గంటలు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయమని కోరుతున్నాను.

– – –

విషయము : వ్యవసాయ, గృహరంగాలలో విద్యుత్‌కోతకు సంబంధించి.

శ్రీ కె. రమాకాంత్:– అధ్యక్షా, దేశంలో ప్రధానమైనది వ్యవసాయరంగం. మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ప్రకృతి విపరీతాల మూలంగా వ్యవసాయ దారులు పండించుకొని ఆర్థికంగా నిలదొక్కు కోవాలంటే ప్రధానంగా నీటి పై ఆధారపడిన పరిస్థితి కనిపిస్తుంది. అయితే ఈ రోజు మన రాష్ట్రంలో కానీయండి, దేశంలో కానియండి హైడ్రాలాజికల్, థర్మల్ ఉత్పత్తి కానీయండి పెంచుకోవలసిన అవసరం ఉంది. మరి 45 సంవత్సరాల కాలం లోపల మన అవసరాలకు అనుగుణంగా సరైన విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోలేపోయిన పరిస్థితి స్పష్టముగా కనిపిస్తోంది ఈ రోజు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో చూసినట్లయితే విద్యుత్ కోత చాలా ఉంది. అదే హైదరాబాదులో అయితే రెండు నుంచి నాలుగు గంటలే పవర్ కట్ ఉంది. మన గ్రామీణ ప్రాంతాలలోని నాయకులని కానీయండీ లీడర్స్ కానీయండీ అడుగుతున్నారు, ఎన్నో వేల కుటుంబాలు 12–50.
ఈరోజు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాయి. ఎన్నోవేల రూపాయలు పెట్టుబడి పెట్టుకొని తమ జీవనాధారాన్ని గడుపుకుంటున్నారు. నేరంతా ప్రధానంగా విద్యుత్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. వారికి విద్యుత్‌ను సరయిన విధంగా సరఫరా చేయకుండా ఉన్నారు. వివిధ రూపాలలో పత్రికలలో ప్రకటనలు వస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు 19 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తామన అంటున్నారు. కోదండరెడ్డిగారు 17 గంటలు సరఫరా చేస్తారని అంటారు. విద్యుత్‌శాఖామాత్యులు 13 గంటలు సరఫరా చెస్తామని అంటున్నారు. లోకల్‌గా ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారికంగా అంటే ఏ ఫీడర్ క్రింద ఎన్ని గంటలు అన్నప్పుడు వారు 16 గంటలని ప్రకటిస్తున్నారు. ఈ విధంగా ఈ ప్రకటనలు ఒకదానికొకటి పొంతన లేకుండా రైతులకు అన్యాయం చేస్తున్నాయి. అసలు 3 గంటలు కూడా కరెంట్ సరఫరా లేకుంటే రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితిని కల్పిస్తున్నారు. ఎన్ని గంటలయినా కానివ్వండి, ఎటువంటి లో వోల్టేజ్ లేకుండా, పవర్‌కట్ లేకుండా ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తారని అడుగుతున్నాను. ఎన్ని గంటలు అనేది ప్రకటించలేని పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది. ఈ రోజు రైతులు 5 ఎకరాలున్నా, 2 ఎకరాల భూమి ఉన్నా వారే స్వయంగా ఒక బోర్‌వెల్ వేసుకొని విద్యుత్‌పై ఆధారపడి తమ పంటలు కొనసాగిస్తున్నారు, పెట్టుబడి పెట్టుకుంటున్నారు. అప్పు, సొప్పు తీర్చడానికి వారంతా విద్యుత్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. విద్యుత్ సరఫరా లేని పరిస్థితిలో రైతు తన పెట్టుబడిని నష్టపోయే పరిస్థితిని కల్పిస్తున్నారు ప్రతీ సంవత్సరం జనవరి ప్రారంభం కాగానే ఎప్పుడు విద్యుత్ కోత విధిస్తారో ఎన్ని గంటలు ఇస్తారుఅనేది స్పష్టమయిన ప్రకటన లేకుండా ఉన్న పరిస్థితి ఉంది. నవంబర్, డిశెంబర్‌లో ఇన్ని గంటలు సరఫరా చేస్తాముఅనే ప్రకటన చేసినట్లయితే, తమకు ఉండే ఆధారం ద్వారా పంటలు తీసుకోవాలా లేదా అనే ఆలోచనలో రైతాంగం పరిస్థితి ఉండేది. కానీ దానికి స్పష్టమయిన ప్రకటన లేదు. మా జిల్లాలో నిజామాబాద్‌ని తీసుకున్నట్లయితే, రాష్ట్రంలో ఒకప్పుడు తెలంగాణా ధాన్యాగారంగా పిలవబడేది. ఈ రోజు కరువు రక్కసిలో కూరుకుపోయి, విద్యుత్ సరఫరా లేకుండా ఉన్న ప్రాంతాలలో ఈ జిల్లాను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 220 కె.వి.లైన్ ఇచ్చినా, రెండవ లైన్ ఇవ్వలేదు. మూడు సంవత్సరాలు 220 కె.వి.లైన్‌ని ఏర్పాటు చేశారుకానీ రెండవ

లైన్ ఇవ్వలేదు. రామగుండంలో ఎక్కడయినా మధ్యలో చెడిపోతే మూడు, నాలుగు రోజులు గాడాంధకారంలో నిలబడాల్సిన పరిస్థితి ఈ రోజు నిజామాబాద్ జిల్లాకు ఏర్పడింది. 220 కె.వి. రెండవలైన్ ఇవ్వలెదు. 1600 ట్రాన్స్‌ఫారమ్‌లు మంజూరయితే ట్రాన్స్‌ఫారమ్ సరఫరా లేదు. ఎక్కడ చూసిన లో వోల్టేజ్. ఎక్కడ చూసినా అక్కడ పవర్‌కట్, రైతులంతా రోడ్డున పడే పరిస్థితి కల్పిస్తున్నారు. ఈరోజు బడ్జెట్‌లో అదనంగా ఒక లక్ష కనెక్షన్స్ ఇస్తామని ప్రకటించారు. మా జిల్లాలో 9,000 కనెక్షన్స్ ఇస్తామన్నారు. దాని కనుగుణంగా ట్రాన్స్‌ఫారమ్‌స, కావలసిన మెటీరియల్ సరఫరా చేయడం లేదు. ఈ రోజు ఒక ట్రాన్స్‌ఫారమ్ బిగించుకోవాలంటే రు 20,000/–లు లంచం ఇక్కడుండే విద్యుత్ అధికారులకు ఇస్తేనేగాని ట్రాన్స్‌ఫారమ్ సంపాదించుకోలేని పరిస్థితి కల్పిస్తున్నారు. ఇప్పుడు ప్రధానంగా మా ప్రాంతంలో 7 లక్షల టన్నుల చెరుకును కరెంట్‌పై ఆధారపడి ప్లాంటేషన్ చేస్తున్నారు. వచ్చే సంవత్సరానికి చెరుకు సరఫరాచేరయాలి. అక్కడ ఉండే ప్లాంట్ నడవాలంటే 7 లక్షల టన్నుల చెరుకును రక్షించుకోవాలంటే దానికి కావలసిన విద్యుత్ సరఫరా కావాలి లేకపోతే ఇప్పుడున్న పరిస్థితి ఉంటే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కల్పిస్తారని చెబుతున్నాను. మా ప్రాంతంలో బోధన్ పట్టణంలో 40 సంవత్సరాల క్రితం ఉన్న సబ్‌స్టేషన్ 33/11 కె.వి.ది ఉన్నది. దానికి, బోధన్ టౌన్‌కి సబ్‌స్టేషన్ సెపరేట్ చేయాలి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా బోధన్‌కి సెపరేట్ ఫీడర్ ఇవ్వాలనేది చాలా రోజులుగా కోరుతున్నప్పటికీ దానిపై నిర్లక్ష్యవైఖరి కనబడుతోంది ప్రధానంగా 220 కె.వి సబ్‌స్టేషన్ మా జిల్లాలో అవసరం ఉంది. ఇంత వరకూ మా జిల్లాకు విద్యుత్‌కి సంబందించి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యవైఖరి వ్యక్తమవు తోంది అసలు ప్రభుత్వం ఎన్నిగంటలు విద్యుత్‌ను సరపరాచేస్తుందనేది ప్రకటన కావాలి. మా జిల్లాలో 220 కె.వి సెకండ్ లైన్ కావాలి. జాప్యం లేకుండా సమకూర్చాలని లేకపోతే రైతులు రోడ్డునపడే పరిస్థితి కలుగుతుందని హెచ్చరిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, చాలా విషయాలు అంద్దరు సభ్యులు చెప్పారు. దానిని రిపీట్ చేయాలనే ఉద్దేశ్యం లేదు. అయినా రెండు విషయాలను మంత్రిగారు పరిశీలిస్తారని తమద్వారా కోరుతున్నాను. ఈ లో వోల్టేజ్ గురించి అందరూ చెప్తున్నారు. మైన్ ఫ్యాక్టర్స్ ఎక్కడయితే ఉన్నాయో జిల్లాలలో రోలింగ్ స్టాక్ 4శాతం కూడా లేకుండా ఈ ట్రాన్స్‌ఫారమ్స్ అన్నీ కాలిపోతున్నాయి. దానివల్ల రీప్లేస్‌మెంట్‌కి అవ్వడానికి ఒక వారం, 10 రోజులయితే కోల్పోతున్నాయి. రోలింగ్ స్టాక్స్ పెంచే చర్యలు తేసుకోవాలి అదేవిధంగా లోడ్ ఫ్యాక్టర్ కూడా 1.25, 1.4 ఉండాలనే పరిస్థితులలో చాలా ట్రాన్స్‌ఫారమ్స్ 200 శాతం పైన లోడ్ ఉండి అవన్నీ కాలిపోతున్నాయి. ఉదాహరణగా మా జిల్లాలో సుమారు 1600 ట్రాన్స్‌ఫారమ్స్ ఓవర్‌లోడ్ మూలాన, ఇవి అవసరమయి ఉన్నాయి. లేకపోతే ప్రతీ ట్రాన్స్‌ఫారమ్ కాలిపోయిన సందర్భములు ఉన్నాయి. అదేవిధంగా

మంత్రిగారికి సూచన చేయదల్చుకున్నాను. ఒక కనెక్షన్‌కి రు. 225/- అఫీషియల్‌గా కలెక్టు చేయాలని ఉన్నా, మీరు ఇచ్చే లీనియన్స్‌వల్ల ఒక పోల్‌కి రు. 1,000 నుండి 2,000 వరకూ, రెండు పోల్స్‌కి రు. 2,000 నుండి 4,000 వరకూ కలెక్టు చేసి ఇచ్చిన పరిస్థితులున్నాయి. కాబట్టి ఒక రిలాక్సేషన్‌అనేదిపెడుతూ, ఏ ట్రాన్స్‌ఫారమ్ అయినా రైతులు కొనుక్కొచ్చి వారు సొంతంగా బిగించుకుంటే, రెవెన్యూని అడ్జస్టుమెంట్ చేసుకునే పరిస్థితులు రైతులకు కల్పించాలి. అప్పుడు రైతులు ముందుకువచ్చి ఓ 10 మంది కలిసి కొంటారు కాబట్టి ప్రైవేట్ ట్రాన్స్‌ఫారమ్ కొనడానికి పర్మిషన్ ఇవ్వాలి. అది కూడా వీరి అప్రూవల్ అయి లిస్టులో ఉన్నా ట్రాన్స్‌ఫారమ్ కొనుక్కునే బిగించుకుంటారు కాబట్టి దానికి స్పష్టమయిన ప్రకటన చేయాలి. ఎందుకడుగుతున్నానంటే ఎలక్ట్రిసిటీ బోర్డు దగ్గర ఒక ట్రాన్స్‌ఫారమ్ కొనాలంటే చాలా అవుతుంది. కానీ ప్రైవేట్‌లో వీరి అప్రూవ్ అయిన రేట్స్‌తో ట్రాన్స్‌ఫారమ్ కొనుక్కుంటే రు 50,000 నుండి 60,000 లు అవుతుంది. ఈ పరిస్థితిలో ఎలక్ట్రిసిటీ బోర్డు కొనలేదు. కనీసం రైతులు కొనుక్కునే విధంగా ఎన్‌కరేజ్ చేయాలి. ఎక్కడున్నా లూప్ హోల్స్ కరెక్టు చేసుకోవాలంటే ప్రైవేట్‌గా కొనే ట్రాన్స్‌ఫారమ్స్‌కి పర్మిషన్ ఇవ్వాలని దానివల్ల రైతులకు, ప్రభుత్వం మీద లోడ్ తగ్గుతుంది, ఎలక్ట్రిసిటీ బోర్డు మీద తగ్గుతుంది కాబట్టి దీనిపై స్పష్టమయిన ప్రకటన చేయాలని కోరుతున్నాను. పాత రోజులలోని 3 హెచ్ పి. మోటార్స్ ఉన్నాయి. 5 హెచ్ పి. కావాలంటే ప్రతీదానికి డబ్బులు అడుగుతున్నారు. రు. 1400/- లు అడుగుతున్నారు. ఫ్రీ కనెక్షన్స్ ఇస్తున్నామని అంటూ రెండోవైపు ఇండస్ట్రీస్‌కి రు. 625/- తీసుకుంటూ, రైతులదగ్గర 1400 రూపాయలు తీసుకోవడం భావ్యం కాదు. దీనివల్ల రైతులు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఇల్లీగల్ కనెక్షన్స్ పెరుగుతున్నాయి, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవైపు ఫ్రీ కనెక్షన్స్, అన్ ఆథరైజ్డ్ కనెక్షన్స్ జరుగుతూంటే న్యాయంగా ఉండే రైతును డబ్బులు కట్టాలనడం న్యాయం కాదని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు నుండి ట్రాన్స్‌ఫారమ్ రావడం, ఈ సేల్స్‌ట్యాక్స్ పెరిగిందనే ఉద్దేశ్యంతో ఎవరూ ముందుకు రావడం లేదు. సేల్స్‌ట్యాక్స్ విషయంలో పరిశీలించి ఎక్సెంప్షన్‌చేసి కాంపిటీటివ్ రేట్స్‌లో ఎలక్ట్రిసిటీబోర్డుకి వైర్స్, ట్రాన్స్‌పారమ్స్ వచ్చే విధంగా చర్య తీసుకుంటేతప్ప ఎవరూ ముందుకు రారు కాబట్టి ఈ విషయంలో రిలాక్స్ చేయాలని కోరుతున్నాను. ఫైనల్‌గా కరెంట్ ఎన్ని గంటలు ఇస్తారనేది చెప్పాలని, ఈ విషయాలు ఆలోచించకపోతే రైతులు ఎక్కువ పంటలు వేసుకొన్నవారు వేసుకోలేకపోతారని తెలియజేస్తున్నాను. మీ కోసం ఉరివేసుకుంటానని రోశయ్యగారు చెప్పారు మనము ఉరివేసుకోము కానీ రైతులు మాత్రం ఉరి వేసుకుంటారు, వీరు మేము బాగాను ఉన్నాము కానీ రైతులు ఉరివేసుకునే పరిస్థితి వస్తుంది కాబట్టి ఈ విషయంలో స్పష్టమయిన ప్రకటన ఇవ్వాలని కోరుతున్నాను

(అంతరాయం)

23 మార్చి, 1994 రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: వ్యవసాయ, గృహరంగాలలో విద్యుత్‌కోతకు సంబంధించి

1-00 మ శ్రీ ఎస్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, విద్యుచ్ఛక్తి పరిస్థితి రాష్ట్రానికి సంబంధించి రైతుల పరిస్థితిని అంధకారం పరచింది. మనం ఎ.సి. రూములలో కూర్చున్నాము రైతులు అపురు అపురుమని ఘోర పరిస్థితిలో వున్నారు. నిజామాబాదు జిల్లాలో కామారెడ్డి డివిజనల్లో 3, 4 గంటలు కూడా కరెంటు లేని పరిస్థితి ఉంది. ప్రతి దినం కూడా వందలాది ట్రాన్సు ఫారంలు కామారెడ్డికి రావడం జరుగుతున్నది. ఇప్పుడు వెళ్లిన కాని 20, 30 ట్రాక్టర్లపై ట్రాన్స్‌ఫారంలు రిపేరు కోసం వస్తున్నాయి. రిపేరు కావడం లేదు రైతులు స్వయంగా ట్రాన్స్ ఫారములు తెచ్చుకొని పెట్టుకొన్నా రిపేరు కాని పరిస్థితి ఉన్నది. అలాగే వేలాది మంది మోటార్లు ప్రతి దినము కాలిపోతే రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. గతంలో 2, 3 నెలల క్రిందట ప్రజా ప్రతినిధులు హెచ్చరిక చేసినప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యంవహించిన చేత ఇలా కరెంటు కోతకు వచ్చింది. మరి ఇటువంటి సమయం లోపల ప్రభుత్వం వారు ప్రత్యామ్నాయ పరిస్థితులు ప్రాతిపదిక ఇవాళ మాత్రం ఇస్యూ వున్నది. యుద్ధ ప్రాతిపదిక మీద నీరు ఎక్కడనుంచో తేవడం కాదు అవసరం పడితే ప్రక్క రాష్ట్రంనుంచి కరెంటు తెచ్చుకొంటే పరిస్థితిని అధికమించగలం. కాబట్టి ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవిచేసేది కనీసం 18 గంటలు ఏ సమయంలోపల అయినా సరే, ఆ సమయం ప్రాతిపదిక కరెంటు ఇస్తామంటే రైతులు ఆ సమయంలో మోటార్లు నడిపించుకోడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం వారు 18 గంటలు ఇవ్వాలి అని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్.- 1993లో ఈశాన్య ఋతుపవనాలు ఆఖరు దశకు చేరుకుంటున్న సమయంలో రాష్ట్ర విద్యుత్ సంస్థ విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించింది. 1994, జనవరి నుంచి 1994, జూన్ వరకుగల కాలానికి 15,117 మిలియను యూనిట్లు కావలసి ఉండగా 4041 మిలియను యూనిట్ల కొరత ఉన్నట్లు ఈ సమీక్షలో వెల్లడయింది. సీలేరు కాంప్లెక్సులోని రిజర్వాయర్లలోకి నీరు తక్కువగా వచ్చినందువల్ల ఈ విద్యుత్ కేంద్రాలలో జల విద్యుదుత్పాదన తగ్గిపోయింది 1994, జనవరి నుంచి జూన్ వరకుగల మామూలు వర్షాకాలంతో పోల్చిచూస్తే జల విద్యుదుత్పాదనలో 1200 మిలియను యూనిట్ల తగ్గుదల ఏర్పడింది.

అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, 1994, జనవరి ఆఖరునాటి వరకు అన్ని కేటగిరీల వినియోగదారుల అపరిమిత విద్యుత్ అవసరాలను తీర్చకలిగింది. ప్రస్తుత రబీకాలంలో వ్యవసాయ అవసరాలను తీర్చడానికి వీలుగా, రాష్ట్ర విద్యుత్ సంస్థ, అన్ని కేటగిరీల వినియోగదారులకు విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించవలసిన పరిస్థితి ఏర్పడింది.

కొన్ని కేటగిరీలకు చెందిన హెచ్.టి. వినియోగదారులకు 10.2.1994 తేదీ నుంచి విద్యుచ్ఛక్తిపై 30 శాతం నుంచి 40 శాతం, డిమాండుపై 25 శాతం నుంచి 35 శాతం

విద్యుత్‌కోతను విధించడమయింది., అయినప్పటికీ, వాటర్ వర్క్స్, ఆసుపత్రులు, పాల ఉత్పత్తి కేంద్రాలు, రైల్వే ట్రాక్షను, తంతితపాల మొదలైనటువంటి అత్యవసర సర్వీసులను ఈ విద్యుత్‌కోత నుంచి మినహాయించడమయింది.

అన్ని థర్మల్ యూనిట్లు తమ పూర్తి సామర్థ్యం మేరకు పనిచేస్తున్నాయి. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కార్యక్రమం ప్రకారం బొగ్గు సరఫరాలను నిర్వహించడమవుతున్నది. 1993, ఫిబ్రవరిలో రోజువారి సగటు విద్యుత్ వాడకం 77.2 మిలియను యూనిట్లు కాగా 1994 ఫిబ్రవరిలో అది 85.0 మిలియను యూనిట్లు ఉంది.

దర్మల్ సామర్థ్యాన్ని గరిష్ట పరిమితిలో నిర్వహించడంతోపాటు అదనంగా రాష్ట్ర విద్యుత్ సంస్థ సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లనుండి, పొరుగునవున్న మహారాష్ట్ర రాష్ట్రం నుండి, అదనపు సహాయాన్ని కూడా పొందుతున్నది. మధ్యప్రదేశ్, తూర్పు ప్రాంతం నుండి సహాయాన్ని పొందేందుకు కూడా కృషి జరుగుతుంది.

ప్రస్తుత రబీ కాలంలో రాష్ట్రంలోని దాదాపు 14 లక్షల వ్యవసాయ-పంపుసెట్లకు సంతృప్తికరంగా విద్యుత్ సరఫరాను ఏర్పాటుచేసేందుకు గాను గత సంవత్సరాలలో మాదిరిగా 13 గంటలు విద్యుత్ సరపరాను నిర్వహించేందుకు చేసిన విధంగానే 11 కె.వి. స్థాయిలో వ్యవసాయ ఫీడర్లను దశలవారీగా అమలుపరచాల్సిన అవసరం ఏర్పడింది. బ్రేక్ డౌన్ మొదలైన స్థానిక ఇబ్బందులు ఏర్పడినప్పటికి నిర్దిష్టకాలానికి మించి విద్యుత్ సరఫరా చేయడం ద్వారా 13 గంటల విద్యుత్ సరఫరాను నిర్వహించవలసిందిగా ఆదేశాలు కూడా జారీ చేయడమయింది ఈ ఆదేశాలను అమలుపర్చడం జరుగుతున్నది.

రాష్ట్ర విద్యుత్ సంస్థ, రాష్ట్రంలోని వివిధ భాగాలలో విద్యుత్ సరఫరా పరిస్థితిని గురించి అధ్యయనంచేసి ప్రస్తుతం ఏమైనా స్థానిక ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని స్థానిక అధికార్లతో చర్చించి యుద్ధ ప్రాతిపదికప్మై వాటిని పరిష్కరించి వ్యవసాయ వినియోగదార్లకు 13 గంటలు విద్యుత్ సరఫరా జరిగేటట్లు చూడడానికిగాను రాష్ట్ర విద్యుత్ సంస్థ ప్రధాన కార్యస్థానం నుండి సీనియర్ అధికారులను డెప్యూట్ చేసింది. వ్యవసాయ రంగానికి సంతృప్తికరంగా సరఫరా జరిగేటట్లు చూడడానికి సంస్థ ఛైర్మన్, సభ్యులు క్షేత్ర అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధమైన విద్యుత్ డిమాండ్ పెరిగిన దృష్ట్యా, విద్యుత్ సంస్థ, యుద్ధప్రాతిపదికప్మై అదనపు 33/11 కిలోవాట్ల సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం, అనేక 33/11 కిలోవాట్ల సబ్‌స్టేషన్ల ట్రాన్స్‌పార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, అదనపు పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేయడం వంటి కార్యకలాపాలను చేపట్టవలసివుంది.

మన రాష్ట్రంలోగాని సెంట్రల్ సెక్టార్ స్టేషన్స్ అంటే రామగుండం, నైవేలి, కల్పకంలలో గాని దర్మల్ యూనిట్లలో ఉత్పాదన నిలిచిపోయినపుడల్లా, రోటేషను ద్వారా లోడు సహాయం తిసుకోవడం అనివార్యం అవుతుంది లో ఫ్రీకెన్సీ ఆపరేషను వల్ల ఏర్పడే దుష్పరిమాణాల నుండి జెనరేటింగు యూనిట్లను కాపాడడానికి లోడ్ షెడ్డింగు అనివార్యం అవుతుంది. అప్రకటిత కోతలకు పాల్పడకుండా, ప్రతిప్రాంతంలో ప్రకటిత సమయాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతున్నది సరఫరా నిలిపివేసిన గంటలను భర్తీ వేయడానికి ఈ ప్రాంతాలలో అదనపు గంటలు సరఫరాను చేయడం అవుతున్నది.

వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను సంతృప్తికరంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యుత్ సంస్థ కృషిచేసినప్పటికీ, కొంతమంది ప్రజలు తమ మోటార్ల సామర్థ్యాన్ని పెంచుకోవడం, అనధికారిక కనెక్షన్లు తీసుకోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో స్థానిక సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనిమూలంగా ట్రాన్స్‌ఫార్మర్లకు, విద్యుత్ లైన్లకు ఓవర్ లోడింగులు ఏర్పడి స్థానిక బ్రేక్‌డౌన్లకు దారితీస్తున్నది.

విద్యుత్ సరఫరా పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండవలసిందిగాను, రాష్ట్రంలో ఏప్రాంతంలోను కోతకు వచ్చిన పంటకు నష్టం వాటిల్లకుండా లభ్యమైన వనరులతో అన్ని వర్గాల వినిమయదార్లకు సక్రమ విద్యుత్ సరఫరాను సంతృప్తికరంగా నిర్వహించేటట్లు చూడవలసిందిగాను రాష్ట్ర విద్యుత్ సంస్థకు సలహా ఇవ్వడమయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా! మంత్రిగారి స్టేటుమెంటు ఏది అయితే ఉన్నదో అది అవాస్తవంగా ఉన్నది ఇప్పుడు అందరం కలసి ఒక గ్రామానికి వెళదాము. మీరు చెప్పిన దాని ప్రకారం ఉంటే రాబోయేసమవేశాల్లో ఎప్పుడు దీని గురించి మాట్లాడం. మీరు అధికారులు రాసింది చదివారే తప్ప ఇది వాస్తవం కాదు. ముఖ్యమంత్రిగారు ఏలూరు సభలో 18 గంటలు అని చెప్పినారు. మీరు 13 గంటలు అని కమిట్ అయినారు. రాష్ట్రంలో 13 గంటలు కూడా రావడంలేదు. 2, 3 గంటలు కూడా ఇవ్వడంలేదు ప్రతి రోజు ఫోనులు మీద ఫోనులు వస్తున్నాయి. దయచేసి 18 గంటలు అయినా ఇవ్వగల్గుతారా? లేదా? మీరు చేసే లోపానికి రైతులను తప్పులు పడుతున్నారు. అనాథరైజ్డు కనక్షన్సు కొత్తగా వచ్చినవి కావు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఇలాంటి నెపాలు పెట్టి రైతులను బాధపెట్టవద్దు ఇది చాలా ప్రమాదకరం అంత కాకుండా ఈరోజు వేలాది మోటార్లు కాలిపోతున్నాయి నేను మూడు డిమాండ్లు అడుగుతున్నాను. 18 గంటలు ఏమాత్రం లో ఒల్టేజి లేకుండా మీరు ఇవ్వగల్గుతారా లేదా? ఒక వేళ సప్లై చేయలేకపోతే మీ లోపం కాబట్టి పంపు సెట్లు కాలిపోతే దానికి కాంపెన్‌జేషన్ చేస్తారా? రైతులు కరెంటు ఇస్తామంటే వాళ్ళు పంటలు వేసుకొన్నారు. మీరు సఫిషియంటు కరెంటు ఇవ్వకపోతే ఎండిపోయిన పంటలకు కాంపన్‌జేషన్ పే చేస్తారా? ఈ 3 క్వశ్చన్లకు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయినప్పుడు కాంపెన్సేషన్ చేసేటటువంటి సాంప్రదాయం ఉందా? గతములో లక్షలాది ట్రాన్స్‌పార్మర్స్ కాలిపోయినటువంటి పరిస్థితి ఉంది. అప్పుడు మనము ఎప్పుడయినా చేసి ఉంటే ఆ సాంప్రాదాయాన్ని కొనసాగిస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ధర్మారావుగారు రాంగ్ ప్రాంప్టింగ్ ఇస్తున్నారు పాపం...

శ్రీ ఎమ్. నర్సింహారెడ్డి:- నాది 86-87లో దాదాపు మోటార్సు ఒక సంవత్సరములో అయిదు సార్లు కాలిపోయాయి. మీరు ఎంత కాంపెన్సేషన్ ఇచ్చారో చెప్పండి. ఆనాడు ప్రభుత్వం ఏలేరు. ఈ అడిగే ప్రశ్న పాసిబులా చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు అడగలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 18 గంటలు ఇస్తున్నారా? రోజు 2, 3 గంటలు ఇవ్వడం లేదు, పంప్‌సెట్స్ కాలిపోతున్నాయి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- ఓంకార్‌గారు ఏమన్నారు అంటే అయ్యా 13 గంటలు మాకు చాలు అన్నారు. దీనికి స్టికాన్ అవండి అని వారి పార్టీ సభ్యులు చాలామంది వ్యక్తం చేయడం జరిగింది. మేము ఇచ్చిన స్టేట్‌మెంటుకి స్టికాన్ అయి 13 గంటలు ఇస్తాము అగ్రికల్చర్‌కి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 5 గంటలు లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇప్పుడు గ్రామాలలో లోవోల్టేజ్ ఉంటుంది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. గ్రామగ్రామానికి ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి? అవి బయట కొన్నట్లయితే రు. 50 వేలకు దొరుకుతాయి. మీ ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా సప్లయి చేస్తే లక్ష రూపాయలు అ॰టున్నారు. ఆ రకంగా ఉన్నప్పుడు మీరు పెట్టుకొనేటటువంటి అధికారం రైతులకే అప్పచెపుతారా వారు అమలుచేసుకోడానికి పంప్‌సెట్స్ లోవోల్టేజివల్ల కాలిపోతున్నాయి. మొదలే పేద రైతులు రు. 5 వేలు రు. 10 వేలు లోన్ తీసుకుంటారు. రెండు మూడు సంవత్సరాలలో కడుతున్నారు. లోవోల్టేజి వల్ల పంప్‌సెట్స్, మోటార్స్ కాలిపోతున్నాయి. మేము మా పార్టీ తరపున ఎన్నో సార్లు ఉద్యమాలు నడుపుతున్నాము. కాలిపోయినటు వంటివి రిప్లేస్ చేయాలని అడుగుతున్నాను. హైదరాబాదు సిటీకి వచ్చినప్పుడు ఈరోజు 800 మెగావాట్స్ వాడుకొనే పరిస్థితి ఉంది. వచ్చే రెండు సంవత్సరాలలో 1000 మెగావాట్స్

వాడుకొనే పరిస్థితి వస్తుంది. హుసేన్‌సాగర్ థర్మల్ పవర్ స్టేషన్ ఏదయితే ఉండెనో అదే రకంగా ఇప్పుడు 1000 మెగావాట్లు ఉత్పత్తి చేసే థర్మల్ పవర్ స్టేషన్ మీరు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారా? నా నియోజకవర్గం ఓల్డ్ సిటీలో ఉంది. అక్కడ లోవోల్టేజ్ ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. 100 వాట్ల బల్బులు పెట్టినా జీరో బల్బు కాంతి వస్తోంది. ఆసిఫ్‌నగర్ దగ్గర ఉన్న సీతారాంబాగ్‌లో ఒక సబ్‌స్టేషన్ ప్రపోజల్ ఉంది. దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఇప్పుడే జవాబు చెప్పాను. దీనికి కాంపెన్సేషన్ లేదు. మోటార్స్ కాలిపోతే మాత్రం దానికి కాంపెన్సేషన్ లేదు. ఇందాకే చెప్పడం జరిగింది. జనరేషన్, ఈ మార్చి చివరి వరకు ముద్దనూరు, విజయవాడ 210, 210 రెండు వస్తాయి. అక్టోబర్‌లో ఇంకో రెండు జనరేషన్ స్టేషన్స్ కమెన్స్ చేస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సబ్‌స్టేషన్ గురించి అడిగాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– అది క్రమంగా జరుగుతుంది ఇంప్రూవ్‌మెంటు.

శ్రీ ఎమ్. ఓంకార్:– జనరేషన్‌ను పెంచే విషయములో తీసుకునే జాగ్రత్తలు అన్నీ తీసుకోండి. నేను రెండు ప్రధాన ఉప ప్రశ్నలు అడుగుతున్నాను. 33/11 కె.వి. సబ్‌స్టేషన్లను యుద్ధ ప్రాతిపదిక మీద పెడతాము అన్నారు. ఏ ఏ జిల్లాలలో ఎన్ని పెడతారు? ఎప్పటివరకు పెడతారు? అట్లాగే సబ్ స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ చాలా అధిక సంఖ్యలో కావాలని అందరూ గుర్తించారు. మీ అంచనా ప్రకారం ఎన్ని అవసరం? ఇవి ఎప్పటివరకు పూర్తి చేస్తారు, ఎంత డబ్బులో సాధ్యం అవుతుంది?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ఆ ఫిగర్స్ అన్నీ పంపిస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారి స్వంత నయోజకవర్గం పాలేరులో పెట్టినటువంటి యూనిట్ ఎందుకు నడవడంలేదో చెప్పాలి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– హైడల్ జనరేషన్. వాటర్ లెవెల్ తగ్గింది, నీళ్లు లేవు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వాటర్ తగ్గుతుందని ఎందుకు పెట్టారు. ఖర్చు దండగ. అసలు వాటర్ లెవెల్ తగ్గుతుందని తెలిసి కూడా వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ ఎందుకు చేశారు? మొత్తం కండక్టర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ సిస్టమును అధిగమించడానికి ఎంత డబ్బు

అయితే ఇవి సాధ్యమవుతాయి? అసలు మొత్తం రాష్ట్రములో ఓవర్‌లోడ్ సిస్టము, ట్రాన్స్‌మిషన్ లోడ్ అధిగమించడానికి ఎంత డబ్బు అవుతుంది? అది ఏమయినా అంచనా ఉందా? మీరు ఫేజ్డ్ మేనర్‌గా ఏ సంవత్సరం ఎంత పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- హైడల్ జనరేషన్ వరకు వాటర్ లెవెల్ తగ్గడం వల్ల కొంత కష్టం జనరేషన్ కావడం. గౌరవసభ్యులు అడుగుతున్నది ఉన్న డిమాండ్‌కు ఎంత డబ్బు అంచనా అని, డిమాండ్స్ మీద డిటెయిల్డ్ ఫిగర్స్ ఇస్తాను ట్రాన్స్‌మిషన్ ఇంప్రూవ్ చేయడానికి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి పెంచలయ్య (కోడూరు):- ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయిన దాని వల్ల కాలిపోతున్నాయి. మీరు ఫలానా టైము అని పెట్టారు రైతాంగము అదే టైములో అంతా ఆన్ చేసినందువల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దానిని రీప్లేస్ చేయడానికి నెలా, నెలా పదిహేను రోజులు పడుతోంది. నాకు ఎక్స్‌పీరియన్స్ ఉంది. రైతులు పోయి అడిగితే అయ్యా మాకు వచ్చేది 5 శాతం రిజర్వ్ చేసుకొనే దానికి మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్స్ ఉంటాయి, దాని కంటె ఎక్కువ మాకు రావడం లేదు. రొటేషన్‌లో మీకు ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుందురు గాని అని రైతులకు సంబంధిత అధికారులు చెపుతున్నారు. ఆ రిజర్వ్ పెంచుతారా? (2) ఫెయిల్యూర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఎంత టైమ్ లోపల రీప్లేస్ చేసి వేరే ట్రాన్స్‌ఫార్మర్స్‌ను అక్కడ బిగిస్తారు? రైతులు నష్టపోతున్నారు. ఇది రైతుల వల్ల కావచ్చు. మీ పంపిణీ కావచ్చు, సరఫరాలో కావచ్చు, ఇవి పాడయిపోతున్నాయి. ఎంత టైమ్‌లోపల పెడతారు. నా నియోజకవర్గంలో 220 కె.వి. సబ్‌స్టేషన్ పెట్టే దానికి స్థలసేకరణ దాదాపు ఆరు నెలల క్రితమే అయిపోయింది. లాస్టియర్ బడ్జెట్ చేసి 94 సంవత్సరం అంతానికి కంప్లీట్ చేస్తాము అన్నారు. ఇంతవరకు దాని ప్రసక్తి రాలేదు. మెటీరియల్ అంతా వచ్చి కడపలో ఉంది. ఇంతవరకు దానిని స్టార్ట్ చేయలేదు. (3) కోడూరు టెయిల్ ఎండ్ ప్రాంతము. దానికి ఎట్లా అంటే ఇటు తీసుకొని, ఇటు తీసుకొని కడప నుంచి చిత్తూరు, చిత్తూరు నుంచి రేణిగుంట, రేణిగుంట నుంచి మాకు కోడూరుకు రావాలి. అసలు ఏక్చువల్లీ 220 కె వి. లైన్ రాజంపేటలో ఉంది. అక్కడి నుంచి మనము స్టార్ట్ చేస్తే అది 35 సంవత్సరాల క్రితం వేసిన లైన్, ఎక్కడపడితె అక్కడ తెగిపోతూ ఉంది. దాదాపు 5 రోజులు మాకు త్రాగేదానికి మంచినీళ్లు లేవు. ఇది వాస్తవం. కావాలంటే మీ అధికారులను అడగండి. ఎక్కడ పడితే అక్కడ తెగిపోతూ ఉంది. కావాలంటే మీరు అధికారులను కనుక్కోండి. ఎక్కడ పడితే అక్కడ లైన్సు తెగిపోతున్నాయి. కాబట్టి ఆ లైన్స్‌ను రిపేరు చేయడానికి మీరు ఏ చర్యలు తీసుకొంటారు? ఈ మూడు చెప్పండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన విధంగా ఎక్కడ అయితే ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయాయో, ఎక్కడ అయితే ఇంకా అదనంగా ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలో అక్కడి పరిస్థితులను బట్టి మేము అడిషనల్‌గా సప్లయి చేస్తాం.

శ్రీ టి. పెంచలయ్య:– రెండు మూడు రోజుల్లో ఇస్తామని నిర్దిష్టంగా చెప్పాలండి. నెలల తరబడి టైమ్ తీసుకొంటే, వేసిన పంట ఏమి కావాలి? మేము రైతుల కోసం అడుగుతున్నాం. మా కోసం కాదు. ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఎంత లోపల ఇస్తారో చెప్పమనండి. మాకు నిర్దిష్టమైన హామీ ఇవ్వండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ఈ నెలలో 1200 నుండి 1500 వరకు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లయి చేయడం జరుగుతుంది.

Chairman:- The Minister is telling - he will replace within three days. Please take your seat.

శ్రీ టి. పెంచలయ్య:– ఫెయిల్యూర్ ట్రాన్స్‌ఫార్మర్స్ స్థానే ఎప్పుడు లోపల క్రొత్తవి పెడుతారో నిర్దిష్టంగా చెప్పమనండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– రీప్లేస్ చేస్తాం రెండు మూడు రోజుల్లో ఇండివిద్యుయల్‌గా అడిగితే ఎట్లాగా?

ఛైర్మన్:– పెంచలయ్యగారు షార్ట్ పీరియడ్‌లో రీప్లేస్ చేస్తామని మంత్రిగారు చెప్పుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– అదేమిటి అధ్యక్షా, మంత్రిగారి రెండు మూడు రోజుల్లో రీప్లేస్ చేస్తామంటుంటే, మీరు షార్ట్ పీరియడ్ అంటారేమిటి? ఇది న్యాయం కాదు. వారు చెప్పిందే చెప్పండి.

శ్రీ ఎస్ చంద్రశేఖర్:– అధ్యక్షా, గౌరవసభ్యులు ఇండివిద్యుయల్ ప్రాబ్లమ్ అడిగారు. ఆ ట్రాన్స్ ఫార్మర్స్‌ను మూడు రోజుల లోపల చేస్తామండి.

Chairman:- Mr. Penchalaiah, the Minister is telling that he will replace within three days. I told you - Please resume your Seat.

శ్రీ టి. పెంచలయ్య:– 220 కె వి. సబ్–స్టేషన్ గురించి చెప్పండి.

Chairman:- Mr. Penchalaiah you go and ask the Minister about your demands and he will get them done. You please go

to the Minister and pursue the matter, ప్రశ్న వేసినంత మాత్రాన, ప్రాబ్లమ్ సాల్వ్ కాదు కాదా! మీరు వెళ్లి పర్స్యూ చేస్తూ ఉండండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా ఒక సజేషన్ అండి. సబ్-స్టేషన్లు ఉన్నాయి కదా! సబ్-స్టేషన్‌లలో రెండు, మూడు, నాలుగు ఫీడర్లు ఉంటాయి. నా సలహా ఏమిటంటే, .... వాళ్లు ఇప్పుడు ఇచ్చేది ఏ విధంగా ఉందంటే, ఒక ఫీడరును నాలుగు గంటలు ఇచ్చి, అక్కడ ఆపు చేసి ఇంకొక ఫీడరుకు ఇస్తున్నారు. ఇంకొక ఫీడర్‌కు 4 గంటలు ఆపు చేసి మరోక ఫీడర్‌కు యిస్తున్నారు దాని పర్యవసానం ఏమిటంటే, ఈ నాలుగు గంటలు ఇవ్వడంలో నీళ్లు పారిన దగ్గరే పారడం వల్ల కొత్తగా నీరు కావలసిన దగ్గర పారడం లేదు. మళ్లీ నాలుగు గంటలు తరువాత ఇస్తే, మళ్లీ ఇంతకు ముందు పారిన దగ్గరకే నీళ్లు పారుతాయి. కాబట్టి నా సలహా ఏమిటంటే, ఫీడర్లు నాలుగు ఉన్నట్లయితే, రెండు ఫీడర్లకు 13 గంటలు చొప్పున ఇచ్చినట్లయితే కాస్త పారే నీళ్లు అయినా పోలం చివర వరకు వెళ్లే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ విధంగా చేయండి. ఎక్కడ అయితే లోడ్ ఎక్కువగా ఉంటుందో, అక్కడ ఇంకా కొన్ని ట్రాన్స్‌ఫర్మర్స్‌ను సప్లయి చేసేందుకు మీరు ప్రయత్నం చేయండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- గౌరవ సభ్యులు చెప్పినటువంటి సజేషన్ పరిశీలిస్తాం అధ్యక్షా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- కొందరు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతుంటే, రోజుకు ఎన్ని గంటలుంటాయో నాకు అర్థం కావడం లేదు. ఆయన 26 గంటలు ఉంటున్నట్లుగా చెప్పారు. మరి ఆ రెండు గంటలు ఎక్కడి నుండి తేవాలో అర్థం కావడం లేదు.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- రోజుకు ఎన్ని గంటలు ఉంటాయో మాకు తెలుసులేండి. దాని గురించి చర్చ ఎందుకు?

శ్రీ కె. విద్యాధరరావు:-(శ్రీ డి.కె. సమరసింహారెడ్డి నుద్దేశించి) మీకే తెలివి తేటలు ఉన్నాయి అనుకొంటే ఎట్లా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ఈ రోజు వాళ్లు ఏదో పవర్ జనరేషన్ పెంచుతామని, సబ్-స్టేషన్లు పెడతామని అని అంటున్నారు. ఇప్పుడు ఇచ్చేది 13 గంటలు అని వారు చెప్పినా, రైతులు మాకు రెండు గంటలు కూడ కరెంటు ఉండటం లేదని చెప్పినా, రెండూ కూడ వాస్తవమే. సబ్-స్టేషన్ల నుండి నాలుగు ఫీడర్లు ఉంటాయి. ఆ ఫీడర్లలో బ్రేకర్సు ఉండాలి. ఒక్కొక్క బ్రేకరు ఖరీదు 4 లక్షల రూపాయలు. మొత్తం నాలుగు బ్రేకర్స్‌కు 16 లక్షల రూ.లు అవుతుంది. కాబట్టి 16 లక్షల రూ.లు ఖర్చుపెట్టి, బ్రేకర్స్‌ను పెట్టితే,

ఒక ఫీడరులో ట్రబల్ వస్తే, ఇంకొక ఫీడర్‌లోకి పోవడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ఇంప్లిమెంట్స్ పెట్టకపోవడం వల్ల ఫీడర్లు మొత్తం బ్లాక్ అయిపోతున్నావి. ఆ సబ్–స్టేషన్ క్రింద రెండు గంటలు కూడ నీరు రాదు. అటువంటి ఇంప్లిమెంట్స్‌ను డెలిబరేట్‌గా, రైతుల మీద నిర్లక్ష్యంతో ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతుల పైర్లు ఎండిపోతున్నాయి. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గరికి వెళ్లి ఆఫీసర్లు పాల్పర్లు పరిస్థితిని అర్థం చేసుకోవడంలో కూడ లోపం ఉంది. ఒకవేళ బ్రేకేజ్ వస్తే, ఆ రోజులో మిగతా టైమ్‌లో నైనా రైతులకు కనీసం 13 గంటలు నీరు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తారా? లేకపోతే, మేము 13 గంటలు కరెంటు ఇచ్చేసాం, అక్కడి లైన్సు ఫెయిల్యూర్ అయినా, ట్రిప్ అయిన, మరొకటి అయినా మాకు సంబంధం లేదని అనకుండా, మీరు బాధ్యత వహించి, 13 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేసేందుకు, కావలసిన ఇంప్లిమెంట్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాం అన్న మాట వాస్తవం కాదు. టెక్నికల్‌గా మంచి సజేషన్ అయితే తప్పకుండా తీసుకొంటాము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– (చేవెళ్ల) అధ్యక్షా, రాష్ట్రంలో ఏజాన్సీ ప్రాంతాలలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారుచేయడం జరిగింది. దానిని అమలుపరచడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారో మంత్రిగారు చెప్పితే బాగుంటుంది. అదే విధంగా ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులకు ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారు. అట్లా ప్రయివేట్ వ్యక్తులు కాకుండా, విద్యుత్ బోర్డే 24 గంటల లోపల ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేసే కార్యక్రమం చేపట్టుతారా? తరువాత చేవేళ్లలో 132 కె.వి. సబ్–స్టేషన్ పెట్టి నాలుగేళ్లు అయింది. ఎద్దుమైలారంలో దాని ఉప–కేంద్రం ఏర్పాటు చేయాలంటే, 132 కె.వి. సబ్–స్టేషన్ నడవడం లేదు. అధ్యక్షా, ఈ మూడింటికి మంత్రిగారిని జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌సను మూడు, నాలుగు రోజుల్లోనే రిప్లేస్ చేస్తాం.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– యాక్షన్ ప్లాన్ గురించి చెప్పండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– అది 304కు సంబంధించినది కాదు. డిమాండ్ మీద రండి. దాని మీద నేను మాట్లాడుతాను.

శ్రీ కె. విద్యాధరరావు:- పవర్ కట్ ఒక ప్రక్కన ఉంటే, మీరు పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు పవర్ కట్ ఉన్న దాంట్లో అగ్రికల్చరల్ సెక్టార్ చూపలేదు. ముఖ్యమంత్రిగారు 18 గంటలు, మీరు 13 గంటలు అన్నారు. అది మీ ప్రభుత్వానికో వదిలిపెడుతున్నాను. కాని అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం ఉంది. మొన్న పశ్చిమ గోదావరి జిల్లా ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో మంత్రి నర్సింహారెడ్డి ముందు కూడ ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్ లోడ్ గురించి చర్చకు వచ్చింది. 1.5 వరకు డైవర్షన్ ఉండటం మూలంగా, ఓవర్‌లోడ్ కావడం వలన ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. మీరు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ తీసుకొని వచ్చి పెట్టినా, బికాజ్ ఆఫ్ ది పీక్ లోడ్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. మీ బడ్జెట్‌లో ఇంప్రూవ్‌మెంట్ స్కీంలకు ఏమైనా డబ్బు ఆర్.ఇ.సి. సహకారంతో కేటాయించారా? ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో 500 ట్రాన్స్‌ఫార్మర్ల అవసరం ఉంది. వాటి ఇంప్రూవ్‌మెంట్‌కు మీరు ఏ విధంగా ఎన్నెన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ కేటాయిస్తున్నారు? రెండవది ఇప్పుడు ఎ.పి.జి.ఎస్.టి. ప్రాబ్లమ్ సాల్వ్ అయింది కాబట్టి ఒక కంపెనీకే ట్రాన్స్‌ఫార్మర్స్ తయారుచేయడానికి ఇచ్చే, బదులు, అనేక కంపెనీలకు డిమాండ్ మీట్ కావడానికి మీరు ఆర్డర్లు ఇవ్వడానికి ఆదేశాలు ఇస్తారా? నిజామాబాద్‌లో 300 ట్రాన్స్‌ఫార్మర్లను ఇస్తామని 100 మాత్రమే ఇవ్వడానికి కారణం ట్రాన్స్‌ఫార్మర్ల మాన్యుఫ్యాక్చరింగ్ లేకపోవడమే. ఎపి.జి.ఎస్.టి. సాల్వు అయిందా? ఒక 1-30
కంపెనికి కాకుండా నంబర్ ఆఫ్ కంపెనీస్‌కు యివ్వాలి. డిమాండు మీటు అవడానికి అదేశాలు మ
యివ్వాలి కండక్టర్సు విషయంలో సాల్వు కావాలి. ఎపి జి.ఎస్.టి. విత్‌డ్రా చేయాలి. ఇతర రాష్ట్రాలలో కంపీట్ చేయలేక కండక్టర్సు లోపం వచ్చింది. మీరు శాంక్షన్ చేసినా కూడా కొనలేకపోతున్నారు. ఎపి.జి.ఎస్.టి.ని, దాన్ని కూడా మీరు వేరే చేసి అదనంగా K
యిస్తారా? 13 గంటలు షెడ్యూలు యిచ్చి, పవర్ షెడ్ డౌన్ లోడ్ ఎక్కువ అయింది. ట్రిప్ చేయకుండా, షెడ్యూలు యిచ్చి, ఎస్.ఇ. లకు అధికారం యిచ్చి పవర్ షట్‌డౌన్ చేసే విధంగా మీరు ఆదేశాలు యిస్తారా?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- అధ్యక్షా, రాష్ట్రంలో ఓవర్ లోడ్ తగ్గించడానికి దాదాపు 50 వేల డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం వుంటుంది. దానికి 300 కోట్ల రూపాయలు ఖర్చు వుంటుంది. దశల వారీగా దాన్ని నిర్వహించడం జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, వారు అన్నట్లు, 300 కోట్ల రూపాయలు అవసరమే అయితే ఇంప్రూవ్‌మంటు ట్రాన్స్‌ఫార్మర్స్ ఆర్ఇసి ద్వారా చేస్తారా? యీ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టలేదు. అన్ని జిల్లాలకు సంబంధించి యింప్రూవ్‌మెంటు ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ఏమీ శాంక్షన్ లేదని చెప్పుతున్నారు. దశలవారీగా చేస్తారని అన్నారు.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- మార్చిలో 1500 డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్స్ వస్తున్నాయి. ఇంప్రూవ్‌మెంటు ట్రాన్స్‌ఫార్మర్స్ యిస్తున్నాము. టాక్సేషన్ విషయంలో చెప్పారు. అది పెండింగులో వున్నది.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారు దయచేసి వినండి? ఆర్థికశాఖా మాత్యులు వారు ఎపి.జి.ఎస్.టి. ఎగ్జంప్షన్ యిస్తే తప్ప లాభంలేదు. ఎగ్జంప్షన్ యివ్వకపోవడం వల్ల కండక్టర్సు కొరత వుంది. చీఫ్ సెక్రటరితో మీటింగు పెట్టి వాటికి కూడా ఎగ్జంప్షన్స్ యివ్వాలి. కండక్టర్సు లేకపోవడంవల్ల పవర్‌కట్ ఏర్పడుతున్నది. కండక్టర్సులేక యిబ్బంది పడుతున్నారు రైతులు. దయచేసి వెంటనే స్పంధించి ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ఏవిధంగా ఎగ్జంప్షన్ యిచ్చారో, కండక్టర్సుకు కూడా అదే విధంగా ఎగ్జంప్షన్ యిస్తే తప్ప మీకు మాన్యుఫ్యాక్చరర్సు తయారు చేసినా మీకు మెటరియల్ అందించలేరు.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- ఎగ్జంప్షన్ ఇస్తాము ఎపి.జి.ఎస్.టి కి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను సమాధానం చెప్పడానికి కాదు, ఒక ప్రశ్న, మీ ద్వారా తెలుసుకోవాల్సింది ఏమిటంటె, 304 - క్వశ్చన్ అవరా నాకు అర్థం కావడంలేదు. లేక జీరో అవరా? ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- మా పార్టీ స్టాండు - రాష్ట్రంలో వున్న సీరియస్ విషయం మాట్లాడుతుంటె, క్వశ్చన్ అవరా? 304 అని మంత్రిగారు అడుగుతున్నారు. పరస్పర ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు 18 గంటలు అంటె, మంత్రిగారు 13 గంటలు యిస్తామంటున్నారు. చివరకు రైతులకు రెండు గంటలు కూడా యివ్వడంలేదు. యీ ప్రభుత్వం సీరియస్‌గా, పవర్‌కట్ గురించి ఆలోచన చేయకుండా వున్నందుకు నిరసన తెలియచేస్తూ తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగు దేశం పార్టీ గౌ.సభ్యులు వాకౌట్ చేశారు).

శ్రీ కె. రోశయ్య:- వాకౌట్ కోసం యింత సేపు చేసిందని కూడా రైతులకు తెలుసు. రైతు సంక్షేమం కోరాలిగానీ వారిప్పైన శాపనార్థాలు పెట్టవద్దు.

## ప్రకటన

### సభా సంఘం నివేదికాసమర్పణ గురించి.

**Chairman:** The Report of the House Committee is deemed to have been presented.

"The Report of the House Committee on Irregularities in the Execution of Works under Cyclone Reconstruction Programme in East Godavari District."

Now, the House is adjourned to meet again at 4.00 P.M. today.

(The House then adjourned at 1.34 p.m. to meet again at 4.00 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**లఘు చర్చ : రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపైన.**

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాదు):- అధ్యక్షా, మన దక్షిణ భారతదేశంలో ధాన్యాగారంగా ప్రసిద్ధికెక్కిన, అన్నపూర్ణగా ప్రసిద్ధిగాంచిన మన ఆంధ్రరాష్ట్రం గత మూడు సంవత్సరాలుగా భయంకరమైన కరువు కోరల్లో విలవిల్లాడుతున్న సంగతి మనకు తెలియనిది కాదు. గతంలో ఎన్నడూ లేనంతగా, చరిత్రలో ఎన్నడూ లేనంత భయంకరంగా ఈనాడు కరువు విలయతాండవం చేస్తున్న సంగతి, తీవ్రమైన మంచినీటి ఎద్దడి రాష్ట్ర వ్యాప్తంగా చాలా ఆందోళనకరంగా ప్రజలను కలవరపరుస్తున్న సంగతి మనకు తెలియంది కాదు. అనునిత్యం హైదరాబాదు సిటీకి దారితీసే ఏ రోడ్డులో చూసినా, తాలూకా కేంద్రాలకు దారితీసే ఏ రోడ్డు చూసినా వేలాది పశువులు పశుగ్రాసం కొరత వల్ల కబేలాలకు తరలుతున్న వైనం మనం చూస్తూ వున్నాము. పశుగ్రాసం సమకూర్చే స్థితి లేక, కనీసం నీరు పెట్టడానికి కూడా సదుపాయం లేనటువంటి దుర్భర పరిస్థితుల్లో ఈనాడు రైతాంగం అతి తక్కువ ధరలకు లక్షలాది పశుసంపదను కసాయి వారికి అమ్మడం, కబేలాలకు తరలించడం ఈ రాష్ట్రంలో నిత్యకృత్యం అయిన సంగతి ఎవరమూ కాదనలేము. అదే విధంగా ఉదయం మంత్రిగారు యిచ్చిన నోట్‌లో చెప్పారు పంటల విస్తీర్ణం ఏ విధంగా తగ్గిందనేది. వారు యిచ్చిన నివేదికను బట్టి నాకు అర్థం అయినంత మేరకు నూనె గింజల దిగుబడి తప్ప, మిగతా అన్ని రకాల మెట్ట పైర్ల దిగుబడి, ధాన్యం, వరిసాగు విస్తీర్ణం విపరీతంగా తగ్గినట్లు తెలుస్తోంది. పంటల విస్తీర్ణం పడిపోయిన మాట వారిచ్చిన నివేదికలోనే వుంది. ఆ విస్తీర్ణంలో వేసిన పంటల దిగుబడి ఏ విధంగా వుంటుందనేది కూడా నమ్మశక్యంగా లేదు. ప్రభుత్వం ఆశించిన దిగుబడులు ఏ పరిస్థితుల లోనూ రావు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులే అందుకు కారణం అని చెప్పకతప్పదు. ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టం పడిపోవడం, పంట కాలువలలో నీటిమట్టం తగ్గడం, అప్‌ల్యాండ్స్‌లో భూగర్భ జలాలపై ఆధారపడిన పంటల విషయంలో విద్యుచ్ఛక్తి కొరత వల్ల రైతుల పరిస్థితి కడు దీనంగా తయారైన పరిస్థితి కాదనలేము. బడ్జెట్ చర్చ సందర్భంగా అనేక పార్టీల సభ్యులు చాలా స్పష్టంగా చెప్పారు. ప్రకటిత, అప్రకటిత విద్యుత్ కొరత వల్ల, లో వోల్టేజీ వల్ల వేలాది మోటర్లు కాలిపోయిన సంగతి వారందరూ చెప్పారు. అనునిత్యం వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్న విషయం విద్యుత్‌బోర్డు ఉన్నతాధికారులే అంగీకరిస్తున్నారు. ఈ సంవత్సరం వేసిన వారు కొద్దో గొప్పో వేశారు, వేయని వారు

వేయనే లేదు. వేసిన కొద్దిపాటి పంట కూడా చేతికి వస్తుందనే విశ్వాసం లేదు. మాకున్న సమాచారాన్ని బట్టి ప్రత్యేకంగా తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో వేసిన పంటలు కరెంట్ కొరత, కోతల వల్ల లో వోల్టేజ్ వల్ల సగం పైచిలుకు పంటలు ఎండి సర్వనాశనమైన సంగతి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాకపోవడం దురదృష్టకరమని మనవచేస్తున్నాను. అధ్యక్షా, కరువు చాలా దారుణంగా, భయవిహ్వలంగా, రాష్ట్ర ప్రజానీకాన్ని కృంగ దీస్తుంటే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కరువు పట్ల స్పందిస్తున్న తీరు ఆశ్చర్య జనకంగా శోచనీయంగా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఏర్పడిన కరువును పరిష్కరించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందనేది స్పష్టమైన ఆధారాలతో ఆరోపణ చేయదలచుకున్నాను. మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి కేంద్రంలో ప్రధానమంత్రిగా వున్నప్పటికీ, అటు కేంద్రం లోను, యిటు రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు వున్నప్పటికీ, కరువు సహాయ నిధులను కేంద్రం నుండి రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును చూస్తూ వుంటే సమస్య పట్ల నూటికి నూరు శాతం స్పందించలేదనేది సుస్పష్టంగా కనబడుతోందని మనవిచేస్తున్నాను. గత సంవత్సరం రాష్ట్రంలోని 17 జిల్లాలలోని సుమారు 700 పైచిలుకు మండలాలలో కరువు రాకాసి, వేడినోరుందని ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు ఆందోళన ప్రకటించినా, రాష్ట్రంలోని అన్ని పత్రికలు ధారావాహికంగా కరువు కథలను ప్రచురించినా రాష్ట్ర ప్రభుత్వం మేలు కోలేదు ఇంతకుముందు జరిగిన శాసనసభా సమావేశాలలో 5 గంటలపాటు సుదీర్ఘంగా అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీల శాసనసభ్యులు కరువు తీవ్రతను గురించి నొక్కి వక్కాణించిన విషయం తమకు తెలియంది కాదు. అందుక స్పందించిన ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం, అక్కడి నుండి పరిశీలన బృందం రావడం నాలుగు జిల్లాలలో మాత్రమే పర్యటించడం జరిగింది. దాని అంతర్యం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. 17 జిల్లాలలో కరువు వున్నట్లుగా చెబితే, ప్రభుత్వం మాత్రం ఏడు జిల్లాలలో మాత్రమే కరువు వుందని చెప్పడం ఆ 7 జిల్లాలకు గాను స్టైకియా కేంద్ర బృందం వారికి కేవలం-4 జిల్లాలను మాత్రమే చూప పంపడం, ఇది ఈ రాష్ట్రంలో జరిగిన చరిత్ర అదే ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య వైఖరి. క్రొత్త సంవత్సరం నిరాసక్తంగా, అనాసక్తంగా వుందనడంలో ఎటువంటి సందేహం లేదనే ధృవీకరింపబడుతోంది. వారు యిచ్చిన సహాయం కూడా సరిఅయిన విధానంలో అమలు కాలేదు. మా పార్టీ సభ్యులు బడ్జెటుపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ చాల స్పష్టంగా చెప్పారు. రోశయ్యగారు సమాధానం దాటవేశారు. 9వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం, దేశంలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి, నేచరల్ కెలామిటీస్ రిలీఫ్ ఫండ్‌ను క్రియేట్ చేయడం జరిగింది. దానికి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ యిచ్చిన రిపోర్టును చదువుతాను. వారి నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం వారి దుర్వినియోగం, తప్పుడు విధానం ఏ విధంగా వివరించిందీ స ముందు వుంచడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి:- చదివిన దానికి రోశయ్యగారు సమాధనం చెప్పారు.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- అధ్యక్షా, వారు రిప్లయ్ చెప్పలేదు. మంత్రిగారు యిచ్చి నోట్‌లో వివరణ సవివరంగా లేదు. గత సంవత్సర, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ

నుండి రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకున్న నిధుల వివరాలు మంత్రిగారు యిచ్చిన 4-
నివేదికలో పేర్కొనలేదు ప్రభుత్వం ఈ కరువును ఏ విధంగా ఎదుర్కొనబోతోందో వివరణ సా
లేదు జిల్లా కలెక్టర్లకు వివరణాత్మకమైన సూచనలను యిచ్చామని చెప్పారు. కానీ శాసనసభ్యులు ఆ వివరాలను వినడానికి నోచుకోలేదు మంత్రిగారు ఇచ్చిన రిపోర్టు సత్యదూరంగా ఉందన్న మాట వాస్తవంకాదని అనలేరు. పరిస్థితులను ఎదుర్కొంటున్నాము అని చెప్పిన ప్రయత్నంలో ఇచ్చిన నివేదిక తప్ప వాస్తవాన్నికి ఒప్పుకుని ఇచ్చిన నివేదిక కాదు. చదివి వినిపిస్తాను. అనుమానాలను నివృత్తి చేయాలి. A scheme formulated by Government of India for providing natural calamity relief assistance to the State Governments had come into force from the financial year 1990-91 to be operative till the end of financial year 1994-95. According to the scheme, a 'Calamity Relief Fund' was to be constituted by each State for purpose of financing natural calamity relief assistance. Government of India would contribute 75 per cent to the fund as grants-in-aid while 25 per cent should be contributed by the State. The Centre's contribution to the Andhra Pradesh State was fixed as Rs. 64.50 crores per year while the State is required to contribute Rs. 21.50 crores to the fund every year. కేంద్ర ప్రభుత్వం వారు 1990-91 కి రు. 125 65 కోట్లు ఇచ్చింది. 1991-92 కి రు. 49.21 కోట్లు ఇచ్చినట్లు అందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా రు 41.16 కోట్లు ఉండవలసిందిగా నిర్ధారించినట్లు చెప్పారు. కానీ జరిగింది ఏమిటి? The contributions made by the Governmet of India for the purppose upto the financial year 1991-92 to Andhra Pradesh State were as follows: The State Government failed to contribute is share of Rs. 58.29 crores during the above years and, consequently, creation of a Reserve Fund and the investments stipulated in the scheme have not taken place. The contributions received from Government of India upto 1991-92 amounting to Rs. 174.87 crores were mixed up with the general revenues of the State and were appropriated towards regular expenditure of the State. This has deprived the State Government of the benefits accruing from investment which would be essential as the Centre has specified that no further financial assistance would, ordinarily, be available for relief assistance on the occurrence of a natural calamity in the State in future. ఇది చాలా దారుణమైన విషయం. ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ రిప్లయిలో ఆ సమాధానం దాటేశారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వైపరీత్యాలు వస్తే పరిస్థితిలో కూడా కేంద్రం నుంచి సహాయం అందదు.

ఎందుకంటే తప్పుడు విధానాన్ని అవలంభించారు, ఆర్థికపరిస్థితి సరిగ్గా లేదు. క్లిష్టంగా ఉంది. నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు వినియోగించవలసిన సొమ్ముకు రాష్ట్రప్రభుత్వ వాటా జమ చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినది కూడా దుర్వినియోగం చేశారు అని కంపోట్రలర్ అండ్ అడిటర్ జనరల్ చెప్పిన సంగతి. ఈ సంవత్సరం ఏవిధంగా కరువును ఎదుర్కొంటారు? రాబోయే సమ్మర్‌ని తలుచుకుంటే చాలా భయంకరంగా ఉంది. రాష్ట్రంలో 112 మునిసిపాలిటీల నుంచి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కావాలని రిపోర్టుల్లో చెప్పారు. ఏ విధంగా ఎదుర్కొంటారు అనే దానికి సందేహాన్ని నివృత్తి చెయ్యాలి. అర్థిక మంత్రి ఉన్నారు. వారు కలుగచేసుకుని చెప్పాలి. ప్రజలకు కూడా తెలియచెప్పవలసిన అవసరం ఉంది కరువుని, ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సందర్భాలలో వచ్చే సమస్యలను ఎదుర్కోడానికి తగిన నైపుణ్యం లేదు. 1991లో వరదలు వచ్చినప్పుడు గుంటూరు జిల్లాలో కనగానపల్లిలో ఆందోళన చేస్తే పోలీసులు కాల్పులు జరిపారు. అనుమానం ఉంది కనుక నివృత్తి చెయ్యాలి. గత సంవత్సరం కరువును గురించి పత్రికలు, ప్రజాప్రతినిధులు పెద్దయెత్తున గగ్గోలు పెడితే ప్రభుత్వం స్పందించిన తీరు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఉంది. కరువును ఎదుర్కోడానికి ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికను రూపొందించి తగిన వనరులు తీసుకువచ్చి, క్రియాశీల కార్యక్రమాల కోసం కేంద్రప్రభుత్వాన్ని అర్థించి, కార్యక్రమాలు చేపట్టడం కాక, ఎండోమెంట్స్‌ని రంగంలోకి తెచ్చి వరుణ జపాలు చేశారు ఆలయాలలో దేవతామూర్తులకు అష్టోత్తర, శతఘటాభిషేకాలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి వస్తుంది. ఇటువంటి పనులు చేసి ప్రజలలో అపహాస్యం పాలయింది. దాని గురించి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుని ఛీ కొడుతున్న విషయం అందరికీ తెలిసినదే.

శ్రీ కె. రోశయ్య:- చంద్రశేఖర్ గారికి కూడా నాలాగే విశ్వాసాలు ఉన్నాయి. లేకపోతే లేకపోయి ఉండచ్చు. ఏమయినా ఈశ్వరుడికి అభిషేకం చెయ్యడం, శాంతికాముకులైన దేవతలకు పూజలు చేయడం చేస్తే ప్రమాదం లేదు. క్షుద్రదేవతలకు పూజ చెయ్యకుండా ఉంటే అంతకంటే కావలసినదేముంది?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ప్రభుత్వం తాను నిస్సహాయత ప్రకటించినప్పుడు దేవుడిని పూజ చేయమని చెప్పడం తప్ప, ప్రభుత్వం కరువును ఎదుర్కోడానికి తగిన సహాయం చేస్తే, దేవుడికి పూజలు చెయ్యమని చెప్పే పరిస్థితి రాదు. వారు క్షుద్రదేవతలకు పూజ చేశారా, వీరు మంచి దేవతలకు పూజ చేసి ఉండవచ్చు కానీ అసలు సంగతి మరచిపోయి, ప్రభుత్వం ఏమీ చెయ్యకపోతే ఉపయోగం ఉండదు కదా?

శ్రీ కె. రోశయ్య:- ప్రభుత్వం చెయ్యగలిగింది. శక్తి కొద్దీ చేసి ఇంకా ఏదైనా మిగిలితే 'స్వామీ, ఏదయినా చెయ్యి' అనడమే కానీ కంప్లీట్‌గా వదిలి వేసి కాదు. ప్రభుత్వం చెయ్యకుండా దేవతా పూజలు చెయ్యడం కాదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోనే ఖరీఫ్‌లో ఎంత తక్కువ ఉన్నా 12 జిల్లాలలో ప్రకటించలేదని అన్నారు. రబీలో వచ్చిన దానికీ, దీనికీ కంపేర్ చేసి సరిగ్గానే ఉంది, ఖరీఫ్‌లో పడలేదు, సమానంగానే ఉందని స్పష్టంగా నివేదిక చెబుతోంది.

శ్రీ ఎ. చంద్రశేఖర్:– మన పొరుగు రాష్ట్రమైన ఒరిస్సాలో కూడా కరువు పరిస్థితులున్నాయి. అక్కడ జనతాదళ్ ప్రభుత్వముంది. వారు ఉన్న పరిస్థితిని ఉన్నది ఉన్నట్లు చెప్పి, ప్రభావితం చేసి, ప్రధాన మంత్రిగారిని తీసికెళ్లి, పర్యటింపచేసి రు. 300 కోట్లు ఆర్థిక సహాయం పొందారు. కానీ ఈ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి ప్రధాన మంత్రి అయిన పరిస్థితిలో సానుకూలంగా తెలుసుకోకుండా, అక్కడా, ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నా, కేంద్రప్రభుత్వానికి నివేదించి, నిధులు తెచ్చే ప్రయత్నం మానేసి, దేవతా మూర్తులకు పూజలు చేస్తామంటే ఎక్కడికి పోవాలి ప్రజలు? వారు కూడా ఘటాభిషేకాలు చేయాలా? రోశయ్య గారే చెప్పాలి. ప్రభుత్వం యొక్క క్రియా శూన్య విధానాన్ని, కార్యశీల విధానాలను వదలిపెట్టి, క్రియాశూన్య విధానాన్ని అమలు చెయ్యడం అంటే ఇంతకంటే వేరే ఏమీ లేదని చెప్పేందుకే, ఈ విషయం మనవి చేశాను తప్ప మరేం కాదు. రాష్ట్రానికి చెందిన ప్రధాన మంత్రి ఉంటే కేంద్రం నుంచి నిధులు రావాలి. కానీ గుక్కెడు మంచినీరు కోసం ప్రజలు అలమటించే పరిస్థితి ఉందంటే ఎంత శోచనీయం? సిద్ధిపేట నా నియోజక వర్గంలోది. ఈ నాడు క్రొత్తగా రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ఎప్పుడూ లేని విధంగా నూడు పువ్వులు, ఆరు కాయలుగా మంచినీళ్ల వ్యాపారం జరుగుతోంది. రోశయ్యగారు నిధుల కొరత ఉందని, పాపం బిక్కతల అయిపోయిందని అన్నారు. దాని మీద టాక్స్ వేస్తే రాబడి సమకూరే అవకాశం ఉందేమో ఆలోచించు కోవాలని మనవి చేస్తున్నాను. ఒక సంవత్సర కాలం నుంచీ ఆంధ్రప్రదేశ్‌లో అనేక పట్టణాలలో మంచి నీరు ప్రజలు కొనుక్కునే దౌర్భాగ్య పరిస్థితి ఉందంటే ఇంతకంటే ప్రజల నిదర్శనం ఏం కావాలి? ప్రజలను వారి ఖర్మానికి వదిలి, కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యక్రమాల కంటే రాజకీయ కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి, తగాదాలను పరిష్కరించుకోడానికే సమయాన్ని వెచ్చిస్తున్నారు అని తెలుస్తోంది. 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ అంటారు. 100 సంవత్సరాల అపార అనుభవాన్ని రంగరించి వరుణ జపాలు, శతఘటాభిషేకాలు చేశారు. చిన్న నీటి పారుదల శాఖ మంత్రి శంకరరావుగారి అభినివేశం చారిత్రాత్మకమైనది. 'కృత్రిమ వర్షాలు వస్తాయి బ్రహ్మాండంగా, వరదలెట్లా వస్తాయెచూడండి' అన్నారు. వర్షాలు పడడం సరే కానీ వారి మాటలు కృత్రిమంగా ఉన్నాయి. కథలు కథలుగా చెప్పుకున్నారు. గండిపేటలో జరిపిన ఆ ప్రయోగాలు ఎక్కడకు పోయాయో తెలీదు. అటువంటి పరిస్థితిలో మంచినీరు సమస్య ఎంత తీవ్రంగా ఉందో చూడండి. కరువు ఎప్పుడు వచ్చినా, ఏ ప్రభుత్వం వచ్చినా, వచ్చిన మేరకు పూర్తిగా ఎవరూ చెయ్యలేరు. కానీ కొన్ని ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి ముందుకు రావాలి. అందులో ప్రభుత్వం విఫలమయింది. శాసన సభ, లోపలా, బయట పి.ఎం.గారు చెబుతూ వచ్చారు. ఒక సంవత్సర కాలంలో మంచి నీరు కొరత తీర్చడం కోసం పథకం పెడతామని, ఎన్ని కోట్లయినా వెనుకాడకుండా ఖర్చు చేస్తామన్నారు. కానీ వారి మాటల ప్రభావం కనిపించడం లేదు ఎక్కడా కూడా, మేము ఎవరైనా జిల్లా కలెక్టర్ల కానీ, సంబంధిత అధికారుల వద్దకు వెడితే పై నుంచి నిధులు రావాలి, రాలేదు, రాష్ట్రప్రభుత్వం సూచనలు రాలేదు, ఏమీ చెయ్యలేదు అనే మాటలు వింటున్నాము.

ఇది కేవలం ప్రతిపక్ష సభ్యుల సమస్య కాదు. ప్రజల సమస్య. అధికారపార్టీ శాసన 4-20
సభ్యులు కూడా గత శాసనసభ సమావేశాలలో నొక్కి చెప్పిన విషయం ఈ సందర్భంగా మనవి సా

చేస్తున్నాను. మొత్తం సంవత్సరకాలం నుంచీ మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో రు. 35 కోట్లు మంచినీటికోసం అర్బన్, రూరల్‌కు అన్నిటికి కలిపి 1.4.93 నుంచీ 1.3.94 వరకూ ఇచ్చినట్లుగా మంత్రిగారి రిపోర్టులో ఉంది. ఇంత తీవ్రమయిన సమస్యకు కేవలం రు.30 కోట్లతో ఏవిధంగా రిపోర్టులో ఉంది. ఇంత తీవ్రమయిన సమస్యకు కేవలం రు.30 కోట్లతో ఏవిధంగా పరిష్కరించగలుగుతారు? నిన్న సభలో ముఖ్యమంత్రిగారు ఎవరో సభ్యులు మాట్లాడుతుంటే స్పందిస్తూ మేము నిన్ననే రు. 9 కోట్లు డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్‌కు అదే విధంగా రు. 3.85 కోట్లు బోరింగ్ నిర్వహణకు పెట్టామన్నారు.

ఈనాడు రాష్ట్రంలో ఉన్న బోర్స్ రెండు, మూడు రకాలుగా వేయబడ్డాయి. కొన్ని 1979లో కొన్ని 1980లో కొన్ని ఈ మధ్య కాలంలో వేశారు. 1970 ప్రాంతంలో కేవలం 50, 60 ఫీట్ల లోతుకు పోతే మంచినీరు లభ్యం అయ్యేది. డ్రిల్లింగ్ అంతవరకూ స్టాప్ చేసేవారు. అది అఫిషియల్ రికార్డులలో ఉన్న సత్యం. కాని ఆ తరువాత భూగర్భ జాలాలు నీటిమట్టం వర్షాభావ పరిస్థితుల వల్ల అనేక అనేక వాతావరణ పరిస్థితుల వల్ల పర్యావరణ సమతూకం అనేక దెబ్బలు తిన్న కారణాల వల్ల, సర్వైన, వర్షాలు లేకపోవడం వల్ల మనకు వర్షాలు సరిగా రావడం లేదు అది అందరికీ తెలుసు. అయితే ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాల నీటి మట్టం చాలా సత్వరంగా పడిపోతోంది. వాటర్ డెప్త్ చాలా అబ్‌నార్మల్‌గా ఉంది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో 150 అడుగుల దాటి పోతే తప్ప నీళ్ల చుక్కకు దిక్కులేని పరిస్థితి ఈనాడు ఉంది. నీళ్లు రావు. 200 ఫీట్ల పై చిలుకు ప్రైవేటు వాళ్లు వేస్తున్నారు. ఏ గ్రామంలో ఏ టౌనులో చూసినా కూడా ఇదే పరిస్థితి. 200 ఫీట్లు దాటి వేసినా బోర్‌వెల్స్‌లో నీరు రాని పరిస్థితిలో ఉన్నారు. ప్రైవేట వాళ్లు రకరకాలుగా జట్ మోటార్స్ ఫిక్స్ చేసి వేసినా నీరు రాక దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు. ఈనాడు అనేక వేల గ్రామాలల్లో రక్షిత నీటిసరఫరా పధకాల సోర్సెస్‌అదే విధంగా త్రాగు నీటి సోర్సెస్ లక్షపైన ఎండిపోయాయని మాకు సమాచారం ఉంది. ఎండిపోయిన బోర్స్ స్థానంలో ప్రత్యామ్నాయంగా బోర్స్ వేసి నిర్మించవలసిన అవసరం ఉంది. రెండవ విషయం. రు. 3.80 కోట్లు ఇచ్చినా రెండు, మూడు జిల్లాలో ఒక ప్రాంతానికి సరిపోదు. బోర్‌వెల్స్ ఈ సమయంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. విపరీతంగా వాడకం ఉంటుంది. కాబట్టి ఇవి ఎక్కువగా దెబ్బ తింటూ చెడిపోతున్నాయి. లోయర్ లెవల్లో ప్రజా ప్రతినిధులం అడిగినప్పుడు సరయిన సామాగ్రి లేదు. కొనుగోలు చేయడానికి డబ్బు లేదంటున్నారు. రు. 3.80 కోట్లు ఏ మూలకు సరిపోదు. ప్రభుత్వ స్పందన లేదు. అధికారులు తప్పుడు లెక్కలు ఇచ్చారేమో అర్థం కావడం లేదు. కాబట్టి దీని మీద కేటాయింపులు తప్పనిసరిగా పెంచాలి. రు. 9 కోట్లు యాక్షన్ ప్లాన్ కోసం ఇచ్చామన్నారు. అన్ని గ్రామాల్లో పి.డబ్ల్యు స్కీమ్స్ కొరకు ఆల్టర్నేటివ్ సోర్సెస్ ట్రేసవుట్ చేయవలసిన అవసరం ఉంది. ఆల్టర్నేటివ్ సోర్సెస్ డ్రిల్ చేయడానికి అక్కడి నుంచీ పంపింగ్ చేయడానికి, మోటార్స్ పర్చేజ్ చేయడానికి దాదాపు రు. 1.50 లక్షలు ప్రతి గ్రామానికి అవసరం అయ్యే పరిస్థితి నెలకొని ఉంది. దానిని ఎవరూ కాదనలేరు. ఇది వరుసగా మూడవ సంవత్సరం కరువు సంభవించిన పరిస్థితి. భూగర్భ జలాలు అనూహ్యంగా పడిపోయాయి. రు. 9 కోట్లు ఇచ్చి ఒకటి, రెండు జిల్లాలకు సరిపోయే డబ్బును రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేయడం అన్యాయం. కాబట్టి దీనిలో కూడా కేటాయింపులు పెంచాలని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. మాకు అందుతున్న సమాచారం బట్టి అసలు మంచినీటి సదుపాయాలు లేని గ్రామాలు 7600. మరో 11 వేల గ్రామాలలో రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమయిన మంచినీటి

ఎద్దడి ఉందని దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని సరయిన చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను. ఇందులో ఒక భయంకరమయిన పరిస్థితి ఉంది. రెవిన్యూ మంత్రిగారు కన్సిడర్ చేయాలి. అసలు కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరే దానికి ఫెమెయిన్ కోడ్ దానికి సంబంధించిన వర్షపాతం కొలిచే యంత్ర పరికరాలు మండల కేంద్రాలలో ఏవయితే ఏర్పాటు చేశారో అవి బ్రిటిష్ కాలం నాటివని చెబుతున్నారు కాని ఎప్పుడో ఇక్ష్వాకుల కాలం నాటివని అనుకుంటున్నారు. పర్యావరణ సమతూకం ఎకిలాజికల్ ఇంబ్యాలెన్సెస్ వల్ల వర్షం కురిసినప్పుడు కూడా వర్షం పూర్ణవృష్టి ఏంతో అందరికీ తెలిసిన విషయమే. స్కాటర్ రెయిన్‌ఫాల్ ఉంటుంది. కండవృష్టి మాత్రం ఉంటుంది కాబట్టి ఎక్కడో మండలాల్లో ఒక ప్రక్క నాలుగు గ్రామాల్లో కురిసినా ఇంకో ప్రక్క వర్షం కురిసే పరిస్థితి లేదు. కేవలం వర్షపాతం కాలమానం మీద ఆధారపడకుండా అది ఎప్పుడో పాత పద్ధతి కాబట్టి ఫెమన్ కోడ్ ఛేంజ్ చేయవలసిన అవసరం ఉంది. ఇక్కడ మాట్లాడినప్పుడు అధికార అనధికార శాసన సభ్యులంతా కూడా ముక్త కంఠంతో గత శాసన సభ సమావేశాలలో చెప్పడం జరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మేము ఎందుకు ఆరోపిస్తున్నామంటే ఇక్కడ మంత్రిగారు ఇచ్చిన సమాధనంలో ఏమి చెప్పారంటే అనావృష్టి పరిస్థితులను ప్రకటించడానికి ప్రస్తుతం ఉన్న మార్గదర్శక సూత్రాలను అవసరమైన చోట సవరణలు/మార్పులను సూచించటానికి సీనియరు అధికార్లతో సంఘాన్ని ఏర్పాటు చేస్తూ 14.12.93 తేదీ జీ.ఓ.ఎం.ఎస్.నెం. 646 లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. అక్కడికి చేతులు దులుపుకుంది. ఎంత దురదృష్టం అంటే ఇంత తీవ్రమయిన కరువు నెలకొంటే ప్రజలంతా గగ్గోలు పెడుతుంటే కమిటీ నియమించారు మా పని అయిపోయింది అంటే ఎట్లా? ఎప్పుడో డిసెంబరులో నియమించిన కమిటీ. కమిటీనిర్ణయం తీసుకోవడానికి ఎన్ని రోజులు కావాలి, చర్చించడానికి? గంటసేపు కూర్చుని ఫెమైన్ కోడ్ వల్ల వున్న అవరోధాలు ఏమిటో దానిని అధిగమించడానికి సవరణలు ఏమి కావాలన్నా వేసుకునే దానికి మేధావులు కావలసివచ్చినట్లు దానిని కూడా ఏదో చేస్తామన్నట్లు ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రబల నిదర్శనం కాదా?

మిస్టర్ స్పీకర్:- అందరూ మాట్లాడాలి కదా, త్వరగా ముగించండి.

శ్రీ ఏ. చంద్రశేఖర్:- కమిటీ వేశామని చెప్పడం కాదు. ఫెమైన్ కోడ్ మార్చడానికి గతంలో చూశాము. 17 జిల్లాలో 700 పైచిలుక మండలాల్లో కరువు ఉందని చెబితే కేవలం మీరు ప్రకటించింది 170 మండలాలు. మిగతా రైతులంతా ప్రభుత్వం తీవ్రమయిన అన్యాయం చేసిందనే ఆరోపణలున్నాయి. ఎక్కువ మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించడం లో ఉన్నటువంటి ఇబ్బంది ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. ఎక్కువ మండలాలను ప్రకటించడం ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రాబట్టడానికి ప్రయత్నం చేయవచ్చు. సమస్యనంతటినీ కేంద్రానికి నొక్కిచెప్పడానికి ఆధారం ఏర్పడుతుంది. ఎక్కువ మండలాలు ఉన్నట్లుగా అధికారులు కూడా అనధికారికంగా చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- చంద్రశేఖర్ అర్థం చేసుకుంటారనుకున్నాను. ఇప్పటికే చాలా టైం ఇచ్చాను. ముగించండి.

శ్రీ ఏ. చంద్రశేఖర్:- ఇంకో 5, 6 నిముషాలు కావాలిసర్. నేను సమయం వృథా చేయడం లేదు. దుర్వినియోగం చేయడం లేదు. మీరు నేను మాట్లాడే టప్పుడు బెల్ కొడితే నా దృష్టి అటే పోతుంది. దయచేసి బెల్ కొట్టకండి.

ఫెమైన్ కోడ్‌ను ఎప్పటిలోగా సవరిస్తారు? రెవిన్యూ మంత్రిగారి సబ్జెక్టు. స్పష్టమయిన హామీ ఇవ్వాలి. వీలయినంత సత్వరమే చేయాలని కోరుతున్నాను. తద్వారా ఇప్పుడు ప్రకటించకుండా ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పోతే ఇంకో విషయం. ఈ కరువుకు సంబంధించి పర్యావరణ వాతావరణం శాస్త్రవేత్తలందరూ కూడా చెబుతున్నారు. వాళ్ళు ఎన్నో సంవత్సరాల నుంచి అనేక విషయాలు తేల్చి చెప్పారు. దాహం వేసినప్పుడు బావి తవ్వడం సరయిన పద్ధతి కాదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాలిక శాశ్వత ప్రాతిపదికను కరువు రక్కసిని మన రాష్ట్రం నుంచి పారదోలడానికి ఏమయినా చర్యలు చేపట్టాలని అనేక సూచనలు ఇచ్చారు. అటువంటి ఆలోచనలు ప్రభుత్వంలో జరగడం లేదు. కొన్ని జిల్లాలు కూడా స్పెసిఫిక్‌గా చెప్పారు. ముఖ్యమయిన విషయం ఒకటి చెబుతాను. తెలంగాణా జిల్లాల్లో మెదక్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో వరంగల్ జిల్లాలో దక్షణప్రాంతం, రాయలసిమ, కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాలో ఉత్తర ప్రాంతం ప్రతి మూడు సంవత్సరాలలో రెండు సంవత్సరాలలో కరువు ఉంటున్నది. దీనికి ప్రధానమైన కారణం నైరుతీ రుతుపవనాలు రానివ్వకుండా సహ్యాది పర్వత శ్రేణులు రెండున్నర కిలోమీటర్ల ఎత్తులో ఉండి బలమైన రుతు పవనాలు వచ్చే సందర్భంలో రుతుపవనాలకు అడ్డుగా ఉంటున్నాయి కాబట్టి ఇక్కడ సరయిన వర్షపాతం రాదు. భవిష్యత్తులో ఇవే పరిస్థితులుంటాయి. ఈ జిల్లాలో దానిని పరిష్కరించాలంటే ముమ్మరంగా వాటర్ బెడ్ పథకాలు విస్తరించి చిన్న నీటివనరులు పెంపొందింపచేసే ఆ ప్రాంతంలో కురుస్తున్న కొద్దిపాటి వర్షాన్ని అక్కడే నిలవబెట్టడానికి లూప్‌హోల్స్ చేయడానికి చెక్‌డామ్స్ కట్టాలని, ఊట చెరువులు నిర్మించాలని చెబుతున్నారు. కాని ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్య నామ మాత్రంగా కూడా ప్రభుత్వం ఆలోచించడం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంకో విషయం. నదుల అనుసంధానం కూడా తప్పకుండా చేయాలని ఈ రాష్ట్రంలో కృష్ణా జలాలకు సంబంధించి వాటర్ ఇంచుమించుగా వాడుకుంటున్నాము. కానీ గోదావరి జలాలు మన రాష్ట్రానికి కేటాయించిన వాటా 40 శాతం మాత్రం వాడుకుంటున్నాము. మిగిలిన నీరంతా బంగళాఖతంలోకి వృథాగా పోతోంది. నదులను అనుసంధానం చేయడానికి గోదావరి, కృష్ణా, తుంగభద్రా నదులు కలపడం ద్వారా చాలా పెద్ద ఎత్తున దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూరే విధంగా శాశ్వతంగా కరువును ఎదుర్కోబోతున్నారు. అటువైపు కూడా ప్రభుత్వం ఆలోచించి మన బడ్జెటులో ప్రపంచ బ్యాంకు ఆసియా బ్యాంకు అంటున్నారు ఇటువంటి పథకానికి ప్రపంచ బ్యాంకు నుంచి తేసుకురావడానికి తగిన పథకాలు రూపకల్పన చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- టి. వెంకటేశ్వర రావు గారు మాట్లాడండి.

శ్రీ ఏ. చంద్రశేఖర్:- డిమాండ్స్ చెప్పి ముగిస్తాను. చాలా దారుణమయిన విషయం 4-30 బాధాకరమయిన విషయం ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. ఒకవైపు ప్రజలు సా కరువుతో అల్లాడిపోతుంటే మూలిగే నక్కమీద తాటికాయ పడట్లు రెవిన్యూ వసూళ్లు 10 సంవత్సరాల నేటి తారువాత బకాయిలు సహకార ఋణాలవసూళ్లు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఇది చాలా దారుణమయిన విషయం. కరెంటు బిల్లుల వసూలు విషయంలో కూడా ఒక ఊరిలో 10 మంది బిల్లును చెల్లించలేకపోయినట్లయితే ఊరి మొత్తానికి పవర్ సప్లయ్ కట్‌చేసి రైతాంగాన్ని యిబ్బంది పెడుతున్నారు. ఇది వాస్తవంగా జరుగుతున్న విషయం. ఇటువంటి నిర్బంధ విధానాన్ని నలుపువేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా పార్టీపరంగా వున్న డిమాండ్స్‌ను చెప్పి ముగిస్తాను. 1. ఋణాల వసూలును నిలిపి వేయాలి. 2. అన్ని జిల్లాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు వున్నందున, మంచినీటి సమస్య పరిష్కారం కోసం జిల్లాకు రూ.5 కోట్లు చొప్పు నిధులను మంజూరు చేయాలి. ఋణాల బకాయిల వసూలు నిలుపుదల చేయాలి. 3. పవర్‌కట్ మూలంగా, లో ఓల్టేజ్ మూలంగా వేలాది మోటార్లు కాలిపోయి రైతాంగం పంట దెబ్బతింటోంది. రైతాంగం పట్ల రాష్ట్రప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ ఉన్నా పవర్ కంపెనీలను ఒప్పించి, కేంద్రప్రభుత్వం నుండి నష్టపరిహారం యిప్పించాలని డిమాండ్ చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని కనగాపల్లిలో కరువు నివారణ పనుల విషయంలో కాల్పులు జరిగి ఒక వ్యక్తి చనిపోయినట్లుగా చెప్పారు. అప్పుడు కేవలం గాలిలో కాల్పులు జరిపారు. తరువాత కొన్ని రోజులకు ఆ వ్యక్తి నేచురల్‌గా చనిపోయారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశాము. sir, the death has nothing to with firing. It is a natural death. The enquiry report came. అని కేటగారికల్ రిప్లయ్‌వచ్చింది.

శ్రీ ఏ. చంద్రశేఖర్:- అధ్యక్షా, వారు నాపేరు ఎత్తారు, నాకు అవకాశం కావాలి, అధ్యక్షా, గుంటూరు జిల్లాలో తుఫాను సహాయక చర్యలు చేపడుతున్న సందర్భంలో చెలరేగిన అలజడి, ఆందోళన, ప్రజలు నిరసన తెలిపిన తీరు, మంత్రుల కార్లపైన రాళ్లు రువ్విన సంఘటనలు రికార్డులో వున్నాయి. ఈ విషయాలు రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ తెలుసు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, రికార్డులో వున్నాయి, జ్యుడిషియల్ ఎంక్వయిరి వేశాము. కేటగారికల్‌గా దానికి వ్యతిరేకంగా వచ్చింది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, శాసనసభలోని అందరు సభ్యులకు ఈ యిష్యూలో మాట్లాడాలనే అభిప్రాయం వుంటుంది కనుక, తమ సూచనలను దృష్టిలో వుంచుకొని క్లుప్తంగా మాట్లాడతాను.

దురదృష్టం ఏమిటోగాని 1991-92, 1992-93, 1993-94, ఈ మూడు సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రం వరుసగా కరువుకు గురి అవుతూ వుంది. 1993 వ సంవత్సరంలో ఆరు జిల్లాలు పూర్తిగాను 8 జిల్లాలు పాక్షికంగాను దెబ్బతిన్నట్లుగా ప్రభుత్వం తనకు తానుగా అంగీకరించిన విషయం అందరికీ తెలుసు రూ. 500 కోట్లకు పైగా పంటలు నష్టపోయాయని ముఖ్యమంత్రి ఆ సందర్భంగా ప్రకటించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం వారు, కలెక్టర్ల రిపోర్ట్సు పంపించారనే పేరుతో 12 జిల్లాలను కరువు జిల్లాలుగా పేర్కొన్నారు. కానీ అవి ఏ మేరకు నష్టపోయాయో అనేది యాక్టివ్ కన్సిడరేషన్‌లో వుందని అన్నారు. ఇది ఏలా వుందంటే, రోము నగరం తగలబడుతూ వుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయంలో చీమ కుట్టినట్లుగా కూడా లేదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంతకంటే కఠినమైన పదజాలం ఏది వాడాలో నాకు అర్థం కావడంలేదు. అధ్యక్షా, ఇది యదార్థ విషయం. గత శాసనసభ శీతాకాలం సమావేశాల్లో ఇక్కడ చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంగా చాలా కేటగారికల్‌గా చెప్పము. అయ్యా, లక్షలాది మంది వలస పోతున్నారు. గ్రామ సిమలలోని పశువులు కబేలాలకు అమ్మబడుతున్నాయి. చాలా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు వున్నాయి. చర్యలు తీసుకోండి అని చెప్పడం జరిగింది. ఆ విషయంలోనికి నేను యిప్పుడు పో దలచుకోలేదు. ఈ 12 జిల్లాలలోనే దాదాపు 600 మండలాల దాకా కరువుకు గురి అయ్యాయని వార్తలు వస్తున్నాయి. ఇతర సభ్యులు తమ దృష్టికి తీసుకురాని ఒకటి, రెండు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తాను. నల్గొండ జిల్లా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మూడు సంవత్సరాలు పాటు కరువుకు గురి అవుతూ వుంటుంది. ఈ సంవత్సరం నల్గొండ జిల్లా పరిస్థితిని గమనించినట్లయితే, సాగర్ ఏరియాను మినహాయించి జిల్లా మొత్తం పూర్తిగా దెబ్బతిన్నది. మహాబూబ్‌నగర్ జిల్లా పరిస్థితి చెప్పనవసరం లేదు. లక్షలాది మంది వలసపోయారు. మిగతా అన్ని జిల్లాల పరిస్థితి దాదాపు అదే మాదిరిగా వుంది. ధాన్యాగారంగా పేరుగాంచిన కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. కృష్ణా జిల్లాలోని మోట ప్రాంతాలలో త్రాగునీరు కూడా లేకుండా కొరత ఎక్కువగా ఉంది. గ్రామాలకు మంచినీరు లేదు. చెరువులలో నీరు లేక చెరువుల క్రింది భూముల్లో నాట్లు పడలేదు. మైలవరం డివిజన్ పరిస్థితి మరి అధ్వాన్నంగా వుంది. నాగార్జునసాగర్ కాలువలోని మూడవ జోన్స్‌లో నీరు పోలేదు, మూడు సార్లు కట్ట తెగింది. 44 వ కిలోమీటర్ దగ్గర నాగార్జున సగర్ కాలువ తెగినట్లుగా నిన్న వర్తమానం అందింది. అక్కడ త్రాగడానికి చుక్క నీరు లేని పరిస్థితి వుంది. నిజామాబాదు జిల్లా మొత్తం పరిస్థితి శోచనీయంగా వుంది. మీరు చెప్పిన లెక్కల ప్రకారమే 12 జిల్లాలలో కరువు ఏర్పడినట్లుగా కలెక్టర్లు చెప్పినట్లుగా వుంది. ప్రభుత్వం వారు పరిశీలించి ఆలోచిస్తామని అన్నారు, వారు తీసుకున్న నివారణ చర్యలు ఏమిటి? ఆహారధాన్యాలు మీరిచ్చిన లెక్కల ప్రకారమే 1991 కి ముందు 127 లక్షల టన్నే కాగా, ప్రస్తుతం 80 లక్షల టన్నుకు తగ్గిపోయినట్లు చాలా స్పష్టంగా నగ్నంగా కనబడుతోంది. ఆహారధాన్యాల పరిస్థితి ఎంత ఆందోళనకరంగా వుందో చెప్పవలసిన అవసరం వుంది. సాధారణంగా మా జిల్లాలో కొంచెం మామూలు పరిస్థితులు వుంటాయి. ఈ సంవత్సరం మా జిల్లా పరిస్థితి ఏమంత బాగా లేదు. ఖమ్మంలో పాలేరు. కోసుమంచి, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, నా నియోజకవర్గం లోని వేమసూరు పూర్తిగా నేటిమీద

ఆధారపడ్డాయి. అటువంటి ప్రాంతాల ప్రజలు వలసపోయారు. పెనుపల్లి, సత్తుపల్లి, వేమసూరు మొదలైన పది మండలాలలో తీవ్ర కరువు పరిస్థితి ఏర్పడింది. మంచి నీటి సమస్య విషయంలో చిన్న ఉదాహరణ చెబుతాను. రోశయ్యగారు, పంచాయతీరాజ్ మంత్రిగారు వినవలసిందిగా కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలో 1992 వ సంవత్సరంలో కనీసం ఒక్కొక్క శాసన సభ్యునికి రెండేసి బోర్‌వెల్స్ యివ్వవలసిందిగా కోరుతే, యిచ్చామన్నారు కాని వేయలేదు. పోయిన సంవత్సరం జూన్ నెలలో మండలానికి మూడు బోర్‌వెల్స్ చొప్పున యివ్వవలసిందిగా ఎం.ఎల్.ఏలు కోరడం జరిగింది. 1994 కు వచ్చాము. ఇంతవరకు మా జిల్లా మంత్రిగారు ఒక్క బోర్ వెల్ కూడా వేయించలేదు. ఈ విషయంలో తీవ్ర చర్చ జరిగింది. కానీ యింతవరకు ఒకటంటే ఒక బోర్‌వెల్ అయినా వేశారా అని అడుగుతున్నాను.

విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు అక్కడే వున్నారు. మేము ఏది చెప్పినా ఏకీభవిస్తున్నామనే అంటారు. ఏకీభవిస్తున్నామనే పేరుతో ఏమి కేటాయించారు? చెడిపోయిన మంచినీటి బోర్‌వెల్స్‌కు బాగుచేసే దిక్కు లేదు. మామూలుగా 80 బోర్ వెల్స్‌కు ఒక మెకానిక్ చూసుకోవాలి. కానీ 272 బోర్ వెల్స్‌కు ఒక్క మెకానిక్ సగటున వున్నారు. తాత్కాలిక పునాది మీద పెడుతున్నామని అంటున్నారు. చేయలేకపోతే చేయలేమని చెప్పమనండి. ఔనా, కాదా? 272 బోర్‌వెల్స్‌కు ఒక మెకానిక్ వుండే ఏదీ బాగు చేసే పరిస్థితి వుండదు. ఇంత అధ్వాన్న పరిస్థితులు వుంటే, ఈ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు అయినా వుందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఒక విషయం సూటిగా అడుగుతున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత కేటాయించాయనేది నోట్ లో కూడా యివ్వలేదు. రూ. 83 కోట్లు కేంద్రం కేటాయించింది, రూ 48 కోట్లు మాత్రమే యాడ్ చేసి ఈ మూడు సంవత్సరాల్లో ఖర్చు చేశారు. ఇదేనా కరువు సమస్యను పరిష్కారం చేయడం అంటే? ఈ సంవత్సరం రూ. 134 లక్షల పశువుల మేత కొరకు యిచ్చినట్లుగా నోట్‌లో చెప్పారు. ఈ ప్రభుత్వానికి కరువు సమస్య విషయంలో చీమకుట్టినట్లు కూడా లేదని చెప్పడానికి యింతకంటే ప్రత్యేకమైన తార్కాణం అవసరం లేదు.

(డా॥ టి. వెంకయ్య అధ్యక్షస్థానములో వున్నారు)

ఆఖరికి మొన్న చివర్లో ఎక్కడో వర్షం పడితే, ఆ వార్షన్ని కూడ లెక్క కట్టి మొత్తం 4-40
రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షపాతమని మీ లెక్కల్లో చూపించారు. ఇది ఎక్కడ సా
అన్యాయమండీ? ఎప్పుడూ కరవుకు గురయ్యే కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొన్నటి వరదల వల్ల ఉన్నది కూడ ఉడ్చుకొనిపోయింది. కొన్ని చోట్ల ఒక చుక్క నీరు లేదు. ఉన్న చోట కురిస్తే, దాన్ని గురించి వినే పరిస్థితి లేదు. రాష్ట్రంలో తీవ్ర క్షామ పరిస్థితులున్నాయి. లక్షలాది మంది ప్రజలు వలస వెళ్లి ఉన్నారు. పనిపాటలు లేక తిండికి కటకటలాడుతున్నారు. మీరు ఇచ్చిన లెక్కల ప్రకారం 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఇంకా తగ్గుతుందో పెరుగుతుందో నాకు తెలియదు. అందుకని నేను కొన్ని సూచనలు చేస్తాను. ఈ ప్రభుత్వానికి ఏమైనా ఉంటే కనీసం చీమ కుట్టినట్లు ఉంటే స్పందిస్తుంది. ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం,

విశాఖపట్నం జిల్లాలను చివర్లో చేర్చారు. చివర్లో వర్షం తక్కువ నమోదయిందని చెప్పారు. నేను గత సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లో చెప్పాను అయ్యా 5 మాసాల గ్యారంటీ లేని నీటి వనరులు ఉన్న చోట వాటర్ సెస్‌ను నిర్బంధంగా వసూలు చేస్తున్నారని చెప్పితే, స్టే ఇచ్చారు. ఈ సంవత్సరం మళ్ళీ వసూలు చేస్తున్నారు. అనేక చోట్ల మూడు, నాలుగు సంవత్సరాల బాకీలున్నాయి. రెవెన్యూ మంత్రిగారు గొప్పగా చెప్పుకొంటున్నారు 100 కోట్ల రూపాయలు వసూల్లు చేశామని. మరి ఈ సంవత్సరం ఎంత వసూలు చేస్తారో నాకు తెలియదు. పంటలు పోయినచోట్ల గొడ్లను, ఎడ్లను, బండ్లను దౌర్జన్యంగా జప్తు చేసి, వసూలు చేస్తున్నారు ఇటువంటి విషయాలను మొన్న నేను రెవెన్యూ మంత్రిగారి దృష్టికి కూడ తీసుకొని వచ్చాను. మీరు ఏ మాత్రం బాధ్యత ఫీల్ కావడం లేదు. బాధ్యతను గమనించడం లేదు. మొసలి కన్నీరు కారుస్తూ, పత్రికా ప్రకటనలు, మీరు ఇచ్చే నోట్‌లు తప్ప, ఆ రకమైన పరిస్థితి తప్ప, వేరే పరిస్థితి లేదు నేను అనేకసార్లు చెప్పాను— పిల్లి పోయినా పురిటి వాసన పోనట్లుగా మన ప్రభుత్వం కొన్ని వారసత్వాలను పుణికిపుచ్చుకొన్న దండి. దానిని వదిలిపెట్టాలి. కరవు నిబంధనలు ఏనాటివి అండి? ఏనాడో బ్రిటిష్ రూపొందించిన నిబంధనలు తప్ప, వాటిని మనం గబ్బిలాలు పట్టుకొని పాకుతున్నట్లుగా ఉంది తప్ప, క్రొత్త నిబంధనలు రూపొందించలేదు. దానిని సవరించుకొంటామని మీరు ఇప్పుడు చెప్పుతున్నారు. మంచి నీళ్ళకు సంబంధించినంతవరకు మూడు సంవత్సరాల క్రితం శ్రీనివాస్‌గారు మంత్రిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక మీటింగ్ పెట్టారండి. ఆ తరువాత మరొక మంత్రిగారు కూడ పెట్టారండి. ఇప్పుడు సమరసింహా రెడ్డిగారు ఇంతవరకు అలాంటి మీటింగ్ ఏమి పెట్టలేదు. పెడతామంటున్నారు. ఈయన మంచి నీళ్ళ వ్యవహారం కూడ చూస్తున్నారు కాబట్టి. అయ్యా ఇప్పుడు వరల్డ్ బ్యాంక్ ఇస్తున్న ఆర్థిక సహాయంతో ప్రాబ్లమ్ ఉన్న గ్రామాలను గుర్తించి, చాల చోట్ల పి. డబ్ల్యు.ఎస్. పెట్టారండి వరుస క్రమంలో దానిని ప్రారంభం చేశారు.... అయ్యా హౌజ్ ఆర్డరులో లేదండి. మంత్రులందరూ సమావేశాలు జరుపుకొంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:— రామిరెడ్డిగారు తమ అటెన్షన్ డైవర్ట్ చేయలేదు. విద్యాధరరావు డైవర్టు చేస్తున్నారండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— అందుకని, ఈ ప్రాబ్లమేటిక్ విలేజీలలో మూడు వంతుల పని పూర్తి అయి, ఇక ఒక వంతు పని మాత్రమే కావలసి ఉండగా, మంచి నీళ్ళ పనులన్నీ అలాగే మిగిలి ఉన్నాయి. మూడు సంవత్సరాలనాడు రాష్ట్ర స్థాయిలో ఇ—ఎన్—సి సమక్షంలోనే మంత్రిగారు కూడ ఉండి, మూడు వంతుల పూర్తి అయిన పనులను వెంటనే పూర్తి చేస్తామని చెప్పారు. కాని ఇప్పటి వరకు పూర్తి కాలేదు. మూడేళ్ళు అయింది. ఏదో ఒక పది వేలు, ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టి, కొద్దిగా పూర్తి చేయడం, మిగతాది పూర్తి చేయకపోవడం, మళ్ళీ యథాతథంగా ఉండిపోవడం జరుగుతున్నది. అందుకని ఇప్పటికైనా మీరు చెప్పిన మాట ప్రకారమే ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి చేపట్టిన కార్యక్రమాలను, మూడు వంతులు పని పూర్తి అయిన పి.డబ్ల్యు.ఎస్.స్కీంలను ముందు పూర్తి చేయండి మంచి నీళ్ళ సమస్యను పరిష్కారం చేయాలంటే, అదే విధంగా చెడిపోయిన బోర్‌లను బాగు చేయడానికి అవసరమైన మెకానిక్‌లను నియమించండి. మంచి నీళ్ళ కొరకు అనేక చోట్ల చాల మంది తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ కరవు సమస్య పరిష్కారం కోసం జనరల్‌గా కొన్ని కీలకమైన ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రాజెక్టులను

పూర్తి చేయండి. తక్షణమే ప్రజల్ని ఆదుకొనేందుకు నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తాను. మీరు ఎప్పుడు ప్రకృతి మీద ఆధరపడుతున్నారు. ప్రకృతి మీద ఆధారపడాలి కాని ప్రకృతితోబాటు, మన వంతు పాత్ర కూడ ఉండాలి. మనం చేయవలసిన పని మనం చేస్తే, ప్రకృతి వక్రీకరించినపుడు, ఆ పని ఉపయోగ పడుతుంది. ప్రకృతి వక్రీకరించిందన్న పేరుతో మీరు బాధ్యతనుండి తప్పుకోజూడటం తప్పు, ప్రభుత్వం తక్షణమే సరైన నిధులు కేటాయించి, వలస వెళ్లిన రైతులకు కరవు పనులు కల్పించండి. అనేక చోట్ల పని దినాలు కోల్పోయి ఎక్కడికో వెళ్లిపోయారు. రానున్న కాలంలో వ్యవసాయం చేసుకొనే పరిస్థితి లేదు. మీరు గత సంవత్సరం సహకార రుణాలను ఇస్తామని చెప్పి, ఈనాటికి కూడ ఇవ్వలేదు. ఈ మార్చి నెలాఖరుకు ఇస్తామంటున్నారు. కాబట్టి మళ్లీ ఎక్కడయితే తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయో, వాటిని వెంటనే ప్రకటించి, అక్కడ మీరు అప్పు వసూళ్లను ఆపు చేయించి, బ్యాంక్ అప్పులను రీ–షెడ్యూల్ చేయించి, తిరిగి వారికి అప్పులు కల్పించేందుకు చర్యలు తీసుకోండి. అది మీరు చేయవలసిన కనీస చర్య అని చెప్పి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, తెలంగాణా ప్రాంతంలో నిజామాబాద్ జిల్లాలో 3 లక్షల ఎకరాలు సేద్యం కావలసి ఉంది. నిజాంసాగర్‌లో మెట్ట వేసి పోతే, నీళ్లు ఇచ్చే దిక్కులేదు. దీనికి ఫీడింగ్ ప్రాజెక్టు అయిన సింగూరు కట్టారు. దాని నుండి నీళ్లు ఇవ్వడానికి సత్యాగ్రహం చేస్తే గాని నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. కాబట్టి ఇలాంటి కీలక సమస్యలున్న చోట కొన్ని పనులు చేపట్టండి. ఉదాహరణకు తరుచు కరవుకు గురయ్యే నల్గొండ, వరంగల్ జిల్లాల కొరకు ఉద్దేశించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. వర్ధన్నపేట దాకా కాలువ పూర్తి చేశారు. నిన్న కూడ నేను చెప్పాను– ఆ కాలువను మరో 60 కిలో మీటర్ల దాకా పొడిగిస్తే, 5 లక్షల ఎకరాలు సేద్యం క్రిందకు వస్తుందని, ఇలాంటి వాటిని వెంటనే చేపట్టండి.

మహబూబ్‌నగర్ జిల్లా తరుచు కరవుకు గురి అయ్యే జిల్లా. జూరాల ప్రాజెక్టు ద్వారా 85 వేల ఎకరాల పై చిలుకు నీరు ఇస్తామన్నారు. 93 వ సంవత్సరం నాటికే నీళ్లు ఇస్తామని చెప్పారు. కనీసం 1995 వ సరవత్సరానికైనా ఇచ్చే పరిస్థితి లేదు. ఈ విధంగా కోట్ల రూపాయల ఖర్చు పెట్టి ప్రారంభించిన ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకొనదని నేను అడుగుతున్నాను. ఇక తుంగభద్ర ఎగువ కాలవ. అనంతపురం జిల్లాకు ఉపయోగపడేది. దానిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియడం లేదు. అదే విధంగా విజయనగరం జిల్లాలో వెంగళరాయసాగర్ ప్రాజెక్టు, ఆంధ్ర, ఝుంజావతి ప్రాజెక్టులకు ఏనాడో పునాది రాళ్లు వేశారు. కాబట్టి ఈ విధంగా కోట్ల రూపాయల ఖర్చు పెట్టి నిరుపయోగంగా పడి ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయండి. ప్రకృతి వికటించినపుడు అవి ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, కేంద్రప్రభుత్వం మీద ఆధారపడకుండా చర్యలు తీసుకోండి ఎటు తిరిగి అప్పులు తెస్తామంటున్నారు. అప్పులు లేకుండా దేశం ఎట్లా బాగుపడుతుందని నిన్న ఆర్థిక మంత్రిగారు చెప్పారు. అయ్యా తెచ్చే అప్పులు తీసుకొనరండి. వారి సమాధులు నిర్మించడానికి కాదు బ్రతికించడం కోసం. అందుకని వలస వెళ్లిపోయిన కార్మికులను బ్రతికించడానికి, తీవ్రమైన కరవు వాత నుండి ప్రజల్ని రక్షించడానికి, మంచి నీళ్ల కొరత తీర్చడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ, తమరు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

4-50 సా శ్రీమతి వి. శమంతకమణి (సింగనమల):- అధ్యక్షా, కరువు గురించి నాకు మాట్లాడటానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

ఈ కరువు అనేది ప్రతి సంవత్సరం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుకుంటున్నాం. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలను ఈ కరవు వదలకుండా వుంది. ఒక పిశాచి మాదిరిగా పట్టుకుని, మనిషిని అయితే కొన్ని సంవత్సరాలు పట్టుకుంటుంది గానీ, మా ప్రాంతాలనైతే తరతరాలుగా పీడిస్తూనే వుంది. చరిత్రలో రాయలసీమ రతనాల సీమ అని చదువుకోవడమే గాని నిజానికది రాళ్ళసీమగా మారి అక్కడి ప్రజలను బాధపెడుతోంది. తమ ప్రాణాలను పోగొట్టుకుని, భవిష్యత్తులో తమ పిల్లలనైనా బాగుపర్చుకోవాలని యితర జిల్లాలకు వారు వలసపోతున్నారు. ప్రతి సంవత్సరం వచ్చే కరువు గురించి నివేదిక యిచ్చారు. వర్షపాతం అయితే మా జిల్లాలో 1992-93లో 296.5 మిల్లీమీటర్లు నార్మల్ అయితే, కురిసింది మాత్రం 235.5 మి.మీ. 1993-94 లో కనీస వర్షపాతం 227.8 మి.మీ. అయితే వచ్చినది 181.8 మి.మీ. ప్రతి సంవత్సరం ఈ వర్షపాతం తగ్గిపోతోంది. దీని వల్ల పంటలు ఏ విధంగా నష్టపోతున్నాయో గమనించమని కోరుతున్నాను. దాని వల్ల త్రాగునీరు కూడ తగ్గిపోతోంది. ప్రతిసంవత్సరం వర్షపాతం తగ్గిపోతుండటం వల్ల భూగర్భ జలాల మట్టం రానురాను తగ్గిపోతోంది. అందువల్ల మంచినీటి సౌకర్యం లేకుండా పోతోంది. పంటలు లేక తినడానికి తిండి లేక తాగడానికి నీరు లేక ఆ ప్రాంతాల ప్రజల పరిస్థితి దుర్భరంగా వుంది. ఈనాడు ప్రజలు కోరేది కేవలం తిండి, నీరే, అవి కూడా లేని పరిస్థితులలో వారు బ్రతకడానికి కష్టం కనుక కరువు నివారణ పనులు శాశ్వతంగా చేపడితే తప్ప వారి బాధలు తీరవు. కరువు వచ్చినపుడు కలెక్టర్ల నివేదికలు తీసుకోవడం, ప్రిలిమినరీగా కాస్త డబ్బు పంపడం, తాత్కాలికంగా కరువు నివారణ పనులు చేపట్టడం చేస్తున్నాం. శాశ్వత కరువు నివారణ పనులు చేపడితే తప్ప అది సంపూర్ణంగా నివారణ కాదు. ప్రభుత్వ నివేదికలలో పంటలను గమనిస్తే అనంతపురం వెనుకబడిన జిల్లా. అనంతపురం నివేదిక గమనిస్తే, 1992-93 సంవత్సరానికి 9 శాతం సాగుభూమి తక్కువ గాను, 1993-94, వరిసాగు 29 శాతం తక్కువగాను తెలుపుతోంది. వర్షపాతం తక్కువ కావడం వల్ల పంటలు వేసుకోడానికి ప్రజలు భయపడినందు వల్ల సాగు భూమి తక్కువ అవుతోంది. వర్షపాతం తక్కువ అయిన కొన్ని మండలాలను సెలక్టు చేస్తున్నాను. కానీ ఈ మండలాలలో కొన్ని గజాల దూరంలోనే వర్షపాతం తేడా వస్తున్నది. దగ్గరలోనే వర్షపాతంలో వ్యత్యాసం వుంటోంది. ఒక ప్రాంతంలో వున్న వర్షం మరొక ప్రాంతంలో లేదు. సరిహద్దులలో కొన్నిచోట్ల పడకపోవడం వల్ల మా జిల్లాలో వర్షపాతం లేదు. ఈ మధ్యనే అధికారులు కమిటీ ద్వారా రావడం జరిగింది. ప్రజాప్రతినిధులతో, అధికార సిబ్బందితో మాట్లాడటం జరిగింది. వర్షపాతం ప్రతి జిల్లాలో ఏ విధంగా వున్నదీ, వర్షపాతం వల్ల పంటలు ఏ విధంగా పండించుకోవాలో చర్చించుకోవడం జరిగింది. అధికారులు నివేదికలు తీసుకోవడమే గాని దానికి సంపూర్ణ న్యాయం జరిగేలా వ్యవసాయం చేసుకోడానికి, శాశ్వతంగా కరువు నివారణ పనులు చేపట్టడానికి మా జిల్లాలో కావడం లేదు. కేవలం నివేదికలలోనే, చర్చలలోనే జరిగిపోతోంది. అనంతపురం జిల్లాలో మొత్తం 15000 బోర్లు వున్నాయి. వీటిల్లో 37000 బోర్లు ఎండిపోయి, పూడిపోవడం జరిగింది. 1300 బోర్లు రిపేరు లేకుండా నిరుపయోగంగా వున్నాయి. మాగ్రామాలలో త్రాగునీటి

సమస్య కూడా అధికంగా వుంది. ఒక గ్రామంలో వున్న 4 - 5 బోర్లు చెడిపోతే అక్కడి మహిళలు నాలుగైదు కిలోమీటర్లు పోయి వ్యవసాయ బోర్లనుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. పంచాయతీరాజ్ మినిస్టరు గారు మంచినీటి గురించి యితర జిల్లాలతో బాటు జిల్లాకు ఎంతవరకూ నిధులు మంజూరు చేశారో చెప్పారు. అక్కడకు పోతే సరైన సమధానం జిల్లా అధికారులనుంచి రావడం లేదు. మీరు యిస్తున్నదానికి ధన్యవాదాలు చెబుతున్నాను. కాని బోర్లు రిపేరు కాకపోతే ప్రజలకు ఏమి చెప్పాలి? అధికారులు ఆలోచన చేయాలి. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే, ప్రతిసోమవారం గ్రీవెన్సు డే గా ప్రతి జిల్లాలో గుర్తించి, సమస్యలను తీసుకుంటున్నారు. అదే విధంగా పంచాయతీరాజ్ తరఫున మండలాభివృద్ధి అధికారులు ప్రతి సోమవారం సర్పంచులను సమీకరించి, తమ సిబ్బంది ద్వారా ఎన్నిబోర్లు రిపేరు ఈవారంలో చేశారో ప్రతివారం అడిగితే తప్ప గ్రామాలలో బోర్లు రిపేరు కావు. దయచేసి పంచాయతీరాజ్ మినిస్టరు గారు తమ అధికారుల ద్వారా ఆర్డర్సు పంపిస్తే తప్ప అక్కడున్న ఎం.డి.ఓ.లు తీసుకోని మనవి చేస్తున్నాను. జె.ఆర్.వై. కింద ఎంప్లాయిమెంటు ఎస్యూరెన్సు ప్రోగ్రాం కింద మా జిల్లాకు నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. ఈ ఎస్యూరెన్సు ప్రోగ్రామ్సు జరగడం లేదు. పారిశుద్ధ్యం, రోడ్ల రిపేరు, కొత్తరోడ్లనిర్మాణం యివన్నీ కరువు పనుల తీసుకున్నారే గాని తర్వాత నిలిపి వేశారు. ఎందుకు నిలిపి వేశారో తెలియదు. కరువు పనుల కింద రోడ్ల రిపేరు పనులు చేపడితే నిరుద్యోగ యువకులకు పని దొరికి, పని చేసుకు బతుకుతారని కోరుతున్నాను. అంద్రీనీవా కు 7 కోట్ల రూపాయలు ప్రభుత్వం ప్రకటించింది. ధన్యవాదాలు తెలుపుతున్నాను. రేపు రాబోయే రోజులలో అనంతపురం జిల్లాలో ఈ పనులు గురించి, కరువు నివారణ పనుల గురించి శ్రద్ధ వహించి అధికారులు సత్వరం చేయాలని కోరుతున్నాను. పి.ఎ.బి.ఆర్. డాం గురించి మా పార్టీ వచ్చిన తర్వాత పాక్షికంగా నీరు వదలడం కూడా జరిగింది. ఐతే నికరమైన జలాలు 10 టి.ఎం.సి. వదలడానికి, యిలా ప్రతి సంవత్సరం వదలడానికి ఆర్డర్సు పాస్ చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కరువు శాశ్వత నివారణ పథకం కింద ప్రధానమంత్రి గారు ఎష్యూరెన్సు యివ్వడం జరిగింది. రూ. 789 కోట్ల పథకాన్ని ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఆ 5-00 పథకం ఒకటి నిలిచిపోయింది. ముఖ్యమంత్రిగారు పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులు సా అన్నింటినీ, సెంట్రల్‌గవర్నమెంట్‌తో చర్చించి చాలావరకు తీసుకురావడం జరిగింది. ఇప్పుడు కూడా ఈ పథకానికి సెంట్రల్ గవర్నమెంట్‌తో చర్చించి ఈ 789 కోట్ల రూపాయల పథకాన్ని మంజూరు చేయించి అనంతపూర్ జిల్లా వాసులను కాపాడాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరం క్రింద చెక్‌డ్యామ్‌లు, సర్క్యులేషన్ డ్యాములు తీసుకోవడం జరిగింది. చెక్‌డ్యాముల నిర్మాణంలో గానీ, సర్క్యులేషన్ డ్యాముల నిరాణంలోగానీ, అక్కడి అధికారులు ఆ గ్రామప్రజలను శ్రమదానం అయినా చెయాలి లెకపోతే 15 శాతం అయినా ధనసహాయం చేయాలని అడుగుతున్నారు. ఈ విధంగా అయితే కరువుతో బాధపడే ప్రజలు శ్రమదానం చేయడం కష్టం కనుక వీటి నార్మాణంలో ప్రభుత్వమే ముందుకువచ్చి నిధులను మంజూరుచేసి వీటిని నిర్మిస్తేతప్ప మంచినీరు, పశువులకు మంచినీటి సమస్య తీరదు. తద్వారా కరువు నివారణ చేయాలంటే శాశ్వత కరువు నివారణ పథకం రాయలసీమలో చేపట్టాల్సిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. నారాయణ రావు (మునుగోడు):- అధ్యక్షా, ఈ కరువు సమస్య చాలా తీవ్రమయింది. రెండు మూడు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో కొనసాగుతోంది. మా నల్గొండజిల్లావాసులం కరువులోనే పుట్టి, కరువులోనే పెరుగుతున్నాము. ఈ కరువు నివారణకు నిర్దేశించిన శాశ్వత పథకాలలో సాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలిసిందిగా కోరుతున్నాను. గ్రామాలలో మంచినీటికి చాలా కొరతగా వుంది. మంచినీరు, నా నియోజకవర్గంలోని అలివెల గ్రామంలో పావలాకు ఒక బిందె చొప్పున కొనుక్కుంటున్నారు. అనేక గ్రామాలలో ఇటువంటి పరిస్థితే వుంది. అటువంటి గ్రామాలు ఈ రాష్ట్రంలో చాలా వున్నాయి. గత సంవత్సరం ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డిగారు మాజిల్లాకు వచ్చినప్పుడు ఈ కరువు నివారణకు గాను మాజిల్లాకు 50 కోట్లు కేటాయించవలసిందిగా కోరాము. ఇందులోమంచినీరు, పశుగ్రాసం, బావులు, బోర్లు వేయడం, ఉన్న బోర్లను బాగుచేయడం ఇందులో ముఖ్యంగా చేయవలసిన పనులు. తప్పకుండా ఆలోచిస్తానని సానుభూతితో మాట్లాడారు. అయితే మొత్తం రాష్ట్రంలో 70 కోట్ల చిల్లర కరువుకు ఖర్చుపెట్టినట్లు చూపించారు. 35 కోట్లు రూపాయలు రూరల్ ఏరియాలలో, గ్రామీణ మంచినీటి పథకానికి ఖర్చుపెట్టారని వారి నివేదిక ద్వారా అర్థమయింది. మాకు ఇచ్చిన బోరుబావుల ఫిగర్ చూస్తే, మండాలనికి 3, 4 రాలేదు. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలు ప్రధానంగ ఈ మంచినీటి సమస్యనే మా ముందుకు తెస్తున్నారు. పంటలు పోయాయి. వాళ్లకు కనీసం పంటల భీమా పథకం క్రింద పేదవాళ్లకు సన్నాకారు, చిన్నకారు రైతులకు ప్రయోజనం చేస్తామన్నారు. ఏమీచేయలేదు. మన ప్రధానమంత్రి నరసింహా రావుగారు పంటలభీమా పథకం క్రింద ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది అని అన్నారు. నిజానికి అక్కడ కర్షకవర్గమంతా పంటలుపోయి, పెట్టుబడి రాక, ధరలు లేక, గిట్టుబాటు కాక నష్టపోతుంటే ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటని ప్రశ్నిస్తున్నాను. ప్రధానమంత్రిగారు ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆ మాటే ఎత్తలేదు. గతంలో చేసిన సూచననే అమలు చేయడంలో విఫలం అయ్యారని తెలియదేస్తున్నాను. ఈనాడు రైతులకు ఒక్క బోరుబావి వేయలేదు. పంటలు దెబ్బతిన్న తరువాత అన్నదాతగా పేరుపొందిన రైతు ఇబ్బంది పడుతుంటే మీరు ఆ రైతుకు ఏమి చెబుతారా? పశు సంపద చూస్తే హైదరాబాదులో ఏ సంతలో చూచినా పశువులను విపరీతంగా అమ్ముకుంటున్నారు. పాడిబర్రెలను అమ్ముకుంటున్నారు. అరక పశువులను అమ్ముకుంటున్నారు. పశుగ్రాసం సప్లయి చేయాలని డిమాండ్ వేస్తే 1 కోటి రూపాయల చిల్లర ఈ రాష్ట్రంలో ఖర్చుపెట్టినట్లుగా ఉంది. ఇక్కడ బావులలో నీరులేని పరిస్థితి వున్నప్పుడు విత్తనాలు ఇస్తే రైతు ఏమిచెసుకొంటాడు? పశుగ్రాసం కోసం తప్పకుండా వచ్చే సంవత్సరంలో అయినా ఎక్కువ నిధులు కేటాయిస్తారా? 12 జిల్లాలలో తీవ్రమయిన కరువు పరిస్థితి వున్నట్లు కెలక్టర్ల నివేదిక చూస్తే తెలుస్తోంది. కానీ వాస్తవానికి చాలా జిల్లాలలో కరువు ఉంది. రుతు పవనాలు లెక్కు చూస్తే 17, 18 జిల్లాలలో వున్నాయి. దురదృష్ట వాశాత్తు ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడలేదు. ఆలస్యంగా రబీలో పడ్డ వర్షాలు లెక్క చెబుతున్నారు. మొదటి వర్షాలు పడనందువలన ఎంతోమంది రైతులు వేలాది ఎకరాలలో పంటలు వేయలేదు. పంటలు లేక వలస పోయారు. అన్నావృష్టిబ్రతకడానికి ఇల్లువాకిలి వదిలి హైదరాబాదు వలస వచ్చారు. అనేక గ్రామాలలో వ్యవసాయ కూలీలు

మొదలుకొని 10 ఎకరాల భూమి వున్న రైతు కూడా వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అతనికి మనం చేసిన సహాయం ఏమిటి? ఇన్‌వెల్ బోర్లు వేసి కనీసం ఒక ఎకరం పొలం పెట్టుకోన్నైనా వుండేవారు. నూటికి 70 మంది నల్గొండ జిల్లాలో, ఇంకా మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో చాలా గ్రామాలకు వెళ్లి చూస్తే, ఇంటి తడికలు దగ్గరకు కట్టి వుంటాయి. మెట్ట వ్యవసాయం దెబ్బతిన్నది. పెట్టుబడి రాకుండా పోయింది. కుటుంబాన్ని తీసుకొని బ్రతకడానికి వెళ్లిపోయే పరిస్థితి వస్తోంది. అటువంటి రైతులను మనగ్రామాలలో సర్వే చేయించి వారికి ఇన్‌వెల్ బోర్లు వేయించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మంచినీటి కొరత తీవ్రంగా వుంది. దీనిని తీర్చడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 9 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లుగా చూపించడానికి ప్రయత్నం చేశారు. మా నల్గొండ జిల్లాలో 20 కోట్ల రూపాయలు రక్షిత మంచినీటి, పథకాలకు, అనేక పథకాలకు శాంక్షన్ అయిన స్కీమ్స్ ఉన్నాయి. అవి అసంపూర్తిగా వున్నాయి. అవి పూర్తి కావాలంటే కనీసం 15 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఈ రకంగా 5-10
మొత్తం రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా ఈ రక్షితమంచి నీటి పథకాల అమలు జరుగక సా
నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఏర్పడి, ప్రజలు చాలా దుర్భరంగా బ్రతుకుతున్నారు. తప్పకుండా దీనికి ప్రణాళికలో కేటాయించిన రు. 9 కోట్లు సరిపోవు కాబట్టి, జిల్లాకు ఈ రక్షిత మంచినీటి పథకాలు అన్నిటిని పూర్తి చేయడానికి అదనపు నిధులు మంజూరు చేయించమని కోరుతున్నాను. అట్లాగే బ్యాంకుల వారు అప్పులు ఇచ్చారు. పంట ఉంటే, లేక పంట పండే కాలమైతే, ఆ రైతు బాకీ తీర్చుకుంటాడు. కాని ఒక వైపు వారు వలస పోయిన పరిస్థితులలో ఇళ్లమీదకు పోయి, జప్తులు చేస్తూ, వాళ్లవస్తువులు గుంజుకుంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు బ్యాంకు వారు. కోపరేటివ్ సొసైటీల వారు రీ-షెడ్యూల్ ఎందుకు చెయ్యరు? ప్రైవేటు బ్యాంకులు కాని, ప్రభుత్వ బ్యాంకులు కాని ఎటువంటి కార్యక్రమం తీసుకోకుండా, రైతులకు సహాయ పడకుండా, తిరిగి అప్పులు ఇవ్వకుండా, గోళ్లు ఊడగొట్టి రైతులమీద పడి డబ్బులు వసూలు చేస్తున్నారు మీరు తప్ప కుండా అవి రీషెడ్యూల్ చేయించాలి. కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారు. బోర్ వెల్స్‌లో నీళ్లు లేవు, బావులలో నీరు లేదు, కరెంటు కోత వల్ల ఎంత నష్టపడ్డారో గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా అదే విధంగా నష్టం జరుగుతోంది. ఆ కోత లేకుండా చేయడానికి, కనీసం ఉగాది నాటికి, రెండు మళ్లు అయినా దక్కడానికి వీలుగా ఈ కోత విధానాన్ని ఉపసంహరించుకొని రైతాంగానికి కరెంటు ఇవ్వాలి. ఒక వైపు కరెంటు కోత, మరొక వైపు పంట లేకపోయినా, మీ బాకీ తీర్చమని, మీరు గోళ్లు ఊడగొట్టి డబ్బు వసూలుకు పూనుకున్నారు. అయ్యా, కరెంటు సరిగా ఇవ్వండి, పాత బకాయిలు చెల్లించేస్తాను అని చెప్పినా కూడా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వారు కరెంటు ఇవ్వక పోవడంవల్ల వారు బాధలకు గురి అవుతున్నారు. కాబట్టి, ఈనాడు రీ షెడ్యూల్ చేయాలి, వాయిదాలు బ్యాంకుల ద్వారా ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాలలో పశుగ్రాసం కొరకు గతంలో రైతులు

క్షోరారు. పశుగ్రాసం ఇప్పించండి. సర్కారు జిల్లాలలో పంటలు పండిన జిల్లాల నుంచి 4–1 సా గడ్డి తెప్పించి, సరఫరా చేయండి. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ వంటి అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలలో గడ్డి సరఫరా చేయండి కాని, ఒట్టి విత్తనాలు సరఫరా చేయించడం అనర్ధకం, అవి రైతుకు నిరుపయోగం. ఎందుకంటే, బావుల్లో నీరు లేదు. బావుల్లో నీరు ఉంటే, రెండు మళ్ళలో పంట పెట్టుకుంటాడు. జొన్న పంట పెట్టుకుంటాడు. పంట పండించుకుంటాడు అదేవిధంగా ఈ భీమా పథకాన్ని తప్పనిసరిగా అమలు పరచాలని ఆశిస్తూ మీకు నాయొక్క ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. కిరణ్ కుమార్:– అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, అట్లాగే రాయలసీమలో తీవ్రమైన కరువు ఉందనే విషయం ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అధ్యక్షా, ఈ మూడు సంవత్సరాలలో అనేకమైన కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టినప్పటికీ ఈ మూడు సంవత్సరాలలో ఇంకా కరువు పరిస్థితులు ఆందోళనకరంగా ఉండడంవల్ల, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మనం వ్యవసాయం చేసే ఆయకట్టు చాలా తక్కువగా చేయడం కూడా జరిగింది. ముఖ్యంగా తెలంగాణాలో పరిస్థితి చూసినపుడు అన్నింటి కంటె అధ్వాన్నమైన పరిస్థితులో మహబూనగర్ జిల్లా ఉందనే విషయం మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంక రెయిన్ ఫాల్ చూసినట్లయితే, 1993 సంవత్సరంలో అక్టోబరు నుంచి డిశంబరు వరకు మధ్య కాలంలో 7 రోజులు మాత్రమే వర్షం కుసింది. అంత కంటె లేదు. దాదాపు 7 లక్షల ఎకరాల పై చిలుకు మనం కాస్తు చేయడానికి వీలు ఉంటే, రెండు లక్షల పై చిల్లర మాత్రమే కాస్తు మహబూనగర్ జిల్లాలో చేయడం జరిగింది. మహబూనగర్ జిల్లా చాలా రోజుల నుంచి కరువు కాటకాలతో, అనావృష్టితో చాలా బాధపడుతోందనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఫాడర్ విషయంలో చూస్తే, వర్షాలు సక్రమంగా లేనందున 25 శాతం ఫాడర్ కూడా తగ్గిపోయిందనే విషయం మనం అర్ధం చేసుకోవలసి ఉంది. కనుక వెంటనే మనం ఇంకొక దిక్కు చూసినట్లయితే మంచి నీరు పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉంది. ఈ ఫాడర్ తక్కువ కావడంవల్ల పశుగ్రాసం లేకపోవడంవల్ల ఈ పశువులను కోతకు తరలించడం జరుగుతోంది. వేలాది పశువులు పోతున్నాయి. మరి మా జిల్లాలో 35 లక్షల మంది జనాభా ఉంటే, ఈ రోజు, 5, 6 లక్షల మంది వలస పోవడం జరిగింది. ముఖ్యంగా ఈ పాలమూరు జిల్లాలో ఉండే లేబర్ ఎక్కడ చూసినా హైదరాబాదులో చూసినా, బొంబాయిలో చూసినా, కనపడుతోంది. ఈ వలస పోయిన తరువాత ముసలి వారు అక్కడ ఉన్నట్లయితే, వారికి సమయానికి పైసలు పంపలేని పరిస్థితి వస్తే, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఇబ్బంది కరంగా ఉంది. కొన్నిసార్లు, అంతకు ముందు, ఈ ప్రభుత్వంలో కాదు కాని – ఎందుకంటే, ఈ ప్రభుత్వం కానో, కునో చేసింది కాబట్టి సరిపోయింది కాని, అంతకు ముందు ఉన్న ప్రభుత్వం కాలంలో ఆకలి చావులు కూడా జరిగాయి. అవి ఆకలి చావులు కావు అని చెప్పడానికి అనేక ప్రయత్నాలు జరిగాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నార్మల్‌గా 7,75,291 హెక్టార్ల భూమిని కాస్తు.

చేయవలసిన అవసరం ఉంటే, 2,73,129 హెక్టార్లు మాత్రమే కాస్తు చేయడం జరిగింది. అది కూడా ఈ మధ్యలో కొన్ని రోజులు దాదాపు ఒక 20 రోజులు మహబూబ్‌నగర్ జిల్లాలో కరెంట్ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. ఎలక్ట్రిసిటీ సక్రమంగా సరఫరా చేయకపోవడంవల్ల ఈ రెండు లక్షల పైచిల్లర హెక్టార్లలో కూడా పూర్తి పంట వస్తుందనే నమ్మకం లేదు. అంతే కాదు, ముఖ్యంగా మా జిల్లా కరువు ప్రాంతం. దీనిని ప్రభుత్వం ఒక దృష్టి పెట్టి, దీనిని సక్రమంగా ఆదుకోవడానికి కావలసిన పరిస్థితి కల్పించవలసిందిగా మనవి చేస్తున్నాను. మా పరిస్థితి ఎట్లా ఉందంటే, రెండు జీవనదులు మహబూబానగర్ జిల్లాలో పారుతున్నప్పటికీ, అన్నీ ఉన్నా, అలుడ్లి నోట్లో శని అన్నట్లుగా, రెండు జీవ నదుల్లో నీరు ప్రవహిస్తూ ఉంటే, మేము నిస్సహాయ స్థితిలో ఉన్నాము. కనుక ఇప్పుడు ఉన్న ప్రాజెక్టుల్లో కొన్ని చేశారు, మిగిలిన ప్రాజెక్టులు కూడా త్వరలో చేయవలసిన అవసరం ఉంది. మంచి నీటి పరిస్థితి ముఖ్యంగా మా ....

శ్రీ ఎం. రత్నబోసు:- అధ్యక్షా, మంత్రులు ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలియదు. రెవిన్యూ మంత్రిగారు ఉండాలి. ఫైనాన్స్ మంత్రిగారు ఉండాలి. ఇది చాలా అన్యాయం.

(అంతరాయం).

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- రెవిన్యూ మంత్రిగారు బయటకు వెళ్ళారు, రంగారావుగారు నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ కె. రంగారావు:- కిరణ్ కుమార్ ఏమి ఉపన్యాసం చెప్పాడో దీనిలో ఉంది, చెప్పమంటావా?

శ్రీ డి. కిరణ్ కుమార్:- అధ్యక్షా, చెక్ డామ్‌లు ఏవైతే ఉన్నాయో వాటిని నిర్మించవలసిన అవసరం ఉన్నది. అంతే కాదు, మంచి నీటికి ఎక్కువగా డబ్బులు ఖర్చు పెట్టి, మంచి నీరు తీసుకురావలసిన పి. డబ్ల్యు. ఎస్., సి.ఆర్.డబ్ల్యు. స్కీములు, పెండింగులో వున్నవి పూర్తి చేస్తే తప్ప ఈ మంచినీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుందనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జూరాల ప్రాజెక్టు పూర్తికాలేదు. ఇంకా నీరు ఇవ్వని పరిస్థితి ఉన్నది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం - అది ఇంకా సర్వే చేస్తామని అంటూ మూడు సంవత్సరాల నుంచి దీని పరిస్థితి నత్త నడక నడుస్తూ ఉన్నది. అది త్వరగా పూర్తి చేసి మాకు సాగుకు కావలసిన నీటిని ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. 10, 11 సంవత్సరాలలో ఈ మహబూబ్‌నగర్ జిల్లా 5-20
సోమాలియాలో లాంటి అధ్వాన్న పరిస్థితికి రావచ్చనే, భయంకరమైన పరిస్థితిని సా
ఎదుర్కోవలసి వస్తుందనే ఆ సర్వేలో తేలింది. మరి ముఖ్యంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాంతం లేబర్ ప్రసిద్ధి చెందింది. ఎందుకంటే యిక్కడి పనివారే అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో తమ శ్రమశక్తిని ఉపయోగించడం జరిగింది. చాలా ప్రాజెక్టుల నిర్మాణంలో ఈ కార్మికులే తోడ్పడ్డారు. మరి యిలాంటి ప్రజలకు మంచి నీటి వసతుల కల్పించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయాలి. అందుకు గాను చిన్ననీటి వసతులు కల్పించి, చెరువులు, బావులు మరమత్తులు చేయించాలి. ఆవిధంగా ఆ లేబర్‌ను ప్రభుత్వం ఆదుకోవలసిందిగా

కోరుతున్నాను. మాకు రైల్వే లైను వస్తుందని ఆశించాము. కొంత పని జరిగింది. పూర్తి పని కాలేదు. కనుక దానిని పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయమై చర్చలు జరిపి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లయితే, రవాణా సౌకర్యాలు మెరుగు పడి, యిక్కడి లేబర్‌కు పని కల్పించబడుతుంది. పనులు లేక వర్షాభావంతో చాలా మంది వలస పోవడం జరుగుతోంది. గ్రామాలలో ముసలి ముతకా మాత్రమే మిగులు తున్నారు. దానితో వారి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కనుక తగు చర్యలు తీసుకుని, చిన్న నీటి వసతులు కల్పించి, వసతుల పెంచి, రైతుల యిబ్బందులను తొలగించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ లేకపోయినా, దాని అప్పులు మాత్రం నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. వాటిని కొన్ని రోజులు వాయిదా వేయవలసిందిగా మనవి చేస్తున్నాను. మొత్తం జిల్లాలోని నార్త్ మార్చి కరువు జిల్లాగా మొత్తం మండలాలను ప్రకటించాలనీ, అందుకు కావలసిన కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కోరుతూ నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ కరువు నెలకొన్న జిల్లాల పరిస్థితులను సమీక్షించి నిర్ణయాల చేపట్టడంలో పూర్తి విఫలమయింది. అధికారులు కూడా ప్రభుత్వానికి అనుగుణంగా మారుతున్నారు. వారికి కూడా ఖచ్చితంగా ఒక నమ్మకం ఏర్పడింది. అది ఎన్నిసార్లు ఈ శాసన సభలో చర్చలు జరిపినా, నివేదికలు సమర్పించినా కార్యక్రమాల అమలు నిమిత్తం డబ్బు మంజూరు చేసే పరిస్థితిలేదని, కాకపోతే సంవత్సరానికి ఒకసారి తద్దినం పెటే లా ఈ చర్చలు జరుపుతున్నారనేను. ముఖ్యమంత్రిగారు గానీ, పంచాయితీ మంత్రిగానీ, మిగతసంబంధిత మంత్రులూ, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో ఒక సమావేశం సచివాలయంలో ఏర్పాటు చేసి సమీక్షించడం జరగలేదు. ప్రతి జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశమై తమ తమ జిల్లాలను కరువుప్రాంతాలుగా ప్రకటించాలని చర్చలు జరిపి, కలెక్టర్లు, యిక్కడి సెక్రటరీలకు సచివాలయంలో రిపోర్టు యిచ్చినా కూడా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా కాలేదు. ఆ విషయమై ఒక సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. దీనిని గూర్చి వినడానికి కూడా మంత్రులు యిక్కడ కరువయ్యారు. ఏదో ఒక్క రెవెన్యూ శాఖామంత్రి అటూ, యిటూ తిరుగుతూ కాస్త ఆందోళన చెందుతున్నట్లుగా వుంది. పంచాయితీ శాఖ మంత్రిగారు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మాకు చెప్పారు. ఆల్ పార్టీ మీటింగు పెట్టబోతున్నారట. అందుకు మా ధన్యవాదాలు. దానికి ముందు జిల్లాల వారీగా దీనిని సమీక్షించి, 3 సంవత్సరాలుగా కరువుతో బాధపడుతున్న జిల్లాలలో కార్యక్రమాల నిర్వహించాలని కోరుతున్నాను. ఇక్కడో విచిత్రమైన పరిస్థితి వుంది. దానికి సంబంధించిన వివరాలేవీ యిందులో లేవు. వర్షపాతం, వర్షాభావం తప్ప మరేంలేదు. వర్షం పడితే, ఆ పడిన దానిలో నీటి బిందువులను ఎన్నిటిని బంధింపగలుగుతున్నారు. వరుసగా ఈ రాష్ట్రంలో అనావృష్టి ఏర్పడితే, ఎంతమంది ఐఏయస్ అధికారులు, యింతమంది మేధావులు, బ్రహ్మాండమైన ఇంజనీర్లు, అధికారులూ వుండి కనీసం పడిన నీటి బిందువులను కూడా బంధించలేక పోతున్నారు. భవిష్యత్తులో కరువు నివారణ చర్యలు ఏవిధంగా చేపట్టబోతున్నారు? ఊట నీటి బావులు రాష్ట్రంలో ఎన్ని కల్పించ దలుచుకున్నారు? రాష్ట్రంలో వున్న కోటి రైతు కూలీలకు ఏవిధంగా ఉపాధి

కల్పించబోతున్నారు? ఈ విషయాలపై మీకు ఆలోచనే లేదు. మాకు యిచ్చిన హ్యాండ్ బుక్ ఆఫ్ మేనేజ్‌మెంటాఫ్ డ్రాట్‌లో గమనించినట్లయితే ఎంత మంది ఒక ప్రాంతం నుంచి యింకో ప్రాంతానికి వలస పోతున్నారు? డ్రాట్ కండిషన్స్ ఎలా వున్నాయి అన్నవాటిని పరిశీలించవలసి వుంది. మీరు వాస్తవ పరిస్థితులను ఆలోచించడం లేదు. ఇందులో ఎలాంటి రిపోర్టులు లేవు. కనీసం ఎన్ని జిల్లాలను ఆయాప్రాంతాల నుంచివచ్చిన నివేదికల ఆధరంగా కరువు ప్రాంతాలగా ప్రకటించాలన్న ఆలోచన కూడా లేదు. ఆంధ్రుడు మన ప్రధాని శ్రీ పి.వి. నరసింహా రావుగారు భారతదేశాన్ని పాలిస్తున్నారు. అయితే ఆయన నియోజక వర్గంలో ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి, రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో పునాది రాళ్ళు వేస్తున్నారు తప్ప, ఇతర రాష్ట్రాలకు ప్రకృతివైపరీత్యాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మన రాష్ట్రాన్ని పోల్చినట్లయితే మనకు సూన్యా కనపడుతున్నది. ఇతర రాష్ట్రాలకు కోట్లాది రూపాయలు గ్రాంటు యిస్తున్నారు. మనం అటువంటి దయనీయ స్థితిలో వున్నాం. రాష్ట్రంలో 2, 3 జిల్లాలు తప్ప యితర జిల్లాలలో కరువు విలయతాండవం చేస్తోంది. శమంతక మణి గారు చెప్పారు అనంతపురం జిల్లాలో పరిస్థితిని ఉపగ్రాహం ద్వారా ప్రసారం చేశారని, అక్కడి పరిస్థితిని మనం ఖచ్చితంగా గమనించాం, దానిని బట్టి చూస్తే కొద్ది సంవత్సరాల్లో ఆ జిల్లా శాశ్వతంగా ఎడారిగా మారబోతోంది. వందలాది వేలాది పశువులు అక్కడి నుంచి స్లాటర్స్‌కు తరలించబడు తున్నాయి. కరువు ప్రాంతాల నుండి వచ్చి పశువులను అతి తక్కువధరకు హైదరాబాదులో అమ్ముకుంటున్నారు. వాటిని క్షణాల్లో నరకడానికి సిద్ధంగా యిక్కడ అల్‌కబీర్ పశు వధశాల వుంది. అక్కడి పశువధ్ధశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కూడా బ్రహ్మాండంగా లైసెన్సు యిచ్చి రక్షిస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించిన రిపోర్టులు ఏమీ లేవు. వంశధార ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ పూర్తి కాకుండానే, రెండవ ఫేజ్ పూర్తి చేశారు. ఆయా జిల్లాలలో యస్.సి., యస్.టి.లకు ఈ మూడు జిల్లాలలో డ్రాట్ కండిషన్స్ ప్రకారం కరువు నిధులను రెగ్యులర్‌గా 100 కోట్ల రూపాయలు కేటాయించినట్లయితే వాటి ద్వారా అక్కడ హార్టీకల్చర్, ఊటబావులు ఏర్పాటు చేయడం వంటి ఏర్పాట్లు చేసుకునే అవకాశం వుంటుంది. అనంతపురం జిల్లాలో ఎన్నిసార్లు ఈ మంచినీటి కొరత కొరకు చర్చలు సమావేశాలు జరిపినా కూడా కరువు కోరల్లోంచి తప్పించలేకపోతున్నాం. అందుకు తగు ప్రయత్నాలు చేయడం లేదు. అక్కడ వ్యవసాయానికి ఉపయోగపడే బావులు, చెరువులు వున్నాయి. ఊటబావులను ఫర్క్యులేషన్ ట్యాంక్స్‌గా కన్వర్ట్ చేయలేదు. అలా చేయాలంటే అక్కడి వ్యవసాయదారులు ఖచ్చితంగా ముందుకు రారు, కోర్టుకు వెళ్ళి ఇంజక్షను ఆర్డరు కూడా తెచ్చుకుని అడ్డు తగులుతారు. కనుక దీని కోసం ఒక చట్టాన్ని తెచ్చి, అనంతపురంలో ఊట బావులను ఫర్క్యులేషన్ ట్యాంక్స్‌గా మార్చి, దాని ద్వారా వారికి త్రాగు నీటి సౌకర్యం కల్పించి మంచినీటి ఎద్దడిని పరిష్కరించవలసిందిగా ఎన్నో సందర్భాలలో మీకు సజిషను యిచ్చాం. అయినా మీరు అందుకు ప్రయత్నించడం లేదు. ఇది జరుగక పోవడానికి కారణం ముఖ్యమంత్రిగారూ, రామిరెడ్డిగారూ కూడా నిధులు లేవని చెప్పడమే. అలాగని దీనిని విడిచి పెట్టకుండా మీరంతా కూర్చుని క్యాబినెట్‌లో సమావేశమై ఈ విషయమై ఒక నిర్ణయానికి రావాలి. అందులో కరువు ప్రాంతాల పరిస్థితుల సమీక్షించి తగు చర్యలు చేపట్టాలి. ఆ పరిస్థితికి మీరు రాలేరనీ, కొంతవరకు తెలంగాణా ప్రాంతాలలో ఈ సమీక్ష జరిగింది.

కరువు ప్రాంతాలను ఏ విధంగా ప్రకటించాలన్న గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతి జిల్లాలోనూ, అంటే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలను తప్ప మిగతా ప్రాంతాలలో చెరువులో, చిన్న నీటి ప్రాజెక్టులో, కెసికెనాల్. శ్రీరాంసాగర్ శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటివి ఏదో ఒకటి
5.30 వున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఒక దగ్గర ఉంటే నాగార్జునసాగర్ ఇంకో దగ్గర
సా. ఉంది. జిల్లా అధికారులు ఒక క్రొత్త ఆలోచన చేస్తున్నారు, జిల్లాలో మొత్తం 99 శాతం కరువు ఉంటేనే కరువు జిల్లాగా ప్రకటిస్తున్నారు. క్రొత్త రూల్స్ కూడా పెడుతున్నారు. కరువు వాత పడితే తప్పు, బిక్కచిక్కిన మొత్తం జిల్లాలో ఉంటేనే తప్ప కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయడానికి మేము ప్రభుత్వానికి మా యొక్క నివేదికలు పంపుతామని కలెక్టర్స్ అంటున్నారు. ఇది ఎట్లా ఉందంటే ఒక ఊరిలో ఒకామె భర్త చనిపోతే, ఇన్సూరెన్స్ క్లేమ్ చేయడానికి ఆవిడ వెళితే ఆ ఇన్సూరెన్స్ అధికారి అన్నాడుట అమ్మా నీ భర్త చనిపోయాడంటున్నావు. మీ గ్రామంలో ఉన్న వారందరి భర్తలు చనిపోతే నీవు ఎలిజిబుల్ ఈ ఇన్సూరెన్స్ క్లేమ్ అంతవరకు నీకు రాదు అన్నటు ఉంది. అధికారులు చేసిన ఈ సమీక్షలలో ఇవి బయటపడుతున్నాయి. వర్షపాతాన్ని దీనికి గైడ్‌లైన్స్‌గా ఇస్తున్నారు. గట్టిగా పడుతుంది రెండు మాసాలే దాని తర్వాత నిల్వకుండా పోతుంది ఈ వర్షపాతం ఏ విధంగా లెఖ్ఖలు తీసుకొంటున్నారు, కేవలం లెఖ్ఖలపై పోయి చేస్తాం అంటున్నారు తప్ప వేరే ఒక ఖచ్చితమైన ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. కరువు ప్రాంతంగా మొత్తం జిల్లా ఉంటే అక్కడ ఎలక్ట్రిసిటీ బిల్స్ కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు, అవి డొమెస్టిక్ కనెక్షన్స్ కానీయండి, వెల్స్ కనెక్షన్ కానీయండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనితో బాటు కో-ఆపరేటివ్ లోన్స్ కూడా వసూలు చేస్తున్నారు. చిన్న సన్నకారు రైతుల వద్ద డబ్బు లేకపోయినా నిర్దాక్షిణ్యంగా వారి తలుపులు చెక్కలు ఊడదీస్తున్నారు. మంగళ సూత్రాలను కూడా పీకే దుస్థితి చేస్తున్నారు, అలా కరీంనగర్ జిల్లాలో ముగ్గురు చనిపోయినారు. నీటి తీరువ వసూలు చేస్తున్నారు. కగువు వసూలు కార్యక్రమాలు మాత్రమే చేపడుతున్నారు మీరు ఇచ్చిన నివేదిక ప్రకారం అన్ని జిల్లాలలో కరువు ఉందని తెలుస్తోంది. పంటల దిగుబడి తగ్గిపోతోంది, రాష్ట్రం అంతట ఆందోళనకరమైన పరిస్థితులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం యొక్క పరిస్థితి మాత్రం జిల్లాల వారీగా అధికారులను యుద్ధ ప్రాతిపదికపై పంపించి దాడీ చేయించి లక్షలాది రూపాయల ఆదాయం ప్రభుత్వం తెచ్చుకోంటోంది. రైతుల వద్దకు మేము పోతే అంటున్నారు ఈ అధికారులు మమ్ములను నిద్రపోనేయడం లేదని చంపుతున్నారని. ఎలక్ట్రిసిటీ కానీయండి కో-ఆపరేటివ్ అధికారులు కానీయండి మమ్ములను పీడిస్తున్నారని తెలుపుతున్నారు. మిగతా సమయాలలో సదస్సుల పేరిట రాజకీయ పార్టీ నాయకులు కూడా నిద్ర పోనేయడం లేదని తెలుపుతున్నారు. రాత్రి పూట పడుకొందాం అంటే కరెంటు పోతోంది, ఈ రోజు ఉదయం ఎలక్ట్రిసిటీ మీద స్పష్టమైన చర్చ చేయడం జరిగింది. ఇప్పుడు ఉన్న పంటను రక్షించడానికి ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో, మంత్రులకు, కలెక్టర్స్‌కి, శాసనసభ్యులకు కూడా తెలియని విషయం.

రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ చేసి ఈ ప్రాంతంలో కరెంటు ఇంత వరకు వస్తుంది అని చెప్పే పరిస్థితి లేదు. అంతే కాదు కొంత మంది కోట్లాదీ రూపాయలు బాకీ ఉన్న వారికి వారి ఫ్యాక్టరీలకు కరెంటు ఇస్తున్నారు వారి దగ్గర నుంచి వసూలు చేసే అవకాశం మీకు

లేదు. పేద రైతులు వారి బావులలోని నీరు తీసుకొని పంట రక్షించుకొందాం అనే వారి దగ్గర వసూలు చేస్తున్నారు. సబ్జెక్టు టు ది కరెక్షన్ ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో ఒక షెడ్యూలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం దగ్గర లేదు ఈనాడు రైతులు బాధపడుతున్నారు. హైదరాబాదులో, సెక్రటేరియట్‌లో, మన అసెంబ్లీలో మనం చల్లగానే ఉన్నాం. కానీ గ్రామాలలో రైతులు చాలా డిస్ట్రబ్డ్‌గా ఉన్నారు వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఆదుకొనే పరిస్థితి లేదు. రెండవది డ్రింకింగ్ వాటర్ సప్లయి స్కీమ్ మీరు నిధులు ఒకొక్క ఎం.ఎల్.ఎ.కి 50 లక్షల చొప్పున ఇచ్చారు అందు 25 లక్షలు హౌసింగ్ కనీ, ఈ 50 లక్షలు గత రెండు సంవత్సరాల క్రితం ఇస్తామని అన్నారు శ్రీ జనార్ధన రెడ్డిగారు ఉన్నప్పుడు అంటే దాదాపు కోటిన్నర రూపాయలపైన రావాల్సి ఉంది. అందులో డ్రింకింగ్ వాటర్ తీసుకొనే వాళ్లం. అది మీరు చేయరు, మొత్తం రాష్ట్రంలో ఉన్న లెజిస్లేటర్స్ అందరు ఈ డ్రింకెంగ్ వాటర్ సర్వే నిమిత్తం మ్యాచింగ్ గ్రాంట్ల గురించి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు వచ్చిన హేంలెట్స్, కానీయండి, హరిజన వాడలు కానీయండీ, లంబాడీ తండాలు కానీయండీ వీటిని సమీక్షించి ఎక్కడెక్కడ బోర్ వెల్స్ ఇవ్వాలనే ఆలోచన ప్రాబ్లం విలేజీలు లిస్టు ఇస్తే అది ఢిల్లీలో ఉంది. మళ్లీ ఒకసారి రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసి గ్రామంలో మంచినీటి ఎద్దడిని పరిశీలించాలని మనవి చేస్తున్నాను. రక్షిత నీటి పథకాలు చేయలేకపోతున్నారు. ఈనాడు వారు ప్రభుత్వానికి చెల్లించిన బకాయిలు ఎంత ఉన్నాయో అంత కూడా గ్రాంట్లు లేవని మనవిచేస్తున్నాను. పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్ వారికి ఈ బాకీలు చెల్లించడానికి తప్ప ఒక్క నయాపైసా కూడా రక్షిత నీటి పథకం క్రింద, క్రొత్త బోర్ వెల్స్ చేయడానికి సిద్ధంగా లేదు. ముందు కేటాయింపులు ఎన్ని ఉన్నాయి? కేటాయింపులు ఖర్చు కానటువంటి డిపార్టుమెంటులు ఎన్ని? వెంటనే రేపు సమావేశము పెట్టండి మీ మంత్రులు కూర్చొని అందులో ఉన్న డబ్బును అదా చేసి మొత్తం రక్షిత మంచినీటి పథకాలని ఇవ్వవలసిన అవసరం ఉంది అని మనవిచేస్తున్నాను. ఇంకా బోర్స్ చెడి పోతున్నాయి వాటిని ఫ్లష్ అవుట్ చేయడానికి జిల్లా వారికి మొబైల్ వ్యాన్ లేదు దానికంటే ముందు టెక్నిషియన్స్‌ని అప్పాయింటు చేసి వాటిని బాగుచేసే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తముగా లేదని మనవిచేస్తున్నాను. వచ్చే రెండు మాసములలో ఏర్పడే మంచినీటి ఎద్దడిని ఏ విధంగా అధిగమించాలని ఆలోచన చేస్తే ప్రతిపాదన పంపిస్తే అవి సి.ఎస్.గారికి వచ్చే వరకు రూరల్ వాటర్ స్కీమ్‌కి సంబంధించినంత వరకు జిల్లా కలెక్టర్‌కి పంపించి ఆ పైప్స్ ఆర్డర్ చేసే వరకు వర్షం పడుతుంది మళ్లీ జూన్ జులై ఔతుందని తెలియజేస్తున్నాను. ఒకసారి సమావేశము ఏర్పాటు చేసి ఇప్పుడు మొత్తం డబ్బు ఖర్చుపెడతామని ఏప్రియల్, మే మాసములలో మొత్తం రాష్ట్ర వ్యాప్తముగా ఎవరైతే ప్రపోజల్స్ ఇచ్చారో సంబంధిత శాసన సభ్యులు వారికి ఈ డబ్బు కేటాయించి ఉపయోగించి చీఫ్ ఇంజనీర్‌కే అధికారాలు ఇచ్చి వెంటనే పైపు లైనులు ఒక్క నెలలో కొనిపించే శక్తి ఉందా అని ఆలోచన ఉందా అని అడుగు తున్నాను. శాసనసభ్యులు, ప్రజలు సిద్ధముగా ఉన్నారు పైపులను తెప్పించుకోండి. రాష్ట్రములో ఎంతో మంది డబ్బు పెట్టుకొని రక్షిత మంచి నీటి పథకం పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు అయినప్పటికీ కూడా ఈ కార్యక్రమాలు చేపట్టే పరిస్థితిలో ప్రభుత్వం లేదని మనవిచేస్తున్నాను.

అంతేకాదు రైతు కూలీలకు డ్రౌట్ రిలీఫ్ కి గడ్డి, ఫాడర్ గానీ వేరే జిల్లా ల నుంచి పంపిస్తున్నారు, డబ్బు కేంద్రం నుంచి రాలేదు, ఏమి చేశారో నిర్దిష్టమైన ప్రణాళిక కానీ నమ్మకం కానీ కల్గించే ఒక్క వాక్యం కూడా లేదని మనవి చేస్తున్నాను. ఈనాడు జిల్లాల నుంచి లక్షలాది మంది రైతు కూలీలు ఉపాధి కల్పన కోసం అటు ఇటు పరిగెడుతున్నారు ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు డ్రౌట్ రిలీఫ్ ప్రోగ్రాం క్రింద సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఒక ప్రణాళిక సిద్ధం చేస్తే వారికి ఉపాధి కల్గుతుంది, లేకపోతే ఈనాడు మనం చర్చ చేస్తే తద్దినం పెటినట్లే ఉంటుంది కానీ వారికి రిలీఫ్ ఇచ్చే కార్యక్రమం లేదని మనవి చేస్తున్నాను. వెంటనే ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టండి సంబంధిత శాఖలలో ఏ ఏ కార్యక్రమాలు తీసుకొన్నారో చెపితే మిగతా రాజకీయ పార్టీల వాళ్ల సూచనలు తీసుకొని కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. కరువు క్రింద కేంద్రం నుంచి రావలసిన డబ్బు మిగతా రాష్ట్రాలకు ఇస్తున్నాది కానీ ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వలేదు, ఒకసారి కేంద్ర టీం వచ్చి యింక్వరీ చేసిపోయింది అయినా కూడా ఈ రిలీఫ్ ఇంతవరకు ఏమీ ప్రకటించలేదు అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా సమరసింహారెడ్డి సమావేశాన్ని ఏ విధంగాను పెట్టబోతున్నారు కాబట్టి ఒక మాసములో కాబట్టి ఇప్పుడు ఉన్న కనీస రక్షిత మంచి నీటి పథకాలు, పైపు లైన్సు స్కీమ్ కి, ఎలక్ట్రిసిటీ మోటార్స్ లేని రక్షిత మంచి నీటి పథకాలకు వాటర్ మోటార్స్ ఇచ్చి నీరు వదిలిపెట్టి గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేయించి ఆ స్కీమ్ కనీసం ఒక నెలలో స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మీరు చివర మాట్లాడండి ....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- చివర ముందు అంటూ ఉండదు నేనూ ప్రజా ప్రతినిధినే నండి, ఆ తరువాత చీఫ్ విప్ నీ.

అధ్యక్షా, వినుకొండ నా నియోజక వర్గం అంటే గుంటూరు జిల్లా చివరలో ఉంటుంది, రాయలసీమకి ముఖ ద్వారంలో ఉంటుంది ఈ వినుకొండ ప్రాంతం. అధ్యక్షా, గుంటూరు జిల్లా, వినుకొండ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా గుర్తించమని చాలా సంవత్సరాలుగా చాలామంది సభ్యులు అడుగుతున్నారు. నేను గెలిచిన తరువాత నేనూ ప్రభుత్వాని కోరాను. ఉన్నతాధికారులూ, తదితరులూ కూడా ఆ ప్రాంతాలను పరిశీలించి అక్కడి ప్రజలు చాలా యిబ్బందుల నెదుర్కొంటూన్నారని గుర్తించారు. కలెక్టరుగారు కూడా రెకమెండ్ చేసి ప్రభుత్వానికి పంపించారు. అక్కడ వున్న 5 మండలాలలో 3 మండలాలు మరీ కరువు ప్రాంతాలుగా గుర్తింపబడ్డాయి. నా నియోజక వర్గాన్ని రెవిన్యూ మంత్రిగారిని సందర్శించమని కోరాను. 2మండలాలలో యస్.వి.సి, యస్.టి. లు వున్నారు. ఒకమండలం పూర్తిగా ట్రైబల్ ఏరియా. అక్కడ సుగాలీలు వుంటారు. వారికి త్రాగడానికి కూడా నీరు లేదు.

పొలాలకు నీరు లేదు. వారు చాలా యిబ్బందులు పడుతున్నారు. ఆ పరిస్థితులను రెవిన్యూ మంత్రిగారు తమ పర్యటనలో పరిశీలించారు. అప్పుడు వారు 5 మండలాలను దర్శించలేక పోయినా 3 మండలాలను దర్శించడం జరిగింది. అందులో ఒక రోజంతా ట్రైబల్ ఏరియాను చూశారు. వారికి కూడా ఆప్రాంతాల ప్రజలు పడే యిబ్బందుల చూసి బాధకలిగింది. కనుక నా ప్రాంత ప్రజల యిబ్బందుల గమనించి ఆ ప్రాంతాన్ని కూడా కరువు ప్రాంతంగా ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. వారు నాకు హామీ కూడా యిచ్చారు. నేను యిప్పుడు చీఫ్ విప్‌గాకాదు ఒక నియోజక వర్గ సభ్యురాలిగా వినుకొండప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించమని కోరుతున్నాను. రాయలసీమ, తదితర ప్రాంతాలు కరువు ప్రాంతాలు చాలా వున్నాయి. మెదక్‌జిల్లా సభ్యుడు శ్రీ చంద్రశేఖర్, రంగారెడ్డి సభ్యుడు శ్రీ విద్యాసాగర రావు, మహబూబ్‌నగర్ సభ్యుడు శ్రీ కిరణ్‌కుమార్ యింకా చాలామంది ఈ విషయమై మాట్లాడారు. నేను గుంటూరు జిల్లాగూర్చి మాట్లాడుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు. అది కరువు ప్రాంతం. కనుక ఆయన ఈ విషయంలో బాగా అవగాహన చేసుకున్నారు. ఆయన పార్లమెంటులో వున్నప్పుడు, యిక్కడకు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కూడా ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకుని 1992 అక్టోబరులో ముఖ్యమంత్రిగా ఎన్నికయినా, నవంబరు 1992లో ఈ విషయమై సంబంధిత అధికారులనూ, కలెక్టర్లనూ పిలిచి సమావేశం ఏర్పాటు చేసి నివేదికను తీసుకున్నారు. నివేదికను కేంద్ర ప్రభుత్వానికి కూడా అందజేశారు. ఎంత మంది ఎన్ని విధాలుగా పదే పదే ఢిల్లీ వెళతారని విమర్శించినప్పటికీ, ప్లానింగు బోర్డుసమావేశంలోనూ, ప్రధానమంత్రితోనూ ఈ విషయమై ఆయన మాట్లాడి, అక్కడ నుండే ఇందు నిమిత్తం నిధులు తీసుకు రావడానికి ప్రయత్నించారు, ప్రయత్నిస్తారు, ప్రయత్నించబోతున్నారు. అందుకువారికి నా ధన్యవాదాలు. శ్రీమతి శమంతకమణిగారు

(అంతరాయం)

శ్రీమతి శమంతకమణిగారు అనంతపురం గూర్చి చెప్పారు. శ్రీమతి సీతారామమ్మగారు రేపల్లె కూడా కరువు ప్రాంతం. ఇక్కడ తుఫాను పీడత ప్రాంతం. కొన్ని చోట్ల అతి వృష్టి కొన్ని చోట్ల అనావృష్టి వుంటుంది. ఈ విషయాన్ని మీరు గమనించాలి. ఆయా ప్రాంతాలను గుర్తించాలి. సీతారామమ్మ తరఫున మాట్లాడుతున్నాను. కారంపూడి కొన్ని మండలాలు, వినుకొండ, బెల్లంపల్లి మండలం లో అతి వృష్టి, అనావృష్టిలతో ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువ. ఆ ప్రాంత ప్రజలు అందుమూలంగా చాలా యిబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత తుఫాను వచ్చి జిల్లాలకుజిల్లాలే కొట్టుకు పోయాయి. అదృష్టం ఏమిటంటే ప్రభుత్వం మనుషులకే నష్టం జరుగుకుండా కాపాడింది. అది చెన్నారెడ్డిగారి హయంలో జరిగింది. అప్పుడు వారు ప్రపంచ బ్యాంకు నుంచీ కోట్లాది రూపాయల తీసుకు వచ్చేరు. గోదావరి జిల్లాలో గానీ, ఏలూరులో గానీ మీటింగు పెట్టినప్పుడు అది సక్సెస్ కావడానికి కారణాలు ఈ సమయంలో సహాయం చేయడమే. తుఫాను వచ్చినప్పుడు డ్రైనేజ్ సిస్టంను బాగు పరచడం, కాల్వల రిపేరు విషయానికి, రోడ్ల మరమ్మత్తులకు ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టి ఆయా ప్రాంతాల ప్రజలను కాపాడటమే. విదేశీ సహాయంతో చేపట్టబడిన స్కీమ్స్ గూర్చి ఉపగ్రాహంలో చూసి ఆయా ప్రాంతాలకు ప్రత్యేకంగా సహాయం చేయడం ద్వారా కూడా చేపట్టబడ్డాయి. అప్పుడు మంచినీటి సదుపాయాల కల్పన, తదితర సదుపాయాలూ చేపట్టారు. కరువు పీడిత ప్రాంతాలనూ, తుఫానుపీడిత ప్రాంతాలను గుర్తించి వాటికి

సహాయం అందించడంలో శ్రద్ధ వహించి, సత్వర సహాయ సహకారాలందించ వలసిందిగా నేను కోరుతున్నాను. మనమంతా గ్రామాల నుండి యిక్కడకు ఎం.ఎల్.ఏలుగా వచ్చినవారమే. దాదాపు 90 శాతం ఎం.ఎల్.ఏలు గ్రామ ప్రాంతాలకు చెందినవారే, ఆగ్రామ ప్రజల ఓటు ద్వారా గెలిచిన వారమే. ఏ కొద్ది మందో అర్బన్ ఏరియాలకు చెందిన వారూ, టౌన్స్‌కు చెందిన వారూ వున్నారు. కనుక గ్రామ ప్రజల బాధలను అర్థం చేసుకుని వారికి ఆయా ప్రాంతాలలో తగు సదుపాయాల కల్పనకు పూనుకోవాలి. కొన్ని ప్రాంతాలలో మంచినీటి కొరత అతి తీవ్రంగావుంది. ఉదాహరణకు ఒకసారి నేను ఒక ప్రాంతం వెళితే అక్కడ ప్రజలు నాకు త్రాగడానికి నీరు యిచ్చారు. బాగానే వున్నాయి. నేనప్పుడు యిక్కడ నీటి-కొరత అంటున్నారు బాగేనే వున్నాయి కదా అని అడిగాను. అందుకు వారు సమాధానంగా నా కోసం ప్రత్యేకంగా తెప్పించామనీ, ఆ నీరు దూర ప్రాంతం నుండీ తేవడం జరిగింపనీ చెప్పారు. అప్పుడు నేను చాలా బాధపడ్డాను. అక్కడి మహిళలు నీళ్ళు బహుదూరం నుండీ మోసీ మోసీ చేతులు కాయలు కచాయి, తలపైజుట్టు ఊడిపోయి వున్నారు. వారిని చూసిన నాకు చాలా బాధ కలిగింది. కొన్ని ప్రాంతాల ప్రజలకు అక్కడి నీరు త్రాగడం ద్వారా పళ్ళు పుచ్చిపోయి, గారపట్టి, అసహ్యంగా తయారవడం జరగడంతోబాటు, అంగవికలురైన పిల్లలూ వున్నారు, ప్రజలు 30 సంవత్సరాలకే 60 సంవత్సరాల వృద్ధులుగా తయారవడానికి కూడా అక్కడి నీరే కారణమని తెలిసి నేను చాలా బాధ పడ్డాను కనుక రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో, గ్రామాలలో ప్రజలు వర్షాభావంతో, తుఫాను పీడితంగానూ చాలా యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది అలాంటి పరిస్థితుల్లో వారిని కాపాడవలసిన బాధ్యత మనది. ఆయా ప్రాంతాలను సందర్శించి గైడ్ లైన్స్ ప్రకారం ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా పంచాయితీ శాఖ మంత్రినీ, ముఖ్యమంత్రిగారినీ కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలకు మోటార్లను సరఫరా చేయవలసి వుంది. కొన్ని చోట్ల రిపేర్స్ చేయవలసి వుంది. ఉప్పునీరు ఉన్న ప్రాంతాలలో మంచినీటి సదుపాయాలను కల్పించవలసి వుంది. కొన్ని చోట్ల ఆయా ప్రాంతాల ప్రజలనుండి కొంత డబ్బును యివ్వవలసిందిగా కోరుతున్నారు. అలా కాకుండా మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వమే డబ్బు సహాయం చేయాలనీ, ప్రజలను కాపాడమనీ కోరుతున్నాను. ఇంతే కాకుండా నీరు లేక ఎండిపోతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పొలాల్లో పొగాకు, మిర్చి ధాన్యం వేస్తారు. పూజ్యులైన శ్రీ బ్రహ్మానందరెడ్డి మూలంగా నాగార్జునసాగర్ ఉండడం వల్ల కొన్ని మండలాలలో మాగాణి భూమి ఉంది. కొన్ని ప్రాంతాల్లో మెట్టభూమి ఉంది కాలువలులేవు. మరి కాలువలు లేనిచోట ఇబ్బంది అంటే పొద్దుతిరుగుడుపూలు, ఆముదాలు, దోసకాయలు టమోట ఇట్లాంటివి కూడా వేస్తారు. కాలువల ఉన్న ప్రాంతాల్లో ఇంకోసమస్య ఏమిటంటే గత ప్రభుత్వంలో ఎక్కడ కాలువలు రిపేరు చేయకపోవడం వల్ల, ఆ కాలువలు పూడిక తీయకపోవడం వల్ల పైనున్న రైతులు క్రింద ఉన్న రైతులకు నీరు రానీయకపోవడం వల్ల కొన్ని కొట్లాటలు జరిగి ఒకళ్ళనొకళ్ళను చంపుకొనే పరిస్థితి ఉంది. నీరు రాకపోతే పంటలు అన్నీ ఎండిపోతాయి. రెండవ పంటకు నీరు ఇవ్వమంటారు. రెండవపంట వేసుకొంటారు. ఆ పంట కూడా పోతుంది. రిపేరు చేయమన్నప్పుడు కాలువలను ఎండపెట్టమంటే పోయిన సారి మాకు వర్షం పడలేదు ఇప్పుడు పంటలు వేసుకొంటామంటారు. రకరకాల సమస్యలు ఇక్కడ నుంచి ఉద్భవిస్తున్నాయి. కాలువలు

చాలా వరకు రిపేరు చేయగల్గారు. మొన్న ముఖ్యమంత్రిగారు రైటుకెనాలు, లెఫ్టు కెనాలకు కూడా 20 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లులో పెట్టారు. శ్రీ రోశయ్య గారి నాయకత్వాన ప్రజాప్రతినిధులు అనేక మంది ప్రతిపక్షనాయకులు ముఖ్యమంత్రిగారిని కలసి నప్పుడు ఆలోచన చేసిన వెంటనే 20 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. పనులు వెంటనే మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వాళ్ళు పాలు, పెరుగు, కూరగాయలు పట్టణాలకు తరలించడం వలన పుష్టికరమైన భోజనం చేస్తున్నాము. కూరగాయలు పండించడానికి నీరు అందక, పశువులకు నీరు అందక తోటి శాసన సభ్యులు చెప్పినట్లు ఆ పశువులను అమ్ముకొనే పరిస్థితి వాటి కలేబరాలను అమ్ముకోనే పరిస్థితి ఇబ్బందులు పడుతున్నారు హృదయ విదారకరమైన సంఘటనలు మనం చూస్తున్నాము. అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా రైతులకు విత్తనాలు వ్యవసాయ పనిముట్లు మత్స్య శాఖ ద్వారా పట్టు పరిశ్రమ ద్వారా వర్షం తక్కువ అయినప్పుడు పంటలు వేసుకోడానికి తర్ఫీదు ఇవ్వాలని వారికి కావలసిన పరికరాలు అన్ని కూడా అందించాలని అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా ఎక్కువ లోను కూడా వారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పటికి 53 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టిన సంగతి మీకు తెలుసు. నా వినుకొండ ప్రాంతంలో ఉన్నటువంటి ఒక శాసన సభ్యురాలుగా చెప్పగలను. ఇంకా చెప్పాలంటే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి పరిస్థితి త్రాగడానికి నీరు లేక పశువులకు నీరు లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. అదృష్టం ఏమిటంటే మంత్రిగారు హామీ ఇచ్చారు పన్నులు వసూలు చేయమని. శ్రీ కిరణ్‌కుమార్‌గారు ఏలాగుఅన్నారో నాకు అర్థంకావడంలేదు. బలవంతంగా వసూలు చేయడంలేదు. హరిజనులు, గిరిజనులు అని ఇక్కడ కులాల ప్రసక్తి లేదు. ప్రతి గ్రామంలో కూడా ఎవరైతే ఇబ్బంది పడుతున్నారో వారి అందరికి శిస్తు వసూలు ఇక ముందుకు ఇలాగే ఉండాలని వారికి కావలసినటువంటి సౌకర్యాలు గ్రామీణ వాతావరణం మెరుగుపరచడానికి కోసం కార్యక్రమాలు చేపట్టాలని, ఎవరైతే సభిక్షంగా ఉంటారో ఏపార్టీ అయినా సరే మన అందరిని గెలిపించారని ఆ ప్రజల తరఫున ఈ ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నాను. హెచ్చు నిధులను తీసుకొచ్చి అనేక బ్యాంకుల ద్వారా డ్రింకింగు వాటరు ఉపగ్రహం ద్వారా కానియండి అనేక పథకాలు కొత్తకొత్త స్కీమ్స్ చాలా ఉన్నాయి. విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు తెస్తున్నారు కరువు ప్రాంతాలలో హెచ్చునిధులు ఇవ్వాలని మీ ద్వారా ప్రధాన మంత్రిని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో పుట్టి పెరిగిన తెలుగు బిడ్డగా ప్రధాన-మంత్రి వారు ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎన్ని విమర్శలు వచ్చినా నిలదొక్కుకొని ఎంతో చాక చక్యంగా ఎంతో చక్కగా మన రాష్ట్రానికి హెచ్చు నిధులను ఇచ్చి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు రాయలసీమ ప్రాంతంలో గెలిచినప్పటికి రాయలసీమకే ఎక్కువ నిధులను ఇస్తున్నారని కాకుండా ఇతర జిల్లాల వారికి ఈ రాష్ట్రం అభివృద్ధికోసం ఈ రాష్ట్రంలో కరువు ప్రాంతాలను బాగా అభివృద్ధిచేసే దానికి కోసం హెచ్చు నిధులను ఇస్తారని ఆశిస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు లోగడ చాలా కార్యక్రమాలు అంటే అధికారులు ద్వారాను ఢిల్లీలో వాళ్ళు చేసినటువంటి కార్యక్రమాలు ఇకముందు కూడా ఎక్కువ చేస్తారని భావిస్తున్నాను. రెవెన్యూమంత్రిగారికి కరువు అంటే వారికి ఒక్కరికే సంబంధించిన సబ్జెక్టుకాదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటుద్వారా కూడా ఏన్నో కార్యక్రమాలు చేయవచ్చు, గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీమతి లక్ష్మీదేవిగారు కూడా

ఉంటే బాగుండేది. వారు దయచేసి ఆలోచించి గ్రామీణాభివృద్ధి కోసం కృషి చేయాలని, అలాగే పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఎక్కువ నిధులను కేటాయించి వాళ్ళ బాధలను అర్థంచేసుకొని సత్వరమే చర్యలు గైకొని ఈ ప్రాంతాన్ని అంతా అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పి ఆశిస్తూ మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఒక విన్నపం. ఈ మైకు ప్రతిధ్వనిస్తుంది మునపటి మాదిరిగా మైకు వినపించడంలేదు.

చైర్మన్:- ఓంకార్‌గారు చాలా మంది సభ్యులు మాట్లాడాలి. తరువాత ...

శ్రీ ఎం. ఓంకార్:- ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అయితే అనావృష్టి లేకపోతే అధిక వృష్టి వరదలు, తుఫానులు సగటున సంవత్సరానికి ఇప్పటి ధరలలో, 2 వేల కోట్ల రూపాయలు నష్టంమనకు సంభవిస్తున్నది. ఒక్కొకసారి 3 వేలు, 4 వేలు, కోట్ల రూపాయలు దాకా ఈ నష్టం పోతుంది. ఈ ప్రభుత్వం మనకు ఇచ్చినటువంటి దాంట్లో చాలా సూపర్‌ఫిషియల్‌గా వ్యవహారించారు లోతులోకి వెళ్ళలేదు. ఈ సమస్యమొక్క తీవ్రతను గుర్తించినట్లు నాకు అనిపించడంలేదు. మొదట నుంచి చూస్తూ వస్తున్నాము తరుచు వరదలకు దుర్భిక్షా స్థితికి గురిఅవుతున్నాయి. శాశ్వతంగా ప్రకృతి విపత్తుల నుంచి దీనిని బయటకు తీయడానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. భారీ ప్రాజెక్టులు లేక మొత్తం నీటివనరులు ఏరకమైనవి అయితే తీసుకోవాలి. వీటి గురించి 10, 20 సంవత్సరాలో ఎన్ని సంవత్సరాలో పూర్తి చేస్తారో ఒక పథకం ప్రకారం రండి. దీనికి ఎంత డబ్బు అవుతుందో కేంద్ర ప్రభుత్వం నుంచి కాని ప్రపంచ బ్యాంకు నుంచి కాని ఇతర విదేశీ సంస్థల నుంచి రాబట్టండి. ఇక్కడ ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు అస్థి పన్ను సర్‌చార్జీ అనండి ఇకటి వేసి దాని ప్రకారం పథకం పూర్తిగా అమలుచేయండి అని మొదట నుంచి మొత్తుకొంటూ వస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే కొంతమంది ముఖ్యమంత్రులు ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులకు సంబంధించినది అంటున్నారు. మరి కొంతమంది చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు అంటారు. ఇది ఎలా తయారు అయింది ఇవాళ ఒక అవగాహన లేకుండా గుడ్డిఎద్దు చేలో పడ్డట్లుగా ప్రభుత్వం పోతున్నది. కరువు దుర్భిక్షం, తుఫాను, వరదలు భీభత్సం నుంచి రాష్ట్రాన్ని రక్షించడానికి అవగాహన లేకపోవడం నేను చెప్పడానికి బాధపడుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో కరువుతీవ్రతను గురించి ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి లెక్కలు వరంగల్లు జిల్లాకు సంబంధించినంత వరకు పశుగ్రాసం కొరతలో వరంగల్లు జిల్లా ఒకటి ఉన్నది. కరువు గురించి రికమెండు చేసిన జిల్లాలో మాత్రం వరంగల్లు జిల్లాలేదు. మా జిల్లా సమీక్షా మండలి సమావేశంలో అందరం చెప్పాము. వరంగల్ జిల్లాలో 50 మండలాలలో 40 మండలాలు కరువు వాతకు గురిపడి ఉన్నాయి. నానియోజకవర్గంలో 7 మండలాల్లో 2 మండలాలు తప్ప 5 మండలాలు కరువు ప్రాంతగా ఉన్నది. పరిస్థితి తీవ్రతను చూడండి అని మొత్తుకొంటున్నాము. ఇక్కడికి వచ్చేటప్పటికి తీవ్రతను ఎవరూ గమనించడం లేదు. కరువు తీవ్రత ఉండగానే గత 5, 6 సంవత్సరాలుగా పేరుకుపోయినటువంటి యొక్క నీటితీరువా కానియండి, ఇతర రకాల శిస్తు కానీయండి ఒక్కసారే మీదపడి వసూలు చేయడం,

బ్యాంకు రుణాల వైఖరి నిర్బంధంగా వసూలు చేయడం, పశువులను జప్తుచేయడం ప్రజలను నానారకాలుగా ఇబ్బంది పాలుచేయడం జరుగుతున్నది. మేము అందర్శం మొత్తు కొన్నప్పటికి కూడా వారు ఆగేటటువంటి పరిస్థితి లేకుండా ఉన్నది. చివరికి ఆస్తులు అమ్ముకొని అప్పులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరంగల్లు జిల్లాను కరువు ప్రాంతంగా ఐడింటిఫై చేయండి. దానిని కరువు జిల్లాగా పరిగణించండి. 50 మండలాల్లో 40 మండలాలు ఉన్నాయి. అందులో నా నియోజకవర్గంలో 7 మండలలో 5 మండలాలు కరువు వాతకు గురి అయి ఉన్నవి. నిర్బంధ వసూళ్లను మాత్రము ఆపేయండి. 6-00
వాయిదాలలో ఇస్తారు. అదీ దాని పరిస్థితి. ఇకపోతే మంచినీళ్లకాడికి వచ్చేటప్పటికి సా
మొన్ననే మా జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జరిగినప్పుడు, ప్రత్యేకంగా మంచినీటి కోసమే సమావేశం జరిగింది. ఆ సమావేశములో ఇచ్చినటువంటి వివరణలు అన్నీ చూసిన తరువాత కనీసం తక్షణం ఆదుకొనేటటువంటి దృష్టితో అంచనా వేస్తే రు. 12 కోట్లు అవసరం వచ్చింది. మా జిల్లా ఇన్‌ఛార్జి మినిస్టర్‌గారు ఉన్నారు, మా జిల్లా మంత్రులు అంతా ఉన్నారు, కలక్టరు, అందరు ఉన్నారు. అడిగాము, అయ్యా, ఇంతసేపు పొద్దుటి నుంచి కూర్చుని చర్చించాము బయటకు వెళ్లిన తరువాత మా ఊరికి ఏమైనా ఒక బోర్ ఇస్తారా, లేకపోతే బావి ఇస్తారా అని ఎవరైనా అడిగితే ఏమి చెప్పాలి అంటే మన దగ్గర ఒక్క పైసా లేదని చెప్పండి అన్నారు. ఇదీ పరిస్థితి. అవసరాలు ఉన్నాయి. మంచినీళ్ల కొరత ఇంత తీవ్రమవుతున్నది. పెద్ద వివరాలు అక్కరలేదు. అందరు సభ్యులు వివరించారు. ఈ తీవ్రతను తట్టుకోడానికి ఎట్లా? బోర్స్ ఉన్నాయి. కాగితాల మీద వేల సంఖ్యలో ఉన్నాయి. మా అంచనా ప్రకారం 40 శాతం అవుట్ ఆఫ్ ఆర్డర్. అందులో కొన్ని శాశ్వతంగా పనికి రాకుండా పోయాయి. మరికొన్ని కొద్దిపాటి రిపేర్ చేస్తే అవుతాయి. మరికొన్ని ఫ్లష్ ఔట్ చేయవలసి ఉంటుంది. మరి ఈ రకమైనటువంటివి ఉంటే స్టాఫ్ ఏమైనా ఉందా అంటే చాలా బాధ వేస్తోంది. నాలుగైదు మండలాల పేరు ఒక మెకానిక్‌ను పెడతారు. అతనికి సైకిల్ తప్పఇంకో వాహనం లేదు. ఈ పనిముట్లు ఎక్కడి నుంచి తీసుకువెడతాడు? ఈ విషయం పోనీ జిల్లా వ్యాప్తంగా ఏదయినా వెహికిల్ ఇచ్చి మంచి మెకానిక్‌ను పంపుతారా అంటే పంపరు. అందులో కూడా ఒక పెద్ద చిక్కు ఏమి వస్తుంది అంటే అక్కడ ఐ.టి.డి.ఎ.ది కొంత బాధ్యత. లేకపోతే పంచాయితీ రాజ్‌ది కొంత బాధ్యత. లేకపోతే ఐ.డి.సి వారిది కొంత. ఎవరిది అన్నది ముగ్గురు పొత్తుల సంసారముగా తయారయి ఎవరూ పట్టించుకోకుండా మొత్తం వెడిపోతోంది. ఆచరణలో జనానికి చాలా నష్టం కలుగుతోంది. అందుకని నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే మీరు ఇక్కడ ఇందులో ఏదయితే డబ్బు కేటాయించారో మంచినీళ్లకు అది సరిపోదు. ఒక్క వరంగల్ జిల్లాకు రు. 12 కోట్లు కావాలని అన్నప్పుడు దానిని బట్టి మీరు ఊహించుకోండి దాని తీవ్రత ఎంత ఉందో? అదే విధంగా మాకు ఫ్లోరైడ్ కంటెంట్ పెరుగుతూ ఉంది. నా నియోజకవర్గంలో మూడు గ్రామాలలో, రేబెల్లి, ఇటికాలపల్లిలో చాలా తీవ్ర స్థాయిలో ఉంది. గూడూరు మండలములో ఒక తండాలో ఉంటే ఆ తండాను ఫ్లోరైడ్ కంటెంట్ నీరు తగలకుండా వేరే మంచినీటి ఏర్పాటు చేసి అక్కడ మాత్రం ప్రమాదం తప్పించి. అట్లాగే మన మాంధాటి నర్సింహారెడ్డిగారు, మున్సిపల్ శాఖ మంత్రిగారి నియోజకవర్గంలో బొద్దుచింతలపల్లి గ్రామం ఉంది. దానికి కూడా ఏర్పాట్లు లేవు. ఇట్లా చాలా గ్రామాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో పెరిగినట్లుగా అది పెరగకుండా త్వరపడి జాగ్రత్త తీసుకోవాలని మీకు మనవి చెస్తున్నాను.

బోర్‌వెల్స్ విషయంలోకి వచ్చేసరికి ఇక్కడ ఒక చిక్కు వస్తోంది. మన దగ్గర బోర్స్ వేస్తూ పోతున్నాము. ఈ బోర్సులో చాలా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది ప్రైవేటు ఏజన్సీలకు ఇస్తున్నాము. డిపార్ట్‌మెంట్ బోర్స్ చాలా తక్కువ ఉన్నాయి. ఈ ప్రైవేటు వారు ఏమి చేస్తున్నారు అంటే — జియాలజిస్టులు పాయింట్ చెప్పడం వరకే. బోరు వేసిన తరువాత తగినంత లోతున వేస్తాడో లేదో, సరిగా ఉందో లేదో చెక్ చేసేదానికి వీలు లేనే లేదు. ఎవరూ రావడం లేదు. కాబట్టి అతను ఏమి చేస్తాడు, లోతు తక్కువ వేస్తాడు. కొద్దిగా నీరు పడగానే ఉడటేక్కుని బయటకు పోతున్నాడు. ఈ కేసింగ్ పైప్స్ కూడా సరిగా లోతుకి వేయడం లేదు. ఇంకా దానిలో బాల్ అనండి, వగైరా అనండి, అది కూడా వేయడం లేదు. ఎంత డిఫెక్ట్‌గా ఉంటుంది అంటే కొన్ని బోర్స్ వేసిన వారం రోజులలో ఫెయిల్ అవుతున్నాయి. ఫెయిల్ ఎందుకు అవుతున్నాయి? ఏమైనా అండర్ గ్రౌండ్ వాటర్ వారం రోజులలో ఎగిరిపోయిందా? అండర్‌గ్రౌండ్ వాటర్ లెవెల్ తగ్గుతుంది అనేది అంగీకరిద్దాము. కాని బోర్ వేసిన వారం రోజులలో తరిగిపోయే వాటర్ ఏమిటి? వేల కొలది రుపాయలు పోతున్నాయి. హారహరా అవుతున్నాయి. ఈ విషయములో చాలా అవినీతి చోటు చేసుకున్నది. చెప్పడానికి వీలులేనటువంటి కుంభకోణాలు జరిగిపోతూ ఉన్నాయి. దీనిని ఎలారెక్టిఫైచేస్తారు, ఎట్లావేస్తారు అది చాలా తీవ్రంగా ఆలోచించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఇరిగేషన్ బోర్స్ కూడా ఈ కరువును తట్టుకొనడానికి. ఇరిగేషన్ బోర్స్ గురించి ఒక్క వరంగల్లు జిల్లాలో నా నియోజకవర్గంలో 300 పాయింట్స్ ఫీజిబిలిటీ సెలక్ట్‌చేసి ఉన్నాయి జియాలజిస్టులద్వారా ఇరిగేషన్ బోర్స్‌కి. ఈ 300బోర్స్ వేయమంటే ఎ.పి.ఐ.డి.సి.వారు ఏమంటారు అంటే మా దగ్గర డబ్బులేదు. స్టాఫ్ లేదు అంటారు. కలక్టర్‌ని అడిగితే ఏమి చేద్దాము అంటారు. ఎవరిని అడగాలి ఇక? ట్రయిబల్ ఏరియాస్‌లో ఐ.టి.డి.ఎ. వారిని అడిగితే మా దగ్గర డబ్బులేదంటారు. స్టాఫ్ లేదంటారు. అందరి పొత్తులో జరుగుతున్న పరిణామం ఏమిటి? వాన్ దుర్భిక్ష పరిస్థితిలో అయినా కొద్దోగొప్పో ఏదైనా సాగుచేసుకోడానికి ఉపయోగపడేటటువంటి ఇరిగేషన్ బోర్స్ లేకుండా పోతున్నాయి. దయచేసి వాటిమీద ఏదయినా కరువు నివారణ చర్యలలో దానిని ఒక ప్రత్యేకమయిన భాగంగా చేసుకొని దానిని త్వరగా పూర్తిచేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మంచినీళ్ల బావికాడికి వచ్చేటప్పటికి నాదిఒక సూచన ఉంది. అన్నిచోట్ల బోర్స్ వేయలేము. బోర్స్‌వేసే చోట్ల వేయండి. పెద్ద పెద్ద ఓపెన్ వెల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. ఓపెన్ వెల్స్‌లో నీళ్లు రానప్పుడు ఇన్‌వెల్ బోర్స్ వేసుకోవచ్చు. కాని ఈ బోర్ వేసిన మరుక్షణం చెడిపోయిన తరువాత ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. ఇదిగాక తండాలలోను, చిన్నచిన్న వాడలలోను, తెలంగాణా ప్రాంతములో ఒక ఆచారం ఏమిటంటే చేదబావులు పెట్టుకోవడం, ఆ చేద బావులకు ఎంత అవుతుంది? రు.800, రు.1000, ఎక్కువలో ఎక్కువ రూ.1500 అవుతుంది. ఆ రకంగా వేసుకొని ఆ చేద బావులు, వేసవికాలములో ఆపద గడిచేదాకా ఉంటుంది. అటువంటి దానికి కూడా మీదగ్గర ప్రొవిజన్ పెట్టుకోండి. లేకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. ఇక చివరి విషయం వచ్చేటప్పటికి ఈ కరువుగా డిక్లేర్ చేయడానికి సప్తసూత్రాలు ఒకటి మాకు ఇచ్చారు. దుర్భిక్ష ప్రాంతాలుగా ఐడెంటిఫై చేయడానికి త్రిసూత్రాలు ఇచ్చారు. ఇవి ఈనాటి పరిస్థితిలో పనికిరావు. అయితే మీరు 14 డిశంబరు, 93న ఒక కమిటీని వేశారు, వీటిలో ఏమైనా మార్పులు చేయాలని,

నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఈ కమిటీ ఎన్నాళ్లకు మీకు రిపోర్టు ఇస్తుంది? మన శాసన సభ కాలం ముగిసిన తరువాత, మళ్లీ కొత్త ఎలక్షన్స్ వచ్చిన తరువాత ఇస్తారా? మీరు మూడునెలల పరిమితి పెట్టండి. ఇవన్నీ చర్చించేది, పైగా కొత్తగా చేసేది ఏమి ఉంది. ఎక్స్‌పెరిమెంట్ చేసేది ఏమి ఉంది, ఊళ్లలోకి పోయేది ఏమి ఉంది? వెనుకటి బ్రిటిష్‌వారి కాలములో పెట్టిన ఫేమిన్‌కోడ్ కాని ఇలాంటివి అన్నీ ఇప్పుడు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఈనాటి జీవనప్రమాణం స్థాయి వేరు. ఈనాటి ఆర్థిక, పంటల పరిస్థితి వేరు. ఆనాటి పంటల పరిస్థితి వేరు. ఈనాటి కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ వేరు. ఆనాటి కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ వేరు.. కాబట్టి, ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు మీరు చాలా మార్పులు చేయాలి. దీని విషయములో మూడునెలల్లో రిపోర్టు వచ్చేటట్లుగా చూడాలని నేను కోరుతున్నాను. మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ కె. సాయిరెడ్డి:- తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇంతవరకు సభ్యులు మాట్లాడినవి రిపీట్ చేయకుండా నేను నాలుగైదు విషయాలు చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా ఇప్పుడు ఓంకార్‌గారు చెప్పినట్లుగా రెండు సంవత్సరాల నుంచి మనము ఈ ఫేమిన్ కోడ్. ఈ డ్రౌట్‌కు సంబంధించిన ఈ నిబంధనలు పున:పరిశీలన చేసి ఎప్పుడో బ్రిటిష్‌ప్రభుత్వం వారు పెట్టిన వాటిని మార్చి ఇప్పటి పరిస్థితులకు అనుగుణ్యంగా కొత్త నిబంధనలు పెట్టాలని కోరుకున్నా చాలా ఆలస్యంగా అయినా మంత్రిగారు మన్నించి డిశంబరులో కమిటీ వేసినందుకు ధన్యవాదాలు. కాని అప్పుడే జనవరి అయిపోయింది. ఫిబ్రవరి అయిపోయింది. మార్చి నాల్గవ తారీఖు. మరి ఇప్పుడు వారు అన్నట్లుగా ఈ కమిటీ రిపోర్టు అసలు ఇప్పటికి ఒక సిటింగ్ అయినా అయిందా? దీనికి టైమ్ లిమిట్ పెట్టి ఒక మాసం రోజుల లోపు వారు ఏమైనా చేసి – మరి ఇదివరకే ఎన్నో రిపోర్టులు వచ్చాయి. రెండు మాసాలనుంచి కూడా ఉన్నతాధికారులను జిల్లాలకు పంపుతున్నారు. మాకు రిలీఫ్ కమిషన్‌గారు స్వయంగా వచ్చారు భిడేగారు. అంతకుముందు మా జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అప్పారావుగారు వచ్చారు. ఇటీవల ప్రిన్సిపల్ సెక్రటరీ మునివెంకటప్పగారు వచ్చారు. ఇంతమంది వచ్చి రిపోర్టులు ఇచ్చిన తరువాత ప్రభుత్వం మాకు ఏదైనా మేలు చేస్తుందని ప్రజలు ఆశిస్తూ ఉంటే ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో ఒక్క మండలమును కూడా కరువు మండలముగా ప్రకటించకపోవడం చాలా విచారకరమైన విషయమని చెప్పి తమరిద్వారా మనవిచేస్తున్నాను. ఆగష్టు, సెప్టెంబర్‌లో సెషనప్పుడు నేను కోరాను. ఇప్పుడంటే ఎండాకాలములో ప్రవేశించాము. అయ్యా గ్రామాలలోకూడా చాలా ప్రాంతాలలో మంచినీటి కొరత ఉంటుంది. ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లో కనీసం పరిశీలన చేయండి. నిజంగా కరువు ఉన్న ప్రాంతాలను ఐడెంటిఫై చేయండి అని కోరినప్పుడు ప్రభుత్వం స్పందించలేదు. దానికి విచారం వ్యక్తం చేస్తున్నాను. అప్పుడే కనుక ఉన్నతాధికారులను నిజంగానే పరిశీలనకు పంపి రిపోర్టు తెప్పించి ఉంటే ఈవేళ ప్రతిఒక్కరు మా జిల్లా, మా మండలం, మా నియోజకవర్గంలో కరువు అనే పరిస్థితి రాకపోవు. నిజమైన కరువు మండలాలుగా అప్పుడు మనము గుర్తించే అవకాశం ఉండేదని నేను మనవి చేస్తున్నాను. ఇకపోతే ఇప్పటికైనా ఆ కమిటీ రిపోర్టు ఎప్పుడు ఇస్తారు? పోతే ప్రిన్సిపల్ సెక్రటరీలు జిల్లాలలో పర్యటించి ఇచ్చిన నివేదికలు ఆధారంగా మీరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తారా? ఎప్పుడు ప్రకటిస్తారో దయచేసి మంత్రిగారు స్పష్టముగా

చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి పర్యటన నా నియోజకవర్గములో వచ్చే 20వ తేదీన ఉంది. అక్కడ మూడు సంవత్సరాల నుంచి 5 మండలాలలో తీవ్రమైన దుర్భిక్షం ఉంది. గత సంవత్సరం ఒక తీవ్రమైన అన్యాయం జరిగింది. ప్రక్కన ఉన్న వరంగల్లు జిల్లా హసన్‌పర్తి మండలంలో, మన పి.వి.రంగారావుగారి నియోజకవర్గములో, చెరువు నిండా నీళ్ళు, శ్రీరాంసాగర్ నీళ్ళు ఉంటే ఆ మండలాన్ని కరువుగా డిక్లేర్ చేసి ప్రక్కన అయిదు కిలోమీటర్లు దూరములో ఉన్న ప్రధానమంత్రిగారి స్వగ్రామంలోని చెరువులో చుక్కనీరు లేకపోతే 200 ఎకరాల బత్తాయితోట ఎండిపోతే మరి అక్కడ డ్రౌట్‌గా డిక్లేర్ చేయలేదు. మేము ఎట్లా చెప్పుకోవాలి. అక్కడి పరిస్థితులను ఎట్లా తట్టుకోవాలి. ఉత్తర తెలంగాణా జిల్లాలలో ఉన్న శాంతిభద్రతల పరిస్థితి మీకు తెలియనిది కాదు. ప్రభుత్వం దీనిని ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. అక్కడ తీవ్రవాద కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఉన్నప్పుడు మారుమూల ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం అని చెప్పి మూడు నాలుగు జిల్లాలలో కార్యక్రమం తీసుకున్నారు. అందులో మేము ఎక్కువ మారుమూల గ్రామాలలో ఉన్నాము. మరి ఈ తోటలు ఎండిపోతూ ఉంటే మళ్లీ తోటలు పెట్టడానికి అవకాశం ఇవ్వడం కాని, అప్పులు ఇవ్వడం కాని చేయాలి. ఒక
6–10 సా మంచి ఉదాహరణ చెపుతాను. అధ్యక్షా, ఒక ఉదాహరణ చెప్తాను. నా నియోజకవర్గంలో భీమదేవరపల్లి మండలంలో, ముల్కనూరు గ్రామంలో ఒక పెద్ద కోఆపరేటివ్ బ్యాంక్ ఉంది. కోట్లాది రూపాయల పంట రుణాలను బావులు త్రవ్వుకోవడానికి, ట్రాక్టర్స్ కొనుక్కోడానికి రైతాంగానికి ఇస్తూ, ఈ విధంగా సేవ చేస్తున్నది. మన శాసనసభలో చాలా మంది కూడా చూసారు. 30 – 35 సంవత్సరాల నుండి 90, 95 శాతం కలెక్షన్స్ రైతులు చాలా కష్టపడి వ్యవసాయం చేస్తూ, అప్పులు కడుతూఉంటే, ఈ సంవత్సరం మాత్రం 20 శాతం కలెక్షన్స్ కూడా కాలేదని ఇదొక ప్రధానమయిన నిదర్శనము. 30 సంవత్సరాల నుండి రైతులు కడుతూ, ఈ సారి 20 శాతం కూడా వసూలు కాలేదంటే, కరువు ఎంత ఉందో తమరు దయచేసి గమనించాలని కోరుతున్నాను. మాదగ్గర 6 మండలాలలో భీమదేవరపల్లి, ఎల్కదుర్తి, హుస్నాబాద్, సైదాపూర్, కోయాడ, చిగురుమామిడి మొదలైన మండలాలలో 27 వేల కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్స్, పర్కులేషన్ ట్యాంక్స్ తీసుకోవడానికి మా జిల్లా యంత్రాంగం ఒక మంచి కార్యక్రమం తయారుచేసి మన రాష్ట్ర ప్రభుత్వంద్వారా, ప్రధానమంత్రిగారు పెద్దపల్లికి వచ్చినప్పుడు, పార్లమెంట్ సభ్యులు వెంకటస్వామిగారు అందించడం జరిగింది. దానిని రిలీఫ్ కమీషనర్‌గారు చూస్తున్నారో, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌వారు చూస్తున్నారో, ఎవరు చూస్తున్నారో నాకు తెలియదు, ఎవరయినా దానిని పర్సుయేట్‌చేసి ప్రధానమంత్రి ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఇవ్వడం జరిగింది కాబట్టి తొందరగా దానిని మంజూరు చేయించి, ఆ క్రార్యక్రమం మొదలు పెట్టించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఉన్న దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరదకాలువకు ముఖ్యమంత్రిగారు రు. 147 కోట్లను మంజూరు చేయడంజరిగింది. ప్రధానమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. కానీ ఈ సంవత్సరం బడ్జట్‌లో రు. 12 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది కనీసం ల్యాండ్ ఎక్విజిషన్‌కి కూడా సరిపోదు అని మనవిచేస్తున్నాను. అది కేవలం ఫస్ట్ ఫేజ్ మాత్రమే 42 కి.మీ. మాత్రమే. ఇది ఇంకా జనగాం, గనపవరం, నల్గొండ జిల్లా రామన్నపేట, ఆలేరుదాకా వచ్చే కార్యక్రమం ఉంది. దాదాపు రు. 1500 కోట్లు ఉంటే, కేంద్రప్రభుత్వ

సహాయాన్ని అర్థించలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రు. 1500 కోట్లు ఖర్చుపెట్టి ఆ ప్రాజెక్టు పూర్తిచేసే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. అక్కడ కేంద్రప్రభుత్వ నిధులను కోరుతూ ఈ సంవత్సరం బడ్జెట్‌లో కనీసం రు. 100 కోట్లయినా ఆ ప్రాజెక్టుకి కేటాయించాలని కోరుతున్నాను. అప్పుల వసూలుగురించి చెప్పినప్పుడు మొన్న గత సమావేశంలో ఎలక్ట్రిసిటీ బోర్డు బకాయిలు గురించి ప్రశ్న వచ్చినప్పుడు, రాష్ట్రంలో ఉన్న ఎలక్ట్రిసిటీబోర్డు బకాయిలు రు. 436 కోట్లయితే, రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది రైతాంగం కేవలం రు. 29 కోట్లు బాకీ ఉంటే, ఈనాడు గ్రామాలలో, మండలాలలో అనావృష్టి ఉంటే, రైతులకు సంబంధించిన కరెంట్ ఫ్యూజులు పీకేయడం, మేము రైతు ప్రతినిధిగా ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదు. ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా రెవెన్యూ మంత్రి గారిని, రోశయ్యగారిని కోరుతున్నాను. ఈనాడు సీనియర్ ఇండస్ట్రియలిస్టులు ఒక్కొక్కరూ రు. 10 కోట్లు, 15 కోట్లు బకాయి ఉంటే వారు సుప్రీం కోర్టు వరకూ వెళ్లి లక్షలు ఖర్చు పెట్టి స్టే తెచ్చుకుంటూ ఉన్నారు. కానీ రు. 500, 600 బాకీ ఉన్న రైతుల కరెంట్ ఫ్యూజులు తీసివేస్తూ ఉంటే మాకెంతో సిగ్గుచేటుగా ఉందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. కనీసం కరువు పీడిత మండలాలలో, విద్యుత్ బిల్లులు, కోఆపరేటివ్ లోన్స్ మీద వడ్డీ మాఫీ చేయాలని, జప్తులు చేయకూడదని మనవి చేస్తున్నాను. వారంతా మా బ్రతుకు మేంబ్రతుకుతామని కోరుతూంటే ఇలా చేయాకూడదని నా అభిప్రాయం. మా జిల్లాలో ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు మానసిక వేదనకుగురయి ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుకు పంట పండితే సక్రమంగా రుణాలు చెల్లించే అలవాటు ఉంది. ఈనాడు ఇండస్ట్రియలిస్టులకి కోట్లాదిరూపాయలు లోన్స్ ఇచ్చి సబ్సిడి ఇచ్చినావారు స్థాపించకపోతే దాని రివైవల్ కోసం వడ్డీలు మాఫీ చేస్తూ, మళ్లీ అప్పులు ఇస్తూ ఉంటే, ఇక్కడ కనీస వడ్డీ మాఫీ చేయండి. మాకు ఇది రీషెడ్యూల్ చేయండనీ, మాకు మళ్లీ అప్పులు ఇవ్వండని రైతాంగం కోరుతూఉంటే, ప్రభుత్వం పరిశీలించకపోవడం తీవ్రంగా భావించాలి. చాలా మంది రైతు బిడ్డలం. అలాంటి మనం శాసనసభ్యులుగా ఎన్నికయిన తరువాత రైతులను మర్చిపోవడం న్యాయం కాదు. రైతుల విషయంలో తీవ్రంగా స్పందిచాలని కోరుతున్నాను. ఇంతకుముందు ఎక్కడో ఎప్పుడో కరువుతీవ్రత ఉండేది. కాని కంటిన్యూస్‌గా 3 సంవత్సరాలు కరువు మూలంగా, మంచినీరుకు, ఇబ్బందై లక్షలాది మంది తమ పశువులను అమ్ముతూ ఉండడం చూశాము. విద్యాసాగరరావు అల్కటీరును అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కాని నాకు అనిపించేది ఏమంటే అల్కటీరు ఉండడంవల్ల ఆ పశువులను అమ్ముకొన్నవారికి ధర లభిస్తోంది. లేకపోతే ప్రభుత్వం ఆ పశువులను కొంటుందా? చాలా మంది రైతులు తమ పశువులను అమ్ముకొని వలసపోతూ ఉంటే ఈ విషయమై తీవ్రంగా స్పందించవలసిన అవసరం ఉంది. మంచినీటి సమస్యపై శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. 50 శాతం నిధుల నుండి ఎక్కువ డబ్బు ఈ మంచినీటి పథకాలకే శాసనసభ్యులు వినియోగిస్తున్నారు. మంత్రి శ్రీనివాస్‌గారు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులుగా అన్నప్పుడు హామీ ఇచ్చారు 50 శాతం ఇస్తామని. ప్రభుత్వం ఒప్పుకుంది. ఈ రోజు 50 శాతం నియోజకవర్గానికి ఇవ్వవలసిఉంది. అసలు ఎంత ఇస్తారు? మాకలెక్టర్ మేముఇచ్చిన 50 శాతం మాత్రమే విడుదల చేశారు. కానీ ప్రభుత్వం నుండి కొద్ది డబ్బు మాత్రమే వచ్చింది. దాన్ని కొంచెం, కొంచెం మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని చెప్పున్నారు. రాష్ట్రంలో నియోజకవర్గ

నిధులక్కు సప్లిమెంట్‌చేయడానికి 50 శాతం గ్రాంట్ ఇవ్వవలసిన దానిని క్లియర్‌గా చెప్పాలి. సమావేశాలయిన తర్వాత మేమంతా గ్రామాలకు వెళితే వారంతా మమల్ని ప్రశ్నిస్తారు. ఈ రోజు రు. 40,000 లు ఒక సబ్‌మర్సింగ్ మోటార్ స్వయంగా కొంటే, రు. 15, 20 వేలకన్నా ఎక్కువ కాదు. కొద్ది మంది సప్లయి చేసేవారి వద్ద నుండి కొంటే ఇబ్బంది కలుగుతుంది. చాలా సమయం అవుతుంది, కాబట్టి కలెక్టర్లకు జిల్లా యంత్రాంగ స్థాయిలో ఐ.ఎస్.ఐ. మార్క్ ఉన్న వాటికి చీఫ్ ఇంజనీర్ అప్రూవ్డ్ రేటు కాంట్రాక్ట్ ఉన్నవారి వద్ద కలెక్టర్లు కొనే అధికారం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఈనాడు ఎవరో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనవసరంగా కొన్నారని డీసెంట్రలైజ్ ఉన్నదానిని సెంట్రలైజ్ చేశారు. చీఫ్ ఇంజనీర్ అనుమతి అవ్వాలి. దీనిని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. బోర్‌వెల్స్‌కి ఎక్కువ నిధులు కేటాయించాలి. పేదవారికి, పెన్షన్ పొందేవారికి కనీసం కుటుంబంలో కొడుకులు లేనివారికి, గతి లేకుండా ఉన్నవారికి కనీసం 5 కిలోల బియ్యం ఎక్కువ ఇచ్చే కార్యక్రమం తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈనాడు శాసనసభ సమావేశంలో అక్కడ ప్రజానీకాన్ని కబళించడానికి సిద్ధమవుతున్న కరువు రక్కసిని అధిగమించడానికి అన్ని పార్టీల వారు చర్చించే తరుణంలో నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఒక్కమాటలో చెప్పాలంటే 5 సంవత్సరాల నుండి వరుసగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారంగా సుమారుగా నాలుగువేల కోట్ల రూపాయల పంట నష్టంతో 17 జిల్లాలు తీవ్రమయిన కరువు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ రోజు గౌరవనీయులైన రెవెన్యూ మంత్రి అందించిన సమాచారం బట్టిచూస్తే, సుమారుగా 10 మాసాలపైన రైన్‌ఫాల్ ప్రకారం 11 జిల్లాల్లో తీవ్రమయిన మైనస్ 27 రైన్‌ఫాల్ ఉందనీ, 17 జిల్లాల్లో దుర్భిక్ష పరిస్థితి ఉందని తెలుస్తోంది. ఇంతకు ముందు మాట్లాడిన అన్ని రాజకీయపార్టీల సభ్యులు గొంతెత్తి ఈ రాష్ట్రంలోఉన్న కరువు పరిస్థితులను అధిగమించడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృష్టితో శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలతోబాటు తాత్కాలికంగా ఉన్న కరువును అధిగమించడానికి చేపట్టే చర్యల గురించి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విషయాలన్నీ చేపట్టవలసిన అవసరం ఉందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరంగా ఈ మధ్యకాలంలో ఒక పని మీద ఢిల్లీలో బి.ఐఫ్.ఆర్‌కి సంబంధించి పారిశ్రామిక వివాద సమావేశంలో పాల్గొన్నప్పుడు అక్కడ కేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ సెక్రటరీని కలవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కరువు నిధులు అందించడంలో అన్యాయం జరుగుతోందని ఆయన చెప్పిన సమాచారాన్ని వీరి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఇదే వైఖరి అవలంభిస్తే రాబోయే రెండువేల సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, నల్గొండ రంగారెడ్డి, అదిలాబాద్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు ఎడారులుగా మారే పరిస్థితి వస్తుంది. త్రాగునీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉంది. పశువులకు మేతలేక వాటిని వదిలిపెట్టవలసిన పరిస్థితులు వస్తున్నాయి. ఈ విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పరిస్థితిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రాష్ట్రానికి అందించిన జి.వోల ప్రకారంగా షుమారు రు. 2,800 కోట్లు శాశ్వత కరువు నివారణ

కార్యక్రమాలకోసం కేంద్రప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలనలో ఉంటే, అనేక సందర్భాలలో ప్రత్యుత్తరాలు జరుగుతూ ఉంటే ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అధికారులు, కేంద్రప్రభుత్వ రూరల్ డెవలప్‌మెంట్ శెక్రటర్ అందించిన సమాచారానికి ఏ విధంగానూ సమగ్రమయిన నివేదను అందించడం లేదు. ఈ విషయమై ఏ విధంగా ఘోరంగా వైఫల్యం చెందిందో జి.వోల తోసహా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. 1991 - 92 లో కరువు 6
వచ్చినప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కుసంబంధించి 150 కోట్లు కేంద్రప్రభుత్వం యిచ్చింది. స
రూరల్ ఎంప్లాయిమెంటు కొరకు 87 కోట్లు యించ్చింది. ఎన్‌రిచ్‌మెంటు డెవలప్‌మెంటు కొరకు 5 కోట్లు, 8.5 కోట్లు సెరికల్చరుకు, డ్రైక్రాప్స్‌కు 6.88 లక్షలు పాడర్ ఎన్నిమల్స్‌కు ఒక కోటిరుపాయలు నిధులు కేటాయించింది. వాటిని ఎవిధంగా ఆంధ్రప్రదేశ్ ఖర్చు పెడుతుందని నివేదిక అంధించాలని రూరల్ డెవలప్‌మెంటు సెక్రటరిగారిని కోరడం జరిగిందనిగౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి యీ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నిర్లక్ష్య వైఖరి, విచిత్రవైఖరి వుంది. రాష్ట్ర ప్రజల కొరకు ప్రజాప్రతినిధులు నిర్వహించవలసిన బాధ్యత వుంది. యిరోజు, కేంద్రప్రభుత్వము ఉత్తర ప్రత్యుత్తరాలు, జవాబులు అడిగిన దృష్ట్యా ఒక సెక్రటరిగారి నిర్లక్ష్యం వల్ల సుమారు మనకు లభించే, దాదాపు 89 కోట్లు 1993 – 94 సంవత్సరానికి రావలసింది రాష్ట్రానికి యింకా రాలేదు. యీ సందర్భంగా ఒక మాటచెప్పాలి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ 1993 – 94 ప్రోత్సాహకరంగా 152 కోట్లు వారు ఫండు అందిస్తే ఆంధ్రప్రదేశ్‌లో వున్నగౌరవ ముఖ్యమంత్రిగారు కాని, యీ దేశ ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు అయినప్పటికి కూడా ఎఫెక్టివ్‌గా లేదు. ఇక్కడిముఖ్యమంత్రి గారి పాత్రగణనీయంగా వుండాలి. ఎందుకంటె, యీ రోజు రాష్ట్రంలో వున్న ఆంధ్రప్రదేశ్ నాయకత్వం, పొలిటికల్‌గా పోరాడవలసిన అవసరం వున్నది. ఉదాహరణకు తమిళ్ళనాడు రాష్ట్ర ముఖ్య మంత్రి కు. జయలలితగారు కావేరి నదీ జలాలను సాధించడానికి ఏ విధంగా తమిళనాడు ప్రజానీకాన్ని విశ్వాసం లోకి తీసుకుని 24 గంటల్లో కావేరి నది జలాలను సాధించుకున్నది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తమిళనాడులో 210 కోట్లు సాధించుకోవడం జరిగింది. కర్నాటకలో 190 కోట్లు బీహార్‌లో 217 కోట్లు, ఒరిస్సాలో, చిన్నరాష్ట్రం అయినా రు. 210 కోట్లు, వెస్టుబెంగాల్ 210 కోట్లు సాధించుకోవడం జరిగింది. యుపిలో కూడా సాధించుకున్నారు. యీ విధంగా మన ముఖ్యమంత్రులు యీ రోజు అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని, సమైక్యంగా, సహకారం అందచేసి పోరాటంచేయ వలసిందిగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. రాజకీయ పార్టీలు సిద్ధాంతాలకు అతీతంగా యీ రోజు కరువు రక్కసిని నిర్మూలించడానికి ప్రయత్నం చేయాలి. ప్రజానీకానికి సేవ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలను విశ్వాసంలోని తీసుకుని, ఒక డెలిగేషన్ తీసుకుని తక్షణమే ప్రధానమంత్రిగారికి యీరోజు ఒక నిర్దుష్టమైన కార్యక్రమాలను సాధించడానికి ప్రయత్నంచేయాలి. కరువు నివారణ కార్యక్రమాలపై శాశ్వత కరువు నివారణ చర్యలు ఆరంభించడం కోసం ఒక అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి డెలిగేషన్‌ను పంపించి తక్షణమే 500 కోట్లు ఆంధ్రరాష్ట్రానికి సాధించాలి. యీరోజు కరువు నివారణ చర్యల్లో పాల్గొనేవారందరు కూడా యునానిమస్‌గా ఒక రెజల్యూషన్‌ను పాసు చేయవలసిన అవసరం వున్నది. శాసనసభలో చర్చించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి వెళ్ళిపోతున్నాము. కరువు

కాటకాల నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని ఆదుకోవడానికి అందరం యిప్పటికైనా కృషిచేయాలి. యీ రోజు గ్రామీణ ప్రాంతాలలో మంచినీరులేదు. శిస్తు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. బలవంతంగా బకాయీలు వసూలు చేస్తున్నారు. ఎక్కువ సమయంతీసుకుందాము గతంలో రాత్రి 11 గంటలు, 12 గంటల వరకు కూడా చర్చించుకున్న సందర్భాలు ఉన్నాయి. కొద్దిగ ఓపికపట్టండి? ఎవరు కూడా విమర్శించడం లేదు. యీ సందర్భంగా రాష్ట్రం యీ పరిస్థితిని అధిగమించడానికి మనం నిర్దుష్టమైన కార్యక్రమాలను తీసుకోవలసిన అవసరం వున్నది. రాష్ట్ర ప్రభుత్వమే యిచ్చిన సమాచారం ప్రకారంగా మనం చేపట్టవలసిన సహాయ కార్యక్రమలలో ఒకటి మాత్రం తక్షణమే కొన్నిప్రాజెక్టులను చేపట్టాలి. డిపిఎపి కింద, 1991 – 92లో యిస్తున్నారు. రూరల్ డవలప్‌మెంటు కింద డిపొలెటర్ నెం. 1130; ది. 26.3. 91/92 కింద ఒక క్లారిఫికేషన్ లెటర్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌కు అడగడం జరిగింది దీనిలో, దీనికి సంబంధించిన పెండింగు ప్రపొజల్స్ గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్దుష్టమైన, శాస్త్రీయ అవగాహనతో కేంద్రప్రభుత్వానికి యివ్వవలసిన అవసరంవున్నది. దీన్ని గౌరవ మంత్రిగారికి డిటేల్స్, జివోలు పంపిస్తున్నాను. దీనికి సంబంధించి, తక్షణమే సెక్రటేరియట్‌లోని అధికారులు ప్రతిపాదనలు పంపి 82 కోట్లు సెంట్రల్ గవర్నమెంటు నుంచి పొందే అవకాశం వున్నది. కరెస్పాండెన్సు చేయవలసిందిగా గౌరవమంత్రిగారితో కోరుతున్నాను ఏరియా ఓరియెంటెడ్–స్పెషల్ – ఫాడ్డర్ కింద యిది 18 కోట్లు వున్నది. అనంతపురం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, అదిలాబాదు, నిజామాబాదు, శ్రీకాకుళం జిల్లాల్లోదీనికి ఒక సుమారు 18 కోట్ల ప్రాజెక్టు పెండింగులో ఉన్నది. నిర్దుష్టమైన కార్యక్రమాలతో లెటర్ ఆఫ్‌కరెస్పాండెన్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపి చేసేందుకు మనవి చేస్తున్నాను. డ్రింకింగు వాటర్ స్కీమ్ ప్రొగ్రామ్ గురించి కూడా కరెస్పాండెన్సు జరుగుతుందా? ఇంజనీరింగు డిపార్టుమెంటు, ఒక ప్రోగ్రామ్ పంచాయతీరాజ్ వారు తీసుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రానికి పంపితే నిధులు లభిస్తాయి. ఎందు కంటే, మిగతా రాష్ట్రాలలో దీనికి సంబంధించి, హెడ్ ఎకౌంట్స్ గురించి సాధించడంలో ప్రిన్సిపాల్ సెక్రటరిగారి స్టేటస్‌లో వున్న వారిని వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మీరు ఒక జూనియర్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌ను పెట్టారు. ఆయనకు ఏమీ అవగాహన లేదు. సీనియర్ అధికారిని యిలాంటి పెండింగు ప్రాజెక్టు ల కోసం, అక్కడ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన కరువు కార్యక్రమాలను సాధించడానికి ప్రిన్సిపాల్ సెక్రటరీ స్టేటస్ కలిగి వుండాలి. అన్ని రాష్ట్రాలలో సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులను వేశారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి జూనియర్ ఆఫీసర్‌ను వేశారు. అదనపు వనరులను సాధించడానికి ఆ మొస్తరుగా చేయనందువల్ల ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన అనేక నిధులు రాలేకపోయాయి. అదేకాకుండా, డ్రింకింగు వాటర్ స్కీమ్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్పెషల్ ప్రాజెక్టు క్రింద యిది యిస్తున్నారు కాబట్టి ఒక నిర్దుష్టమైన కార్యక్రమం తీసుకోవలసిన అవసరంవున్నది. అదేకాకుండా, నేచురల్‌వేస్టు లాండు డెవలప్‌మెంటు ప్రాజెక్టు కింద, కరువు నివారణ కార్యక్రమాల కోసం 18 లక్షల హెక్టార్లు కేటాయించారు, ఇందులో సుమారు 80 లక్షల మందికి మన కార్మికులకు "ఉపాధి" కల్పించే అవకాశం వున్నది. నిర్దుష్టమైన ప్రాజెక్టును గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ఫార్వార్డు చేయవలసిందిగా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రూరల్ ఎంప్లాయిమెంటు, ఎగ్రికల్చరల్ లేబరు

ప్రోగ్రామ్ కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో పెండింగులో వున్నది. సుమారుగా డబ్బులు యివ్వడానికి సిద్ధంగా వున్నారు. సుమారు 17 కోట్ల ప్రాజెక్టు పెండింగులో వున్నది. 60 వేల మందికి జీవనోపాధి కల్పించి శాశ్వత కరువు నివారణ పనులు చేపట్టవచ్చు. మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపించినట్లయితే దాదాపు 700 కోట్లు 1993 – 94, 1994 – 95 లో అసిస్టెన్సుగా వస్తుంది. సెంట్రల్ కలామిటీ ఫండ్సు రావడానికి అవకాశం వున్నది. నిర్దుష్టమైన ప్రాజెక్టు చేయవలసిన అవసరం వున్నది. చివరకు, యీరోజు గౌరవ మంత్రిగారు యిచ్చిన సమాచారంప్రకారం నా జిల్లాలో తీవ్రమైన కరువు వున్నది. జిల్లాలు వారిగా తక్షణమే డ్రింకింగు వాటర్, పాడ్డర్‌కోసం 10 కోట్లు రిలీజ్ చేయాలి. నిర్బంధంగా బకాయిలను నిలిపి వేయాలి. దాని వల్ల రైతులు తీవ్రమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో 18 మండలాలు తీవ్రమైన పరిస్థితి వున్నది. మంత్రిగారుమా జిల్లా నుంచి వచ్చారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ సంబంధించిన ప్రాజెక్టులు గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిపిఎపి ప్రాజెక్టు కింద 22 కోట్ల ప్రాజెక్టు పంపించారు. దానికోసం రాష్ట్రప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పవలసినదిగా మనవిచేస్తున్నాను. తక్షణమే యీరోజు హౌసులో ఒక రెజల్యూషన్ పాసు చేయాలి. పాసుచేసి కేంద్రాన్ని కోరితే – అఖిల సమావేశం ఏర్పాటు చేసి, ఒక డెలిగేషన్‌ను ప్రధాన మంత్రిగారికి పంపించి, 500 కోట్లు 1994 – 95 సాధించడానికి ప్రయత్నం చేయాలి. యీ శాసనసభలో తీర్మానం పాసుచేయవలసిన అవసరం వుందని డిమాండు చేస్తూ నాకు యీ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :– అధ్యక్షా, ఈ నోట్ చూస్తే ఎప్పుడు వుండే విధంగా 6–3(
వున్నది. క్రొత్త దనం ఏమీ కనిపించడం లేదు. నేను ఇప్పుడు మాట్లాడినా, ముందుసారి సా
మీటింగ్‌లో మాట్లాడిన విధంగానే వుంటుంది కాబట్టి అదే టేపు పెట్టి నా సరిపోతుంది. అంతే మాట్లాడవలసి వస్తుంది. ప్రభుత్వం ఎప్పుడూ చెప్పినట్లు మైనస్ నార్మల్, లేకపోతే ఎక్సెస్ నార్మల్ అంటున్నారు. దీనితో కథ తేలదని పోయినసారి కూడా చెప్పాను. ఆ నార్మాలిటీ వున్నప్పుడు తగ్గితే ఎంత పంట పండుతుంది, ఎక్కితే ఎంత పంట పండుతుంది అనేది కూడా మనం గమనించాలి. ఇప్పుడు ఒక్కొక్క జిల్లాలో నార్మల్ అంటేనే చాలా ఎక్కువ వర్షపాతం వుంటుంది. అలాంటి చోట వర్షం కొంత తక్కువ పడినా పంట పండే అవకాశం వుంటుంది. రాయలసీమ జిల్లాల్లో మామూలుగా నార్మల్ అంటే కొద్దిగా అధికంగా వస్తే పండుతుంది కానీ నార్మల్‌గా వస్తే పంట పండే పరిస్థితి లేదు. ఆ విషయం గమనించాలి అని పోయినసారి కూడా రెవిన్యూ మంత్రిగారికి చెబితే అది తూచా తప్పకుండా కరెక్టే, అందులో ఏమీ సందేహం లేదని అన్నారు. కానీ మరల నోట్ అదే రకంగా వచ్చింది. అదే గాకుండా ముఖ్యంగా సాయిల్ వెరైటీ కానీ అక్కడ వర్షపాతం ఎన్ని రోజులు వుంటుంది. ఏ, ఏ నెలల్లో వర్షం పడితే పంట పండుతుంది, అనే విషయం చెప్పినా కూడా ఖాతరు చేయలేదు. పంట పండిందా, లేదా అనే విషయం తీసుకోవాలి కానీ ఉరిక ఈ మెథడ్ మంచిది కాదు. కరువు ఎక్కువ వున్నదో దానిని కరువు ఏరియాగా డిక్లేర్ చేయాలని మనవిచేస్తున్నాను. మ్యాన్యువల్‌ను కూడా కొంత సవరించవలసిన అవసరం వున్నది. అయితే దీనితో కొంత సవరిస్తూ వున్నట్లు, సవరించే దానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా ఇందులో కనబడుతున్నది. దానికి

సంతోషం. కమిటీకి వివరాలన్నీ ఇచ్చి పంట పండే అనుకూలం ఏమిటి, ఎక్కడ అవేలబులిటీ ల్యాండ్ ఇవన్నీ తీసుకుని సవరణలు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ రకంగా రాయలసీమ జిల్లాలు మొత్తం క్షామంతో వున్నాయనే విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనిలో అనంతపురం జిల్లా ప్రత్యేకంగా వున్నది. ఎప్పుడయినా ఏదో నాలుగు మండలాల్లో ఎక్కువో, తక్కువో కరువు అని డిక్లేర్ చేయడం జరుగుతున్నది. ఈ సారి అలాగే జరిగింది. మొదట 20 మండలాల్లో డిక్లేర్ చేయాలని వచ్చింది. తరువాత మేము అయ్యా, జులై నెలలో పెట్టిన పంటలు పండాయి, ఆగస్టు నెలలో పెట్టిన పంటలు పూర్తిగా పోయాయంటే మరల 12 మండలాలు యాడ్ చేశారు. 50 శాతం జులై నెలలో, ఇంకొక 50 శాతం ఆగస్టు నెలలో పంట వేయడం జరిగింది. ఆగస్టు నెలలో వేసిన పంట పోయినందున 12 యాడ్ చేసి మొత్తం 32 చేశారు. ఎక్కువ మండలాలు దెబ్బతిన్నప్పుడు జిల్లా మొత్తం మీద డిక్లేర్ చేయాలి. ఎక్కడ కానీ మాథమాటిక్స్ ప్రకారం కూడా ఎక్కువ అయినప్పుడు ఒకటిగా భావించవలసి వస్తుంది. జిల్లాలో మొత్తం ఏరియా కరువుకు గురి అయినప్పుడు తక్కినవి కూడా డిక్లేర్ చేయవలసి వుంటుందని చెప్పాము. ఈ కరువు విషయంలో శర్మగారు ఇక్కడకు పరిశీలనకు వచ్చినప్పుడు అన్ని విషయాలు చెప్పాము. మొత్తం జిల్లాలను కరువు జిల్లాలుగా డిక్లేర్ చేస్తామని వారు ప్రపోజల్ పంపించడం జరిగింది. ప్రపోజల్ పంపించి కూడా చాలా రోజులు అయింది. ఇన్ని రోజులు అయినా కూడ అక్కడ జరిగింది ఏమిటంటే అండర్ యాక్టివ్ కన్సిడరేషన్ అంటున్నారు తప్ప ఫలితం లేదు. మరల పంట పెట్టే కాలం దగ్గర దగ్గరగా వస్తున్నది. మరి యాక్టివ్‌గా కన్సిడరేషన్ ఎంతవరకు నడుస్తుందో చూడాలి. వెంటనే మా అనంతపురం జిల్లాను కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయాలి. అదే గాకుండా ముఖ్యంగా మా నియోజక వర్గం నల్లమడలో, అమడకూర్‌లో, తణకలలో నిరాహార దీక్షలు జరుపుతున్నారు. ఇప్పటికయినా వెంటనే యాక్టివ్ కన్సిడరేషన్ తీసుకుని వారిని ఆదుకొంటారా? అదే రకంగా ఇప్పుడు తీరని నీటి ఎద్దడి ప్రారంభం అయింది. ఎక్కువగా ఎప్పుడు వచ్చినా ఏదో కొంత మొత్తం దానికి ఇచ్చి ప్రయత్నం చేయడం జరుగుతున్నదే కానీ ఒకసారి కూడా నీటి ఎద్దడి లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరగడం లేదు. రు. 100 కోట్లు అయినా ఖర్చు పెట్టి మంచి నీటి ఎద్దడి లేకుండా అనంతపురం జిల్లాను ఆదుకోవాలని వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ తీసుకుని ఒక ప్రాజెక్టుగా మంచి నీటి వసతి కల్పించాలని మనవిచేస్తున్నాను. ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీము క్రింద కొంత పని ఇవ్వడం. దాని క్రింద 15 శాతం కాంట్రిబ్యూషన్ పెట్టాలని అంటున్నారు. అది కట్టడానికి వీలు లేని క్షామ పరిస్థితులలో వున్నారు. అందుచేత కాంట్రిబ్యూషన్ లేకుండా తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ఇక హంద్రీ, నీవా ప్రాజెక్టులకు వెంటనే ఎక్కువగా నిధులు మంజూరు చేసి వాటిని రెండు, లేక మూడు సంవత్సరాలలో పూర్తి చేసినట్లయితే మంచి నీటి కొరత తీరిపోతుంది. దక్షిణ తాలూకాలన్నిటికి కొంత వరకు డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ తీరడమే గాక కొంత వరకు ఇరిగేషన్ సౌకర్యం కూడా కలుగుతుంది. అందుచేత వెంటనే ఎక్కువగా నిధులు మంజూరు చేసి హంద్రీ, నీవా, నగరి ప్రాజెక్టులు పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను.

అదే రకంగా విద్యుత్ వైపు చూస్తే లో ఓల్టేజ్ ఎక్కువగా వున్నది. మోటార్లు అన్నీ కాలిపోతున్నాయి. రైతులు చాలా బాధ పడుతున్నారు. ఆ విషయంలో వెంటనే శ్రద్ధ తీసుకుని లో ఓల్టేజ్ లేకుండా చేయాలి. ఇక లోన్స్ విషయానికి వస్తే ఎక్కువగా లోన్స్ కలెక్షన్ చేయడం, జప్తులు చేయడం జరుగుతున్నందువలన కనీసం కొంత కాలం అయినా కలెక్షన్, జప్తులు చేయడం అపుదల చేసి వారిని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను అదే గాకుండా జె.ఆర్.వై. వర్క్స్ తీసుకుంటున్నారు వాటిని కూడా ఇంటెన్సివ్‌గా తీసుకుని ఎక్కువగా వర్క్స్ ప్రారంభిస్తే ఉపయోగం జరుగుతుంది అదే రకంగా ఊట చెరువుల విషయంలో ఇరిగేషన్‌కు సంబంధించి వున్న బ్రిడ్జెస్‌కు ట్యాంక్స్‌కు మరమ్మత్తులు చేయాలి ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే మాకు అవి తప్ప వేరే ప్రాజెక్టులు లేవు. ఊట చెరువులకు అదనంగా నిధులు మంజూరుచేయాలి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ దగ్గర ఫండ్స్ లేవు. వాళ్ళు పనులు లేక వూరికే జీతాలు తీసుకుంటున్నారు. వెంటనే మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు ఈ వర్క్స్ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎఫారెస్టేషన్ అనె పోయిన సారి, ఈ సారి కూడా మాట్లాడుకున్నాం. అది పేరుకే వున్నది. దాని క్రింద ఫండ్స్ లేవు. దానికి అదనంగా నిధులు యివ్వాలని కోరుతున్నాను ఈ విధంగా అన్ని కార్యక్రమాలు వెంటనే తీసుకోవాలి. ఎందుకంటే ప్రజలంతా వలసపోతున్నారు. హైదరాబాదుకు వలస వస్తున్నారు. ఎప్పుడయినా బజారుకు వెడితే మా నియోజకవర్గం ప్రజలంతా ఇక్కడే వున్నట్లు కినిపిస్తున్నది. దయచేసి అక్కడ నీటి ఎద్దడిని నివారించాలని, మిగిలిన కార్య క్రమాల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను ఆదుకోవాలి.

అది ఇంకా ఇప్పుడు వాళ్ళు చర్యలు తీసుకుంటామంటున్నారు. వెంటనే చర్యలు తీసు 6–40 కోవాలని మనవిచేస్తూ ఈ విషయాల్లో శ్రద్ధ తీసుకుని అనంతపురం జిల్లాను ఆదుకోవల సా సిందిగా కోరుతున్నాను.

సి. నర్సిరెడ్డి (మక్తల్) :– అధ్యక్షా, కరువు గురించి దాదాపు ప్రతి సంవత్సరం ఈ అసెంబ్లీలో చర్చించడం ఒక సాధారణ పరిస్థితిగా మారింది. గవర్నమెంట్ వారు అందించిన రిపోర్టు చూస్తుంటే మన రాష్ట్రంలో దాదాపు 12 జిల్లాల్లో వర్షపాతం చాలా తక్కువ ఉంది. ముఖ్యంగా ఈ పన్నెండు జిల్లాలను బేరిజు వేసినట్లయితే మెట్టప్రాంతాలుగా ఉండే జిల్లాల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్ మొదలైన జిల్లాల్లో చాలా తీవ్రమయిన కరువు ఎదుర్కుంటున్నట్లుగా కనపడుతోంది. ఇలాంటి కరువును ఎదుర్కుంటున్నప్పుడు మనం ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించాలనేది ముఖ్యమయిన సమస్య. మహబూబ్‌నగర్ జిల్లా తరచుగా ఎల్లప్పుడూ కరువుకు గురవుతున్న మాట ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. సాధారణంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పరిస్థితి ఉన్నందువల్ల అక్కడ ఉండే జనం కూడా తరచూ వలసపోవడం కూడా సాధారణ విషయం క్రింద మారింది. అక్కడ వనరులు లేనందువల్ల రైతులకు సరియన వసతులు లేసందువల్ల అక్కడుండేటువంటి జనానికి పని కల్పించలేకపోవడం వల్ల తరచుగా వలస పోవడం సాధారణ విషయంగా మారింది. ఈ సంవత్సరం కనుక లెక్కలోకి వేసుకుని చూస్తే

మహబూబ్ నగర్ జిల్లా తీవ్రమయిన పరిస్థితిని ఎదుర్కుంటున్నది. గత సంవత్సరం అంతకు ముందు సంవత్సరం దాదాపు 4, 5 సంవత్సరాల నుంచీ సమస్య చాలా తీవ్రతరం దాల్చింది. మా కలక్టరుగారు పంపించిన రిపోర్టును బట్టి చూసినట్లయింతే ఆ రిపోర్టులో కూడా ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నందువల్ల, ఎంత భూమి అయితే శిస్తుకు రావాలో అందులో మూడో వంతు భాగం కూడా రాలేదు. ఈ వచ్చిన మూడో భాగం శిస్తు చేయబడిందో పంటలు కోసుకోవడానికి వచ్చే సమయంలో చాలా వర్షాలు వచ్చి పంటలు నాశనం అయిన విషయం కలక్టరు గారి రిపోర్టులో చూపించారు. నూటికి నూరు పాళ్ళ వాస్తవం. రైతు చాలా ఇబ్బందులు పడుతున్నాడు. వచ్చేఎండా కాలంలో పశువుల మేతకు చాలా ఇబ్బందిగా ఉండే పరిస్థితి ఉంది. నీళ్ళకు అంతకంటే ఎక్కువ ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. ఈ సమస్యలను ఎదుర్కోవలసిన బాధ్యత ప్రభుత్వం ఎంతవరకూ స్వీకరిస్తుందో ఏ విధంగా పరిష్కారం చేస్తుందో ఈ విషయం గురించి చెప్పవలసిన అవసరం ఉంది. మహబూబ్ నగర్ జిల్లా ఎప్పుడు చూసినా కరువు కాటకాలకు గురవు తున్నది. శాశ్వత పరిష్కార మార్గాన్ని ప్రభుత్వం కనిపెట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. అక్కడ వసతులున్నా, అనుకూల సౌకర్యాలున్నా వాటిని జనానికి కల్పించలేకపోతున్నా మన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. శాశ్వతంగా ఆ జిల్లాలో కృష్ణా, తుంగభద్రా, భీమా 3 జీవనదులు ప్రవహిస్తుంటాయి. దురదృష్టవశాత్తు ఈ 3 జీవనదులు ఆ జిల్లాలో ప్రవహిస్తున్నాప్పటికీ అక్కడున్న జనానికి కాని భూములకు కాని వ్యవసాయానికి కాని ఎలాంటి లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం గమనించాలి. గతంలో రాజోలుబండ డైవర్షన్ స్కీమ్ నిజాం కాలంలో ఒక కెనాల్ ఏర్పాటు చేయడం జరిగింది. సెంట్రల్ వాటర్ కమీషన్ అస్యూర్డ్ వాటర్ క్రింద 16 టి.ఎం.సి అలాట్ చేశారు. 87 వేల ఎకరాలకు నీరు అందించాలని నిర్ణయించి ఆయకట్ ఏర్పాటు చేశారు. కాని దురదృష్టవశాత్తు 25 వేల ఎకరాలకు కూడా నీరు అందించలేకపోతున్నారు. రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. ఆ 25 వేల ఎకరాలకు కూడా సమయానికి నీరు అందించడం లేదు. కరువు కాలంలో వర్షాలు లేని సందర్భం లో కనీసం జీవనదులు వచ్చే నీరయినా కూడా 87 వేల ఎకరాలకు నీరు అందించలేక పోవడం చాలా విచారకరమయిన విషయం. ప్రభుత్వం ప్రత్యేకమయిన శ్రద్ధ వహించి అక్కడ ఉండే కెనాల్స్‌ను మాడర్నయిజ్ చేయాలి. ఎక్కడయితే నీరు రాకుండా పోతున్నదో దానిని ఆపి సక్రమంగా ఈ కెనాల్స్‌కు వచ్చే విధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం స్వీకరించవలసినదిగా కోరుతున్నాను. దీనిని చాలా తీవ్రమయిన సమస్యగా తీసుకుని పరిష్కార మార్గాన్ని ఆలోచించాలని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. అదే విధంగా జూరాల ప్రాజెక్టు 13 సంవత్సరాల క్రింద నిర్మాణం మొదలు పెట్టారు. ఇప్పటికీ ఒక్క చుక్క నీరు ఈ ప్రభుత్వం ద్వారా రైతాంగానికి అందించడం జరగలేదు. గత ప్రభుత్వం వారున్నప్పుడు 1990 లో అందిస్తా మన్నారు. 1993 లో ఉన్నప్పటికీ కూడా ఒక్క చుక్క నీరు కూడా అందించలేక పోతున్నారు. ఎప్పుడు అందిస్తారో కూడా చెప్పలేని స్థితిలో కనపడుతున్నారు. అదే విధంగా శాశ్వతమయిన పరిష్కారం కావాలంటే ఈ రెండు ప్రాజెక్టులే కాకుండా భీమా ప్రాజెక్టు ఈ ప్రాంతంలో నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు నిజాం కాలంలో తలపెట్టారు. ఆ ప్రాజెక్టు కనుక నిర్మాణంలోకి వచ్చినట్లయితే మహబుబ్ నగర్ జిల్లాలో దాదాపు 7 లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉండేది. కానీ దురదృష్టవశాత్తు ఆ ప్రాజెక్టు రీఆర్గనైజేషన్ తరువాత కర్నాటక ప్రాంతంలో నిర్మాణం చేయబడింది. ఆ నది ప్రక్క నుంచే దాటి పోతుంటే ఇటు

రాకుండా పోతుంటే ఈ ప్రాంతంలో ఉన్న జనం ఎంతో ఇబ్బందిగా ఉండి ఎంతో బాధ పడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ ప్రాజెక్టు సర్వే చేయించి ప్రాజెక్టు చేపడితే 2 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారు సర్వే చేయించడం జరిగింది. సర్వే జరిగినా కాని రూపకల్పన మాత్రం జరుగలేదు. దానిని ప్రారంభించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈనాడు ఈ సమస్య మన అందరి ముందూ ఉన్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దీనికి తోడు ఈ ప్రాజెక్టుకు అంతర్భాగంగా ఉన్న చిన్న ప్రాజెక్టు సంగంబండ. ఇది మీడియం ప్రాజెక్టు. దానిని నిర్మాణం చేస్తే దాదాపు 16 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది. ఇది చిన్న ప్రాజెక్టు. పెద్ద డబ్బు కూడా అక్కర లేదు. దీని ద్వారా ముఖ్యంగా నా కాన్స్టిట్యుయన్సీలో ఉండేవారికి 16 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది. దానిని చేపట్టి పేద ప్రజానీకానికి ఎప్పుడూ కరువుతో మలమల లాడే పేద ప్రజానీకానికి సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. ఒక సలహాచెబుతాను. అదేమంటే ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడూ కరువు కాని లేకపోతే ప్రళయం కాని వరదలు కాని రావడం చాలా మామూలయిన విషయం. ప్రభుత్వం శాశ్వతంగా దానిని ఎదుర్కోవాలంటే దీనికి ఒక నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది ఈ ప్రభుత్వానికి నేనిచ్చే సలహాఏమంటే మీరు బడ్జెటు తయారు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం రిజర్వ్ ఫండ్ రెండు శాతమో, మూడు శాతమో పక్కకు తీసి ఇలాంటి కలామిటీస్ వచ్చినప్పుడు వాటిని ఆదుకోవడానికి కొంత డబ్బు రిజర్వ్ చేసి పోగుచేసుకుంటే దానిని పెంచుకుంటూ పోతే సమస్యలను ఎదుర్కోవడానికి వీలుగా ఉంటుంది కాబట్టి దానిని తప్పకుండా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా తీవ్రమయిన పరిస్థితి ఉంది. పశువులకు మేత లేదు. త్రాగే నీళ్ళు లేవు. వర్షపాతం 50 శాతం కన్నా, నార్మల్‌గా కన్నా తక్కువ ఉంది. ఈ జిల్లా ప్రజలు చాలా బాధ పడుతున్నారు ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని దానిని దృష్టిలో ఉంచుకుని చేయాలని కోరుతున్నాను ఫిమ్మెన్ కోడ్ ఆంగ్లేయుల కాలంలో చేసింది. వారు భారతదేశం మంచి కోరి చేసింది కాదు. కాబట్టి దానిని మార్చవలసిన అవసరం ఉంది. ఈ ప్రాంతాలలో ఎక్కడయితే ఇబ్బందులు ఉన్నాయో వాటిని తొలగించి సౌకర్యం కలుగజేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక గుడ్డి వాడికి పాలు తాగితే ఆరోగ్యం అని చెబితే పాలు ఎట్లా ఉంటాయని అడిగాడట. పాలు తెల్లగా ఉంటాయని చెబితే తెలుపంటే ఎట్లా ఉంటుందంటే కొంగలాగా తెల్లగా ఉంటుంది అన్నాడు. తెలుపు, కొంగ అంటే వాడికేమి తెలుసు? చెయ్యి మడత పెట్టి ముక్కు ఇంత పొడవు ఉంటుంది అంటే పెద్దది మింగడం కష్టం కాదా పాలు ఆరోగ్యం.అంటున్నావు అన్నాడట. ప్రతి సంవత్సరం కూడా కరువు ప్రాంతానికి గురుతున్న వాళ్ళకు కరువు నిధులు వస్తాయి, కరువు జిల్లాగా ప్రకటిస్తారని, అదే విధంగా పంటకు నీళ్ళు ఇస్తామని చెబుతుంటే – పాలు మింగితే 6–50
ఆరోగ్యం ఎట్లా అన్నట్లు కాకుండా చూడాలి. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులందరూ సా

అనేక సమస్యలను గురించి కరువు ఎదుర్కుంటున్న రైతుల గురించి కరెంటు గురించి మాట్లాడారు. నేను వాటిని చర్విత చరణంగా కాకుండా కొన్ని ముఖ్యమయిన విషయాలు చిత్తూరు జిల్లాకు సంబంధించి కొన్ని సూచనలు మాత్రం చేస్తాను. చిత్తూరు జిల్లాలో జీవనదులు లేవు. చిత్తూరు జిల్లా వాసులకు ప్రాజెక్టు అంటే అది ఎట్లా ఉంటుందని అడుగుతారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం, నాగార్జునసాగర్, పోచంపాడు, కె.సి. కెనాల్ అంటూ పుస్తకాలలో చదువు కుంటున్నాము కాని అవి ఎలా ఉంటాయో స్తోమతు గల వాళ్ళు, యాత్రలకు వచ్చినప్పుడో, కృష్ణా, గోదావరి పుష్కరాల సమయంలోనే చూడడం తప్ప అసలు ప్రాజెక్టులు చిత్తూరు జిల్లా వాసులకు తెలియదు. పెద్ద పెద్ద రైతులకు, పారిశ్రామిక వేత్తలకు కూడా తెలియదు. రైతు కూలీలకు అసలే తెలియదు. ఇటువంటి సందర్భంలో ఈ చిత్తూరు జిల్లాను అదుకునే దానికి సాగునీటికి, మంచినీటి కొరకు తీర్చేదానికి గాను గత ప్రభుత్వం వచ్చినప్పుడు మంచి నీళ్ళు తమిళ సోదరులకు, సాగునీరు చిత్తూరు తమ్ముళ్లకు వస్తాయనే తెలుగు గంగ ప్రాజెక్టు పెట్టారు. అది 1985 నాటికి అయిపోతుందన్నారు. ప్రణాళికలు పెడుతున్నారు. కేటాయింపులు జరిగాయి. 1995 కూడా వస్తున్నది. పెట్టిన దానికి నేనేమీ అనడం లేదు. ఏ ప్రభుత్వాన్ని విమర్శించాలని కాదు. డబ్బులు జాప్యం గురించి కూడా అనడం లేదు. సమస్య పరిష్కారం కావాలి అంతే కాని డబ్బు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారో అన్నది కావాలి. కేటాయింపులు ఎక్కువ చేసి సమస్యను త్వరగా పరిష్కారం చేయమని నేను ఆ సమస్యను తీస్తున్నాను. తెలుగు గంగ ఎప్పుడు చిత్తూరుకు తెచ్చి సాగునీరు అందిస్తారో తెలపాలి. ఎంత త్వరగా ఆ ఫలితాన్ని మా రైతులకు అనుభవించేదానికి అవకాశం కల్పిస్తారోనని మాత్రం ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ మధ్య హంద్రీ–నీవా, స్వజలస్రవంతి, గాలేరు–నగరి ఇవన్నీ కూడా వింటున్నాము. మాటలు వరకూ పరిమితమయ్యాయి. సర్వే అంటున్నారు. గాలేరు నగరి 4 లక్షల రూపాయలతో రేణిగుంట ప్రాంతంలో స్థూపం కట్టి శంకుస్థాపన చేశారు. గాలేరు నగరి వస్తుందనుకున్నాము. అది కూడా గాలిలో ఉన్నట్టుగా ఉంది. కార్య రూపం దాల్చే విధంగా నిధులు మంజూరు చేయడం లేదు. దాని పనులు త్వరితంగా చేసి దాని వల్ల వచ్చే అనుభవం మా రైతులు అనుభవించే దానికి తద్వారా మంచి నీటి సమస్య తీర్చే దానికి ఈ పనులు చేపట్టాలని కోరుతున్నాను. అసలు వర్షపాతాన్ని తీసుకుని కరువు ప్రాంతాలుగా ప్రకటించే పాత పద్ధతికి స్వస్తి చెప్పాలి. నిర్దుష్టంగా అనవాయితీగా కొన్ని జిల్లాలు కరువుకు గురవుతుంటాయి. కొన్ని జిల్లాలో ఒక సమయంలో వర్షపాతం బాగా వస్తుంది. వర్షపాతం వచ్చినట్లు రికార్డవుతుంది కానీ వర్షం వచ్చిన తరువాత నీళ్ళు నిలిచి అవి రైతుకు ఉపయోగపడుతున్నాయా లేదా అన్న విషయం మాత్రం లెక్కలు కట్టడం లేదు. వర్షపాతం రికార్డు చేస్తున్నారు. వర్షం వచ్చింది జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరులో అంటున్నారు. చిత్తూరు జిల్లాకు కరువు లేదంటున్నారు. నెల్లూరు కాళహస్తి ప్రాంతంలో మద్రాసు సముద్రం దగ్గరగా ఉండి వాయువులు వీస్తున్నందువల్ల వర్షం బాగా వస్తుంది తప్ప మిగతా సెంటర్‌కి వెళితే ఎర్రంబేడు, బంగారు పాలెం ఆ పక్కకు వెళితే మంచినీటికి కరువు ఉంది. చిత్తూరు పట్టణంలోనే తాగేనీటి కొరత ఉంది. అందువల్ల వర్షపాతం రికార్డ్ని చూసి మిల్లీమీటర్లు, సెంటీమీటర్లు బట్టి కరువు పరిస్థితి నిర్ణయం చేస్తే ఎల్లకాలం జీవ నదులు లేకుండా వర్షపాతం లేకుండా పక్షపాత వైఖరి అవలంభిస్తే –

వాలంటరీగా కాకుండా రికార్డుని బట్టి అవలంభించినట్లు అర్థమవుతోంది. చిత్తూరు జిల్లా ప్రజలకు మంచి నీరు అందించే కార్యక్రమం కాని సాగు నీరు అందించే కార్యక్రమంలో కాని వెనుకబడిపోతున్నాము. ఈ మధ్య రు. 50 లక్షలు ప్రజా ప్రతినిధులకు ఇచ్చినప్పుడు దానిలో అందరూ కూడా మాచింగ్ గ్రాంట్ వస్తుందన్న సంతోషంతో రు. 25 లక్షలు మంచినీటికే ఖర్చు పెట్టారు. సంతోషం ఎలాట్‌మెంట్ చేసుకుని పని జరిగితే బోర్స్ వేసిన రెండు, మూడు నెలలకు మోటార్లు ఇచ్చారు. మోటార్లు వేసిన తరువాత కొద్ది రోజులకు కరెంటు ఇచ్చారు. తరువాత పైప్‌లైన్సు 2 నెలలకు ఇచ్చారు. ఈ విధమయిన జాప్యాలు జరుగుతున్నాయి. పైపుల విషయంలో పి.వి.సి పైపులని అవని, ఇవని రకరకాల పైపుల పేర్లు అడ్వర్టయిజ్ మెంట్సు వస్తున్నాయి. ఇవన్నీ చూసినప్పుడు పైపుల కొరత అంటున్నారు. ఇది ఎందుకు వస్తున్నది? కంట్రాక్టర్లు ఒకే చోట కొనాలి అనే పద్ధతి రిజిడ్‌గా కంట్రాక్టరు నిర్ణయం ఉన్నందువల్ల అది ఎదుర్కుంటున్నారని మా దృష్టికి వచ్చింది. అక్కడ స్థానికంగా ఉన్న వాళ్లు చెబుతున్నారు. మోటార్లు కాని పైపులు కాని ఆ విధంగా కాకుండా ఆ ప్రాంతంలో ఉండే డి ఇ స్థాయికో, ఇ.ఇ. స్థాయికో ఒక సెంటర్ కాని కొన్ని డివిజన్స్‌లో సెంటర్ కాని పెట్టి డిస్ట్రిబ్యూషన్ పథకం పెట్టి లేకపోతే మంచి కేంద్రాలుగా నిర్ణయించి వారి దగ్గర నుంచి సప్లయి తీసుకుంటే స్థానికంగా ఈ సమస్యను త్వరితంగా పరిష్కారం చేస్తే అవకాశం ఉంటుంది. వాటర్ లైన్స్ కాని పైప్‌లైన్ ఎక్స్‌టెన్షన్ కాని గ్రామస్తులకు సద్వినియోగం అయ్యే విధంగా త్వరితంగా అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. పంచాయతీరాజ్ మినిస్టరు గారు ఇది కూడా దృష్టిలో పెట్టుకుని అధికారులతో చర్చించి సమస్యను పూరిస్తారని ఆశిస్తున్నాను. మంచినీళ్ల లిస్టు 1972లో తయారయింది. ప్రాబ్లమ్ విలేజెస్ అని ఇది అందరికీ తెలుసు. రాష్ట్ర స్థాయిలో తయారయిన లిస్టు. ఒక్కోసారి గ్రామాలను లిస్టు తయారయిన తరువాత కొత్త గ్రామాలను చేర్చడం లేదు. వచ్చిన ఊరికే లిస్టు తయారు చేసి వేస్తున్నారు. 1972లో తయారయిన లిస్టు. స్థానికం గా ఉండే గ్రామస్తులు. ప్రజా ప్రతినిధులు ఇచ్చే లిస్టు టాలీ కాక రిపిటీషన్ వస్తున్నది మనం కనుక ఫలానా ఊరిలో ఉంది అక్కడ వద్దు నిలపమంటే లిస్టులో ఉంది వేస్తాము అంటున్నారు. కరవ మంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న విధంగా అధికారులు వేస్తామంటే ఎం.ఎల్.ఏ వద్దు అంటున్నాడనే పద్ధతి ఉంది. కొత్త గ్రామాలను చేర్చుకోండి అంటే లేదు మాడమ్ ప్రాబ్లమ్ విలేజ్‌స్‌లో ఉంది తప్పకుండా వేయాలంటారు. అందుకని ఆ పద్ధతి మానుకుని స్థానిక ప్రజలు కాని లేకపోతే మీరు సర్వే చేసి లేకపోతే ప్రజాప్రతినిధులు ఇచ్చిన లిస్టే కనుక తీసుకుంటే ఈసమస్య సులువుగా పరిష్కరించవచ్చు.

మాట్లాడిన సోదరులంతా రైతు సమస్యలను గూర్చి మాట్లాడారు కరువు, రైతు సమస్యలు. నీళ్లు, కరెంటు అని అన్నారు కాని రైతు కూలీలు ఉన్నారు. వారి విషయం అసలు ఎవరూ ఆలోచిస్తున్నట్లుగా లేదు. వీరప్ప గారు చెప్పినట్లు ఎక్కడ చూసినా మన కాన్‌స్టిట్యుయన్సీ వాళ్లే ఉన్నారనిపిస్తున్నది. మాకు కర్నాటక దగ్గర కాబట్టి అక్కడికి వలస పోతున్నారు. మా వోటర్సు కూడా వలస పోతున్నారు. ఆ పరిస్థితి కలిగించకుండా వలస పోకుండా ఉండడానికి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కల్పించే విధంగా ఉండాలి. లేకపోతే

కరువు భృతి కల్పించే విధంగా ఉండాలి. ప్లానింగు బోర్డులలో రిజల్యూషన్ చేసి జిల్లా మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించాలని లేదా కరువు వల్ల మంచి నీటికి కాని, కరువు పనులు కాని చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని అనేక తీర్మానాలు చేసి యునానిమస్‌గా పార్టీ విబేధాలు లేకుండా నిర్ణయాలు తీసుకుని కన్సిడరేషన్ తీసుకుంటే అసలు ఈ విధంగా అమలు జరిగి ఉంటే చర్చించే అవసరం వచ్చి ఉండేది కాదు. నానియోజక వర్గంలో కల్వకుండా ఆనకట్ట ఎస్టిమేషన్స్ 1974వ సంవత్సరంలో ప్రిపేర్ అయ్యాయి. కొంచెము, కొంచెము డబ్బులు ఇస్తామని అంటున్నారు. నేను ప్రతిసారి అడుగుతున్నాను. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు 29-5-1993న మా ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తామని ప్రామిస్ చేశారు. కనీసం దానితో ఒక 50 శాతమో లేదా 30 శాతమే ఇచ్చి ఆ పనిని మొదలు పెడితే అంచెలు అంచెలుగా ఆనకట్ట కట్టే దానికి అవకాశం వుంటుంది. ఇంకా మా జిల్లాలో కొన్ని సమస్యలు వున్నాయి. పాల బకాయిలు రు. 13 కోట్లు యివ్వాలి. ఈ మధ్యనే ఒకటిన్నర కోటి రూపాయలు ఇచ్చారు. మరల నాలుగున్నర కోట్ల రూపాయలు ఇచ్చారు. ఇంకా రు. 8 1/2 కోట్ల బకాయిలు వున్నవి. ఇది రైతు మహిళలకు సంబంధించిన విషయం. ఉదయం స్పెషల్ జె.ఆర్.వై. గురించి పంచాయతీ రాజ్ మంత్రిగారు చెబుతూ తొమ్మిది జిల్లాలలో స్పెషల్ జె.ఆర్.వై. పథకం అమలు జరుపుతున్నాము అని అన్నారు. దీనిలో కూడా మా చిత్తూరు జిల్లా లేదు. అదే విధంగా ఈ మధ్యన కరువు ప్రాంతాలుగా కొన్ని జిల్లాలను ప్రకటించారు. దానిలో కూడా చిత్తూరు జిల్లా లేదు. మరి కృత్రిమ వర్షాలని ఈ మధ్యన ఇరిగేషన్ మంత్రిగారు కొన్ని ప్రయోగాలు చేశారు. దానిలో కూడా చిత్తూరు జిల్లా లేదు. మరి ప్రయోగానికి కూడా చిత్తూరు జిల్లా పనికి రాదా అని అడిగితే మీకు దేవుడే వున్నాడని అంటారు. మరి మేము ఈ కరువును పోగొట్టు దేవుడా అని వరుణ దేవుడిని ప్రార్థించుకుంటూ కూర్చునే విధంగా చేయకుండా కరువు నిధులను ఎక్కువ చేసి చిత్తూరు జిల్లా అంతటిని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. అరుణమ్మ (గజపతినగరం):- అధ్యక్షా, విజయనగరం జిల్లా వెనుకబడిన జిల్లా, ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి సాధించలేదు. మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటిస్తామని మాకు ఇచ్చిన నోట్‌లో చెప్పారు. ముఖ్యమంత్రిగారు సెప్టెంబర్ 7వ తారీఖున విజయనగరం జిల్లా వచ్చినప్పుడు మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించమని శాసన సభ్యులు, అక్కడ వున్న పెద్దలు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఎక్కడా కరువు లేదు అంతా బాగానే వుందని ఆ రోజు ముఖ్యమంత్రిగారు అన్నారు. అప్పుడు మేము చెప్పినది ఏమిటంటే సార్ శ్రీకాకుళం నుంచి విజయనగరంవరకు మీరు హెలికాప్టర్‌లో వచ్చారు. పై నుంచి క్రిందకు చూస్తే పిచ్చి మొక్కలు కూడా పచ్చగనే కనిపిస్తాయని, కరువు జిల్లాగా ప్రకటించమని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దానికి చాలా తంతు వున్నది చూస్తాము అని చెప్పడం జరిగింది. రాయితీలు ఇస్తాము కానీ కరువు జిల్లాగా ప్రకటించమని అన్నారు. కానీ ఇంతవరకు ఎలాంటి రాయితీలు యివ్వలేదు. రైతులను ఆదుకునే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనో ఏమో లెక్కలు

తప్పుగా పంపించి పంటలు లేని దగ్గర కూడా పంటలు వున్నాయని రికార్డులు సృష్టించి కరువు జిల్లాగా ప్రకటించలేదు.

మంచి నీటి సమస్య చూస్తే మా జిల్లాలో మంచి నీటి ఎద్దడి చాలా తీవ్రంగా వున్నదని ప్లానింగ్ బోర్డులో చెప్పడం జరిగింది. ఏది ఏమయినా కరువు జిల్లాగా ప్రకటించడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుంటామని ఇక్కడ చెప్పారు. అధికారులతో ఒక బృందాన్ని పంపించి సర్వే చేస్తున్నామని చెప్పారు. అధికారులు వచ్చినప్పుడు కనీసం జిల్లా శాసన సభ్యులకు తెలియడం లేదు. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అర్జునరావుగారు మా జిల్లాకు వచ్చారు. అయన వెళ్ళిపోయిన తరువాత అయన వచ్చిన విషయం పేపర్లలో చూడడం జరిగింది. కనీసం ఆయన ఏమి చెప్పరనేది కూడా మాకెవ్వరికి తెలియలేదు. మేము చెప్పవలసినవి కూడా చెప్పలేకపోయాము. వినతిపత్రాలు యివ్వలేకపోయాము. మంచి నీరు త్రాగడానికి లేదు. మండలానికి రెండు బోర్‌లు ఇస్తున్నారు. రెండు బోర్‌లు అంటే నియోజక వర్గంలో ఎక్కడ సరిపోతుంది. మా జిల్లాకు ఆంధ్రా, వెంగళరాయ, జంజావతి అనే మూడు ప్రాజెక్టులు వున్నాయి. మైనర్ ఇరిగేషన్ యియర్ అని దానికి వున్న సబ్ డివిజన్స్ ఎత్తి వేయడంలో అభివృద్ధి కుంటుపడుతున్నది. ఎందుకంటే ఇంతవరకు ఒక్క చెరువుకూడా బాగుపడలేదు. 1991వ సంవత్సరంలో సైక్లోన్ వచ్చినప్పుడు పాడయిన చెరువులన్నీ కూడా వరల్డ్ బ్యాంక్ నిధులతో బాగు చేస్తామనే విషయాన్ని పేపర్లలో చూడడం జరిగింది. చిన్న, చిన్న చెరువులను బాగు చేశారు కానీ పెద్ద చెరువులు కానీ, ఇరిగేషన్ ట్యాంక్స్ కానీ బాగు చేయడం జరగలేదు. ఏది ఏమయినా ఆంధ్రా, వెంగళరాయ, జంజావతి ప్రాజెక్టులకు, అక్కడి చెరువులకు ఎక్కువ నిధులు ఇచ్చి త్వరగా బాగు చేయాలని ముఖ్యమంత్రిగారిని, మంత్రివర్యులను కోరుతున్నాను. ఇంతవరకు సన్నకారు, చిన్నకారు రైతులకు రాయితీలు కల్పించ లేదు. ఇంతవరకు మా జిల్లాకు ఇద్దరు మంత్రులు వున్నారు. అసలు రాయితీలు ఏమిటి, మాకు వచ్చిన బెనిఫిట్స్ ఏమిటనేది తెలియడం లేదు. జిల్లాకు ఏమి చేస్తారని ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో అడిగితే తప్పకుండా చేస్తామని చెప్పడం జరుగుతుంది కానీ పేపర్ల నిధులు చూస్తే కోట్లు కనిపిస్తాయి కానీ అభివృద్ధి మాత్రం సున్నా. అగ్రికల్చర్‌కు సంబంధించి రైతాంగం అంతా చాలా దీనావస్థలో వున్నారు. పంటలు లేక, తినడానికి తిండి లేక వలసి పోతున్నారు. నా నియోజక వర్గంలోని మూడు మండలాలు కరువు మండలాలు. భోగాపురం నియోజక వర్గంలోని మూడు మండాలాలు కరువు మండాలాలు. కనీసం ఊడ్పులు కూడా కాలేదు. నీరు లేక వేసిన విత్తనాలు కూడా మొలకెత్త లేదు. మా జిల్లాలో మొత్తం మీద 17 మండలాలు కరువు మండలాలని మా జిల్లా కలెక్టర్‌గారు చెప్పారు. కరువు మండలాలని చెప్పడం తప్పించి ఎలాంటి రాయితీలు కానీ, కనీసం సబ్సిడీ మీద విత్తనాలు కానీ, ఎరువులు కానీ ఎక్కడా ఇవ్వడం జరగలేదు. సబ్సిడీ మీద ఎరువులు, పాడీ, విత్తనాలు ఇస్తున్నామని చెప్పడమే కానీ మా జిల్లాకు ఏ సదుపాయులు కల్పించడం లేదు. ఈ 17 మండలాలే గాకుండా జిల్లా మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని, మాకు వున్న మూడు ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసే దానికి నిధులు మంజూరు చేసి, ఎత్తి వేసిన సబ్‌డివిజన్స్‌ను కూడా మంజూరు చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం):- అధ్యక్షా, కోస్తా జిల్లాలో కరువు అంటే రాష్ట్రంలో చాలా మంది ఆశ్చర్యపోతారు. కోస్తా జిల్లాల గురించి తెలంగాణా వారికి, రాయలసీమ వారికి బొత్తిగా తెలియదు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో ప్రవహించేది నీరు కాదు పాలని హైదరాబాద్‌లో కూర్చునో లేకపోతే కడప జిల్లాలో కూర్చునో అనుకుంటారు. ఈ కోస్తా జిల్లాలో దాదాపుగా సగము పూర్తిగా మెట్ట ప్రాంతం. పూర్తిగా వర్షపాతం మీద ఆధారపడి వర్షంపడితే పంటలు బాగుంటాయి. ఎప్పుడు వర్షం పడుతుందా అని గాలిలో దీపం పెట్టి దేవుడా నీ మహిమ 'అనే ప్రాంతం ఎక్కువగా వున్నది. ముఖ్యంగా జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాలు పూర్తిగా మెట్ట ప్రాంతాలు. కోస్తా జిల్లాలో విరుద్ధమైన ప్రకృతి వున్నది. ఒక ప్రక్కన సైక్లోన్ దెబ్బతో అతివృష్టి, ఇంకో ప్రక్కన అనావృష్టి ఈ మెట్ట
7-10 సా ప్రాంతాలకు తగులుతూ వుంటుంది. ఎప్పుడు తుఫాను వస్తుందో, ఎప్పుడు మెట్ట ప్రాంతాలలో పంటలు పండుతాయో అని మెట్టప్రాంతాలలోని రైతులమంతా ఎదురుచూడవలసివస్తోంది. ఈ రకంగా మా జిల్లాలలో ఉండే పరిస్థితిని అందరూ గమనించాలని కోరుతున్నాను. కృష్ణా, గోదావరి డెల్టాలో ఆనాడు బ్రిటిష్‌వారి హయములో, కాటన్‌గారి టైంలో ఏర్పాటుచేసిన ఇరిగేషన్ వ్యవస్థ తప్ప ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత కోస్తా జిల్లాలలో కొత్తగా ఇరిగేషన్ వ్యవస్థను డెవలప్‌చేయడానికి, కోస్తా జిల్లాలను అభివృద్ధి చేయడానికిగాని ఏమైనా స్కీమ్స్ తీసుకొన్నారా అంటే మిగతా ప్రాంతాలతో పోల్చిచూస్తే అక్కడ జరిగింది తక్కువే అని చెప్పవచ్చు. అయితే అదృష్టవశాత్తూ 1990 లో తుఫానువస్తే మా ప్రాంతంలోని డెల్టా ప్రాంతం పూర్తిగా మునిగిపోతే మెట్ట ప్రాంతాలలోని రైతులు మాత్రం పంటలు పండించుకొన్నాం. అప్పుడు మా చెరువులన్నీ చక్కగా నిండాయి, చేలుకూడా బాగా పండాయి. అలాంటి తుఫాన్లు ఎప్పుడు వస్తాయా అని మేము ఎదురుచూసే పరిస్థితి ఉంది. ప్రభుత్వ రికార్డ్సను పరిశీలిస్తే ఈ సంవత్సరం మా జిల్లాలో వర్షపాతం చాలా తక్కువగా ఉంది; డెఫిసిట్‌గా ఉంది. దానితోపాటు ఇటు సాగునీటికి, అటు త్రాగు నీటికి మేము తీవ్ర సాగునీటికి, అటు త్రాగు నీటికి మేము తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్నాం. మా జిల్లా కలక్టరు ప్రభుత్వానికి నివేదిక పంపించారు, 20 మండలాలను మాత్రం కరువు మండలాలుగా డిక్లేర్‌చేసి వారు ప్రభుత్వానికి నివేదిక పంపించారు, కాని నిధులు మాత్రం మాకు రాలేదు. ఈ 20 మండలాలలో సాగు నీటికే కాకుండా, త్రాగు నీటి కొరతను కూడా ఎదుర్కొంటున్నాం. ఇటు మనుషులు, అటు పశువులు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. రైతుల పరిస్థితి చూస్తే వేసిన నారుమళ్ళు పూర్తిగా ఎండిపోతున్నాయి. మెట్టపైర్లు వేసుకొంటే పైర్లు నిలవక, నిలిచినా సరైన ఈల్డింగ్ రాక రైతులు చాలా నష్టపోయారు. ఇక రైతు కూలీల పరిస్థితి చెప్పనక్కరలేదు. వర్షాకాలంలో రైతువారీ పనులు ప్రారంభమవుతాయి, కాని రైతు కూలీలకు ఈనాడు పనులులేక మామూలు రోజులలో 30, 40 రూపాయల చొప్పున కూలీ డబ్బులు సంపాదిస్తే ఈరోజున ఎక్కడ 10 రూపాయల కూలీ దొరికినా చేసుకొంటమనే పరిస్థితి మా ప్రాంతంలో ఉంది. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వంవద్ద ఫండ్స్ లేవని చెపుతున్నారు, జిల్లా కలక్టరుకూడా గవర్నమెంట్‌నుంచి ఫండ్స్ రాలేదు అంటున్నారు. అందువల్ల నేను కోరేది ఏ మండలాలన్నైతే కరువు ప్రాంతాలుగా డిక్లేర్‌చేశారో, ఆ 20 మండలాలకు కనీసం 25 కోట్ల రూపాయలైనా రిలీఫ్

చేయవలసిందిగా నేను కోరుతున్నాను. దానితోపాటు డ్రింకింగ్‌వాటర్ కొరకు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వారు పనులు చేపట్టాలి. ఎందుకంటే డ్రింకింగ్‌వాటర్ కొరత చాలా తీవ్రంగా ఉంది, గ్రౌండ్ వటర్ క్రిందికి దిగిపోయింది. ముఖ్యంగా మా నియోజకవర్గంలోని కొండపాలూరు, చిక్కవరం, గోపులపల్లి, గన్నవరం మొదలైన ప్రాంతాలలో గ్రౌండ్‌వాటర్ లేవల్ క్రిందికి దిగిపోయి రక్షిత మంచినీటి పథకాలవల్ల కూడా ప్రయోజనంలేక మంచినీటికి కొఱత ఏర్పడింది. నేను చెప్పిన ప్రాంతాలలో ఏ ఒక్క చెరువుచూసినా చుక్క నీరులేదు. నా నియోజకవర్గంలో పెద్ద చెరువు, దాదాపు 1400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు బ్రహ్మానందం చెరువు. ప్రతి సంవత్సరం ఈ చెరువును నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ వాటర్‌తో నింపుతారు. అయితే దురదృష్టవశాత్తూ ఈ సంవత్సరం నాగార్జునసాగర్ వాటర్ మాకు ఇప్పటికి రాలేదు. ఈ విషయాన్ని మేము జిల్లా కలక్టరు దృష్టికి తీసుకువెడితే ఆయన స్పందించి ఆ చెరువును సాగర్ జలాలతో నింపాలని వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీనితోపాటు మెట్ట ప్రాంతాలలోని చెరువులన్నింటిని సాగర్ జలాలతో నింపవలసి ఉంది మా ప్రాంతంలోని అధికారులకు ఆదేశాలు అందనందువల్లో, మరే కారణాలవల్లో కాని ఆ చెరువులను నేటివరకూ నింపలేదు దాదాపు 75 సంవత్సరాల తరువాత ఈ చెరువు ఎండిపోవడం జరిగింది ఈ చెరువును నింపినట్లయితే ఈ చెరువుక్రింద ఉన్న 30 గ్రామాలలోని చెరువులన్నీ పుష్కలంగా నిండుతాయి పంటలు పుష్కలంగా పండుతాయి అందువల్ల సాగునీటి సమస్యను తీర్చడానికి, అదేవిధంగా త్రాగునీటి సమస్యను తీర్చడానికి – మనుషులకూ, పశువులకూ ఇబ్బందిలేకుండా ఉండడానికి ఈ చెరువును నింపవలసిందిగా కోరుతున్నాను అదేవిధంగా మా జిల్లాలో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కావాలని ఎప్పటినుంచో ప్రయత్నించేస్తున్నాం. 1986లో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న తెలుగుదేశం నాయకులు శంఖుస్థాపన చేశారు వి టి.పి.ఎస్ కు కృష్ణానది నుంచి కూలింగ్ వాటర్ కెనాల్ ఉంది, ఆ కెనాల్‌ద్వారా వచ్చిన నీటిని వాడుకొన్న తరువాత వేస్ట్ తిరిగి కృష్ణానదిలోకి పంపించడం జరుగుతోంది. అట్లా కాకుండా ఆ నీటిని సాగుకొరకు వాడినట్లయితే మైలవరం, గన్నవరం, విజయవాడ రూరల్ మండలంలో ఉన్న దాదాపు 22వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఆనాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు శంఖుస్థాపన చేసినా ఇప్పటివరకూ ఒక్క రూపాయికూడా మంజూరు చేయలేదు ఆ ప్రాజెక్టు అంచనా ఆ రోజున మూడున్నర కోట్లు ఉంటే ఈ రోజు 8 కోట్లు అయింది. ఆ బసవతారకం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కొరకు ఫండ్స్ ఎలాట్ చేసినట్లయితే రైతులందరం కాంట్రిబ్యూషన్ కడతామని చెప్పాం. అందువల్ల దినికొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. దానితోపాటు పులిచింతల రిజర్వాయరుకూడా ఈ సంవత్సరం టేకప్ చేయాలి. దానికి కూడా 1987లో శంఖుస్థాపన చేశారు కాని ఇప్పటివరకూ నిధులు మంజూరుచేయలేదు. దానిని కేంద్రం అనుమతికొరకు పంపించామని మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానికి కూడా నిధులు మంజూరుచేసి మా జిల్లాను ఆదుకోవాలి. దానితోపాటు మా జిల్లాలో ఫుడ్ ఫర్ వర్క్ స్కీమ్‌కోసం పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు కొంత నిధిని కేటాయించి రైతు కూలీలను ఆదుకోవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె రామచంద్రరాజు (ఉండి):– అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అందరికీ ఆందోళన కలిగించేవిధంగా కరువు ఉంది అయితే కరువు పరిస్థితులను గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదనేది అర్థమవుతోంది. గత సమావేశాలలో కరువుగురించి

మాట్లాడినప్పుడు రెవిన్యూ మంత్రిగారు ఏమన్నారంటే నిధుల కొరత లేదు. మీకు ఏమి పనులు కావాలో అడగండి అని అన్నారు. అయితే ఆ సమావేశాల తరువాత ఇప్పటివరకూ కరువు పరిస్థితిని ఎదుర్కొనడానికి ఏమేరకు నిధులు కేటాయించారో మనందరికీ తెలుసు. కరువు పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్రం 152 కోట్లు ఇచ్చిందని ఆనాడు ఘనంగా అడ్వర్టైజ్ చేశారు. కాని ఈనాడు వున్న పరిస్థితి గురించి ఇంద్రారెడ్డిగారు చెప్పారు. ఈనాడు రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితిని అర్థంచేసుకొని ఏరకంగా ప్రజలకు సహాయం చేయాలన్న ఆలోచనతో కృషిచేస్తేనే తప్ప కేవలం మాటలతో, స్పీచ్‌లతో ఈ కరువు తీరేది కాదు. ఈనాడు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. ప్రస్తుత పరిస్థితిలో కరెంట్ కోత ఉంటుంది. అందువల్ల మీరు పంటలు వేయవద్దు అని మొదటే చెప్పివుంటే రైతులు పంటలు వేయడం మానివేసేవారు. అయితే ఈనాడు పంటలు వేసుకొన్నాక కరెంటు పరిస్థితి ఎట్లా ఉందంటే మీరు రోజుకు 3, 4 గంటలు కూడా కరెంట్ ఇచ్చే పరిస్థితి లేదు. ముఖ్యంగా ఆనాడు మేము కోరాం. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద మీరు ఎక్కువ సహాయం చేయండి. పంటలు వేసుకొనడానికిగాని, అలాగే పామోలిన్ తోటల్ని రక్షించుకొనడానికి అవకాశం ఉంటుందని చెపితే ప్రత్యేకంగా పశ్చిమగోదావరి జిల్లాలో 500 పామోలిన్ తోటలకు సహాయం అందిస్తామన్నారు. రైతులు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టుకొని పామోలిన్ తోటల్ని వేశారు. ఆ రైతులకు సహాయపడడానికి కేంద్రం సబ్సిడీ రిలీజ్ చేసింది అయితే రాష్ట్రప్రభుత్వం మాత్రం పామోలిన్ తోటల్ని రక్షించుకొనడానికి రైతులకు సహాయం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితులలో మీరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు మంజూరు చేయకపోతే రేపు మార్చి నెలాఖరునాటికి, ఎండలు 35 డిగ్రీలకు పెరిగాయంటే పామొలిన్ చెట్లనుంచి నూనె వచ్చే పరిస్థితి ఉండదు. అలాంటి పరిస్థితే వస్తే లక్షలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టిన రైతులు నిర్వీర్యమయ్యే వస్తుంది కాబట్టి వెంటనే పామొలిన్ తోటలకు సబ్సిడీ రిలీజ్ చేయలని కోరుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్‌కు సాధ్యమైనంత ఎక్కువ నిధులు సాంక్షన్‌చేయాలని కోరుతున్నాను. మా పశ్చిమ గోదావరి జిల్లాలోనే 25 మండలాలు దుర్భిక్షంపాలయ్యాయి అంటే రాష్ట్ర పరిస్థితి ఎట్లా ఉందో అర్థం చేసుకోండి. ఇందాకా సమరసింహారెడ్డిగారు మాటాడుతూ ఎంప్లాయ్‌మెంట్ గేంట స్కీమ్‌క్రింద డబ్బు సాంక్షన్ చేశామన్నారు. కాని మా జిల్లాలో ఒక బ్లాక్‌కు కూడా ఈ స్కీము సాంక్షన్ చేయలేదు. ఈవేళ 13 మండాలాలు పూర్తిగా నష్టపోయాయి. కనీసం 4 బ్లాకులలో స్పెషల్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్‌కు కోటి రూపాయలు సాంక్షన్ చేయాలని కోరుతున్నాను. మా పశ్చిమ గోదావరి జిల్లాలోని డెల్టా ప్రాంతంలో రెండవ పంట ఉంది. అయితే రెండవ పంటకుగాను లక్షల ఎకరాలకు నీరు ఇవ్వలేమని అధికారులు చెప్పారు. అయినా ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. అయితే మా తెలుగుదేశం శాసన సభ్యులందరూ కలక్టరుపై వత్తిడి తెచ్చి 5 వేల ఎకరాలలో రెండవ పంటకు నీరు ఇప్పించడం జరిగింది. పంట బాగా పండింది. అయితే పరిస్థితి ఏమిటంటే ఈవేళ మిల్లు అడిద్దమంటే కరెంటులేదు. ప్రభుత్వం రైస్‌మిల్స్‌కు గనక కరెంట్‌కోతనుంచి మినహాయింపు ఇచ్చి కరెంటు సరఫరాచేయకపోతే పండిన ధాన్యమంతా ఇతర రాష్ట్రాలకుపోయే ప్రమాదం ఉంది. అందువల్ల కరెంటు కోత పెట్టకుండా రైస్ మిల్లులకు కరెంట్ సరఫరాచేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, ప్రతిసంవత్సరం బడ్జెటు సమావేశాలు నడుస్తున్నపుడు ముఖ్యంగా మెట్టప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 7-2 శాసనసభ్యులకు యిది ఆనవాయితీగా అయింది. ఖరీఫ్ పంట కాలం అయ్యేక ఫిబ్రవరి సా నెలలో మేము అసెంబ్లీ సమావేశాలకు వచ్చినపుడు ఖరీఫ్ పంటకాలంలో మా జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి 304 కింద నోటీసు యిస్తున్నాం. ఈ సంవత్సరం కూడా అదే మాదిరిగా యిచ్చాం. ప్రతి సంవత్సరం ఒక్కొక్క జిల్లాకు కేటాయించే దానికన్నా మొత్తం రాష్ట్రం అంతా వున్న వర్షాభావ పరిస్థితి మీద మీరు ఒక దినం కేటాయిస్తున్నారు. మిగతా జిల్లాలకు న్యాయం జరుగుతున్నదో లేదో గాని మా మహబూబునగరు జిల్లాకు మాత్రం న్యాయం జరగడం లేదు. మీరు యిచ్చిన ఈ సదవకాశం వినియోగించుకుని ప్రతి సంవత్సరం మా జిల్లాలో వుండే పరిస్థితులను సభ దృష్టికి తెస్తున్నాం. తాత్కాలికంగా చేయవలసిన పనులు చేపడుతున్నాం. ఈ కరువు గురించి చేపట్టే తాత్కాలికపనులు సరిపోవు. శాశ్వత ప్రాతిపదిక మీద కొన్ని పనులు చేయాలని ప్రతిసంవత్సరం సభ దృష్టికి తెస్తున్నాం. దురదృష్టవశాత్తూ సమావేశాలు అయిపోయేక వుండే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మంచినీళ్లు, పశుగ్రాసంకు డబ్బు యివ్వడం, మైనరు యిరిగేషనుకు డబ్బు యివ్వడమే అవుతోంది గాని శాశ్వత పథకాల ఆలోచన లేదు. మేము కోరేది ఈ విధంగా శాశ్వత ప్రాతిపదికపైన కరువు పనులు చేపట్టకపోతే తెలుగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రలో కొన్ని మెట్టప్రాంతాలు పూర్తిగా ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది. ముఖ్యంగా మహబూబునగరు ఈ సంవత్సరంలో వర్షాభావానికి గురై గత 20 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదు అయిందని సభ దృష్టికి మీ ద్వారా తెస్తున్నాను. ఈ సంవత్సరం నైరుతి ఋతుపవనాలు, సౌత్ మాన్సూన్ వల్ల మాకు రావలసినది 611 మిల్లీమీటర్ల వర్షం. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు — ఈ 4 మాసాలలో వర్షపాతం 374.3 మిల్లీమీటర్లు. పోయిన సంవత్సరం కూడా కరువు ఎదుర్కొన్నాం. ఈ సంవత్సర వర్షపాతం గత 20 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తక్కువ. అదే విధంగా ఈ జిల్లాలో యించుమించు 7 లక్షల 71 వేల హెక్టార్ల పొలం సాగుకు అనుకూలంగా వుంటే ఈ సంవత్సరం 35 శాతం పొలంలో మాత్రమే విత్తనాలు వేశారు. దానిలో దిగుబడి కేవలం 30 శాతం మాత్రమే వుందని డిపార్టుమెంటు వారి లెక్క ప్రకారం తెలుస్తోంది. జిల్లా యంత్రాంగం జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడానికి 3 సూత్రాలు ఆధారంగా పెట్టుకున్నారు. వర్షాభావం, పంటలు పండించే విస్తీర్ణం, పండించిన పంట. ఈ మూడు లెక్కలోకి తీసికుంటే పోయిన సంవత్సరం కూడ వర్షాభావం, స్వల్ప దిగుబడి వున్నాయి. అయినా మహబూబునగరుకు అన్యాయం జరిగింది. ఆ మండలాలు కరువు ప్రాంత మండలాలుగా ప్రకటించలేదు. కరువు నివారణ పనులు చేపట్టలేదు. జిల్లా పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. ఈ అక్టోబరులో కురిసిన వర్షాల వల్ల మంచినీళ్లు కొద్దిగా దొరుకుతున్నాయి. ఆ వర్షాలూ లేకపోతే జిల్లాకు పోయే పరిస్థితి లేదు. ఈ జిల్లా యంత్రాంగం ఈ కరువు నివేదికను తు.చ. తప్పకుండా అమలు చేయడమే కాక ఈ జిల్లా మొత్తాన్ని కరువు జిల్లాగా ప్రకటించవలసిన అవసరం వుంది. పశుగ్రాసానికి, వలసపోతున్నా లేబరును ఆపడానికి పనులు చేపట్టడానికి, వాటర్‌షెడ్ పథకంలో చెక్

డామ్స్, పెర్కొలేషన్ ట్యాంక్స్ పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం వుంది. ఇక ఎఫారెస్టేషన్ పథకంలో చెట్లు నాటే కార్యక్రమం. భూ ఉపరితలంపై 30 శాతం చెట్లు వుంటే గాని వాతావరణ సమతుల్యం వుండదు. మన రాష్ట్రం మొత్తం మీద కేవలం 23 శాతం మాత్రమే రికార్డుల ప్రకారం వుంది. వాస్తవానికి అటవీ విస్తీర్ణం 23 శాతం కూడా లేదు. రాష్ట్ర స్థాయి 23 శాతం వుంటే మహబూబునగరులో కేవలం 16 శాతం మాత్రమే వుంది. మీద్వారా కోరేదేమంటే శాశ్వతంగా ఈ మహబూబునగరు, తెలంగాణా ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే యంత్రాంగం ఏమి చేస్తోంది? ఫారెస్టు అధికారులు, వ్యవసాయ శాస్త్ర అధికారులు వెళ్లి చిత్తశుద్ధితో ఈ విస్తీర్ణాన్ని 33 శాతానికి తీసుకువస్తే తప్ప వాతావరణ సమతుల్యం ఏర్పడదు. పెర్కొలేషన్ ట్యాంక్స్ ఎక్కువ తీసుకురావాలి. మహారాష్ట్రలో వాటర్షెడ్ ప్రోగ్రాం బాగుంది. మహబూబు నగరు జిల్లాలో రెండు జీవ నదులు పారుతున్నాయి. ఈ నీటి పారుదల కేవలం 14 శాతం భూమికి అందుతోంది. రాష్ట్ర స్థాయిలో 40 శాతం వుంది. ఈ 14 శాతాన్ని మిగతా ప్రాంతాలతో సమానంగా తీసుకురావాల్సిన అవసరం వుంది. దురదృష్టవశాత్తు మహబూబునగరు జిల్లాలో ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు చాలా కాలం అంటే 46 సంవత్సరాల క్రితమే నిజాం పరిపాలనలో ఏర్పాటు కాబడింది. దీని వల్ల 30 వేల ఎకరాలకు కూడా నీరందడం లేదు. దీనిని మోడరన్నైజు చేయాల్సిన అవసరం వుంది. కే.సి. కెనాల్‌కు డబ్బు కేటాయిస్తున్నారు. తుంగభద్ర దిగువ కెనాల్‌కు యిస్తున్నారు. ఆర్.డి.ఎస్.ను మాత్రం పట్టించుకోవడం లేదు. జూరాల ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన అవసరం వుంది. 1992-93లో కరువు పరిస్థితులు చాలా తీవ్రంగా వున్నాయని, ముఖ్యమంత్రి గారు మహబూబు నగరుకు రెండు సార్లు సందర్శించారు. పోయిన సంవత్సరం మంచినీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచే మంచినీటి ఎద్దడి వస్తోంది. మునిసిపల్ పాలన కలిగిన మహబూబునగరులో ఆ సమస్య వుంది. వనపర్తిలో కూడ పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఈనాడు దురదృష్టవశాత్తూ కరువు సమస్య తీవ్రంగా లేని వారు కూడా అడుగుతున్నారు. అప్పుడు పోయి, పప్పుడు పోయి అన్నట్లు వుంది. మా జిల్లాకు మంచినీరు, పశుగ్రాసం లభించడం లేదు. ఇది దృష్టిలో వుంచుకుని పెద్ద ఎత్తున డబ్బు కేటాయించాలని, మా జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించవలసిన అవసరం వుందనే కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

7-30 సా శ్రీమతి కె. జయమ్మ (చిలకలూరిపేట):- అధ్యక్షా, రాష్ట్రమంతా విలయ తాండవం చేస్తున్న కరువును గురించి ఈసభలో చర్చించడం అభినందనీయం. కేవలం చర్చల వరకే పరిమితం కాకుండా వెంటనే సభ్యుల సూచనల మేరకు ప్రభుత్వం స్పందించి సహాయ కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను. కేవలం 179 మండలాలే కరువు ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. అది వాస్తవం కాదు. అనావృష్టి, అతివృష్టి సైక్లోన్స్ వీటివలన దాదాపు అన్ని జిల్లాల పరిస్థితి దుర్భరంగానే వుంది. అదిలాబాద్ జిల్లాలో కరువు ఎంత తీవ్రంగా వుందో తెలియజెప్పే వివరాలను మీకు పంపుతున్నాను. దయచేసి పరిశీలించండి.

(పంపడం జరిగింది)

అలాగే మా గుంటూరు జిల్లాలో కూడా పరిస్థితి తీవ్రంగా ఉంది. రాజకుమారి గారు గుంటూరు జిల్లాను ప్రస్తావించారు గానీ వారు వినుకొండ ఏరియాను గురించి మాత్రమే మాట్లాడారు అలాగే చిలకలూరిపేట ప్రాంతం కూడా కరువు ప్రాంతంగా గుర్తించాలి మెట్ట ప్రాంతాలు, వర్షాధార ప్రాంతాలలో పంటలు సరిగా పండక దిగుబడి రావడం లేదు గత 5,6 సంవత్సరాల నుండి రైతులు చాల భాధలు పడుతున్నారు. ఆకలిచావులు ఆత్మహత్యలు ఎన్నో జరుగుతున్నాయి ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ ఎలాంటి సహాయ కార్యక్రమాలు మా ప్రాంతానికి అందలేదు. అలాగే నాగార్జున సాగర్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలో వున్న వెల్దుర్తి, మాచెర్ల దుర్గి, రెంటచింతల ఈ నాలుగు మండలాలలో కరువు పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిని వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి వెంటనే సహాయ కార్యక్రమాలు అందించాలి అలాగే కరువు నివారణ కోసం టెంపరరి మెజర్స్ కాకుండా యుద్ధ ప్రాతిపదికన శాశ్వతచర్యలు తీసుకోవాలని కోరుకొంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఈనాడు శ్రీకాకుళం జిల్లాలో వర్షపాతం సమానంగా నమోదు అయినప్పటికీ 15 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. అది కాకుండా శ్రీకాకుళం జిల్లాలో వున్న మిగతా మండలాలలోకొంత పాక్షికంగా, కొన్ని పరాచయతీలలో నూటికి నూరుపాళ్ళ కరువు పరిస్థితి వున్నట్లు జిల్లాకలక్టరు రిపోర్టు జారీచేసి రెండు మాసాలు అయినా ఇంతవరకూ అది పెండింగ్‌లోనే వుంది. కాబట్టి ఈ రిపోర్టు మీద సకాలంలో చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంవారు ఈ మండలాలలో కరువు పార్షియల్‌గా కానీ, నూటికి నూరుపాళ్ళ గానీ ఉందని ప్రకటించితే తప్ప అక్కడ కార్యక్రమాలు జరగడానికి వీలులేదు, కాబట్టి జిల్లా కల్టరు పంపిన నివేదికపైన ఎందుకు జాప్యం జరుగుతుంది అని ప్రశ్నిస్తున్నాను రెండవది ఈరోజు మనం ఎన్ని చర్చలు జరుపుకొన్నా ఈ కార్యక్రమం చెయాలి అంటే డబ్బు కావాలి. సెంట్రల్ గవర్నమెంట్ 1990-91, 91-92 సంవత్సరాలకు కలామటి రిలీఫ్ ఫండ్ రు. 172 కోట్లు రిజర్వు చేసినప్పటికీ, అందులో మనషేర్ కలపకపోవడం వలన ల్యాప్స్ అయిందని డిక్లేర్ చేశారు. మనకు వచ్చిన డబ్బు వినియోగించుకోలేదు ఈ రోజు సభ్యులు చెప్పిన విషయాలకు కావలసిన డబ్బు ఎక్కడనుండి తెస్తారు? ఏవిధంగా ఈ సమస్య పరిష్కారం చేస్తారు? శ్రీకాకుళం జిల్లాల్లో తీవ్రమయిన మంచినీటి ఎద్దడి ఉంది. జిల్లా కలెక్టరు రెండు మాసాలక్రితమే రిపోర్టు పంపారు. సుదీర్ఘమయిన తీరప్రాంతం వున్న మా జిల్లాలో బుద్దారం నుండి ఇచ్చాపురం వరకూ ఉన్న తీరప్రాంతం రెవిన్యూ శాఖ మాత్యులు వచ్చినప్పుడు చూశారు. ఇంతవరకు పైసా రిలీజ్‌కాలేదు. వాస్తవ పరిస్థితులను తెలుసుకొని యుద్ధప్రాతిపదికన చర్యలుతీసుకోవాలి. చాలామంది ఒరిస్సా రాష్ట్రం వెళ్ళి పోయారు. ఈ రోజువరకు పనులు ప్రారంభం కాలేదు. కాబట్టి రెవిన్యూ మంత్రిగారు శ్రద్ధ తీసుకొని మా జిల్లాకు కావలసిన నిధులు వెంటనే విడుదల చేయించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరొసారి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు(సిరిపూర్):- అధ్యక్షా, మా ఆదిలాబాద్ జిల్లా అక్షర క్రమలో మొదట వున్నా, వెనుకబడినతనంలో కూడా మొదటే వుంది. మన ప్రభుత్వ రిపోర్టు ప్రకారం వర్షపాతం నార్మల్‌గానే వుందని రిపోర్టు వచ్చింది. ఇందులోరెవిన్యూ మంత్రిగారు ఒక విషయం గమనించాలని కోరుతున్నాను. మావద్ద 16 శాతం మాత్రమే మాగాణి భూమి వరిపండేది వుంది. మిగిలిన 84 శాతం లోనూ మెట్టపంటలయిన జొన్న, నువ్వు వేస్తారు. ఈ భూములలో సకాలంలో వర్షాల పడకపోవడం వలన పంటలు దెబ్బతింటున్నాయి. మెట్ట ప్రాంతంలో పూతపూసే సమయంలో విత్తనాలు వేసిన 15 రోజులలో వర్షాలుపడితేనే సరైన దిగుబడి వస్తుంది. లేకపోతే లేదు. దీనిని గమనించి వర్షపాతాన్ని గమనించకుండా మా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని మనవిచేస్తున్నాను. మంచినీటి విషయంలో 250 మందికి ఒక బోరుబావి అని మీరు చెబుతున్నారు. మాకు అక్కడ మంచినీటి వసతి లేదు మా ప్రాంతం పరిస్థితి కూడా వేరుగా వుంటుంది. అక్కడ ఒక్కొక్కచోట 20 ఇండ్లు, అంటే సుమారు 100 మంది జనాభా ఒక్కొక్కచోట తండాలుగా వుంటుంటారు మరి రెవిన్యూ అధికారులు 1000 మంది జనాభావుంటేనే 4 బోర్లు వేస్తాము అంటున్నారు. అటువంటప్పుడు మా పరిస్థితి గమనించి ఆ క్రైటీరియా కాకుండా కనీసం ఒక్కొక్క తండాకు ఒక బోరు బావి వేయించవలసిందిగాను మా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించ వలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట):- అధ్యక్షా, ఇంతవరకు రాష్ట్రంలో వున్న తీవ్రమయిన కరువు పరిస్థితి చాలామంది సభ్యులు ప్రస్తావించారు. వివరాలకు పోవడానికి టైమ్ లేదు కాబట్టి మా విశాఖపట్నం జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలని ప్లానింగ్ బోర్డువారేకాక, మా జిల్లా శాసనసభ్యులందరం మంత్రివర్యులకు ఒక వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. అలాగే కరువు పరిస్థితి గురించి కమీషనర్‌కు కూడా రాయడం జరిగింది వారు జిల్లాకు వచ్చి పర్యటించి పరిస్థితులను అవగాహన చేసుకొని ఒక రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వడం కూడా జరిగింది. నైరుతీ రుతుపవనాలు సెప్టెంబరు నెలలో విశాఖ జిల్లాలో ప్రవేశిస్తే దానివలన పంటల పరిస్థితి పూర్తిగా దెబ్బతింది. వరినాట్లు వేయలేని పరిస్థితిఉంది. ఊడ్పులు కాలేదు. అక్టోబరులో నార్లుపోయించడం వలన అసలు వరి పండలేదు. గత 10, 15 సంవత్సరాలుగా ఇటువంటి పరిస్థితి ఎదురుకాలేదని పెద్దలు, అనుభవజ్ఞులు రైతులు చెబుతున్నారు. పూర్తిగా నాట్లు వేయలేని పరిస్థితి అక్కడ ఉంది. కలెక్టరు వద్ద నుండి నివేదిక కూడా వచ్చింది. కాబట్టి మా జిల్లాను తప్పనిసరిగా కరువు ప్రాంతంగా ప్రకటించాలి. ఈ కరువుకు శాశ్వత నివారణ చేయాలంటే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అవసరం కాబట్టి వెంటనే ఆ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. నా నియోజకవర్గ మయిన పాయకరావుపేట మండలం గాక, నక్కపల్లి మొదలయినవి నా నియోజకవర్గంలో తాండవ రిజర్వాయరు నుండి నీరు సక్రమంగా అందించకపోవడం వలన నాట్లు పడలేదు. నిర్బంధమైన నీటి తీరువ వసూలు చేస్తున్నారు. అది కూడా అపుదల చేయించాలి. ముఖ్యంగా నక్కపల్లి మండలం బాగా మెట్టప్రాంతం. అక్కడ రైతు కూలీలు కూడా వలస పోయి పరిస్థితి ఏర్పడింది. కేవలం వర్షాధారం మీద ఆధారపడే భూములు ఉన్నాయి. అక్కడ ఏ విధమైన పంటలూ పండే అవకాశాలు లేవు. ఉన్నటువంటి వనరులతోనే చెక్ డామ్స్ చిన్న చిన్న రిజర్వాయర్లు కనుక ఏర్పాటు చేసిన పక్షంలో, అక్కడి రైతాంగం బాగు పడుతుంది. ఎస్. రాయవరం మండలంలో వరాహనది మీద రిజర్వాయర్ నిర్మాణం చేపడితే

5 000 హెక్టార్ల భూమి ఆయకట్టు అవుతుందని మనవి చేస్తూ, దీని వల్ల వరద ఉధృతము తగ్గుతుంది, తరువాత పంటలు పండి, రైతాంగం బాగా బాగుపడడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి, వెంటనే ప్రభుత్వం స్పందించి, ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకుని ఆ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడతారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి – అధ్యక్షా, మిత్రులు 21 మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. వారి యొక్క ఆవేదనను అర్థం చేసుకోగలిగాను. అయితే మీకు తెలుసు, రెండు సంవత్సరాల నుంచి రాష్ట్రం కరువుతో ఉన్న మాట. పోయిన సంవత్సరం సైక్లోన్ మాత్రం లేదు. మధ్యన సైక్లోన్ వచ్చినా, దానివల్ల లాభమే కలిగింది కాని, నష్టం జరుగలేదు. అయినా ఈ రెండు సంవత్సరాల కరువు వల్ల కొద్ది మంచినీటి సమస్య కాని, ఇతరత్రా కొన్ని ఇబ్బందులు కాని ఉన్న మాట వాస్తవమే. అయితే ప్రభుత్వం స్పందించలేదనే మాట వాస్తవం కాదు. పోయిన సంవత్సరం కరువుకు రాకముందే ప్రభుత్వం స్పందించలేదనే మట వాస్తవం కాదు. పోయిన సంవత్సరం కువుకు రాముందే, ముఖ్యమంత్రిగారు నంవబరులోనే ఒక మీటింగు నిర్వహించి, రాబోవు కరువును ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విధంగా మంచి నీటి సమస్య కాని, ఇతరత్రా ఎంప్లాయిమెంట్ జనరేషన్ కాని ఏ విధంగా క్రియేట్ చేయాలి అనే దానికి ఒక ప్లాన్ తయారు చేసి, కలెక్టర్లకు అదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ మేరకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా మనం ఆదుకో గలిగాము. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు అక్టోబరు లోనే ఒక మీటింగు ఏర్పాటు చేసి రాబోవు కాలంలో నీటి ఎద్దడి ఎక్కువ ఉండే అవకాశం ఉంది, పోయిన సంవత్సరం కూడా కరువు ఉంది, మళ్లీ ఈ సంవత్సరం కూడా కరువు ఏర్పడే అవకాశాలు కనపడుతున్నాయి కనుక ముందు జాగ్రత్తగా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆ ముందు చూపు ఉన్నందువల్లనే, సభ్యులు ఇపుడు ఎంత ఆందోళన పడుతున్నారో, అంత వరకూ లేదు కాని, రాబోవు నెలలలో నీటి ఎద్దడి ఉంటుందనే ఆలోచనతో ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, అక్టోబరులోనే ఆమేరకు కలెక్టర్లకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. అయితే, ఎప్పుడూ కూడా ఏ నెలలో అయినా, డబ్బుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఎప్పుడు అవసరమైతే అప్పుడు కలెక్టర్లు ప్రపోజల్స్ పంపిస్తే, ఆ మేరకు నిధులు కూడా పంపిస్తూ ఉన్నామని మీకు ఇచ్చిన రిపోర్టులో కూడా చూపించాము. అదే కాకుండా, అక్టోబరులో సీనియర్ అధికారులు కొందరిని జిల్లాలకు పంపించి, అక్కడ ఉన్న విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని రిపోర్టు ఇవ్వమని అడగడం, వారు ఆ విధంగా రిపోర్టు ఇవ్వడం కూడా జరిగింది. అయితే, కోస్టల్ ఏరియాలో అప్ ల్యాండ్స్‌లో కూడా ఎద్దడి రావడంతో అక్కడకు కూడా డబ్బుపంపడం జరిగింది. డబ్బు ఎంత అన్నది ప్రశ్న కాదు. సభ్యులు చెప్పారు, పోయిన సారి కూడా చెప్పాను, ఇప్పుడు కూడాచెబుతున్నాను, ముఖ్యమంత్రిగారు ప్రతి మీటింగులో చెప్పడం జరిగింది, కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది; మంచి నీటి గురించి; ఎటువంటి ఆటంకము లేకుండా ఎంత డబ్బు అయినా ఇచ్చేందుకు ప్రభుత్వం తయారుగా ఉందని ఇప్పుడు కూడా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అనవసరంగా మాట్లాడటం వల్ల లాభం లేదు. I will give figures also how much money is available with Collectors.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆఖరులో క్లారిఫికేషను ఇస్తారా? లేక ఆయన లెక్కలు చెప్పిన తరువాత పోవడమేనా?

ఛైర్మన్:- చూద్దాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు చెప్పేది సత్యదూరం, అవాస్తవం. (గౌరవ రెవిన్యూ శాఖామాత్యుల వైపు చూస్తూ)

శ్రీ కె. రామిరెడ్డి:- ప్రతి జిల్లాలో కూడా డబ్బు కలెక్టర్ల దగ్గర ఉండడం జరిగింది.

(అంతరాయం)

మొత్తం రు. 1561.31 లక్షలు ఎవైలబుల్‌గా ఉంది.

Sri K. Rami Reddy:- If they want I will give District-wise figures also. ఆ విధంగా డబ్బు లేదని సభ్యులు చెప్పేది వాస్తవం కాదు.

ఛైర్మన్:- డబ్బు చాల లేదని అంటున్నారు అంతే.

(అంతరాయం)

శ్రీ కె. రామిరెడ్డి:- డబ్బు లేదని కలెక్టర్లు చెప్పారని చెబుతున్నారు, అది కరెక్టు కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- మొన్న రిలీజ్ చేసినవి ఉన్నాయని చెప్పండి.

శ్రీ కె. రామిరెడ్డి:- ఇప్పుడు కూడా కలెక్టర్లు మాకు ప్రపోజల్స్ పంపించినపుడు immediately we are releasing the funds. సి.ఆర్.ఎఫ్. ఫండ్స్ నుంచి గాని, నార్మల్ ఫండ్ నుంచి గాని. సి.ఆర్.ఎఫ్. ఫండ్స్ గురించి నేను చెబుతున్నాను. నార్మల్ ఫండ్స్‌కు కూడా మేము డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. ఈ మధ్యనే అడ్వాన్సుగా రు. 9 కోట్లు జిల్లాలకు మేము రిలీజ్ చేయడం జరిగింది. అది కూడా డిస్ట్రిక్ట్‌వైజ్ ఫిగర్స్ ఉన్నాయి. ఎందుకు చెబుతున్నానంటే, మంచినీటి విషయంలో ఇప్పుడు కలెక్టర్లు ఆ విధంగా ఎందుకు చెబుతున్నారో నాకు తెలియదు, నేను నమ్మలేకపోతున్నాను కాని, వారి దగ్గర డబ్బులు ఎవైలబుల్‌గా ఉన్నాయి. వారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. ముఖ్య మంత్రిగారు పదే పదే చెప్పడం కూడా జరిగింది. మంచి నీటికి డబ్బు కొరత లేదు. మీకు కావలసిన డబ్బు అడగండి, మేము రిలీజ్ చేయడం జరుగుతుందని చెబుతున్నాము. ఇంక

డ్రౌట్ మాన్యువల్ విషయంలో, విద్యాధరరావుగారికి కూడా తెలుసు, అప్ ల్యాండ్స్‌లో డ్రై స్పెల్ వచ్చినపుడు డబ్బు లేదని అన్నప్పుడు మేము డబ్బు రిలీజ్ చేసిన మాట వారికి తెలుసు మంచి నీటి విషయంలో వారు ఎటువంటి అపోహపడే అవసరం లేదు. ఇది వాస్తవం, అబద్ధం కాదు. దీని మీద సి.ఎం గారు చాలా స్ట్రిక్ట్‌గా, చక్కగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు చెప్పిన మాటలు నమ్మదగినవి కాదు, సత్యదూరమైనవని తెలియజేస్తున్నాను. పోయిన సారి కూడా చెప్పడం జరిగింది. డ్రౌట్ మాన్యువల్ గురించి....

శ్రీ కె. యర్రన్నాయుడు:- జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే వారి మీద చర్యలు తీసుకుంటారా? అది చెప్పండి. ఎందుకంటే, మీరు ఇన్‌స్ట్రిక్షన్స్ ఇస్తున్నారు. అక్కడ ఎమౌంట్స్ లేవు. మీకు కూడా ఆ ఇబ్బంది ఉంది, మీకు తెలుసు అధ్యక్షా.

Chairman:- You can ask clarification.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రామిరెడ్డిగారు సమాధానం చెబుతుంటే మాకు ఏమి మాట్లాడాలో మాకే అర్థం కావడంలేదు.

శ్రీ కె. రామిరెడ్డి.- వారికి ఏమి అర్థమవుతుంది? వారికి ఏమీ అర్థం కాలేదు

శ్రీ కె. విద్యాధరరావు:- రామిరెడ్డిగారు తప్ప, వేరే ఇంకొకరు అడిగితే బాగుండును మేము అడగడానికి అంకెలు చెప్పమంటే నేను చెబుతాను, కంఠపాఠంగా చెప్పమంటారా?

శ్రీ కె రామిరెడ్డి.- నేను తెలుగుదేశం ప్రభుత్వం వారి విషయాలలోకి పోదలచు కోలేదు ఒకవేళ వారు అంకెలు చెబితే, దాంతో కంపేర్ చేస్తే, దాని కన్నా ఎన్నో అంకెలు మేమే ఇచ్చాము. I don't want to give any contravarcial figures.

శ్రీ కె రామిరెడ్డి.- ఎక్కడా కూడా నీటి ఎద్దడి అన్న మాట లేదు. ఎక్కడైనా 7-50
ఏదైనా ఇబ్బంది కలిగినప్పటికి, వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం సా
జరిగింది. దూర ప్రాంతాలైనా సరే, పోయి పైపు లైన్స్ ద్వారా నీటి సరఫరా చేయాలని ఖచ్చితంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. అది కూడా లాభం లేనప్పుడు ట్రాన్స్‌పోర్టు ద్వారా కూడా మంచినీరు సరఫరా చేసి, మంచి నీటి ఎద్దడి లేకుండా చేశామనే మాట నేను ఖచ్చితంగా తెలియజేస్తున్నాను ఇంక డ్రౌట్ మాన్యువల్ గురించి చెప్పారు. పోయిన సారి కూడా వారు చెప్పినప్పుడు, ఈ డ్రౌట్ మాన్యువల్ ఎప్పటిదో ఉంది కనుక దానిని మార్చవలసిన అవసరం ఉంది కాబట్టి, దానిని మార్చగలమని నేను హామీ ఇవ్వడం జరిగింది. వర్షా కాలంలో పడే వర్షం కూడా ఒకే మాదిరిగా లేకుండా అబిడ్స్‌లో పడితే, అసెంబ్లీ దగ్గర ఉండదు, అసెంబ్లీ దగ్గర పడితే, బంజారా హిల్స్ దగ్గర ఉండదు. ఆ విధంగా వాతావరణంలో ఈ రకమైన మార్పులు వచ్చినందువల్ల ఈ మాన్యువల్స్‌లో మార్పు తీసుకురావాలని అనుకోవడం, అందుకు గాను ఒక కమిటీ వేయడం జరిగింది.

ఎక్స్‌పర్ట్స్‌కమిటీ లేనిదే ఏ విధంగా నార్మ్స్ నిర్ణయించాలని అనేది ఇబ్బందిగా ఉంటుంది కనుక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయడం జరిగింది. త్వరలో రిపోర్టు ఇవ్వాలని కోరడం జరిగింది. అదే కాకుండా నియోజకవర్గ అభివృద్ధి నిధులద్వారా కొంత మ్యాచింగ్ గ్రాంట్స్ ఇచ్చాము. గవర్నమెంటు ఏమి ఇచ్చింది అనే మాట సభ్యుడు చెప్పడం జరిగింది. రూ. 3 కోట్లు నార్మల్ గ్రాంట్లనుంచి ఇవ్వడం జరిగింది. రూ. 3 కోట్లు సి.ఆర్.ఎఫ్. నుంచి కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఆ మేరకు వారు కార్య క్రమాలు చేపట్టి, పి. డబ్ల్యు. స్కీమ్ కాని, లేక మరేదైనా కాని, ఇన్‌కంప్లీట్ వర్క్స్ కంప్లీట్ చేయడానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఒక సి.ఆర్.ఎఫ్ ఫండే కాకుండా ఈ నార్మల్ ఫండ్స్‌లో రు. 86 కోట్లురిలీజ్ చేయడం జరిగింది. అంటే రు. 86.21 కోట్లు డ్రింకింగ్ వాటర్‌కు కాని, ఆగ్‌మెంటేషన్‌కు పి.డబ్ల్యు.ఎస్. స్కీములు కంప్లీట్ చేయడానికి గాని నార్మల్ ఫండ్స్ నుంచి ప్రొవైడ్ చేయబోతున్నాము. ఇన్‌కంప్లీట్ వర్క్స్ కాని, వేరే ఏదైనా పూర్తిచేయాలని అనుకుంటున్నాము చెక్ డామ్స్ పర్కొలేషన్ టాంకుల విషయంలో పోయిన రెండు సంవత్స రాల నుంచి ఏ కరువుతో బాధపడుతున్నామో, గ్రౌండ్ వాటర్ రోజు రోజుకీ తగ్గిపోయింది, దానిని దృష్టిలోపెట్టుకుని, గవర్నమెంట్ సైంటిఫిక్‌గా. టెక్నికల్‌గా దృష్టిలో పెట్టుకుని, పర్కొలేషన్ కాని, చెక్ డామ్స్ కాని ఎక్కువ సంఖ్యలో కడితే తప్ప, ఈ గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచడానికి అవకాశంలేదు అది దృష్టిలోపెట్టుకుని పోయిన సంవతసరం చెక్ డామ్స్ విషయంలో కాని, పర్కొలేషన్ టాంకుల విషయంలో కాని, కావలసిన నిధులు రిలీజ్‌చేసి, అన్ని విధాలా ఎక్కడెక్కడ అవసరం ఉందో. బోర్స్ కాని. ఓపెన్ వెల్స్ కాని, ఎక్కడా కూడా ఎటువంటి దెబ్బ తగలకుండా గ్రౌండ్ వాటర్ పెరగాలనే ఉద్దే శ్యంతో కనీసం ప్రతి జిల్లాకు 500 నుంచి 1000 చెక్ డామ్స్‌వరకు ఈ పర్కొలేషన్ టాంకులు తీసుకురావడానికి జె.ఆర్.వై. క్రింద ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనులు కూడా పూర్తిచేస్తున్నారు. ఈ పర్కొలేషన్ టాంకులు చెక్ డామ్స్ పూర్తిచేసుకుంటే, అండర్ గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశం వుంటుంది. రోజు రోజుకు ఏ బోర్ వెల్స్ డ్రై అయి పోతున్నాయని మన దృష్టికి వస్తుందో, అవి పూర్తిచేసుకునే అవకాశం వుంటుంది. అదే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్‌లో స్టేట్ గవర్నమెంట్ రిప్రజెంటేషన్ సరిగా లేనందువల్ల సెంట్రల్ గవర్నమెంట్ ఏమౌంట్ సరిగా రావడం లేదని చెబుతున్నారు. అది సత్యదూరం. ఎందుకంటే, సెంట్రల్ టీము వచ్చి పోయిన తరువాత, మనం చేసిన రూ. 153 కోట్లు కమిట్‌మెంట్‌కు అనేక పద్దుల క్రింద వారు రూ. 141.46 కోట్లు మనకు రిలీజ్ చేయడం జరిగింది. తరువాత రూ. 37.85 కోట్లు ఈ మార్చి నెలాఖరు నాటికి రిలీజ్ చేస్తామని సెంట్రల్ గవర్నమెంట్‌వారు చెప్పడం జరిగింది. ఆ విధంగా మనం అనుకున్న దానికి బదులు రూ. 179.31 కోట్లు సహాయం కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకోగలిగాము. ఎక్కువ తెచ్చుకోగలిగాము. మేము రిప్రజెంట్ చేయడంవల్ల అని కాదు కాని. స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్‌తో రిప్రజెంట్ చేసి, ఎక్కువ మొత్తాన్ని తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశాము. ఆ మేరకు అనేక పద్దుల క్రింద ఆ మొత్తం వచ్చింది. ఆ ఎమౌంట్ రిలీజ్ చేయడం జరిగింది. రూ. 36.85 కోట్లు మార్చి నెలాఖరులోగా విడుదల కాబోతోంది. అది కూడా విడుదల అవుతుందని మనవిచేస్తున్నాను. తరచుగా కరువుకు గురయ్యే అనంతపురం, మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాలలో కరువు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టేందుకు

గాను ఈ ప్రభుత్వం ఒక ఏజన్సీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, ఈ ప్రాజక్టుకు ఒక ప్రాజక్టు డైరక్టరును అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంటో హార్టి కల్చర్, చిన్న నీటి వనరులు, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులను నియమించి, కర్నూలు, మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలలోని కరువు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వారితో ఆలోచించి, ఒక పటిష్టమైన కార్యక్రమం చేపట్టి, ముందుకు పోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎంప్లాయిమెంట్ జనరేషన్ విషయంలో కాని, మైనర్ ఇరిగేషన్ విషయంలో కాని, రోడ్ల నిర్మాణంలో కాని, ఇన్‌టెన్సిఫైడ్ జె.ఆర్.వై. లేక జె.ఆర్.వై. క్రింద నిధులు మంజూరు చేసి. విడుదల చేయడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. అదే కాకుండా, విద్యాధరరావు గారు చెప్పారు. డ్రైస్పెల్ వచ్చినపుడు అప్ ల్యాండ్స్‌లో, జిలాల్లో నార్మల్ జె.ఆర్.వై. క్రింద నిధులు విడుదల చేయడం జరుగుతుంది. ఇది మంచి పద్ధతి కాదు అన్నపుడు అది మా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. వారు కూడా ఒప్పుకోవడం జరిగింది. నార్మల్ జె.ఆర్.వై. క్రింద అప్ ల్యాండ్స్‌కు కేటాయించకుండా, స్పెషల్‌గా రు. 6 కోట్లు నిధులు తప్పకుండా జిల్లాలకు కేటాయిస్తామనే మాట మనవి చేస్తున్నాను. మంచినీటి విషయంలో – బోర్‌వెల్స్ ఏర్పాటులో కాని, రిపేర్స్ చేయడంలో కాని ఇతరత్రా కొందరు కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనల మేరకు తప్పకుండా చర్య తీసుకుంటాము. ప్రతి మండలంలో అవసరాన్ని బట్టి వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఒక వేళ వెహికల్ చెడిపోయినా. లేకున్నా, హాయిర్‌కు తీసుకుని అయినా సరే, చెడిపోయిన బోర్‌లను రిపేర్ చేయించడానికి అవకాశం ఇచ్చాము. ఆ పవర్స్ డీసెంట్రలైజ్ చేశాము. వారంతట వారు రిపేరు చేసుకునే అవకాశం ఇచ్చాము. అందువల్ల డిస్ట్రిక్ట్ హెడ్‌లయొక్క కాని. లేక ఇతర అధికారుల ఉత్తర్వుల కొరకు వేచి చూసే అవసరం ఉండదు. ప్రభుత్వంనిన్ననే ఒక సర్క్యులర్ పంపడం జరిగింది. చెడిపోయిన పంపులు, హాండ్ పంపులు విషయంలో ఎస్.ఇ.కాని. కలెక్టరు కాని, వారే నిర్ణయం తీసుకుని, అక్కడే మెటీరియల్ పర్చేజ్ చేసి, రిపేర్ చేసుకునేటందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పి.డబ్ల్యు.ఎస్. స్కీము గురించి పెద్దలు చెప్పారు. ఆ పి.డబ్ల్యు.ఎస్.కు కావలసిన పైప్ లైన్స్ విషయంలో ఇక్కడ ఇంజనీర్–ఇన్–చీఫ్ వారికి ఇండికేషన్స్ ఇస్తే, వెంటనే వారు మంజూరు చేస్తారు. దానికి ఇబ్బంది ఉండదు. కాని ఈ పంపులు ఏవైతే ఉన్నాయో, దానిని డీ సెంట్రలైజ్ చేసి, ఎస్.ఇ.లెవెల్లో, కలెక్టరు లెవెల్‌లోనే అందుబాటులో ఉంచడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని మనవి చేస్తున్నాను. ఏదైనా, రాబోవు రెండు మూడు నెలల కాలంలో నీటి ఎద్దడి ఉంటుందని ప్రభుత్వం గమనించింది. ఈ నీటి ఎద్దడి విషయంలో మంచి నీటి సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా ఆదుకోవాలని మేము ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం, వారికి డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది. వారు ఏ విధంగా యుటిలైజేషన్ సర్టిఫికెట్ మాకు ఇస్తారో, ఆవిధంగా వెంటనే డబ్బు రిలీజ్ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని సభ్యులకు మనవి చేస్తూ, ఈ కరువుల్ల రెండు మూడు నెలలు ఇబ్బంది ఉండే అవకాశం ఉంటుంది కనుక సభ్యులందరూ ఇంక పానిక్ క్రియేట్ చేయకుండా సహకరించి నట్లయితే, ప్రభుత్వం తప్పకుండా కావలసినన్ని నిధులు విడుదల చేయడం జరుగుతుందని మాట ఇస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

8-00 శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు రెండు పత్రికలు మాకు ఇచ్చారు,
రా రేన్‌ఫాల్ స్టాటిస్టిక్స్ ఇచ్చారు. జిల్లాల వారిగా మా ఫండ్స్ అలకేషన్ గురించి కూడా ఇచ్చారు, ఈనాడు రాష్ట్రప్రభుత్వం ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ చూపించే కరవు నిమిత్తం ఇచ్చామని చెపుతున్నారు నేను ఒకటే మంత్రిగారిని అడుగుతున్నాను. ఉదాహరణకు కర్నూల్ ఈజ్ 13 పర్సెంట్ అబౌ అవరేజ్ రేన్ ఫాల్ దాని అలకేషన్ నాలుగు కోట్ల పద్నాలుగు లక్షలు ఇచ్చారు, పశ్చిమ గోదావరి జిల్లా (మైనస్) 21 శాతం దానికి ఇచ్చింది 97 లక్షలు, ఆ 97 లక్షల్లో కూడా నిన్న 30 లక్షలు రిలీజ్ గా అంటే 67 లక్షలే ఇచ్చారు. ఈనాడు వర్షపాతానికి మీరు ఇచ్చిన రిలీజ్‌కి ఎక్కడా పొంతన గానీ సంబంధంగానీ లేదు. కడప చూడండి 373 లక్షలు ఇచ్చారు వేర్ రేన్‌ఫాల్ ఈజ్ అబౌ నార్మల్ అపే మీరు అలకేషన్ దేనిప్పైనిచ్చారని అడుగుతున్నాను. అదీ కాక జిల్లాని ఒక యూనిట్‌గా తీసుకొన్నారు. సముద్రతీరానికి కురిసిన వర్షం తీసుకొని మీరు క్యాలుక్లేట్ వేయడం వల్ల అప్ ల్యాండ్స్‌లో పడ్డ వర్షపాతం కోస్తా ఆంధ్రాలలో లెఖ్ఖలోకి రాలేదు. ఉదాహరణకు పశ్చిమగోదావరి చింతలపూడి తాలూకాలో ఆవరేజ్ డెఫిసిట్ 56శాతం రేన్‌పాల్ కొన్ని మండలాలలో అయితే 76 శాతం ఉంది. అదే కృష్ణాలో ఉంది, తూర్పు గోదావరి జిల్లాలో ఉంది, కానీ సముద్ర తీరంలోని వర్షపాతము తీసుకోన 21, 22 శాతానికి వచ్చింది. మీ అలకేషన్ యార్డ్ స్టిక్ ఏమిటి? అది సవరణ వేసుకొంటారా?

డ్రింకింగ్ వాటర్ 86 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నాం అన్నారు నార్మల్‌లో అని చెప్పారు మహానుభావా ఎప్పుడు విడుదల చెయబోతున్నారు.

మూడవది మీరు ఇచ్చిన డబ్బు రిలీజ్ చేశామనే, కలెక్టర్ల వద్ద బ్యాలెన్స్ ఉన్నదని అన్నారు ఎప్పుడు అడిగినా చేస్తారని చెప్పారు, చాలా మంది జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్లు ఉన్నారు, వారందరూ మంచి నీటికి నిధులు సరిపోవడం లేదని తీర్మానం చేశారు మీరేమో సర్ప్లస్ అని అంటున్నారు, అక్కడ నిధులు లేవు ప్రతి కలెక్టర్ రిజాల్యూషన్ పంపించారు, ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి వరలక్ష్మిగారు ఇక్కడే ఉన్నారు, రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల ప్రపోజల్ పంపించితే మీరు డబ్బు పంపించకపోతే జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చుపెట్టడం జరిగింది, నిధులు లేక అక్కడ పనులు ఆపు చేశారు, అది వాస్తవం, మీరు ఈ మాట చెపుతున్నారు, వారు అది చెపుతున్నారు. సోదరుడు ఎర్రన్నాయుడు చెప్పినట్లు కలెక్టర్స్ గానీ, ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌లు గానీ రిజొల్యూషన్స్ పంపించినప్పుడు అందులో లేవు సరిపోవడం లేదంటే శ్రీ రాంరెడ్డి గారు దనికి ఏమి సమాధానం చెపుతారు? ఏమి చర్య తీసుకొంటారు.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఫిబ్రవరి 25, 1994 ఎక్స్‌పెండేచర్ తరువాత వెస్ట్ గోదావరి 57.56. అక్కడ అమౌంటు ఉందా? లేదా అన్న దానిప్పై అక్కడ అవేలబుల్‌గా ఉంది, ఒకవేళ లేకపోయినా మీరు ప్రపోజల్ పంపించితే రిలీజ్ వేస్తాము అని చెపుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కలెక్టర్స్, ప్లానింగ్ బోర్డు ఛైర్మన్లు డబ్బు లేదని రిసొల్యూషన్ పెడితే దానికి సమాధానం లేదు. కలెక్టర్స్ మీకు సమాచారం

పంపలేకపోయినా, డబ్బు ఖర్చు పెట్టక పోయినా మేమురుజువు చేస్తే నిధులు పంపించకపోతే, నిధులు ఖర్చు పెడితే మా దగ్గర లేవని ఉత్తరాలు వ్రాసి ఉంటే – "due to shortage of funds, due to lack of funds, we are not able to implement..." అని కలెక్టర్ మాకు జవాబు వ్రాసి ఉంటే ఆ కలెక్టర్‌పైన ఏమి చర్య తీసుకొంటారు. అది చెప్పండి.

శ్రీ కె. రామిరెడ్డి :– మీరు ఆ రిపోర్టు ఇవ్వండి. మాకు వచ్చిన తరువాత తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ పి. రామయ్య:– మంత్రిగారు ఇందులో చెప్పిన ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు వలస పోతున్నారు అని చర్చలలో వచ్చింది వ్యవసాయ కార్మికులకు పని లేదు, తిండి లేదు, ఆకలితో ఇబ్బందులతో ఉన్నారు వారికి పని ఏదైనా చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది, అట్లా చూపించనట్లైతే వారికి కరువు భృతి ఇవ్వాలి. .... ఒకటి.

రెండు అధ్యక్షా, పశుగ్రాసం విషయం చూస్తే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది గత ప్రాక్టీస్ చూసినట్లయితే ఇందులో చెప్పిన ప్రొవిజన్స్ ఏమీ సరిపోవు ఆ పశుగ్రాసం ఎక్కువ సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏమి చేయబోతున్నది.

మూడవది అధ్యక్షా, ఈ ఫెమ్మైన్ కోడ్ సవరణ చాలా అవసరం దాని క్రింద ఎక్స్‌పర్ట్ కమిటీ వేశాం అన్నారు సంతోషం, అయితే ఆ కమిటీ త్వరితముగా వ్యవహారం చూడవలసిన అవసరం ఉంది, దానికి ప్రభుత్వం, మంత్రిగారు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీ కె. రామిరెడ్డి:– తప్పకుండా కమిటీ రిపోర్టు త్వరగా రప్పించుకోవడానికి అదేశాలు ఇస్తాము. తొందరగా ఆ రిపోర్టు సబ్మిట్ చేయమని చెపుతాను. ఫాడర్ విషయం ప్రస్తావించారు, అది వాస్తవం ఈ విషయంలో అవసరాన్ని బట్టి మనం ఎక్కువ పెంచే అవకాశం ఉంది. మేము కలెక్టర్స్‌కి కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ట్రాన్స్‌పోర్టు వల్ల లాభం ఉండదని అక్కడ లోకల్‌గా ఎవరైతే వ్యవసాయ దారుడు ముందుకు వచ్చి భావిలో నీరు ఉంటే మళ్లీ వారు వేసిన దానిని కొనడానికి అవకాశం ఏదో ఒక స్కీమ్ తయారు చేయడం జరిగింది. ఆ స్కీమ్ ప్రకారంగా లోకల్ అవేలబిలిటీ పెట్టి మనం చేసుకొంటున్నాము, అదీ కాకుండా ఆనిమల్ హస్బెండరీ శాఖ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడెక్కడ ఫాడర్ రెడీగా ఉంటే అక్కడ అయిడెంటిఫై చేసి అక్కడే కొని రెడీగా పెట్టుకొంటే అవసరం ఉన్న దగ్గరకి మనం పంపడానికి అవకాశం ఉంటుందని చెప్పే ఉద్దేశ్యంతో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ మేరకు డైరెక్టుగా అయిడెంటిఫై చేసి తొందగరా రిపోర్టు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం తీసుకు వచ్చి ఇంకోదగ్గర స్టోర్ చేసి మళ్లీ అక్కడకి పంపించాలంటే డబుల్ ట్రాన్స్‌పోర్టు ఔతుంది అన్న ఉద్దేశ్యంతో ఎక్కడైతే అవేలబిలిటీ ఉందో అక్కడే అయిడెంటిఫై చేసి రెడీగా పెట్టుకొంటే అవసరమైన చోటకి పంపించడానికి అవకాశం ఉంటుంది, ఆ మేరకే ఆదేశాలు ఇవ్వడం జరిగినదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:- వ్యవసాయ కార్మికులకు పని లేకుండా ఉంది....

శ్రీ కె. రామిరెడ్డి:- ఎంప్లాయిమెంటు జనరేషన్ విషయములో జె.ఆర్.వై. నుంచి డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ వర్క్స్ తీసుకోవాలనిచెప్పడం జరిగింది. అంతే కాకుండా రోడ్స్‌కికూడా కొంత డబ్బు కేటాయించాం. ఎంప్లాయిమెంటు జనరేషనకి రిలీజ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్ యతిరాజారావు:- అధ్యక్షా, 14-2-94 అభివృద్ధి సమీక్షా మండలాల వార్షికోత్సవం వరంగల్ లో జరిగింది, 160 లక్షల తోటి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి గవర్నమెంటుకి పంపించాము, 20 లక్షలు మాత్రమే రిలీజ్ చేశారు, 140 లక్షలు రిలీజ్ చేయాలని చెప్పి ప్లానింగ్ బోర్డు తీర్మానం చేయడం జరిగింది. డ్రింకింగ్ వాటర్ గురించి వరంగల్ జిల్లాలో 14-2-94 లో, చెప్పండి.

శ్రీ కె. రామిరెడ్డి:- వరంగల్ జిల్లాలో 1.5 లక్షల ఒకటి, 47 లక్షలు ఒకటి రిలీజ్ చేయడం జరిగింది.

కే-10 శ్రీ కె. రామచంద్రరావు:- అధ్యక్షా, మంచినీటి వసతులు కల్పించేందుకు నిధుల
ఆ కొరత లేదు అంటున్నారు. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. కానీ, ఆర్. డబ్ల్యు.యస్.లో గానీ శాంక్షను చేసిన స్కీమ్ పి.డబ్ల్యు యస్ స్కీమ్స్ మహబూబ్‌నగర్‌లో మొదలు పెట్టబడి అసంపూర్తిగా మిగిలిపోయాయి. మరి వాటిని పూర్తి చేయడానికి ఎప్పుడు పనులు ప్రారంభిస్తారు? అందుకొరకు ఎంత డబ్బు కేటాయించారు? ఆ నిధుల ఇవాల్యూషన్ వేసే మొత్తం లెక్కలను గూర్చి దయచేసి మంత్రిగారు చెపుతారా?

శ్రీ కె. రామిరెడ్డి:- మహబూబ్‌నగర్‌కు కావలసిన నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇంకా ...

(అంతరాయం)

ఎందుకు? ఆగమంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఫిగర్స్ మైనస్ 20 శాతం. కాయితంలో 30 లక్షలు చూపారు. ఎక్సెస్‌లో 3 లక్షలు పైగా చేశారు. మీరు ఒకసారి యిది చూడండి .....

(అంతరాయం)

శ్రీ కె. రామిరెడ్డి:- ఫిగర్స్ కోసం ఆగమంటారా?

Sri P. Asoka Gajapathi Raju:- Speaker Sir, a few things Sir. Sir, the Minister has given some statements. According

to the statements - I am just giving him one example - in my district of Vizianagaram, there is a deficit rainfall of 25% Rs. 123 lakhs has been announced to be given but it has not yet reached; that is a different aspect. Chittoor district is a surplus district of 29% excess rainfall. It is given Rs. 330 lakhs. My question to the Minister through you Sir, is on what basis or what is the basis on which you have given these allotments? That is one question sir. The second thing is ... there are hundreds of rain-gauges in the big State like Andhra Pradesh for accurate measurement of rainfall. We know, roughly there are about 300 gauges. How many rain-gauges are there in the State of Andhra Pradesh and what steps is the Government taking to provide adequate rain-gauges in the State of Andhra Pradesh. The third thing is, there is discrimination between what the administrative information of our State from that of the Minister. What is this Government going to do to see that such discrepancies in the information do not come.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, విజయనగరం 580. దింట్లో క్లియర్‌గా వుంది. ఐఐపి చిత్తూరు 472, పరిస్థితులబట్టి అక్కడ కలెక్టరుగారు ప్రపోజల్ ఏదైతే పంపారో దాని ప్రకారం ఈ డబ్బు కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

Sri P. Asoka Gajapathi Raju:- According to the Drought Report of this Government......

శ్రీ కె. రామిరెడ్డి:- వెస్టుగోదావరి, 558, దింట్లో క్లియర్‌గా ఉంది. కర్నూలు 472 అక్కడి రైన్ ఫాల్ అండ్. దీనిని బట్టి అక్కడ కలెక్టర్లు పంపించిన టోటల్‌లేన్ బట్టి అలాట్ చేయడం జరిగింది.

Sri P. Asoka Gajapathi Raju:- According to the Drought Report of this Government, on 20-4-1993, the information was given through Parliament that adverse seasonal conditions have damaged 2.12 lakh hectares of cropped area in Andhra Pradesh and until that date we did not receive even a minimum Central assistance despite the fact that the Government of

India has released Rs. 49.29 crores in 1992-93. Last time also the Minister said that sky was the limit. Even the Government of India gave the amount. Why is this Government sleeping? Lastly Sir, what are the outlines of this employment Generation Programme which this Government plans to take under this adverse seasonal conditions districtwise. The Minister can kindly enlighten us.

ఛైర్మన్:- మినిష్టర్‌గారూ ఆయన కూడా అడిగిన తరవాత ఒకేసారి ఆన్సర్ చేయండి.

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు:- అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్ గురించి సభ్యులు చాలా మంది మాట్లాడారు. గౌరవ మంత్రిగారు డ్రింకింగ్ వాటర్ నిమిత్తం కలెక్టరుగారికి ఆదేశాలు యిచ్చామని ప్రభుత్వం వద్ద డబ్బులు వుందనీ చెప్పారు. 1988-89 1989-90, 1990-91, 1991-92లో మా భోగారం నియోజకవర్గంలో రక్షిత మంచినీటి పథకాలు శాంక్షను చేశారు. బోర్ వెల్స్‌లో పుష్కలంగా నీరు పండిందని, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పించామనీ వారన్నారు. అయినప్పటికీ యిప్పటికీ ఆ ప్రాంతంలో ఇంజనీర్లు వాటికి మోటార్లు బిగించలేదు. మంత్రిగారు డబ్బు కొదవ లేదు అంటున్నారు. పేపరు మీద కోట్లు, లక్షల రూపాయలు వుంటున్నాయి. 8 గ్రామాలలో 6 సంవత్సరాల వెనుక రక్షిత మంచినీటి పథకాలు శాంక్షను చేశారు గానీ యిప్పటికీ ఫండ్స్ రిలీజ్ చేయలేదు. మోటార్స్ యివ్వలేదు. అందరికీ అక్కడ త్రాగడానికి నీరు యివ్వాలి. కనీసం పదే పదే సంబంధితాధికారులకు రిప్రజెంటేషన్స్ చేశాం. మంత్రిగారికి కూడా యిచ్చాం. మరి కనీసం ఫండ్స్ ఎప్పుడు రిలీజ్ చేస్తారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- స్పెసిఫిక్‌గా వుంటే చెప్పలేమండి. అది ఏ కాలంలో జరిగిందో అర్థం కాలేదు. ఏదైనా గానీ స్కీమ్స్ యిస్తున్నప్పుడు ఆ స్కీమ్స్ పూర్తి అయ్యేవరకూ డబ్బు మంజూరు చేశాము. మీరు స్పెసిఫిక్‌గా వుంటే మా నోటీసుకు పంపండి తప్పకుండా పరీక్షిస్తాము.

శ్రీమతి పి. శమంతక మణి:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 110 గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు నిరుపయోగంగా వున్నాయి. వాటి రిపేర్స్ కోసం జిల్లా అధికారులు 75 లక్షల రూపాయలు అవసరమని నివేదిక పంపారు ...

ఛైర్మన్:- సభను రేపు ఉదయం 8.30 గంటల దాకా వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 8.18 p.m. till 8.30 a.m. on Saturday, the 5th March, 1994.)